శ్రీః

# సుమతిశతకమ్

( విపులటీకతో)

(తెలుగు మూలమ్-భద్రభూపాలుడు /బద్దన్న/ బద్దెన )

తెలుగు పిల్లల తొలి చదువుగా ఉన్న

వేయి ఏళ్ళ నాటి తెలుగు శతకానికి సంస్కృతానువాదం

సంస్కృతసాహిత్యాభిమానులైన ఆంధ్రులకు వినయముతో అందించిన కానుక.

మా తల్లిదండ్రులు –

కీర్తిశేషులైన శ్రీమతి జోగమ్మ, శ్రీ సుబ్బారావు వారల స్మృతిచిహ్నంగా.

(శా. శ. 1942 శార్వరి పౌష్యబహుళసప్తమి – 04. 02. 2021)


రచయిత

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్

ఆంధ్రా బ్యాంక్ విశ్రాంతాధికారి.

101, ప్రైమ్ ఎంక్లేవ్, అలకాపురి.-భాగ్యనగరం

తెలంగాణ - 500035

చరవాణి 9440260163


సూచిక: ఈ టీకలో సంస్కృతప్రయోగాలకు కేవలం తెలుగు భావం మాత్రమే వ్రాసాను.

మార్కండేయప్రసాద్ -2021.

శ్రీః

# సుమతిశతకమ్

(విపులటీకయా సహ)

(తెలుగు మూలమ్-భద్రభూపాలః)

సంస్కృతసాహిత్యాభిమానిభ్యః ఆంధ్రేభ్యః సవినయ మర్పితముపాయనమ్.

అస్మాకం పిత్రోః – కథాశేషయోః

జోగాంబాసుబ్బరాయయోః స్మృత్యర్థమితి సమర్పితమిదమ్

(శా. శ. 1942 శార్వరి పౌష్యబహుళసప్తమీ – 04. 02. 2021)

రచయితా

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్

ఆంధ్రా బ్యాంక్ విశ్రాంతాధికారీ.

101, ప్రైమ్ ఎంక్లేవ్, అలకాపురీ. భాగ్యనగరమ్.

తెలంగాణమ్ - 500035

చరవాణీ 9440260163

మార్కండేయప్రసాద్ -2021.

# విషయసూచిక


| సంఖ్య | విషయము | పుట |
|---|---|---|
| 1 | విషయసూచికా | 5 |
| 2 | విజ్ఞాపనమ్ | 7 |
| 3 | విజ్ఞాపనము | 9 |
| 4 | టీకావివరణలనుగురించి | 11 |
| 5 | ముఖపత్రమ్ | 14 |
| 6 | సుమతిశతకమ్ | 15 |
| 7 | ఉపసంహారః | 411 |
| | మూలపద్యాలకు అనువాదపద్యాల సూచిక | 413 |

# విజ్ఞాపనమ్

ఆంధ్రవిద్వజ్జనాః!

విజ్ఞాతమేవ సుమతిశతకం నామ నీతిశాస్త్రసంగ్రహకావ్యమిదం ఆంధ్రదేశే ఆబాలగోపాలప్రసిద్ధమితి, ప్రాయశః అస్య కావ్యస్య అపఠితారః న సంతీతిచ. అస్య కావ్యస్య కర్తా భద్రభూపాల ఇతిచ, స ద్వాదశశతాబ్దే బభూవేతి చ జనోక్తిః. మయాఽపి బాల్యే బహువారపఠిత మిదం, అస్మదాదీనామ్ కంఠస్థప్రాయం చ. అచిరపూర్వ- పర్యంతం పాఠశాలావిద్యాయామ్ బహుకక్షాసు అస్మాత్ కావ్యాత్ కతిచిత్ పద్యాని పఠనీయాని కృతాన్యేవ.

కతిపయదినపూర్వం కానిచిత్కావ్యాని పరిశీలయన్ అహం యదృచ్ఛయా సుమతిశతక మిద మపశ్యమ్. అకస్మాన్మమ మనసి ఇదం కావ్యం సంస్కృత-భాషాయాం పరివర్తయితుం ఊహో జాతః. అన్వేషణాన్మయా విదితం, ఇదం శతకం పూర్వమేవ వరదాచార్యమనీషిణా గైర్వాణ్యాం అనూదితమితి. అంతర్జాలాత్ తత్పుస్తకం లబ్ధం చ. తథాపి, అహం మమానువాదం ఆరభ్య సమాపయమ్. ఆచార్యస్తు అనుష్టుప్ ఛందసా అన్వవదత్. అహం తు, మూలకావ్యప్రయుక్తస్య కందనామకాంధ్రచ్ఛందసః సరూపేణ (ఆర్యాభేద) గీతివృత్తేన అన్వవదమ్. ద్విత్రాణి ఆర్యావృత్తాన్యేవ.

పూర్వవిబుధేనానూదిత మిదం లఘుకావ్యం పునరపి అనువక్తుం కథమయం యత్న ఇతి ప్రశ్నశ్చేత్, చాపల్యజితమనస్కోఽహమిత్యేవ తస్య ఉత్తరమ్. ఉత్సాహం వినా కిమప్యపరం మమ స్వాధీన మస్తి. అత ఏవ యథాశక్తి అనువాదమముం అరచయమ్.

కింతు, కించిద్వక్తవ్యమస్తి. మూలకావ్యే ఆంధ్రభాషాసహజశబ్ద విన్యాస-సౌందర్యం ప్రతిపదం దృశ్యతే ఏవ. భాషాభేదహేతోః మూలకావ్యశబ్దసౌందర్యం తత్ అనువాదే నష్టప్రాయమితి స్పష్టమేవ. అధః ఉదాహృతపద్యేషు దృశ్యమానం శబ్దాలంకారమాధుర్యం యథామూలం అనువాదే స్థాపయితుం అశక్త ఏవాభవమ్.

12. ఇచ్చునది విద్య...,21.ఏరకుమీ కసుగాయలు...,35. కాదు సుమీ దుఃసంగతి..., 37. కారణము లేని నగవును...,49. తడవోర్వక...,50. తన కోపమె...,51. తన యూరి తబిసి...,52. తన కలిమి..., 62. నడువకుమీ..., 63. నమ్మకు సుంకరి..., 67. నవ్వకుమీ సభలోపల..., 68. నీరే ప్రాణాధారము..., 83. పురికిని కోమటి...,
92. మాటకు ప్రాణము...
అస్మిన్ కావ్యే దృశ్యమానాః దోషాః సర్వే మమైవ, న మూలకవేః భద్రస్య. కులాదికాన్యుద్దిశ్య అత్ర యదుక్తం తత్, తత్కాలసంఘదృష్ట్యేవేతి ఏతావన్మాత్రం తు జ్ఞాతవ్యమ్.

యదీదం కావ్యం ఆంధ్రవిద్వత్కటాక్షలాభం వ్రజతిచేత్, మమ సాహసం చ చాపల్యం చ ధన్యమితి మన్యే.ఇదం చ అస్మాకం పిత్రో రర్పితమితి మహాన్ ప్రమోదః.

మమ గ్రంథై రన్యైః సహ పుస్తక మిదంచ , మమ స్వస్రీయాయాః వైష్ణవీకృష్ణాయాః స్మృత్యర్థం మయా ధ్రియమాణాయాం జగద్వేదికాయాం (వెబ్ సైట్) న్యక్షిపమ్. www.vyshnavikrishnamemorial.in ఇత్యత్ర పశ్యత.
ఇతి...

మార్కణ్డేయప్రసాదః భాగ్యనగర్యామ్

శార్వరి పౌష్యబహుళసప్తమ్యామ్ శక-1942. హూణ-2021. 04. 02. 2021.

# విజ్ఞాపనము

సహృదయులైన ఆంధ్రవిద్వజ్జనులకు –

సుమతిశతకం అనే పేరున్న ఈ నీతిశాస్త్రసంగ్రహకావ్యం ఆంధ్రదేశంలో ఆబాలగోపాలప్రసిద్ధమని, దీనిని చదివి ఉండనివారు దాదాపు ఉండరని, అందరకు తెలిసిందే. దీని రచయిత బద్దన్న (బద్దెన) అనబడే భద్రభూపాలుడని, ఆయన 12 వ శతాబ్ది వాడని, అంటారు.  ఇది చిన్నప్పుడు నేనుకూడ ఎన్నోసార్లు చదివినది, ఆ కాలంలో మాబోటి వాళ్ళకు దాదాపు కంఠస్థం. కొంతకాలం క్రితం వరకు పాఠశాల విద్యలో చాల తరగతులకు దీనిలోని పద్యాలు కొన్ని పాఠాలుగా ఉండేవి.

కొన్నిదినాలకు ముందు ఏవో పుస్తకాలు చదువుతూ ఉండగా కాకతాళీయంగా నాకీ సుమతిశతకం తగిలింది. దీనిని గనుక  సంస్కృతంలోనికి అనువదిస్తే ఎలా ఉంటుందా అనే ఊహ నా మనసులో హఠాత్తుగా పుట్టింది. అలాటి అనువాదాల గురించి అన్వేషిస్తే, ఈ శతకాన్ని ఎస్. టి. జి. వరదాచార్యులు గారు ఎప్పుడో సంస్కృతంలోనికి అనువదించారని తెలిసింది. ఆ పుస్తకం అంతర్జాలంలో దొరికింది కూడ. ఐనా నేను నా అనువాదాన్ని మొదలుపెట్టి ముగించాను. ఆచార్యులుగారేమో అనుష్టుప్ చందస్సు వాడారు. నేను మాత్రం, మూలంలో వాడిన తెలుగు ఛందస్సు కందానికి దగ్గరగా ఉండే గీతి(ఆర్యాభేదం)ని వాడాను.రెండు మూడు మాత్రం ఆర్యావృత్తాలు.

అంతటి పూర్వకాలపండితులు చేసిన అనువాదానికి ఇక పునఃప్రయత్నం ఎందుకంటే – చాపల్యమే. ఉత్సాహం తప్ప నా దగ్గర ఏమీ లేదు. అందుకే నాకు చేతనైనమేరకు ఈ అనువాదాన్ని చేసాను.

ఐతే, ఒక ముక్క చెప్పాలి. తెలుగు భాషకు సహజమైన శబ్దాలతో చేసిన విన్యాసపు అందం మూలకావ్యంలో ప్రతిపద్యంలోను కనబడుతుంది. భాషాభేదం కారణంగా ఆ అందం అనువాదంలో మృగ్యం అని తెల్లమే. క్రింద ఉదాహరించిన పద్యాలలో ఉన్న శబ్దాలంకారమాధుర్యం అనువాదంలోనికి తేలేకపోయాను.

12. ఇచ్చునదె విద్య...,21.ఏరకుమీ కసుగాయలు...,35. కాదు సుమీ దుఃసంగతి..., 37. కారణము లేని నగవును...,49. తడవోర్వక...,50. తన కోపమె...,51. తన యూరి తబిసి...,52. తన కలిమి..., 62. నడువకుమీ..., 63. నమ్మకు సుంకరి..., 67. నవ్వకుమీ సభలోపల..., 68. నీరే ప్రాణాధారము..., 83. పురికిని కోమటి...,
92. మాటకు ప్రాణము...

దీనిలో కనబడే తప్పులకు నేనే బాధ్యుడినిగాని, మూలకవి బద్దన్న మాత్రం కానే కాడు. ఇక దీనిలో కులాలను గురించి, వృత్తులను గురించి అన్న మాటలు, ఆ నాటి సమాజపు దృష్టిలోనే అని గ్రహిస్తే చాలు.

ఈ చిన్న పొత్తం ఆంధ్రభాషావిద్వాంసుల కడగంటిచూపులకు పాత్రమైతే గనుక నా సాహసమూ చాపల్యమూ ధన్యమైనట్లే భావిస్తాను.

నా ఇతరపుస్తకాలతోపాటు దీనినికూడ నేను నా మేనగోడలు వైష్ణవీకృష్ణ స్మృతిగా నడపే జగద్వేదికలో (వెబ్ సైట్) ఉంచాను. కావలసినవాళ్ళు

www.vyshnavikrishnamemorial.in లో చూడండి.

**మార్కణ్డేయప్రసాద్** **భాగ్యనగరం**

**శక-1942, శార్వరి పౌష్యబహుళసప్తమి. హూణ-2021, 04. 02. 2021.**

# టీకావివరణలను గురించి

**ముందుగా రెండు మాటలు.**

**వాటిలో మొదటి మాట –**

**వ్యాకరణంతో పెద్దగా పెనగులాడకుండ స్వయంగా సంస్కృతభాషను నేర్చుకోవాలనుకొనే వాళ్లకు ఒక ప్రాథమికపుస్తకంగా ఉంటుందని దీనిని ఈ రూపంలోనికి తెచ్చాను. అందుకే లఘుటీకతోపాటు శబ్దస్వరూపాలను వివరించాను. వ్యాకరణ విషయాలను మాత్రం తడవలేదు. ఒక రకంగా ఇది తెలుగు, సంస్కృతం, రెండిటికీ తొలి చదువు కావచ్చు.**

**ప్రతి అనువాదపు శ్లోకం తరువాత , శ్లోకానికి పదవిభాగాన్ని, లఘుటీకను ఇచ్చాను. ఆ తరువాత, శ్లోకంలో వచ్చిన నామవాచకాలను, విశేషణాలను, సర్వనామాలను, అవ్యయాలను, క్రియాపదాలను, సమాసాలను, ఉపసర్గలను, విడివిడిగా చూపాను.**

**నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు అజంతాలో హలంతాలో సూచించి, వాటికి ప్రథమావిభక్తి రూపాలతోపాటు- శ్లోకంలోను, సమాసాల వివరణలో వాడిన విభక్తి రూపాలనుకూడ మూడు వచనాలలో ఇచ్చాను.**

**ఇలా నేను ఇవ్వగా మిగిలిన రూపాలను మీరు సాధన చేయండి. ఆ పదాలతో కొన్ని వాక్యాలు వ్రాసుకొని చూడండి. ఒక పది పద్యాలు ఐపోయేలోపు, మీకు శబ్దాలమీద చెప్పుకోదగ్గంత పట్టు చిక్కుతుంది. అది చాలు, భాష నేర్చుకోవటానికి. ఇలాంటి ప్రయోగమే మరొక పుస్తకం మీదకూడ చేయవచ్చు.**

**క్రియాపదాలను గురించి, కృదంతాలనుగురించి,సంధులనుగురించి,సమాసాలను గురించి, పెద్దగా వివరించలేదు. భాషమీద కొంత అవగాహన వచ్చిన తరువాత వాటిని తాకటం మంచిది.**

**ఇవన్ని వ్రాయటంవలననే ఒక్కొక్క పద్యం ఎంతో సేపు చదివినట్లు అనిపిస్తుంది.**

ఇది మొదట  కొంత విసుగు అనిపించినా, కొన్ని పద్యాలను ఇలా చదువుకొన్న తరువాత, భాష సులభంగా పట్టుబడుతుంది. చదివి అర్థం చేసుకోవటమే కాక, స్వయంగా వ్రాయటం కూడ సుకరంగా వస్తుంది. వ్యాకరణంతో భీకరయుద్ధం చేయనక్కరలేదు. ఇది నాకు స్వానుభవం.

కొద్ది దినాలు శ్రమించండి,ఆ శ్రమ ఫలితం రుచి చూచిన తరువాత ఆనందించండి. దీనికి ఫలితంగా, భాష అంటే ఉన్న భయం తొలగి  అర్థం చేసుకోవటం, వ్రాయటం, మాటలాడటం  సుకరం ఔతాయే తప్ప,తలస్పర్శిపాండిత్యమో,కూలంకషపరి జ్ఞానమో వస్తుందని మాత్రం  భ్రమపడరాదు.ఇది ముఖ్యంగా, సంస్కృతభాషను  స్వయంగా నేర్చుకోవాలనుకొనే వాళ్ళకోసం. అంతేకాని, ఉద్దండపండితులకోసమో మహావిద్వాంసుల కోసమో కాదు.

ఇక రెండవ మాట -.

సంస్కృతభాషను నేర్చుకొనేవాళ్ళకు, తెలుగులో విభక్తులు, వాటి అర్థాలు, వాటి వాడుక తెలిసి ఉండాలి. ఎందుకంటే, సంస్కృతశబ్దాలకు అర్థాలు మన భాషలోని విభక్తుల సాయంతోనే చెప్పు కొంటాము గాబట్టి.

"మనకు తెలుగు ఎంతబాగా వస్తే ఇతరభాషలూ అంత త్వరగా అంత బాగా వస్తాయి. "

పుంలింగం, స్త్రీలింగం, నపుంసకలింగం అనే మూడు  లింగాలు; ఏ లింగమూ లేని అవ్యయాలు, లింగం ఉన్న శబ్దాలకు ఉండే ఏకవచనం, ద్వివచనం, బహువచనం  అనే మూడు వచనాలు;  క్రియాపదాలకు ఉండే ప్రథమపురుష, మధ్యమపురుష, ఉత్తమపురుష అనే మూడు పురుషలు; వీటినిగురించి తెలియాలి. ఇవి అందరకు తెలిసినవే ఐ ఉంటాయి.

అలాగే, ధాతువులకు అంటే,క్రియాపదాలకు సంబంధించి లకారం, ఆత్మనేపది, పరస్మైపది, ఉభయపది, సేట్, అనిట్, వేట్, అకర్మకం, సకర్మకం, కర్తరి ప్రయోగం, కర్మణి ప్రయోగం, భావప్రయోగం, ప్రథమపురుష, మధ్యమపురుష,  ఉత్తమపురుష, ఏకవచనం,

ద్వివచనం, బహువచనం, మొదలైన మాటలు వాడుకలోనికి వస్తాయి. వీటిగురించి ఇప్పుడంతగా శ్రమించనక్కరలేదు.

ఐనా, సంస్కృతం నేర్చుకోవాలని అనుకొనే వాళ్ళకు తెలిసి ఉండవలసిన సంకేతాలలో కొన్ని ఉదాహరణలు ఇస్తున్నాను. మన వాడబోయేవి ఇవే. ఇవి కూడా బాగా అర్థం కావాలి. ఒకవేళ, ఇప్పటికిప్పుడు తెలియకపోయినా,ఇబ్బంది ఏమీ ఉండదు, పోను పోను అవే తెలుస్తూ ఉంటాయి.

*** ఉదా:- అ. = అకారాంతం; ద.= దకారాంతం; ...... ఇలాగా.

*** ఉదా:- పు/పుం. = పుంలింగం, స్త్రీ.= స్త్రీలింగం, న.= నపుంసకలింగం.

*** ఉదా:- ప్రథమా =ప్రథమా విభక్తిః; ద్వితీయా =ద్వితీయా విభక్తిః ; ..... ఇలాగా.

*** ఉదా:- అ. పుం. = అకారాంత పుంలింగం.... ఇలాగా.

*** ఉదా:- ద. న. = దకారాంత నపుంసకలింగం.... ఇలాగా.

*** ఉదా:- ఆ. స్త్రీ.- ప్రథమా = ఆకారాంతం, స్త్రీలింగం, ప్రథమావిభక్తి రూపాలు....

*** ఉదా:- కృ- లట్-పర-ప్రథమపురుష = కృ ధాతువుకు, లట్ అనే లకారంలో పరస్మైపదంలో (క్రియాపదప్రత్యయాలు చేరగా వచ్చిన ) ప్రథమపురుష రూపాలు....

*** ఉదా:- లభ్-లట్-ఆత్మ-ప్రథమపురుష = లభ్ ధాతువుకు లట్ అనే లకారంలో, పరస్మైపదంలో ప్రథమపురుషరూపాలు....

*** వాక్యంలో కర్త, (ఉంటే గనుక) కర్మ, క్రియ అనేవి ముఖ్యం. వీటిని విశేషించి చెప్పే విశేషణాలు, క్రియావిశేషణాలు, అవ్యయాలు మొదలైనవి అప్రధానాలు.

*** సంస్కృతంలో, నామవాచకానికి ఏ లింగవచనవిభక్తులు ఉంటాయో దాని విశేషణానికి కూడ అవే లింగవచనవిభక్తులు ఉంటాయి. అది టీకలో తెలుస్తుంది.

ఇక మొదలుపెట్టండి.

మార్కండేయప్రసాద్. భాగ్యనగరం

# ముఖపత్రమ్

నాస్మిన్ వ్యాకరణేన భీకరరణో, వాదో న శాబ్దో మహాన్,
దుర్ధీకర్కశపారిభాషికపదవ్యూహేన మోహో న వా,
శ్లోకా యే  సుగమైః పదై ర్విరచితాః సంత్యత్ర నీత్యర్థకాః
బాలానాం సుఖచారణాయ విషమే గీర్వాణభాషాధ్వని.

దీనిలో వ్యాకరణంతో భాయంకరంగా తలపడటం ఉండదు. శబ్దాలనుగురించి పెద్ద పెద్ద చర్చలూ ఉండవు. లేత మనసులకు బిరుసుగా ఉండే శాస్త్రపారిభాషికపదాల గంధర్వగోళమూ ఉండదు. కొన్ని నీతిబోధకాలైన శ్లోకాలు ఇక్కడ ఉంటాయి. అవికూడ, సుగమమైన పదాలతో ఉంటాయి. విషమమైన సంస్కృతభాషామార్గంలో బాలకులను సుగమంగా తిరిగేటట్లు చేయటానికే అవి.

# సుమతిశతకమ్

1. శ్రీరామస్య దయాయా, జనసంస్తవనీయనీతిశాస్త్ర మిదమ్
శ్రుతిపేయలలితవాగ్భి ర్వక్ష్యామి వివేకదాయి శృణు సుమతే!

**మూలం:**

**శ్రీరాముని దయచేతను నారూఢిగ సకలజనులు నౌరా యనగా**
**ధారాళమైన నీతులు నోరూరగఁ జవులు బుట్ట నుడివెద సుమతీ.**

**పదవిభాగం:**

**శ్రీరామస్య, దయాయాః, జనసంస్తవనీయనీతిశాస్త్రమ్, ఇదమ్, శ్రుతిపేయలలితవాగ్భిః, వక్ష్యామి, వివేకదాయి, శృణు, సుమతే. (పదవిభాగం చేయటం వస్తే, సంధివిషయాలు సులభంగ తెలుస్తాయి.)**

**టీక:**

**సుమతే=మంచి బుద్ధి కలవాడా!, శృణు= విను.( ఈ వాక్యం ప్రతి శ్లోకం టీకకూ ముందు చేర్చుకోవాలి. ఒక్కొక్కసారి శృణు అనేది ఉండదు.)**

**శ్రీరామస్య-దయాయాః = శ్రీరాముడి దయ వలన;**

**వివేక-దాయి = వివేకాన్ని ఇచ్చేది;**

**జన-సంస్తవనీయ-నీతిశాస్త్రమ్, ఇదమ్ = జనుల మెచ్చదగినది, ఐన ఈ నీతిశాస్త్రాన్ని;**

**శ్రుతి-పేయ-లలిత-వాగ్భిః = చెవులకు ఇంపైన తేలిక మాటలతో;**

**వక్ష్యామి, శృణు = చెప్పబోతున్నాను, విను.**

**దీనిలో నామవాచకాలు:**

**శ్రీః (ఈ. స్త్రీ.) = లక్ష్మి, సంపద, శుభం.**

**శ్రీః, శ్రియౌ, శ్రియః (ప్రథమా. ప్రథమావిభక్తిః అని అనవచ్చు, ప్రథమవిభక్తిః అని కుడ**

అనవచ్చు.).

రామః – (అ. పుం.) = రాముడు.

రామః, రామౌ, రామాః (ప్రథమా)

రామస్య, రామయోః, రామాణామ్ (షష్ఠీ).

జనః (అ. పుం.) = మనిషి, లోకుడు, వ్యక్తి.

జనః, జనౌ, జనాః (ప్రథమా)

జనేన, జనాభ్యామ్, జనైః ( తృతీయా).

దయా (ఆ. స్త్రీ.) = దయ, కరుణ, జాలి.

దయా, దయే, దయాః (ప్రథమా)

దయాయాః, దయాభ్యామ్, దయాభ్యః (ఆ. స్త్రీ-పంచమీ).

నీతిః (ఇ.. స్త్రీ.) = విధానము, మంచిమార్గము, నయము.

నీతిః, నీతీ, నీతయః (ప్రథమా)

నీతేః, నీత్యోః, నీతీనామ్(షష్ఠీ).

శాస్త్రమ్ (అ. న.) = చట్టము, స్మృతి, శాసనము, విద్య.

శాస్త్రమ్. శాస్త్రే, శాస్త్రాణి (ప్రథమా).

శ్రుతిః (ఇ.స్త్రీ.)

శ్రుతిః, శ్రుతీ, శ్రుతయః (ప్రథమా) = చెవి, వీను.

శ్రుత్యా, శ్రుతిభ్యామ్, శ్రుతిభిః ( తృతీయా)

వాక్ (చ. స్త్రీ.) = మాట, పలుకు

వాక్, వాచౌ, వాచః (ప్రథమా)

వాచా, వాగ్భ్యామ్, వాగ్భిః ( తృతీయ).

వివేకః (అ. పుం.) = తెలివి, మంచిచెడులు తెలియుట.

వివేకః, వివేకౌ, వివేకాః (ప్రథమా)

వివేకమ్, వివేకౌ, వివేకాన్ (ద్వితీయా).

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

స్తవనీయః(అ. పు.) = పొగడదగ్గది.

స్తవనీయః(అ. పు. ), స్తవనీయా(ఆ. స్త్రీ), స్తవనీయమ్ (అ. న.)

స్తవనీయమ్, స్తవనీయే, స్తవనీయాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

పేయః (అ.పుం) = త్రాగదగ్గది

పేయః (అ.పుం), పేయా (ఆ.స్త్రీ), పేయమ్ (అ.న).

పేయా, పేయే, పేయాః (ఆ. స్త్రీ.- ప్రథమా, ద్వితీయా)

లలితః (అ.పు) = మృదువైనది

లలితః (అ.పు), లలితా (ఆ.స్త్రీ), లలితం(అ.న).

లలితా, లలితే, లలితాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

దాయీ(న.పు) = ఇచ్చునది

దాయీ(న.పు), దాయినీ(ఈ.స్త్రీ), దాయి(న. న.)

దాయి, దాయినీ, దాయీని (న. న.- ప్రథమా, ద్వితీయా)

సుమతిః (

. పుం.) = మంచి బుద్ధిగలవాడు.

సుమతిః, సుమతీ, సుమతయః (

. పుం. ప్రథమా)

హే సుమతే, హే సుమతీ, హే సుమతయః ( సం. ప్ర.)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

ఇదమ్  ( మ. న - ఇదమ్ శబ్దః )

ఇదమ్ , ఇమే, ఇమాని (మ. న - ఇదమ్ శబ్దః- ప్రథమా,ద్వితీయా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

వక్ష్యామి ( వద-లృట్ - పర-ఉత్తమపురుష)

వక్ష్యామి, వక్ష్యావః, వక్ష్యామః (లృట్-ఉత్తమపురుష.)

శృణు ( శ్రు – లోట్ – పర –మధ్యమపురుష)

శృణు, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో సమాసాలు:

జనైః సంస్తవనీయమ్,జనసంస్తవనీయమ్= జనులచేత పొగడదగ్గది, జనసంస్తవనీయమ్.

నీతేః శాస్త్రమ్, నీతిశాస్త్రమ్.= నీతియొక్క శాస్త్రము, నీతిశాస్త్రమ్

జనసంస్తవనీయం చ నీతిశాస్త్రమ్ చ తత్, జనసంస్తవనీయనీతిశాస్త్రమ్ =

జనసంస్తవనీయమైన నీతిశాస్త్రము, జనసంస్తవనీయనీతిశాస్త్రమ్.

శ్రుతిభ్యామ్ పేయా, శ్రుతిపేయా= శ్రుతులచేత పేయ ఐనది, శ్రుతిపేయా = చెవులకు ఇంపైనది

(శ్రుతిభ్యామ్ అనేది ద్వివచనం.).

శ్రుతిపేయా చ లలితా చ సా వాక్, శ్రుతిపేయలలితవాక్ = శ్రుతిపేయలలిత ఐన వాక్,

శ్రుతిపెయలలితవాక్ = చెవులకు ఇంపైన,మృదువైన, మాట .

శ్రుతిపేయలలితవాగ్భిః = చెవులకింపైన మృదువైన పదాలతో

వివేకస్య దాయి, వివేకదాయి = వివేకమును ఇచ్చునది, వివేకదాయి.

కొన్ని వివరాలు:

దయాయాః+జన = దయాయా జన (విసర్గసంధి.)

ఈ భాషలో విసర్గసంధి బహురూపధారి. దాని వివరాలు వేరే సందర్భంలో.

వాగ్భిః+వక్ష్యామి = వాగ్భిర్వక్ష్యామి –విసర్గసంధి (రేఫాదేశం). అ, ఆ, తప్ప మిగిలిన అచ్చులమీది విసర్గ తరువాత, అచ్చులుగాని కొన్ని హల్లులుగాని వచ్చినప్పుడు, ఆ విసర్గకు మారుగా రేఫాదేశం వస్తుంది.

సంస్తవనీయ లో సం ఉపసర్గ. ఉపసర్గలు పదాల ముందు చేరటంవలన ఆ పదాల అర్థం

ఒక్కొక్కసారి మారదు, ఒక్కొక్కసారి మారుతుంది. ఇక్కడ మారలేదు. స్తవ అన్నా సంస్తవ అన్నా అర్థం ఒకటే.

ఉపసర్గలు ముందు చేరటంవలన ధాతువులకు చేరే క్త్వా (త్వా) అనే ప్రత్యయం ల్యప్(య) గా మారుతుంది. ఉదా: లిఖిత్వా, ఆలిఖ్య

2. బంధుమవసరాప్రాప్తం , సశ్రద్ధారాద్ధ మవరదం దేవమ్,
   మందగతి మశ్వ మాజౌ, నిశ్శంకం త్యజ సుఖాయ శృణు సుమతే

మూలం:

అక్కరకు రాని చుట్టము,మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమునఁ దా
నెక్కినఁ బారని గుర్రము, గ్రక్కున విడువంగవలయుఁ గదరా సుమతీ!

<u>పదవిభాగం</u>:

బంధుమ్, అవసర-అప్రాప్తమ్, స-శ్రద్ధా-ఆరాధమ్, అ-వరదమ్, దేవమ్, మంద-గతిమ్, అశ్వమ్, ఆజౌ, నిః-శంకమ్, త్యజ, సుఖాయ, సుమతే!

టీక:

అవసర-అ-ప్రాప్తమ్, బంధుమ్ = (అక్కర పడ్డప్పుడు) తగిన సమయానికి రాని చుట్టాన్ని;

అవసరః అంటే సమయం/సందర్భం అని అర్థం. మనం ఆవశ్యకం/కావలసినది అనే అర్థంలో వాడుతూ ఉన్నాము.

స-శ్రద్ధా-ఆరాద్ధమ్, అ-వరదమ్, దేవమ్=శ్రద్ధతో కొలిచినా, వరం ఈయని దేవుడిని;

ఆజౌ, మంద-గతిమ్, అశ్వమ్ = యుద్ధంలో చురుకుగా నడవని గుర్రాన్ని;

సుఖాయ = నీ మేలు కోసం;

నిః-శంకమ్, త్యజ, = అనుమానం లేకుండ వదలిపెట్టు.

( పైన చెప్పిన వాటిని వదలితే మంచిదని భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

బంధుః (ఉ. పుం.) = చుట్టము. (చుట్టలు  అని  కావ్యభాషలో వాడుక.)

బంధుః, బంధూ, బంధవః (ప్రథమా)

బంధుమ్, బంధూ, బంధూన్ (ద్వితీయా)

అవసరః (అ. పుం.) = సమయము, సందర్భము.

అవసరః, అవసరౌ, అవసరాః (ప్రథమా)

అవసరే, అవసరయోః, అవసరేషు (సప్తమీ)

శ్రద్ధా (ఆ. స్త్రీ.) = ఇష్టము, ఆసక్తి, ఆస్థ.

శ్రద్ధా, శ్రద్ధే, శ్రద్ధాః (ప్రథమా)

శ్రద్ధయా, శ్రద్ధాభ్యామ్, శ్రద్ధాభిః (తృతీయా)

దేవః (అ. పుం.) = వేలుపు, జేజే, దేవుడు.

దేవః, దేవౌ, దేవాః (ప్రథమా)

దేవమ్, దేవౌ, దేవాన్ (ద్వితీయా)

గతిః (

. స్త్రీ.) = నడక

గతిః, గతీ, గతయః (ప్రథమా)

గతిమ్ గతీ, గతీః (ద్వితీయా)

అశ్వః (అ. పుం.) = గుర్రము.

అశ్వమ్, అశ్వౌ, అశ్వాన్ (అ. పు. ద్వితీయా)

ఆజౌ. ఆజ్యోః, ఆజిషు (

. స్త్రీ-సప్తమీ)

శంకా = సందేహము,

శంకా, శంకే, శంకాః (ఆ. స్త్రీ-ప్రథమా)

సుఖమ్ (అ. న.) = సుఖము

**సుఖమ్, సుఖే, సుఖాని (ప్రథమా)**

**సుఖాయ, సుఖాభ్యామ్, సుఖేభ్యః (అ. న-చతుర్థీ)**

**<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:**

**ప్రాప్తః (అ. పుం.)= వచ్చినది, దొరకినది.**

**ప్రాప్తః (అ.పుం), ప్రాప్తా (ఆ'.స్త్రీ), ప్రాప్తమ్ (అ.న)**

**ప్రాప్తమ్, ప్రాప్తౌ, ప్రాప్తాన్ (అ. పుం.- ద్వితీయా)**

**అప్రాప్తః (అ. పుం.) = రానివాడు**

**అప్రాప్తః, అప్రాప్తౌ, అప్రాప్తాః (అ. పు.- ప్రథమా)**

**అప్రాప్తమ్, అప్రాప్తౌ, అప్రాప్తాన్ (అ. పు. ద్వితీయా) = రానివానిని**

**ఆరాద్ధః (అ. పుం.) = పూజింపబడినది.**

**ఆరాద్ధః (అ.పుం), ఆరాద్ధా (ఆ.స్త్రీ), ఆరాద్ధమ్ (అ.న) = పూజించబడినది.**

**ఆరాద్ధః, ఆరాద్ధౌ, ఆరాద్ధాః (ప్రథమా)**

**ఆరాద్ధమ్,** ఆరాద్ధౌ, ఆరాద్ధాన్ (అ. పుం. ద్వితీయా) **= ఆరాధింపబడ్డవానిని.**

**వరదః** (అ. పుం.) **= వరములను ఇచ్చు**వాడు

**వరదః (అ.పుం), వరదా (ఆ.స్త్రీ), వరదమ్ (అ.న)**

వరదః, వరదౌ, వరదాః (అ. పుం.- ప్రథమా)

**వరదమ్, వరదౌ, వరదాన్ (అ. పుం. ద్వితీయా)**

**మందః** (అ. పుం.)**= వేగములేనిది, నెమ్మది ఐనది.**

**మందః** (అ.పుం)**, మందా** (ఆ.స్త్రీ)**, మందమ్** (అ.న)**.**

మందా, మందే, మందాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

**మందగతిః (. పుం.) ఇది బహువ్రీహిసమాసం, పుంలింగం.**

**మందగతిః, మందగతీ , మందగతయః (ప్రథమా)**

మందగతిమ్, మందగతీ, మందగతీన్ (ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

త్యజ  ( త్యజ – లోట్ – పర –మధ్యమపురుష )

త్యజ/త్యజతాత్, త్యజతమ్. త్యజత (లోట్-మధ్యమపురుష))

శృణు ( శ్రు –లోట్ – పర –మధ్యమపురుష )

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

సశ్రద్ధమ్

శ్రద్ధయా సహితమ్ యథా తథా, సశ్రద్ధమ్ = శ్రద్ధతో కూడినది ఎట్లో అట్లు, సశ్రద్ధమ్.

అవ్యయం, క్రియావిశేషణం.

నిశ్శంకమ్

నిర్గతా శంకా యథా తథా, నిశ్శంకమ్ =  శంక లేకుండ ఎట్లో అట్లు, నిశ్శంకమ్.  అవ్యయం, క్రియావిశేషణం.

దీనిలో సమాసాలు:

అవసరాప్రాప్తః.

న ప్రాప్తః ఇతి అప్రాప్తః = ప్రాప్తుడు కానివాడు అప్రాప్తః = రానివాడు.

అవసరే అప్రాప్తః, అవసరాప్రాప్తః = అవసరంలో/ సమయంలో రానివాడు, అవసరాప్రాప్తః.

సశ్రద్ధారాద్ధః

శ్రద్ధయా సహితం యథా తథా, సశ్రద్ధమ్ = శ్రద్ధతో కూడినది ఎట్లో అట్లు, సశ్రద్ధమ్.

సశ్రద్ధమ్ ఆరాద్ధః = సశ్రద్ధముగా ఆరాద్ధుడు,  సశ్రద్ధారాద్ధః.

అవరదమ్

వరం దదాతి ఇతి, వరదః = వరమును ఇచ్చువాడు, వరదః.

న వరదః ఇతి, అవరదః = వరదుడు కానివాడు, అవరదః..

**మందగతిః**

**మందా గతిః యస్య సః, మందగతిః = మంద ఐన గతి దేనికో అది/వాడు, మందగతిః.**

**మందగతిః = నిదానమైన నడక కలది/కలవాడు.**

**<u>కొన్ని వివరాలు</u>:**

అవసర+అప్రాప్తః =అవసరాప్రాప్తః (సవర్ణదీర్ఘం)

సశ్రద్ధ-ఆరాద్ధః = సశ్రద్ధారాద్ధః (సవర్ణదీర్ఘం)

**సశ్రద్ధమ్ లో స అనేది సహ (=తో) అనే అవ్యయానికి మారురూపం.**

**అప్రాప్తమ్, అవరదమ్ అనే మాటలలో ఉన్న అ, న (=కాదు, లేదు) అనే అవ్యయానికి మారురూపం.**

**ఆరాద్ధః లో ఆ, నిశ్శంకమ్ లో నిః , ఉపసర్గలు.**

**మందగతిః = మందా గతిః యస్య సః =మందమైన గతి దేనికో అది మందగతిః.**

**అప్రాప్తః = న ప్రాప్తః = ప్రాప్తుడు కానివాడు. నఞ్ తత్పురుష సమాసం.**

**అవరదః =న-వరదః = వరదుడు కానివాడు. నఞ్ తత్పురుష సమాసం.**

**మూలంలో చుట్టముస్, వేల్పుస్, గుర్రముస్ అని మూడు వస్తువులు ద్వితీయా విభక్తిలో ఉన్నాయి. వాటి'ని' వదలాలి (నిస్, నుస్, లస్...) . ఈ అర్థానికి సంస్కృతంలో కూడ ద్వితీయా విభక్తినే వాడుతాము గాబట్టి, సంస్కృతంలో అనువాదంలో కూడ చూడండి – బంధుమ్, దేవమ్, గుర్రమ్ అని ద్వితీయా విభక్తిలోనే ఉన్నాయి.**

**సాధారణంగా, తెలుగులో ఏ అర్థంలో ఏ విభక్తిని వాడుతామో, సంస్కృతంలో కూడ ఆ అర్థంలో ఆ విభక్తినే వాడుతాము. ఒక్కొక్కచోట కొద్దిగా మారుతుంది. నిన్న చూచిన మొదటి పద్యంలో చూడండి. తెలుగులో, " రాముని దయచేతను = రామునియొక్క దయచేతను".రామశబ్దానికి షష్ఠి, దయాశబ్దానికి తృతీయ ఉన్నాయి. దీనికి అనువాదం ఏం**

ఉండాలి? ‘రామస్య దయయా’ అనికదా! అదైనా ఒప్పేకాని, తెలుగు తృతీయకు (చేత,తో) కరణార్థమే కాక, హేత్వర్థం (వలన)కూడ ఉందికనుక, మనకు ఇక్కడ హేత్వర్థం ముఖ్యం కాబట్టి, అనువాదవాక్యంలో, రామశబ్దానికి షష్ఠి, దయాశబ్దానికి పంచమి, వాడాము. కాబట్టి, ‘రామస్య దయాయాః = రాముని దయవలన’ అని వస్తుంది. ఇలా అభ్యాసం చేస్తూ ఉంటే స్వయంగా వ్రాయటం చాలా త్వరగా అలవాటౌతుంది.

పైగా, తెలుగులో మనం చిన్నప్పుడు నేర్చుకొన్న ఏడు విభక్తిప్రత్యయాలలో కనబడనివాటిని కొన్నిటిని విభక్తులలాగా వాడుతాము. ఉదా:- కోసం, మీద, పట్ల, పొంటె... మొదలైనవి. ప్రసక్తి వచ్చినప్పుడు వాటిని గురించి చూద్దాం.

3. భృతి మర్థితో ఽప్యదాతా స్వామీ యది, తస్య సేవనా దసతః,
సుధియా మాశ్రిత్యవృషౌ కృషివృత్తి ర్వరమతీవ శృణు సుమతే
( బలినౌ గావౌ బద్ధ్వా, క్షేత్రం కృష్ట్వా ఽపి జీవతాత్ సుమతే )

మూలం:

అడిగిన జీతం బీయని మిడిమేలపు దొరను‹ గొల్చి మిడుగుటకంటెన్
వడిగల యెద్దుల‹ గట్టుక మడి దున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ
(కట్టుకొని, దున్నుకొని అనటానికి కట్టుక, దున్నుక అనేవి వాడుకరూపాలు.)

పదవిభాగం:

భృతిమ్, అర్థితః, అపి, అ-దాతా, స్వామీ, యది, తస్య, సేవనాత్, అసతః, సుధియామ్, ఆశ్రిత్య, వృషౌ, కృషి-వృత్తిః, వరమ్, అతీవ, శృణు, సుమతే.

టీక:

స్వామీ, భృతిమ్, అర్థితః, అపి, అ-దిత్సుః, యది =తన యజమానుడు, జీతం అడిగినప్పటికీ ఇవ్వదలచుకొనేవాడు కాకపోతే;
అ-సతః, తస్య, సేవనాత్ = చెడ్డవాడైన అతడిని కొలిచేకంటె;

వృషౌ, ఆశ్రిత్య, కృషి-వృత్తిః, = రెండు ఎద్దులను ఆశ్రయించి, వ్యవసాయం చేసుకొని బ్రదుకటం;

సుధియామ్, అతీవ, వరమ్ = తెలివిగలవాళ్ళకు ఎంతో మేలు.

పట్టించుకోని వాడి దగ్గర పని చేయటంకంటె సొంతంగా ఎలా బతికినా మేలే.

(పైన కుండలిలో కొంత అనువాదం అధికంగా ఉందికదా! దానిని చూడండి ఒకసారి. అంతే.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

భృతిః (. స్త్రీ.) = కూలి, జీతం.

భృతిః, భృతీ, భృతయః (ప్రథమా)

భృతిమ్, భృతీ, భృతీః (ద్వితీయా)

దాతా (ఋ. పుం.) = ఇచ్చేవాడు

దాతా, దాతారౌ, దాతారః (ప్రథమా)

స్వామీ (న. పుం.) = అధికారి/యజమానుడు.

స్వామీ, స్వామినౌ, స్వామినః (ప్రథమా)

సేవనమ్ (అ. న.) = సేవించటం.

సేవనమ్, సేవనే, సేవనాని (ప్రథమా)

సేవనాత్, సేవనాభ్యామ్, సేవనేభ్యః (పంచమీ)

సుధీః (ఈ. పుం.) = పండితుడు, మంచి బుద్ధిగలవాడు.

సుధీః, సుధియౌ, సుధియః (ప్రథమా)

సుధియః, సుధియోః, సుధియామ్ (షష్ఠీ)

వృషః (అ. పుం.) =ఎద్దు

వృషః, వృషౌ, వృషాః (ప్రథమా)

వృషమ్,వృషౌ, వృషాన్ (ద్వితీయా)

కృషిః (ఇ. స్త్రీ.) = వ్యవసాయము

కృషిః, కృషీ, కృషయః (ప్రథమా)

వృత్తిః (ఇ. స్త్రీ.) = వృత్తి, జీవనమార్గం, ( నడవడిక అని కూడ )

వృత్తిః, వృత్తీ, వృత్తయః (ప్రథమా)

గౌః (ఓ. పుం.) =ఎద్దు

గౌః, గావౌ, గావః  (ప్రథమా)

గామ్, గావౌ, గాః (ద్వితీయా)

క్షేత్రమ్ (అ. న.) = చేను

క్షేత్రమ్, క్షేత్రే, క్షేత్రాణి (ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

అసత్ (త. పుం.) = చెడ్డది.

అసన్ (త.పుం), అసతీ (ఈ.స్త్రీ), అసత్ (త.న) .

అసన్, అసంతౌ, అసంతః (త. పు- ప్రథమా)

అసతః, అసతోః, అసతామ్ (త. పు-షష్ఠీ)

అర్థితః (అ.పుం) = అడుగబడినది

అర్థితః (అ.పుం), అర్థితా (ఆ.స్త్రీ), అర్థితమ్ (అ.న).

అర్థితః, అర్థితౌ, అర్థితాః (అ. పు-ప్రథమా)

బలీ (న. పుం.) = బలం గలది

బలీ (న. పుం.), బలినీ (ఈ. స్త్రీ.), బలి (న. పుం.)

బలీ, బలినౌ, బలినః  (న. పుం. - ప్రథమా)

బలినమ్, బలినౌ, బలినః (న. పుం. - ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

సః (ద. పుం.- తత్ శబ్దః )

సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః – ప్రథమా)

**తస్య, తయోః, తేషామ్ (ద. పుం.-తత్ - శబ్దః-షష్ఠీ)**

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**యది = ఐతే గనుక, ఐతే,ఒకవేళ**

**అపి = కూడ, ఐనా**

**వరమ్ = మేలు.**

**అతీవ = మిక్కిలి**

**ఆశ్రిత్య = ఆశ్రయించి**

**బద్ధ్వా = కట్టి,**

**కృష్ట్వా = దున్ని, లాగి**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**శృణు ( శ్రు -పర- లోట్-మధ్యమపురుష)**

**శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)**

**గమనించండి, ప్రధానవాక్యంలో క్రియాపదం లేదు. కుండలిలో ఇచ్చిన వాక్యంలో మాత్రం రెండు అసమాపకక్రియాపదాలు, ఒక సమాపకక్రియాపదం, ఉన్నాయి.)**

**జీవతాత్ (జీవ-పర-లోట్-మధ్యమపురుష)**

**జీవ/జీవతాత్, జీవతం, జీవత (లోట్-మధ్యమపురుష)**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**అర్థితః+అపి = అర్థితోఽపి ( విసర్గసంధి - ఓకారాదేశం).**

**అకారపూర్వకవిసర్గ తరువాత అకారం ఉంటే, ఆ విసర్గకు ఓకారం ఆదేశం ఔతుంది, రెండవ అకారం లోపిస్తుంది. ఇక్కడమాత్రం అలా లోపించిన అకారానికి గుర్తుగా అవగ్రహం అనే ఽ ను వ్రాస్తారు. దీనిని పాతకాలపు తెలుగు పండితులు పరక అంటారు.**

**అలాగే, ఆ అకారపూర్వకవిసర్గ తరువాత గ, జ, డ, ద, బ, ఘ, ఝ, ఢ, ధ, భ, అనునాసికాలు, అంతస్థాలు, హ – ఇవి ఉన్న కూడ విసర్గలోప-ఓకారాదేశం వస్తుంది.**

సేవనాత్+అసతః = సేవనాదసతః (జశ్త్వం).

వృత్తిః+వరమ్ =వృత్తిర్వరమ్ (విసర్గసంధి-రేఫాదేశం)

అతి+ఇవ =అతీవ (సవర్ణదీర్ఘం)

అదాతా, అసత్ అనే పదాలలోని అ , న (=లేదు/కాదు) అనే అవ్యయానికి మారు రూపం.

ఆశ్రిత్య లో, ఆ ఉపసర్గ.

సుధియామ్ లో , సు అనేది, సుష్ఠు/శోభనమ్ అనే మాటలకు సమాసాలలో వచ్చే మారురూపం. ‘మంచి’ అని అర్థం.

సరే, ఇప్పుడు ఒకసారి క్రిందటి పద్యంలో ఒక ముక్క గుర్తు తెచ్చుకొందాం. ' గ్రక్కున విడువంగవలయుఁ గదరా సుమతీ '. దీనికి సాధారణవాక్యం ఏమిటి? " తొందరగా/వెంటనే వదలాలి కదా! " అని. ఇప్పుడు దీనిని సంస్కృతంలోనికి ఎలా మార్చాలో చూద్దాం.

తొందరగా = తూర్ణం/ శీఘ్రమ్/ఝడితి/అవిలంబమ్.

వదలాలి =త్యజించాలి =త్యజేత్ (ప్రథమపురుష).

కదా = ఖలు /హి/నను.

ఇప్పుడు వాక్యం ఏమౌతుంది? " తూర్ణం త్యజేత్ ఖలు! ". సుకరంగా రాలేదూ! ఇక్కడ మనకు తూర్ణం ఖలు అనే రెండు అవ్యయాలతోను, త్యజేత్ అనే క్రియాపదంతోను పని ఐపోయింది.

ఐతే, ఇది గద్యవాక్యం, సరే. మరి ఈ వాక్యం ఇలానే పద్యంలో ఇముడుతుందా! అది ఈ సందర్భానికి అనవసరం, ఐనా చూద్దాం. ఒకటి రెండు సరైన పదాలు వెనుక ముందు చేర్చుకొని దానిని పద్యంలో ఇమిడించవచ్చు. మనది ప్రస్తుతం ఆర్యాచ్ఛందస్సులో ఉన్న గీతి అనే పద్యం గాబట్టి, 'సుఖాయ తూర్ణం పరిత్యజేత్ సుమతే!' అంటే సరిపోతుంది. సుఖాయ అనే ఒక మాటను, పరి అనే ఒక ఉపసర్గను చేర్చితే, మన సాధారణవాక్యం గీతి పద్యంలో కుదిరింది. పరి అని చేర్చకుంటే, "సుఖాయ తూర్ణం త్యజేత్ సుమతే" అని అది ఆర్యలోనే ఇముడుతుంది. ఇలా ఒక్కొక్క చిన్న విషయం చెప్పుకొంటూ ఉంటే, క్రమేణ

వాక్యాలే కాక పద్యాలు వ్రాయటంకూడ అలవాటౌతుంది. అన్నట్లు, మన అనువాదం ఇలా లేదు చూడండి. అక్కడ క్రియ మధ్యమపురుషలో పెట్టానుగాబట్టి , ఆ నిర్మాణం వేరు.

4. దేవస్వనిర్వహణ, మతి- కృపణాం సేవాం చ కుజనమైత్రీం చ,
   అసహాయం గహనాయన-సంచరణం మా కురుష్వ, శృణు సుమతే!

**మూలం:**

**అడియాస కొలువు గొలువకు,గుడి మణియము సేయఁబోకు, కుజనులతోడన్**
**విడువక కూరిమి సేయకు, మడవినిఁ దోడరయ కొంటి నరుగకు సుమతీ!**

**పదవిభాగం:**

**దేవ-స్వ-నిర్వహణమ్, అతి-కృపణామ్, సేవామ్, చ, కుజన-మైత్రీమ్, చ,**
**అ-సహాయమ్, గహన-అయన-సంచరణమ్, మా, కురుష్వ, శృణు, సుమతే.**

**టీక:**

**దేవస్వ-నిర్వహణమ్ = దేవుడి సొత్తును నిర్వహించటాన్ని;**
**అతి-కృపణామ్, సేవామ్, చ = మరీ దిక్కుమాలిన కొలువును (ఉద్యోగాన్ని);**
**కుజన-మైత్రీమ్, చ = చెడువాళ్ళతో స్నేహాన్ని;**
**అ-సహాయమ్, గహన-అయన-సంచరణమ్ = తోడు లేకుండ అడవిదారులలో తిరగటము;**
**మా కురుష్వ = చేయకు . (పైన చెప్పినవి చేయవద్దు అని.)**

**దీనిలో నామవాచకాలు:**

**దేవః – (అ. పుం.) = దేవుడు.**

**దేవః, దేవౌ, దేవాః (ప్రథమా)**

**దేవస్య, దేవయోః, దేవానామ్ (షష్ఠీ)**

**నిర్వహణమ్ (అ. న.) = నిర్వహించుట, నెరవేర్చటం,**

**నిర్వహణమ్, నిర్వహణే, నిర్వహణాని (ద్వితీయా)**

**సేవా (ఆ. స్త్రీ.) = కొలువు. ఉద్యోగం.**

సేవా, సేవే, సేవాః (ప్రథమా)

సేవామ్, సేవే, సేవాః (ద్వితీయా)

కుజనః (అ. పుం.) = చెడ్డవాడు.

కుజనః, కుజనౌ, కుజనాః ( ప్రథమా)

కుజనేన, కుజనాభ్యామ్, కుజనైః (తృతీయా)

మైత్రీ (ఈ. స్త్రీ.) = చెలిమి

మైత్రీ, మైత్ర్యౌ, మైత్ర్యః (ప్రథమా)

మైత్రీమ్, మైత్ర్యౌ, మైత్రీః (ద్వితీయా)

గహనమ్ (అ. న.) = అడవి

గహనమ్, గహనే, గహనాని (ప్రథమా)

గహనస్య, గహనయోః, గహనానామ్ (షష్ఠీ)

గహనే, గహనయోః, గహనేషు (అ. న.- షష్ఠీ)

అయనమ్ (అ. న.) = దారి, మార్గము.

అయనమ్, అయనే, అయనాని (అ. న – ప్రథమా)

అయనే, అయనయోః, అయనేషు (అ. న – సప్తమీ)

సంచరణమ్ (అ. న.) = తిరగటం, ప్రయాణించటం.

సంచరణమ్, సంచరణే, సంచరణాని (ప్రథమా)

సంచరణమ్, సంచరణే, సంచరణాని (ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

స్వః (అ.పు) = సొంతది, సొత్తు, సొమ్ము.

స్వః (అ.పు), స్వా (ఆ.స్త్రీ), స్వమ్ (అ.న)

స్వమ్, స్వే, స్వాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కృపణః (అ.పు) = దీనమైనది

కృపణః (అ.పు), కృపణా (ఆ.స్త్రీ), కృపణమ్ (అ.న)

కృపణా, కృపణే, కృపణాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

కృపణామ్, కృపణే, కృపణాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

కురుష్వ ( కృ – లోట్ – ఆత్మ -మధ్యమపురుష)

కురుష్వ, కుర్వాథామ్, కురుధ్వమ్ (లోట్-మధ్యమపురుష))

శృణు  ( శ్రు – లోట్ – పర - మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో సమాసాలు:

దేవస్వనిర్వహణమ్

దేవస్య స్వమ్, దేవస్వమ్ = దేవునియొక్క స్వము/సొమ్ము, దేవస్వమ్.

దేవస్వస్య నిర్వహణమ్, దేవస్వనిర్వహణమ్ = దేవస్వముయొక్క నిర్వహణము, దేవస్వనిర్వహణమ్.

కుజనమైత్రీ

కుజనైః మైత్రీ , కుజనమైత్రీ = కుజనులతో మైత్రి, కుజనమైత్రీ.

గహనాయనసంచరణమ్

గహనస్య/గహనే అయనమ్, గహనాయనమ్ = గహనముయొక్క/గహనమునందు అయనము, గహనాయనమ్.

గహనాయనే సంచరణమ్, గహనాయనసంచరణమ్ = గహనాయనమునందు సంచరణము, గహనాయనసంచరణమ్ =అడవియొక్క దారిలో నడచుట/తిరుగుట

అసహాయమ్

సహాయః న అస్తి యథా తథా,అసహాయమ్=సహాయుడు లేకుండ ఎట్లోఅట్లు,అసహాయమ్.

దీనిలో అవ్యయాలు:

చ = కూడ

మా  = వద్దు

అసహాయమ్ = సహాయుడు లేనట్లుగా

సహాయః న అస్తి యథా తథా, అసహాయమ్ = సహాయుడు లేకుండ ఎట్లో అట్లు.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

గహన+అయనమ్ = గహనాయనమ్ (సవర్ణదీర్ఘం)

అతికృపణ శబ్దంలోని అతి , ఆశ్రిత్య శబ్దం లోని ఆ, సంచరణ శబ్దంలోని సం, నిర్వహణం లోని నిర్, ఉపసర్గలు.

అసహాయమ్ లోని అ , న (=లేదు, కాదు) అనే అవ్యయానికి మారు రూపం.

కుత్సితమ్ (=చెడ్డ) అనే విశేషణానికి కు అనే రూపాంతరం, సమాసాలలో వస్తుంది. కుమతి లోని కు అదే.

ఏదైనా విషయం కఠినంగా ఉండి అర్థం కాకపోతే, ‘ఇది చాల గహనంగా ఉంది.’ అంటాం. అడవిలో దారి తెలియనట్లు, ఏమీ అర్థం కాని దానిని అలా అంటారు.

ఇప్పుడు ఒకసారి, మూడవ పద్యానికి కుండలిలో ఇచ్చిన రెండవ అనువాదాన్ని చూడండి.

" బలినౌ గావౌ బద్ధ్వా క్షేత్రం కృష్ట్వాఽపి జీవతాత్ సుమతే ".

దీనికి మూలం.

"వడిగల యెద్దులఁ గట్టుక మడి దున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ".

దీని అర్థం:-  'బలంగల ఎద్దులను కట్టి చేనిని దున్నుకొని బ్రదుకవచ్చు.'

ఏ తెలుగుమాటలు అనువాదంలోనికి ఏ శబ్దాలగా వచ్చాయో చూద్దాం.

వడిగల = బలినౌ (బలంగలవాటిని.  ద్వివచనం)

ఎద్దులన్ = గావౌ (ఎద్దులను. ద్వివచనం)

కట్టుక = బద్ధ్వా ( కట్టి/కట్టుకొని. క్రియాపదం, అసమాపకం, అవ్యయం.)

మడిస్ = క్షేత్రం (చేనిని)

దున్ని/దున్నుకొని = కృష్ట్వా.

బ్రదుకవచ్చు = జీవతాత్ = నీవు బ్రదుకుము/బ్రదుకవలెను/బ్రదుకవచ్చు. (జీవ-లోట్-పర-మధ్యమపురుష. ప్రథమపురుషకూడ ఔతుంది.)

బలినౌ గావౌ బద్ధ్వా క్షేత్రమ్ కృష్ట్వా అపి జీవతాత్. ఇదీ వాక్యం. ఒక సాధారణ గద్యవాక్యం లాగానే ఉందికదా!

ఇలా పరిశీలనచేసి నేర్చుకోవటం కోసమే ఈ రెండవ అనువాదాన్ని యథామూలం వ్రాసి చూపాను.

5. మృదువాగ్రహితో మౌనీ చలితాచలితాధరోఽధికారరుజా
   బధిరాంధశవసమానో యస్తద్దర్శన మఘాయ, శృణు సుమతే!

మూలం:

అధరము గదలియుఁ గదలక మధురములగు భాష లుడిగి మౌనవ్రతుడౌ
యధికారరోగపీడిత బధిరాంధకశవముఁజూడ పాపము సుమతీ!
(మూలంలో, అంధక=అంధ.)

పదవిభాగం:

మృదు-వాక్-రహితః, మౌనీ, చలిత-అచలిత-అధరః, అధికార-రుజా, బధిర-అంధ-శవ-సమానః, యః, తత్-దర్శనమ్, అఘాయ, సుమతే

టీక:

మృదు-వాక్-రహితః = మంచిమాటలు లేని (పలకని) వాడు;

మౌనీ = మాటలాడనివాడు;

చలిత-అచలిత-అధరః= పెదవి కదలీ కదలనివాడు;

అధికార-రుజా=అధికారం అనే రోగంతో;

బధిర-అంధ-శవ-సమానః= చెవిటివానితోను, గుడ్డివానితోను, శవంతోను సమానమైనవాడు; యః=ఎవడో;

తత్-దర్శనమ్ = వానిని చూడటం (కలవటం);

అఘాయ= పాపం కోసమే (అధికారమదం ఎక్కిన వాడిని చూస్తే పాపమే.)

భవతి=ఔతుంది అని క్రియాపదాన్ని పెట్టుకోవాలి. ఇలా, వాక్యంలో లేని పదాన్ని అవసరార్థం అన్వయంలో చేర్చుకోవటాన్ని, అధ్యాహారం అంటారు.

దీనిలో నామవాచకాలు:

వాక్ (చ. స్త్రీ). = పలుకు, మాట.

వాక్, వాచౌ, వాచః (ప్రథమా)

వాచా, వాగ్భ్యామ్, వాగ్భిః (తృతీయా)

అధరః (అ. పు.) = క్రింది పెదవి.

అధరః, అధరౌ, అధరాః (ప్రథమా)

అధికారః (అ. పు.) = పదవిలో ఉండటం, అధికారం.

అధికారః, అధికారౌ, అధికారాః (ప్రథమా)

రుక్ (జ. స్త్రీ) = రోగము.

రుక్, రుజౌ, రుజః (జ. స్త్రీ.- ప్రథమా)

రుజా, రుగ్భ్యామ్, రుగ్భిః. (తృతీయా)

శవమ్ (అ. న.) = పీనుగు. ఇది పుంలింగంకూడ, శవః అని.

శవమ్, శవే, శవాని (ప్రథమా)

అఘమ్ (అ. న.) = పాపము.

అఘమ్, అఘే, అఘాని (ప్రథమా, ద్వితీయా)

అఘాయ, అఘాభ్యామ్, అఘేభ్యః (అ. న.- చతుర్థీ)

దీనిలో విశేషణాలు:

మృదుః (ఉ. పు.) = మెత్తనిది

మృదుః (ఉ.పుం), మృద్వీ (ఈ.స్త్రీ), మృదు (ఉ.న)

మృద్వీ, మృద్వ్యౌ , మృద్వ్యః (ఈ. స్త్రీ. ప్రథమా)

రహితః = ఒకానొక వస్తువు తనలో లేనిది/ఉండనిది.

రహితః (అ.పుం), రహితా (ఆ.స్త్రీ), రహితమ్ (అ.న)

రహితః, రహితౌ, రహితాః (అ. పుం. ప్రథమా)

మౌనీ (న. పుం.) = మౌనంగలవాడు, మాటలాడనివాడు.

మౌనీ (న..పుం), మౌనినీ (ఈ.స్త్రీ), మౌని (.న)

మౌనీ, మౌనినౌ, మౌనినః (న. పుం. ప్రథమా)

చలితః (అ. పుం.)=- కదలినది.

చలితః (అ.పుం). చలితా (ఆ.స్త్రీ), చలితం(అ.న)

చలితః, చలితౌ, చలితాః (అ. పుం. ప్రథమా)

అచలితః (అ. పుం.)= కదలనిది

అచలితః (అ.పుం), అచలితా (ఆ.స్త్రీ), అచలితం (అ.న)

అచలితః, అచలితౌ, అచలితాః (అ. పుం. ప్రథమా)

చలితాచలితః (అ. పుం.) = కదలీకదలనిది.

చలితాచలితః (అ. పుం.), చలితాచలితా (ఆ. స్త్రీ.), చలితాచలితమ్ (అ. న.)

చలితాచలితః, చలితాచలితౌ, చలితాచలితాః (అ. పుం. ప్రథమా)

బధిరః (అ. పుం.) = చెవిటిది.

బధిరః (అ.పుం), బధిరా (ఆ.స్త్రీ), బధిరమ్ (అ.న)

బధిరః, బధిరౌ, బధిరాః (అ. పుం. ప్రథమా)

బధిరమ్/బాధిర్యమ్ అంటే చెవుడు అని అర్థం.

అంధః (అ.పుం.)=గ్రుడ్డిది (అంధస్ అని సకారాంతనపుంసకం ఉన్నది. అన్నం అని అర్థం.)

అంధః (అ.పుం), అంధా (ఆ.స్త్రీ), అంధమ్ (అ.న)

అంధః, అంధౌ, అంధాః (అ. పుం. ప్రథమా)

శవమ్ (అ. న.) = కుణపము, పీనుగు

శవమ్, శవే, శవాని (ఆ. న.- ప్రథమా, ద్వితీయా)

శవేన, శవాభ్యామ్, శవైః (అ. న.- తృతీయా)

సమానః (అ. పుం.) = సమమైనది, తుల్యం.

సమానః (అ.పుం), సమానా (ఆ.స్త్రీ), సమానమ్ (అ.న)

సమానః, సమానౌ, సమానాః (అ. పుం.- ప్రథమా)

సమానమ్, సమానౌ, సమానాన్ (అ. పుం. ద్వితీయాద్వితీయా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

యః (ద. పుం. – యత్ శబ్దః )

యః, యౌ, యే (ద. పుం. – యత్ శబ్దః – ప్రథమా)

సః (ద. పుం.- తత్ శబ్దః)

సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః – ప్రథమా)

తస్య, తయోః, తేషామ్ (ద. పుం.- తత్ శబ్దః –షష్ఠీ)

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

మృదువాగ్రహితః =మృదు-వాక్-రహితః

మృద్వీ చ సా వాక్, మృదువాక్ = మృద్వీ ఐన వాక్, మృదువాక్ =మెత్తనిమాట .

మృదువాగ్భిః రహితః , మృదువాగ్రహితః = మృదువాక్కుచేత రహితుడు, మృదువాగ్రహితః = మృదువాక్కులు లేనివాడు.

చలితాచలితాధరః = చలిత-అచల-అధరః

చలితః చ అచలితః చ, చలితాచలితః = చలితము అచలితము ఐనది, చలితాచలితః.

చలితాచలితః చ అధరః, చలితాచలితాధరః = చలితము అచలితము ఐన అధరము ,

**చలితాచలితాధరః. కదలీ కదలని పెదవి.**

**చలితాచలితాధరః, యస్య అస్తి సః, చలితాచలితాధరః = చలితాచలితాధరము ఎవనికో వాడు, చలితాచలితాధరః = కదలీ కదలనిది ఐన అధరం గలవాడు.**

**అధికారరుక్**

**అధికారః ఏవ రుక్, అధికారరుక్ = అధికారం అనే రుక్, అధికారరుక్.= అధికారం అనే రోగం.**

**బధిరాంధశవసమానః =బధిర-అంధ-శవ-సమానః**

**బధిరః చ అంధః చ శవం చ, బధిరాంధశవాని = బధిరుడు అంధుడు శవము, బధిరాంధశవాని. బధిరాంధశవైః సమానః యః సః , బధిరాంధశవసమానః = బధిరాంధశవాలతో సమానుడు, బధిరాంధశవసమానః = చెవిటివానితో, గ్రుడ్డివానితో, పీనుగుతో సమానుడు .**

**తద్దర్శనమ్ = తత్-దర్శనమ్**

**తస్య దర్శనమ్, తద్దర్శనమ్ = వానియొుక్క దర్శనము, తద్దర్శనమ్** = వానిని చూచుట

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**వాక్+రహితః =వాగ్రహితః (జశ్త్వం)**

**చలిత+అచలితః = చలితాచలితః (సవర్ణదీర్ఘం)**

**అచలిత+అధరః = అచలితాధరః (సవర్ణదీర్ఘం)**

**బధిర+అంధ+బధిరాంధ= (సవర్ణదీర్ఘం)**

**అధరః+అధికార=అధరోఽధికార (విసర్గసంధి)**

యః+తత్ =యస్తత్ (విసర్గసంధి)

తత్+దర్శన = తద్దర్శన (జశ్త్వం)

**అచలిత శబ్దంలోని అ, న (=కాదు, లేదు) అనే అవ్యయానికి మారు రూపం.**

దీనిలో ఉన్న యః, సః అనే రెండు సర్వనామాల ప్రయోగాన్ని చూడండి. సంస్కృతంలో ఈ ప్రయోగం సర్వసాధారణం.మన వాడుకలో లేకపోలేదుగాని,తక్కువ(నీవు ఏది అంటే అదే).

ఉదా :- యః గీతాచార్యః తం నమామి = ఎవడు గీతాచార్యుడో అతడిని ఉద్దేశించి (=అతడికి) నమస్కరిస్తున్నాను.

ఉదా:- యః పఠతి సః వేత్తి = ఎవడు చదువుతాడో వాడు తెలుసుకొంటాడు.

ఈ యత్తచ్ఛబ్దాలు (యః, సః), రెండూ ఒకే లింగంలోనే ఉండాలికాని, ఏ విభక్తిలోనైనా ఉండవచ్చు .

ఉదా:- యస్మై దదాతి సః న ఆదదాతి =ఎవడికొరకు (=ఎవడికైతే) ఇస్తున్నాడో వాడు తీసుకోవటం లేదు.

యామ్ ఆహ్వయతి సా ఆగచ్ఛతు = ఎవతెను (=ఎవరిని) పిలుస్తున్నాడో ఆమె రావాలి.

అలానే, "వాడిని చూస్తే పాపం." అనే వాక్యాన్ని చూడండి.

దీనిని సంస్కృతంలో వ్రాయాలంటే, ఇలా ఉండవచ్చు.

తమ్ = వాడిని, చూస్తే = పశ్యతి చేత్, పాపం= పాపమ్ (వ్రజతి=పొందును).

లేదా విభక్తులను కొంచెం మార్చుకొంటే, 'తస్య దర్శనమ్, పాపమ్ = వాడియొక్క దర్శనం పాపం.= వాడిని చూడటం పాపం.'

కాని, ఇలాటి వాక్యాలను సంస్కృతంలో వ్రాసేటప్పుడు మనకు చతుర్థీవిభక్తి ఉపయోగపడుతుంది.

వాడియొక్క దర్శనం పాపముకొరకు = తస్య దర్శనం పాపాయ.

మొదటి రెండు మాటలకు సమాసంచేస్తే, " తద్దర్శనం పాపాయ. "

పాపం అనే మాటకు మారుగా అఘమ్ అనే మాటను వాడి, మనం పైన వ్రాసినది ఇదేకదా!

ఇప్పుడు, 'అక్కరకురాని ....' పద్యానికి అనువాదంలోని నాలుగవ పాదంలో వాక్యం గుర్తుకు తెచ్చుకోండి. "...త్యజ తవ సుఖాయ..." ఇక్కడ చతుర్థీవిభక్తి ఎలా ఉపయోగించామో చూడండి.

ఇలాంటి వాక్యాలు సాధన చేస్తే, కొద్దికాలంలోనే వాక్యనిర్మాణం అలవడుతుంది

6. ఉద్ధారలభ్యవిభవో, భార్యా వృద్ధస్య యువతి, రజ్ఞతపః,
దోషావిమర్శిరాజో రాజ్యం, పరిణామహానయే సుమతే

**మూలం:**

**అప్పుఁ గొని సేయు విభవము,ముప్పునఁ బ్రాయంపుటాలు, మూర్ఖుని తపమున్,**
**దప్పరయని నృపు రాజ్యము, దెప్పరమై మీదఁ గీడుఁ దెచ్చుర సుమతీ!**

**పదవిభాగం:**

**ఉద్ధార-లభ్య-విభవః, భార్యా, వృద్ధస్య, యువతిః,  -తపః, దోష-అవిమర్శి-రాజః, రాజ్యమ్, పరిణామ-హానయే, సుమతే**

**టీక:**

**ఉద్ధార-లభ్య-విభవః = అప్పు ద్వారా వచ్చే ఆడంబరము; (అప్పులు చేసి సంబరాలు చేసుకోవటం)**

**వృద్ధస్య, యువతిః, భార్యా=ముదుసలికి యువతి ఐన భార్య;**

**అజ్ఞ-తపః=మూఢుని తపస్సు;**

**దోష-అవిమర్శి-రాజః, రాజ్యం= తప్పులను సరిగా పరిశీలించని రాజుయొక్క  రాజ్యమూ;**

**పరిణామ-హానయే = చివరకు కీడుకే.**

**(పైన చెప్పినవన్నీ పోను పోను కీడు చేస్తాయని భావం.)**

**దీనిలో నామవాచకాలు:**

**ఉద్ధారః (అ. పుం.) = అప్పు.  పర్యుదంచనమ్ అన్న అప్పే.**

**ఉద్ధారః, ఉద్ధారౌ, ఉద్ధారాః (ప్రథమా)**

**ఉద్ధారేణ, ఉద్ధారాభ్యామ్, ఉద్ధారైః (తృతీయా)**

**విభవః (అ. పుం.) = ఆడంబరము.**

**విభవః, విభవౌ, విభవాః (ప్రథమా)**

భార్యా (ఆ. స్త్రీ.) = ఆలు. . ఇది విశేషణం కూడ. – భార్యః, భార్యా, భార్యమ్.

భార్యా, భార్యే, భార్యాః (ప్రథమా)

వృద్ధః (అ. పుం.) = పెద్దవాడు, ముదుసలి.

వృద్ధః, వృద్ధౌ, వృద్ధాః (ప్రథమా)

వృద్ధస్య, వృద్ధయోః, వృద్ధానామ్ (షష్ఠీ)

యువతిః (ఇ. స్త్రీ.) = జవరాలు

యువతిః, యువతీ, యువతయః (ప్రథమా)

తపః (స. న.) = తపస్సు

తపః, తపసీ, తపాంసి (ప్రథమా)

దోషః (అ. పుం.) = తప్పు

దోషః, దోషౌ, దోషాః (ప్రథమా)

దోషస్య, దోషయోః, దోషాణామ్ (షష్ఠీ)

రాట్  (జ. పుం.) = రాజు .

రాజా అనే నకారాంతపుంలింగశబ్దం కూడ ఉన్నది.  రాజా, రాజానౌ, రాజానః (ప్రథమా)

రాట్, రాజౌ, రాజః  (ప్రథమా)

రాజః, రాజోః, రాజామ్(షష్ఠీ)

రాజ్యమ్ (అ. న.) = రాజ్యము.

రాజ్యమ్, రాజ్యే, రాజ్యాని (ప్రథమా)

పరిణామః (అ. పుం.) = ఫలితము, చివర/ముగింపు

పరిణామః. పరిణామౌ, పరిణామాః (ప్రథమా)

పరిణామే, పరిణామయోః, పరిణామేషు (సప్తమీ)

హానిః (ఇ. స్త్రీ.) = కీడు . హానమ్ అనే అకారాంతనపుంసకలింగం కూడ ఉన్నది.

హానిః, హానీ, హానయః (ప్రథమా)

**దీనిలో విశేషణాలు:**

**లభ్యః (అ. పుం.)= దొరకేది, పొందవీల్లైనది.**

**లభ్యః (అ. పుం.)**, లభ్యా (ఆ. స్త్రీ.), లభ్యమ్ (అ. న.)

**లభ్యః, లభ్యౌ, లభ్యాః (ప్రథమా)**

**అజ్ఞః (అ. పుం.)= తెలియనివాడు, తెలివితక్కువవాడు.**

**అజ్ఞః (అ. పుం.)**, **అజ్ఞా** (ఆ. స్త్రీ.), **అజ్ఞమ్** (అ. న.)

**అజ్ఞః, అజ్ఞౌ, అజ్ఞాః (అ. పుం.-ప్రథమా)**

**అజ్ఞస్య, అజ్ఞయోః, అజ్ఞానామ్ (అ. పుం.-షష్ఠీ)**

**విమర్శీ** (న. పుం.)**= పరిశీలించేవాడు.**

**విమర్శీ (న. పుం.)**, విమర్శినీ (ఈ. స్త్రీ.), విమర్శి (న. న.)

**విమర్శీ, విమర్శినౌ, విమర్శినః (ప్రథమా)**

**విమర్శినః, విమర్శినోః, విమర్శినామ్ (షష్ఠీ)**

**దీనిలో సమాసాలు:**

**ఉద్ధారలభ్యవిభవః = ఉద్ధార-లభ్య-విభవః**

**ఉద్ధారేణ లభ్యః, ఉద్ధారలభ్యః = ఉద్ధారముచేత లభ్యము, ఉద్ధారలభ్యః.**

**ఉద్ధారలభ్యః చ అసౌ విభవః, ఉద్ధారలభ్యవిభవః = ఉద్ధారలభ్యమైన విభవము, ఉద్ధారలభ్యవిభవః.**

**అజ్ఞతపః = అజ్ఞ-తపః**

**అజ్ఞస్య తపః, అజ్ఞతపః** = అజ్ఞునియొక్క తపస్సు, **అజ్ఞతపః.**

**దోషావిమర్శిరాట్ = దోష-అవిమర్శి-రాట్**

**విమృశతి ఇతి, విమర్శీ = విమర్శించేవాడు, విమర్శీ**

**విమర్శీ న భవతి ఇతి, అవిమర్శీ = విమర్శికానివాడు, అవిమర్శీ.**

దోషాణామ్ అవిమర్శీ, దోషావిమర్శీ = దోషములయొక్క అవిమర్శి, దోషావిమర్శీ

దోషావిమర్శీ చ అసౌ రాట్, దోషావిమర్శిరాట్ = దోషావిమర్శి ఐన రాట్/రాజు, దోషావిమర్శిరాట్= **తప్పులను పరికించని రాజు.**

**పరిణామ-హానిః = పరిణామే హానిః = ఫలితంలో/చివరకు కీడు.**

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

**విభవః+భార్యా = విభవో భార్యా (విసర్గసంధి)**

**యువతిః+అజ్ఞ = యువతిరజ్ఞ (విసర్గసంధి)**

**దోష+అవిమర్శీ =దోషావిమర్శీ (సవర్ణదీర్ఘం)**

**రాజః+రాజ్యమ్ = రాజో రాజ్యమ్ (విసర్గసంధి)**

**అవిమర్శి లోని అ, న (=లేదు, కాదు) అనే అవ్యయానికి మారు రూపం.**

**పరిణామ శబ్దంలోని పరి, ఉపసర్గ.**

**ఉద్ధారః లోని ఉత్, ఒక ఉపసర్గ.**

**ఇక్కడ ఒక మాట. తెలంగాణా ప్రాంతంలో కొన్ని కొట్లలో పెట్టి ఉండే పలకలమీద ఏమి వ్రాసి ఉంటుందో గుర్తుకు తెచ్చుకోండి. "ఉద్దెర అడుగరాదు." అనికదా! దీనికే తీరప్రాంతంలో "అప్పు అడుగరాదు." అని వ్రాస్తారు. పైన ఉద్ధారః అంటే అప్పు అని అర్థం చెప్పుకొన్నాం గదా! ఇప్పుడు, ఆ ఉద్ధారః అన్న మాటకు, ఈ ఉద్దెర అన్న మాటకు, ఏమన్న సంబంధం ఉన్నదేమో కాస్త అలోచించండి.**

**ఇంకొకమాట. వడ్డీ లేని అప్పును ఉద్ధారం అనాలని, వడ్డీ ఉన్న అప్పును పర్యుదంచనం అనాలని కొన్ని నిఘంటువులు చెపుతాయి. ఆ తేడాలు అప్పులు ఇచ్చేవాడికి గాని, భాష నేర్చుకొనే పనిలో ఉన్న మనకు ఎలాంటి అప్పైనా ఒకటేగా!**

7. ఋణదో, వైద్యో, విప్రో, యస్మిన్ గ్రామే నదీ చ నిత్యజలా
   తస్మిన్ నివస గ్రామే, నతుచే ద్వస నైవ తత్ర, శృణు సుమతే

మూలం:

అప్పిచ్చువాడు, వైద్యుడు, నెప్పుడు నెడతెగకపారు నేరును ద్విజుడున్

జొప్పడిన యూర నుండుము, జొప్పడకున్నట్టి యూరుఁ జొరకుము సుమతీ!

<u>పదవిభాగం</u>:

ఋణదః, వైద్యః, విప్రః, యస్మిన్, గ్రామే, నదీ,చ,నిత్య-జలా, తస్మిన్, నివస, గ్రామే, న, తు, చేత్, వస, న, ఏవ, తత్ర, శృణు, సుమతే.

టీక:

ఋణదః, వైద్యః, విప్రః=(అవసరానికి) అప్పులు ఇచ్చేవాడు, చికిత్స చేసేవాడు,బ్రాహ్మణుడు;

నిత్య-జలా, నదీ,చ = ఎప్పుడూ ప్రవహించే నదీ;

యస్మిన్, గ్రామే, తస్మిన్, గ్రామే, నివస = ఏ ఊళ్ళో ఉంటాయో, ఆ ఊళ్ళో నివసించు. నతు చేత్,తత్ర, వస, న,ఏవ= అలా కాక పోతే కనుక,అక్కడ ఉండనే ఉండకు.

(పైన చెప్పిన సౌకర్యాలు లేని ఊరిలో నివాసం కష్టం అని.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

వైద్యః (అ. పుం.) = వెజ్జు, చికిత్సకుడు.

వైద్యః, వైద్యౌ, వైద్యాః (ప్రథమా)

విప్రః (అ. పుం.)

విప్రః, విప్రౌ, విప్రాః (ప్రథమా) = బ్రాహ్మణుడు.

గ్రామః (అ. పుం.) = ఊరు, పల్లె.

గ్రామః, గ్రామౌ, గ్రామాః (ప్రథమా)

గ్రామే, గ్రామయోః, గ్రామేషు (సప్తమీ)

నదీ (ఈ. స్త్రీ.) = ఏరు, వాక, నది.

నదీ, నద్యౌ, నద్యః (ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

ఋణదః = అప్పు ఇచ్చునది.

ఋణదః (అ. పుం.), ఋణదా (ఆ.స్త్రీ), ఋణదమ్ (అ.న)

ఋణదః, ఋణదౌ, ఋణదాః (అ. పు. ప్రథమా)

నిత్యజలా = నిత్యమైన నీరు ఉండేది.

నిత్యజలః (అ.పు.),నిత్యజలా (ఆ.స్త్రీ.), నిత్యజలం (అ.న.)

నిత్యజలా.నిత్యజలే,నిత్యజలాః (ఆ.స్త్రీ. ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

యత్ (ద-పుం.- యత్ శబ్దః)

యః, యౌ, యే (ద-పుం.- యత్ శబ్దః - ప్రథమా)

యస్మిన్, యయోః, యేషు (సప్తమీ)

తత్ – (ద-పుం. - తత్ శబ్దః)

సః, తౌ, తే (ద-పుం. - తత్ శబ్దః - ప్రథమా)

తస్మిన్, తయోః, తేషు (ద-పుం. - తత్ శబ్దః -సప్తమీ)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

నివస: ని + వస్ –లోట్ – పర :- నివస-నివసతమ్, నివసత.

వస : వస్ - లోట్ –పర :- వస, వసతమ్, వసత .

శృణు : లోట్ - శృణు, శృణుతమ్, శృణుత

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

సదా =ఎల్లప్పుడూ

న,తు, చేత్ = కాకపోతే గనుక / కాకపోతే మాత్రం

న, ఏవ = వద్దనే వద్దు

తత్ర = అక్కడ

దీనిలో సమాసాలు

నిత్యజలా

నిత్యం జలం యస్మిన్, సా = నిత్యజలా

కొన్ని వివరాలు:

ఋణదః+వైద్యః = ఋణదో వైద్యః (విసర్గసంధి)

వైద్యః+విప్రః = వైద్యో విప్రః (విసర్గసంధి)

విప్రః+యస్మిన్ = విప్రో యస్మిన్ (విసర్గసంధి)

చేత్ + వస = చేద్వస (జశ్త్వం)

నివస లోని ని, ఒక ఉపసర్గ.

ఈ క్రింది వాక్యాలను, వీటిలో అవ్యయాల ప్రయోగాలను, చూడండి.

వస = ఉండు.;

అవశ్యమ్ వస= తప్పక ఉండు.

వస చేత్ వస = ఉంటే ఉండు (నీ ఇష్టం.).

సాధు చేత్ వస = బాగుంటే, ఉండు.

వస వా, న వస వా = వస వా, న వా = ఉంటే ఉండు, లేకపోతే ఉండకు.

వససి వా = ఉంటున్నావా!/ఉంటావా! (వససి=ఉంటున్నావు. లట్- మధ్యమపురుష-ఏక)

వససి వా న వససి వా = వససి వా న వా = ఉంటున్నావా లేదా?

వససి కిమ్ = ఉంటున్నావా?/ఉంటావా? (ప్రశ్న)

వససి నకిం = కింన వససి =వససి కింన = (నీవు) ఉండటం లేదా?

కథం వససి ? = ఎలా ఉంటున్నావు?

కథం నామ వససి ? = ఎలా ఉంటున్నావూ అని?

**వససి నను = ఉంటున్నావు గదూ!**

**వససి నామ = ఉంటున్నావు లే!**

**వససి చేత్ = (నీవు) ఉంటున్నట్లైతే గనుక,**

**వస న = ఉండవద్దు; వస న ఏవ = ఉండనే వద్దు.**

**పురా వసతి = ఉండబోతావు.**

**వ్రాతలో, సంభాషణలో ఇలాంటి అవ్యయాల ప్రయోగం అవసరమౌతుంది.**

**ఇప్పుడు, పై వాక్యాలలో వస/వససి అనే మధ్యమపురుషక్రియాపదాలకు మారుగా వసతు/వసతి అనే ప్రథమపురుషక్రియాపదాలను వాడి,కొన్ని వాక్యాలను సాధన చేయండి. ఆ తరువాత, మరొక క్రియాపదంతో మరికొన్ని వాక్యాలు సాధన చేయండి. అలా చేస్తే, ఈ శతకం ఐపోయేలోపు (అన్ని సాధన చేసినా కూడా), సంస్కృతంలో సొంతంగా అన్ని రకాల వాక్యాలు వ్రాయలేకపోయిన వాళ్ళు ఎవరైనా ఉంటే, నాకు చెప్పండి!**

**సంస్కృతభాష గొప్పదేకాని, కష్టమైనది కాదు.**

8. జామాతుః సాధుత్వం, స్త్రీసత్యం, గోపకస్య సాహిత్యం,
   కాకాః శ్వేతశరీరాః, తుషావహతతణ్డులాశ్చ నహి సుమతే
   **(జామాతుస్సాధుత్వం, స్త్రీసత్యం గోపకస్య సాహిత్యమ్**
   **కాకా శ్శ్వేతశరీరా స్తుషావహతతండులా శ్చ నహి సుమతే)**

**(సంధి కలసిన రూపాలతో ఎలా ఉండాలో దానిని కుండలిలో వ్రాసాను.)**

**మూలం:**

**అల్లుని మంచితనంబును, గొల్లని సాహిత్యవిద్య, కోమలి తపమున్,**

**బొల్లున దంచిన బియ్యముఁ, దెల్లని కాకులును లేవు తెలియర సుమతీ!**

**<u>పదవిభాగం</u>:**

**జామాతుః, సాధుత్వమ్, స్త్రీ-సత్యమ్, గోపకస్య, సాహిత్యమ్, కాకాః, శ్వేత-శరీరాః, తుషా-అవహత-తండులాః, చ, న, హి, సుమతే**

టీక:

జామాతుః, సాధుత్వమ్ = అల్లుడి మంచితనమూ;

స్త్రీ-సత్యమ్= స్త్రీల నిజమూ ( స్త్రీలు నిజం చెప్పటమూ) ;

గోపకస్య, సాహిత్యమ్ = గొల్లకు  సాహిత్యవిద్య (లో ప్రవేశమూ);

శ్వేత-శరీరాః,కాకాః = తెల్లని శరీరం ఉన్న కాకులూ;

తుష-అవహత-తండులాః చ, నహి = పొట్టును దంచగా వచ్చిన బియ్యమూ, లేవు సుమా!

(పైవి ఉండటం అసంభవం అని అర్థం. అల్లుళ్ళు మామల  కష్టాలను పట్టించు కోరని, స్త్రీలు నిజం చెప్పరనీ, కొన్ని కులాలవాళ్ళకు చదువు గాని పాండిత్యం గాని ఉండదని కవి భావం. ఇలాగే ఈ శతకంలో చాల చోట్ల కొన్ని కులాలమీద, కొన్ని వృత్తుల మీద, కవి తన అభిప్రాయాలు చెప్పాడు. అవి ఆ నాటి సమాజపు భావనలు. అవి నచ్చక మనం ఇప్పుడు గుండెలు బాదుకోవలసిన పని లేదు.)

దీనిలో నామవాచకాలు:

జామాతా (ఋ. పుం.) =అల్లుడు

జామాతా, జామాతరౌ, జామాతరః (ప్రథమా)

జామాతుః, జామాత్రోః, జామాతౄణామ్ (షష్ఠీ)

సాధుత్వమ్ (అ. న.) = మంచితనం

సాధుత్వమ్, సాధుత్వే, సాధుత్వాని (అ. న. ప్రథమా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ప్రథమా)

స్త్రియః, స్త్రియోః, స్త్రీణామ్ (షష్ఠీ)

సత్యమ్ (అ. న.) = నిజము (ఇది విశేషణం కూడ.)

సత్యమ్, సత్యే, సత్యాని (ప్రథమా)

గోపకః (అ. పుం.) = ఆవులకాపరి

**గోపకః, గోపకౌ, గోపకాః (ప్రథమా)**

**సాహిత్యమ్ (అ. న.) = కావ్యవిద్య.**

**సాహిత్యమ్, సాహిత్యే, సాహిత్యాని (ప్రథమా)**

**కాకః (అ. పుం.) =కాకి.**

**కాకః, కాకౌ, కాకాః (ప్రథమా)**

**కాకస్య, కాకయోః, కాకానామ్ (షష్ఠీ)**

**శరీరమ్ (అ. న.) = దేహము, ఒడలు**

**శరీరమ్, శరీరే, శరీరాణి (ప్రథమా)**

**తుషః (అ. పుం.) = పొట్టు, పొల్లు**

**తుషః, తుషౌ, తుషాః (ప్రథమా)**

తుషే, తుషయోః, తుషేషు (సప్తమీ)

**తుషా (ఆ. స్త్రీ. ) = పొట్టు, పొల్లు.**

**తుషా, తుషే, తుషాః (ప్రథమా)**

తుషాయామ్, తుషయోః, తుషాసు (సప్తమీ)

**తణ్డులః (అ. పుం.) =బియ్యము**

**తణ్డులః, తణ్డులౌ, తణ్డులాః (ప్రథమా)**

**దీనిలో విశేషణాలు:**

**సాధుః (ఉ. పుం.) =మంచిది**

**సాధుః (ఉ. పుం.), సాధ్వీ (ఈ. స్త్రీ.), సాధు (ఉ. న.)**

**శ్వేతః =తెల్లనిది**

**శ్వేతః (అ.పుం), శ్వేతా (ఆ.స్త్రీ), శ్వేతమ్ (అ.న)**

**అవహతః = దంచబడినది.**

**అవహతః (అ.పుం), అవహతా (ఆ.స్త్రీ), అవహతమ్ (అ.న)**

దీనిలో అవ్యయాలు:

చ =కూడ

న హి = లేదు గదా/ లేవు గదా / ఉండదు సుమా/ ఉండవు సుమా!

దీనిలో సమాసాలు :

స్త్రీ-సత్యమ్ = స్త్రీ-సత్యమ్

స్త్రీణామ్ సత్యమ్, స్త్రీసత్యమ్ = స్త్రీలయొక్క సత్యము, స్త్రీసత్యమ్.

శ్వేత-శరీరాః=శ్వేతాని శరీరాణి యేషామ్ తే= తెల్లని దేహాలు వేటికో అవి. (బహువ్రీహి)

తుష/తుషా-అవహతాః = తుషే/తుషాయామ్ అవహతాః = పొట్టులోనుండి దంచబడినవి.

కొన్ని వివరాలు:

జామాతుః+సాధుత్వం = జామాతుస్సాధుత్వం (విసర్గసంధి)

కాకాః + శ్వేత = కాకాశ్శ్వేత (విసర్గసంధి)

శరీరాః+తుషా=శరీరాస్తుషా (విసర్గసంధి)

తుషా+అవహత = తుష+అవహత = తుషావహత (సవర్ణదీర్ఘం)

తండులాః + చ = తండులాశ్చ (విసర్గసంధి)

అవహత శబ్దంలోని అవ, ఒక ఉపసర్గ.

అవహననమ్ = దంచుట.

సాధోః లక్షణమ్, సాధుత్వమ్ = సాధువుయొక్క లక్షణము, సాధుత్వమ్.

మనం పైన పద్యంలో వాడిన రెండు పదాలకు పర్యాయపదాలను క్రింద ఇచ్చాను చూడండి.

కాకః = ధ్వాంక్షః / ధ్మాంక్షః (ధ్వాంక్షః, ధ్వాంక్షౌ, ధ్వాంక్షాః - అ. పుం. ప్రథమా)

శ్వేతః = ధౌతః=ధవళః (ధౌతః, ధౌతౌ, ధౌతాః; ధవళః, ధవళౌ, ధవళాః - అ. పుం. ప్రథమా)

ఇప్పుడు, ఈ పర్యాయపదాలను వాడుతూ, పై పద్యంలోని మూడవపాదాన్ని కొద్దిగా మార్చి వ్రాయటానికి ప్రయత్నించండి. మనకు వచ్చినంత భాషతోనే కూడ పద్యం

వ్రాయవచ్చు!

ఇప్పుడు, ఈ పద్యానికి సంబంధించినది కాకపోయినా, ఒక విషయం. సమాసం కూడ ఒక పదం లాంటిదే కాబట్టి. పదాలకు ఉన్నట్లే మొత్తం సమాసం చెప్పే పదానికి కూడ, అంటే ఆ సమాసపదానికి కూడ, లింగం ఉంటుంది. ఆ లింగం ఎలా తెలుసుకోవాలి అనే విషయం సూక్ష్మంగా చూద్దాం.

కర్మధారయసమాసాల విషయంలో సందేహం రాకపోవచ్చుగాని, బహువ్రీహిసమాసాల విషయంలోను, ముఖ్యంగా, మతిః, గతిః, స్థితిః వంటి సహజస్త్రీలింగాలైన శబ్దాలు బహువ్రీహి సమాసాల చివర ఉన్నపుడు, ఆ సమాసం ఏ లింగపు శబ్దాన్ని చెప్పుతుందో అన్న సందేహం ప్రారంభదశలో ఎవరికైనా వస్తుంది. దీనికి ప్రస్తుతానికి ఒక చిన్న సూచన. ఆ సమాసం ఏ లింగం ఉన్న శబ్దాన్ని చెప్పుతుందో, లేదా ఏ లింగం ఉన్న శబ్దానికి విశేషణంగా వస్తుందో, ఆ శబ్దపు లింగమే ఆ సమాసానికి కూడ వస్తుంది.

ఉదా: గతిః -స్త్రీలింగశబ్దం. మందగతిః అనే సమాసాన్ని అశ్వః అనే పుంలింగశబ్దానికి విశేషణంగా వాడితే పుంలింగమౌతుంది. '' మందగతి రశ్వః = మెల్లని నడకగల గుర్రం.'' అదే మందగతిశబ్దాన్ని బాలా అనే స్త్రీలింగశబ్దానికి విశేషణంగా వేస్తే స్త్రీలింగం ఔతుంది. "మందగతి ర్బాలా = మెల్లగా నడచే  పిల్ల."

ఒక వేళ, బలం వంటి నపుంసకలింగాలతో బహువ్రీహిసమాసం ముగిస్తే, లక్ష్యపదాన్ని బట్టి మహాబలః అని పుంలింగమో, మహాబలా అని స్త్రీలింగమో, మహాబలం అని నపుంసకలింగమో ఔతుంది గాబట్టి ఇక్కడ సందేహానికి అవకాశం ఉండదు.

తొలిదశలో సమాసాంతకార్యాలనుగురించి ఇంత కంటే ఎక్కువ దూరం పోతే తికమక కలుగుతుందని నా ఉద్దేశం. కొంత అలవాటైన తరువాత అప్రయత్నంగానే ఇవి తెలుస్తూ ఉంటాయి. ఓపిక, అవకాశం ఉన్నవాళ్ళు వ్యాకరణపుస్తకాలలో సమాసప్రకరణం చూస్తే సరిపోతుంది. (వ్యాకరణం అందరూ చెప్పలేరు. ఆ చెప్పలేనివాళ్ళలో నేనూ ఒకడిని.)

9. క్షుధితేఽన్నం యత్ తదమృత,- మశంకితం యో దదాతి సహి దాతా,

యః క్లేశసహ స్స నరో, యో ధీర స్స కులభూషణః సుమతే

**మూలం:**

**ఆకొన్న కూడె యమృతము, తా కొంచక యిచ్చువాడె దాత ధరిత్రిన్**

**సోకోర్చువాడె మనుజుడు, తేకువకలవాడె వంశతిలకుడు సుమతీ!**

**పదవిభాగం:**

**క్షుధితే, అన్నమ్, యత్, తత్, అమృతమ్, అ-శంకితమ్, యః, దదాతి, సః, హి, దాతా,**

**యః, క్లేశ-సహః, సః, నరః, యః, ధీరః, సః, కుల-భూషణమ్, సుమతే**

**టీక:**

**క్షుధితే,అన్నమ్,యత్,తత్,అమృతమ్=ఆకలిగా ఉన్నప్పుడు ఏది తింటే అదే అమృతం.**

**యః, అశంకితమ్,దదాతి,సః,ఏవ,దాతా=జంకు గొంకు లేకుండా ఎవడు ఇస్తాడో వాడే దాత.**

**క్లేశసహః,యః,సః, నరః=కష్టాలను సహించేవాడు ఎవడో వాడు మనిషి.**

**ధీరః,యః,సః, కుల-భూషణః=నిబ్బరంగా ఉండేవాడు ఇంటికి(కులానికి) అలంకారం.**

**(=భూషించేవాడు)**

**దీనిలో నామవాచకాలు:**

**క్షుత్ (ధ. స్త్రీ.) = ఆకలి (తుమ్ము అనే అర్థంకూడ ఉన్నది. క్షుతం=తుమ్ము)**

**క్షుత్, క్షుధౌ, క్షుధః (ధ. స్త్రీ.- ప్రథమా),**

**అన్నమ్ (అ. న.) = తిండి, భోజనం. (ఇది విశేషణంగా కూడా. అన్నః, అన్నా, అన్నమ్.)**

**అన్నమ్, అన్నే, అన్నాని (అ. న.- ప్రథమా)**

**అమృతమ్ (అ. న.)= అమృతము.(ఇది విశేషణంగా కూడ. అమృతః,**

**అమృతా,అమృతమ్.)**

**అమృతమ్, అమృతే, అమృతాని (అ. న.- ప్రథమా)**

**దాతా (ఋ. పుం.) = ఇచ్చేవాడు. (ఇది విశేషణం కూడ. దాతా, దాత్రీ, దాతృ.)**

దాతా, దాతారౌ, దాతారః (ఋ. పుం.- ప్రథమా)

క్లేశః (అ. పుం.) =కష్టము, ఇబ్బంది.

క్లేశః, క్లేశౌ, క్లేశాః (అ. పుం.- ప్రథమా)

క్లేశమ్, క్లేశౌ, క్లేశాన్ (అ. పుం.- ద్వితీయా)

కులమ్ (అ. న.) = వంశము, ఇల్లు, కుటుంబము.

కులమ్, కులే, కులాని (అ. న.- ప్రథమా)

కులస్య, కులయోః, కులానామ్ (అ. న.- షష్ఠీ)

భూషణమ్ (అ. న.) = అలంకారము, తొడవు.

భూషణమ్. భూషణే, భూషణాని (అ. న.- ప్రథమా)

ఈ పదం విడిగా నపుంసకలింగమే ఐనా, దీనితో ముగిసే సమాసం కులభూషణః అనేది పుంలింగం. కర్తర్థంలో ఈ (ల్యుట్) ప్రత్యయానికి ఆ లింగాన్ని నిర్దేశించే ఆ నియమం పేరు. పాలనమ్ అనేది నపుంసకమైనా, దీనపాలనః =దీనపాలనుడు అని పుంలింగం వచ్చినట్లు.

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

క్షుధితః = ఆకలితో ఉన్నది

క్షుధితః (అ.పుం). క్షుధితా (ఆ.స్త్రీ),క్షుధితమ్ (అ.న)

క్షుధితమ్ అని ఇక్కడ సామాన్యార్థంలో వాడబడింది (సామాన్యే క్తః. క్షుధితమ్=ఆకలిగా ఉండటం.)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

యత్ (ద. న.  యత్ శబ్దః)

యత్, యే, యాని.

తత్ (ద. న. తత్ శబ్దః)

తత్, తే, తాని.

యః (ద. పుం. యత్ శబ్దః)

యః, యౌ యే (ప్రథమా)

సః (ద. పుం. తత్ శబ్దః)

సః, తౌ, తే (ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

దదాతి ( దా - లట్ – పర- ప్రథమపురుష)

దదాతి, దదతః, దదతి. (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అశంకితమ్

శంకితమ్ న యథా తథా = సందేహించనిది ఎట్లో అట్లు, అశంకితమ్ (క్రియావిశేషణం)

హి = కదా, సుమా!, ఎందుకంటే.

దీనిలో సమాసాలు:

క్లేశసహః = క్లేశ-సహః

క్లేశాన్ సహతే ఇతి, క్లేశసహః = కష్టాలను సైచువాడు, క్లేశసహః

కులభూషణః

కులమ్ భూషయతి ఇతి, కులభూషణః =కులమును అలంకరించువాడు, కులభూషణః

'కులానికి అలంకారం' అనే అర్థంలో కులస్య భూషణమ్ ఇతి కులభూషణమ్ అనవచ్చు .

కొన్ని వివరాలు:

క్షుధితే + అన్నమ్ = క్షుధితేఽన్నమ్ (పూర్వరూపం)

తత్+అమృతమ్ = తదమృతమ్ (జశ్త్వం)

యః + దదాతి = యో దదాతి (విసర్గసంధి)

సః+హి = సహి (విసర్గసంధి)

సహః + సః = సహస్సః

సః+ నరః =స నరః (విసర్గసంధి)

**నరః +యః = నరో యః (విసర్గసంధి)**

**యః + ధీరః = యో ధీరః (విసర్గసంధి)**

**ధీరః +సః =ధీరస్సః (విసర్గసంధి)**

**సః+కుల = స కుల  (విసర్గసంధి)**

**అశంకిత శబ్దంలోని అ, న (=లేదు, కాదు) అనే అవ్యయానికి మారు రూపం.**

**సః దాతా = స దాతా = అతడు దాత.**

**సః హి దాతా = స హి దాతా = అతడు సుమా దాత! (హి వాడటంవలన వచ్చిన ఊతం చూడండి. ఇవి సంభాషణలో చాల ముఖ్యం.)**

10. అహృతబుభుక్షా  భుక్తి-,ర్గర్భిణ్యపి వృత్తివర్తినీ వేశ్యా
    చిరజీర్ణకూపసలిలం, క్షీరమజానాం  జుగుప్సితం, సుమతే

**మూలం:**

**ఆకలి యుడుగని కుడుపును, వేకటియగు లంజ పడుపు విడువని బ్రదుకున్,**

**బ్రాకొన్న నూతి యుదకము, మేకలపాడియును రోత మేదిని సుమతీ!**

**పదవిభాగం:**

**అ-హృత-బుభుక్షా, భుక్తిః, గర్భిణీ, అపి, వృత్తి-వర్తినీ, వేశ్యా, చిర-జీర్ణ-కూప-సలిలమ్, క్షీరమ్, అజానామ్, జుగుప్సితమ్, సుమతే**

**టీక:**

**అ-హృత-బుభుక్షా-భుక్తిః-= ఆకలిని తీర్చని భోజనం;**

**గర్భిణీ, అపి, వృత్తి-వర్తినీ, వేశ్యా = గర్భవతి ఐనప్పటికీ తన వృత్తిలోనే ఉండే వేశ్య,**

**చిర-జీర్ణ-కూప-సలిలమ్ = ఎంతోకాలంగా పాడుబడ్డ బావిలోని  నీళ్ళు,**

**అజానాం, క్షీరం, చ = మరియు, మేకల పాలు (పాడి);**

**జుగుప్సితం = రోత పుట్టించేది . (పైన చెప్పినవి గర్హనీయమైనవి అని.)**

అజః= మగ మేక =మేకపోతు.   అజా = ఆడు మేక = పెంటి మేక

మేక, పులి, గుర్రము, గాడిద మొదలైన జంతువుల పేరులు తెలుగులో, ఆడు మగ రెండిటినీ తెలిపే ఉభయజాతిసూచకాలు. కాబట్టి మేకపాలు , గాడిదపాలు, పులిపాలు అంటే చాలు. ప్రత్యేకించి ఆడుమేకపాలు, ఆడుగాడిదపాలు, ఆడుపులిపాలు అననక్కర లేదు. కాని, సంస్కృతంలో మగ జంతువులను, ఆడు జంతువులను వేరు వేరు లింగాల పదాలతో చెప్పుతాము. పైన చూపినట్లు, మగ మేక ఐతే అజః, ఆడు మేక ఐతే అజా. అలాగే, ఖరః(మగ) ఖరీ(ఆడు), వ్యాఘ్రః(మగ), వ్యాఘ్రీ(ఆడు.). కాబట్టి మేకపాలు అనాలంటే సంస్కృతంలో అజాక్షీరం/అజాపయః అనాలి. అలాగే ఖరీపయః, వ్యాఘ్రీపయః . ఈ పులిపాల విషయం మనకు ఇదే సుమతిశతకంలోని  84 వ పద్యంలోను, గాడిదపాల విషయం వేమనపద్యాలకు అనువాదంలోను వస్తాయి. అప్పుడు, ఈ పాల గోల ఏమిటో చూద్దాం.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

బుభుక్షా (ఆ. స్త్రీ.) = ఆకలి (తినాలనే కోరిక)

బుభుక్షా, బుభుక్షే, బుభుక్షాః (ప్రథమా)

భుక్తిః (ఇ. స్త్రీ.) =  భోజనం, తిండి.

భుక్తిః, భుక్తీ, భుక్తయః (ప్రథమా)

గర్భిణీ (ఈ. స్త్రీ.) = గర్భవతి,చూలాలు. (ఇది అన్యత్ర విశేషణంగాకూడ. గర్భీ, గర్భిణీ, గర్భి)

గర్భిణీ, గర్భిణ్యౌ, గర్భిణ్యః (ప్రథమా)

వృత్తిః (ఇ. స్త్రీ.) = జీవనవిధి, బ్రదుకుతెరువు.

వృత్తిః, వృత్తీ, వృత్తయః (ప్రథమా)

వృత్తౌ, వృత్త్యోః, వృత్తిషు (సప్తమీ)

వేశ్యా (ఆ. స్త్రీ.) = వెలయాలు.

**వేశ్యా, వేశ్యే, వేశ్యాః (ప్రథమా)**

**కూపః (అ. పుం.) = నూయి,బావి (ఒకప్పుడు ఈ రెండు వస్తువులు వేరు వేరు.).**

**కూపః, కూపౌ, కూపాః (ప్రథమా)**

**కూపస్య, కూపయోః, కూపానామ్ (షష్ఠీ)**

**సలిలమ్ (అ. న.) = నీరు.**

**సలిలమ్, సలిలే, సలిలాని (ప్రథమా)**

**క్షీరమ్ (అ. న.) =పాలు, పాడి**

**క్షీరమ్, క్షీరే, క్షీరాణి (ప్రథమా)**

**అజః (అ. పుం.) = (మగ) మేక**

**అజః, అజౌ, అజాః (ప్రథమా)**

**అజస్య, అజయోః, అజానామ్ (షష్ఠీ)**

**అజా (ఆ. స్త్రీ) = ఆడు మేక**

**అజా, అజే, అజాః (ప్రథమా)**

అజాయాః, అజయోః, అజానామ్(ఆ. స్త్రీ. – షష్ఠీ)

**దీనిలో విశేషణాలు:**

**హృతః** (అ. పుం.)**= హరింపబడినది, పోగొట్టబడినది.**

**అహృతః** (అ. పుం.)**= హరింపబడనిది, పోగొట్టబడనిది.**

**అహృతః (అ.పుం), అహృతా (ఆ.స్త్రీ), అహృతమ్ (అ.న)**

**వర్తీ** (న. పుం.) **= వర్తించునది**

**వర్తీ (న.పుం), వర్తినీ (ఈ.స్త్రీ), వర్తి (న.న)**

**జీర్ణః (అ. పుం.) = పాతబడ్డది , .**

**జీర్ణః (అ.పుం), జీర్ణా (ఆ.స్త్రీ), జీర్ణమ్ (అ.న.)**

**జుగుప్సితః** (అ. పుం.) = రోత పుట్టించేది

జుగుప్సితః (అ.పుం), జుగుప్సితా (స్త్రీ), జుగుప్సితమ్ (అ.న)

ఇక్కడ జుగుప్సితమ్ అని సామాన్యార్థంలో వాడబడ్డది. రోత కలిగించేది అనే అర్థంలో.

దీనిలో అవ్యయాలు:

అపి = కూడ, ఐన, ఐనప్పటికి

చిరమ్ = చాలకాలం

దీనిలో సమాసాలు:

అహృతబుభుక్షా

హృతా న యా సా, అహృతా = హృత కానిది ఏదో అది, అహృత.

అహృతా చ సా బుభుక్షా, అహృతబుభుక్షా = అహృత ఐన బుభుక్ష, అహృతబుభుక్షా.

వృత్తివర్తినీ

వర్తతే ఇతి వర్తినీ = వర్తించునది, వర్తినీ

వృత్తౌ వర్తినీ ఇతి, వృత్తివర్తినీ = వృత్తియందు వర్తిని ఐనది, వృత్తివర్తినీ.

చిరజీర్ణకూపసలిలమ్ .

చిరాత్ జీర్ణః, చిరజీర్ణః = చిరకాలంనుండి జీర్ణమైనది, చిరజీర్ణః = ఎప్పటినుండో పాడుబడ్డది, .

చిరజీర్ణః, కూపః , చిరజీర్ణకూపః= చిరజీర్ణమైన కూపము,చిరజీర్ణకూపః = ఎప్పటినుండో పాడుబడ్డ బావి.

చిరజీర్ణకూపస్య సలిలమ్, చిరజీర్ణకూపసలిలమ్= చిరజీర్ణకూపముయొక్క సలిలము, చిరజీర్ణకూపసలిలమ్ ( = ఎప్పటినుండో పాడుబడ్డ బావియొక్క నీరు.)

కొన్ని వివరాలు:

భుక్తిః + గర్భిణీ =భుక్తిర్గర్భిణీ (విసర్గసంధి)

గర్భిణీ + అపి = గర్భిణ్యపి (యణాదేశం)

అహృత శబ్దంలోని అ, న (=లేదు, కాదు) అనే అవ్యయానికి మారు రూపం.

**వర్తతే ఇతి వర్తినీ = వర్తించునది, వర్తినీ**

**గర్భః అస్యాః అస్తి ఇతి, గర్భిణీ = గర్భముగలది, గర్భిణీ.**

11. ఫలదైవ నామ విద్యా, కవిశ్రమజ్ఞత్వమేవ వైదగ్ధ్యమ్ (కవిప్రశంసార్థమేవ)

వాదరతి రేవ హాని, ర్యుద్ధోత్సుకతైవ పౌరుషం, సుమతే!

**మూలం:**

**ఇచ్చునదె విద్య, రణమునఁ జొచ్చునదే మగతనంబు, సుకవీశ్వరులస్**

**మెచ్చునదె విద్య, వాదుకు వచ్చునదే కీడు సుమ్ము, వసుధను సుమతీ!**

**పదవిభాగం:**

**ఫలదా, ఏవ, నామ, విద్యా,( భవతి) కవి-శ్రమజ్ఞత్వమ్, ఏవ, వైదగ్ధ్యమ్, ( భవతి), వాద-రతిః, ఏవ, హానిః, ( భవతి), యుద్ధ-ఉత్సుకతా, ఏవ, పౌరుషమ్, ( భవతి), సుమతే.**

**టీక:**

**ఫల-దా, ఏవ, నామ, విద్యా , ( భవతి),=ఫలితం (ధనసంపాదన) ఇచ్చేది ఏదో అదే విద్య అంటే..**

**కవి-శ్రమజ్ఞత్వమ్,ఏవ, వైదగ్ధ్యమ్, ( భవతి),= కవుల విద్యాసాధనను మెచ్చటమే పాండిత్యం/ రసికత్వం.**

**(కొన్ని చోట్ల మూలం 'సుకవీశ్వరులస్' అనే దానికి మారు 'సుకవీశ్వరులుస్' అని ఉన్నది. దానికి కుండలిలో ఉన్న అనువాదం చదువుకోవాలి. దానికి అర్థం - కవి-ప్రశంసా-అర్థమ్, ఏవ = కవుల మెప్పులకు అర్హమైనదే పాండిత్యం.)**

**వాద-రతిః,ఏవ,హానిః,( భవతి),=పోట్లాటల మీద ఆసక్తే కీడు.(తగాదాకు పోతే వచ్చేది కీడే)**

**యుద్ధ-ఉత్సుకతా, ఏవ, పౌరుషమ్, ( భవతి), = యుద్ధం అంటే ఉత్సుకత చూపటమే పౌరుషం (మగవాని లక్షణం).**

**దీనిలో నామవాచకాలు:**

**విద్యా (ఆ. స్త్రీ) = చదువు**

విద్యా, విద్యే, విద్యాః (ప్రథమా)

కవిః (ఇ. పుం.) = కవిత్వం వ్రాసేవాడు, కవయిత

కవిః, కవీ, కవయః (ప్రథమా)

కవేః, కవ్యోః, కవీనామ్ (షష్ఠీ)

శ్రమః (అ. పుం.) = సాధన, కష్టం,

శ్రమః, శ్రమౌ, శ్రమాః (ప్రథమ)

శ్రమమ్, శ్రమౌ, శ్రమాన్ (ద్వితీయా)

శ్రమజ్ఞత్వమ్ (అ. న .) = శ్రమను తెలిసుకొనేవాడి లక్షణం.

శ్రమజ్ఞత్వమ్, శ్రమజ్ఞత్వే, శ్రమజ్ఞత్వాని (ప్రథమా)

వైదగ్ధ్యమ్ (అ. న.) = పాండిత్యం, నేర్పరితనం,

వైదగ్ధ్యమ్, వైదగ్ధ్యే, వైదగ్ధ్యాని (ప్రథమా)

ప్రశంసా (ఆ. స్త్రీ.) = మెచ్చుకోలు, పొగడిత.

ప్రశంసా, ప్రశంసే, ప్రశంసాః (ప్రథమా)

వాదః (అ. పు.) = వాదము , కలహము.

వాదః, వాదౌ, వాదాః (ప్రథమా)

వాదే, వాదయోః, వాదేషు (సప్తమీ)

రతిః (ఇ. స్త్రీ) = ఆసక్తి , కోరిక, ఇష్టము.

రతిః, రతీ, రతయః (ప్రథమా)

హానిః (ఇ.స్త్రీ.) = కీడు, నష్టము.

హానిః, హానీ, హానయః (ప్రథమా)

యుద్ధమ్ (అ. న.) = రణము, పోరు.

యుద్ధమ్, యుద్ధే, యుద్ధాని (ప్రథమా)

యుద్ధాయ, యుద్ధాభ్యామ్, యుద్ధేభ్యః (చతుర్థీ)

ఉత్సుకతా (ఆ. స్త్రీ. ) = ఉత్సాహంకలిగిఉండే లక్షణం.

ఉత్సుకతా, ఉత్సుకతే, ఉత్సుకతాః (ప్రథమా)

పౌరుషమ్ (అ. న.) = పురుషలక్షణం, మగతనం, రోషము.

పౌరుషమ్, పౌరుషే, పౌరుషాణి (ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

ఫలదః (అ. పుం.) = ఫలమును ఇచ్చునది.

ఫలదః (అ.పుం) ఫలదా (ఆ.స్త్రీ) ఫలదమ్ (అ.న)

ఫలదా, ఫలదే, ఫలదాః (ప్రథమా, ద్వితీయా.).

శ్రమజ్ఞః (అ.పుం) = శ్రమను ఎరిగినవాడు.

శ్రమజ్ఞః (అ.పుం), శ్రమజ్ఞా (ఆ.స్త్రీ) శ్రమజ్ఞమ్ (అ.న)

శ్రమజ్ఞః , శ్రమజ్ఞౌ, శ్రమజ్ఞాః (ప్రథమా)

అర్హః (అ.పుం) = తగినది.

అర్హః (అ.పుం), అర్హా (ఆ.స్త్రీ), అర్హమ్ (అ.న)

ఉత్సుకః (అ.పుం) = ఉత్సాహము చూపునది.

ఉత్సుకః (అ.పుం), ఉత్సుకా (ఆ.స్త్రీ), ఉత్సుకమ్ (అ.న)

ఉత్సుకః, ఉత్సుకౌ, ఉత్సుకాః (ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

లేవు.  ( భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.),

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

ఏవ

నామ ( = 'అనే పేరుగల'.

ది దీనికి సామాన్యార్థం. కాని ఇక్కడ వాక్యాలంకారంగా వాడబడ్డది.)

దీనిలో సమాసాలు:

ఫలదా

ఫలమ్ దదాతి ఇతి, ఫలదా = ఫలమును ఇచ్చునది, ఫలదా.

కవిశ్రమజ్ఞత్వమ్

కవీనామ్ శ్రమః కవిశ్రమః =కవులయొక్క శ్రమ కవిశ్రమః.

కవిశ్రమం జానాతి ఇతి, కవిశ్రమజ్ఞః = కవుల పరిశ్రమను ఎరిగినవాడు, కవిశ్రమజ్ఞః.

కవిశ్రమజ్ఞస్య లక్షణమ్, కవిశ్రమజ్ఞత్వమ్ = కవిశ్రమజ్ఞుని లక్షణం, కవిశ్రమజ్ఞత్వమ్.

కవీనామ్ ప్రశంసా, కవిప్రశంసా = కవుల ప్రశంస, కవిప్రశంసా.

కవిప్రశంసాయాః అర్హమ్, కవిప్రశంసార్హమ్ = కవిప్రశంసకు అర్హమైనది, కవిప్రశంసార్హమ్.

వాదరతిః

వాదే రతిః, వాదరతిః = వాదమునందు రతి, వాదరతిః.

యుద్ధాయ ఉత్సుకతా, యుద్ధోత్సుకతా = యుద్ధంకోసం ఉత్సుకత యుద్ధోత్సుకతా.

కొన్ని వివరాలు:

ఫలదా+ఏవ = ఫలదైవ (వృద్ధి)

ప్రశంసా+అర్హమ్ = ప్రశంసార్హమ్ (సవర్ణదీర్ఘం)

రతిః + ఏవ =రతిరేవ (విసర్గసంధి)

హానిః + యుద్ధ = హానిర్యుద్ధ (విసర్గసంధి)

యుద్ధ+ఉత్సుకతా = యుద్ధోత్సుకతా (గుణం)

ఉత్సుకతా+ఏవ = ఉత్సుకతైవ (వృద్ధి)

విదగ్ధస్య భావః/లక్షణమ్, వైదగ్ధ్యమ్ = విదగ్ధుని భావం, వైదగ్ధ్యమ్.

ఉత్సుకస్య భావః/లక్షణమ్, ఉత్సుకతా ఔత్సుక్యమ్ చ = ఉత్సుకుని భావం/లక్షణం, ఉత్సుకతా. ఔత్సుక్యమ్ కూడ.

పురుషస్య భావః/లక్షణమ్, పౌరుషమ్ = పురుషుడి భావం/లక్షణం, పౌరుషమ్.

నామ అనే అవ్యయానికి " అనే పేరుగల" అన్నది సామాన్యార్థం. 'రామో నామ రాజా = రాముడనే పేరున్న రాజు'.

ఐతే, ఇది ఒక్కొక్కసారి, ఊతానికి, నొక్కిచెప్పటానికి కూడ వాడబడుతుంది.

'రాజా నామ రామ ఏవ = రాజంటే రాముడే'. 'తస్య నామ ధైర్యమ్ =వాడికి! ధైర్యం!'

' త్వం నామ వీరః ఇహ = నీవు మరి వీరుడివి ఇక్కడ'. ఇలాంటి అవ్యయాల వాడుక మీద పట్టు చిక్కితే, వాక్యరచన బాగా అలవడుతుంది.

12. వక్త్ర మనక్షర, మంబే-త్యాహూయాన్న మితి యచ్చ నార్థయతే,
అనుజాన్ నాహ్వాయతే యత్, తన్మృత్స్నార్థకృత గర్త ఇవ సుమతే

**మూలం:**

**ఇమ్ముగఁ జదువని నోరును, నమ్మా యని పిలచి యన్న మడుగని నోరున్.**
**దమ్ములఁ బిలువని నోరునుఁ, గుమ్మరి మనుత్రవ్వినట్టి గుంటర సుమతీ!**

<u>**పదవిభాగం:**</u>

వక్త్రమ్, అనక్షరమ్, అంబా, ఇతి, ఆహూయ, అన్నమ్, ఇతి, యత్, చ, న, అర్థయతే, అనుజాన్, న, ఆహ్వాయతే, యత్, తత్, మృత్స్నా-అర్థ-కృత-గర్తః, ఇవ, సుమతే

టీక:

యత్, ఆస్యమ్ = ఏ నోరు;

న-అక్షరమ్ = అక్షరం ముక్క లేనిదో;

'అంబ', ఇతి, ఆహూయ, 'అన్నమ్', ఇతి, న, అర్థయతే, చ = 'అమ్మా' అని పిలిచి 'అన్నం' అని అడుగదో;

యత్, అనుజాన్, న, ఆహ్వాయతే = ఏది తమ్ముళ్ళను పిలువదో,

తత్= అది (ఆ నోరు)

మృత్స్నా-అర్థ-కృత-గహ్వరమ్,ఇవ = మెత్త మట్టి కోసం త్రవ్విన గుంట వంటిది. (మనిషి జీవితంలో చదువు, అమ్మ చేతి తిండి, తమ్ముళ్ళ మీద ప్రేమ, ఉండవలసినవి అని భావం.)

దీనిలో నామవాచకాలు:

వక్త్రమ్ (అ. న.) =నోరు; ముఖము.

వక్త్రమ్, వక్త్రే, వక్త్రాణి (ప్రథమా, ద్వితీయా)

అక్షరమ్ (అ. న.) = అక్కరము. ఇక్కడ, చదువు అనే అర్థంలో. (ఇది వేరే అర్థంలో విశేషణం కూడ. అక్షరః, అక్షరా, అక్షరమ్)

అక్షరమ్, అక్షరే, అక్షరాణి (ప్రథమా, ద్వితీయా)

అంబా (ఆ. స్త్రీ.) = అమ్మ. (పార్వతి అని వేరే అర్థం కూడ.)

అంబా, అంబే, అంబాః (ప్రథమా)

హే అంబ, హే అంబే, హే అంబాః (స. ప్ర.). సంబోధనలో హే, భోః వంటి పదాలు ఉన్నా లేకున్నా ఒకటే.

అన్నమ్ (అ. న.) = అన్నము, తిండి. (ఇది విడిగా విశేషణం కూడ. అన్నః, అన్నా, అన్నం)

అన్నమ్, అన్నే, అన్నాని (ప్రథమా, ద్వితీయా)

అనుజః (అ. పుం.) = తముడు . అగ్రజః =అన్న.

అనుజః, అనుజౌ, అనుజాః (ప్రథమా)

అనుజమ్, అనుజౌ, అనుజాన్ (ద్వితీయా)

మృత్స్నా (ఆ. స్త్రీ.) = మెత్తని మట్టి

మృత్స్నా. మృత్స్నే, మృత్స్నాః (ప్రథమా)

అర్థః (అ. పుం.) = ప్రయోజనం.

అర్థః, అర్థౌ, అర్థాః (ప్రథమా)

గర్తః (అ. పు.) ్= గుంట.

**గర్తః, గర్తౌ, గర్తాః (ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:**

**అక్షరః (అ.పుం) = , చెదరనిది,శాశ్వతమైనది.( పద్యంలో ఈ అర్థం కాదు.)**

**అక్షరమ్ (అ. న.) = అక్కరము, లిపి. ఇక్కడ, చదువు అని అర్థం.**

**అక్షరమ్, అక్షరే, అక్షరాణి (అ. న. – ప్రథమా)**

**అక్షరః (అ.పుం), అక్షరా (ఆ.స్త్రీ),అక్షరమ్ (అ.న)**

**అనక్షరః (అ. పుం.) = అక్షరం లేనిది**

**అనక్షరః (అ. పుం.), అనక్షరా (ఆ. స్త్రీ.), అనక్షరమ్ (అ. న.)**

**కృతః (అ.పుం) = చేయబడినది.**

**కృతః (అ.పుం), కృతా (ఆ.స్త్రీ), కృతమ్ (అ.న)**

**<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:**

**యత్ ( ద-న – యత్ శబ్దః) =** ఏదైతే

**యత్, యే, యాని ( ద-న – యత్ శబ్దః-** ప్రథమా, ద్వితీయా**) :-**

**తత్ (ద-న-తత్ శబ్దః ) =** అది

**తత్, తే, తాని (ద-న-తత్ శబ్దః –**ప్రథమా, ద్వితీయా**)**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**అర్థయతే (అర్థ్ లట్ - ఆత్మ.-ప్రథమపురుష)**

**అర్థయతే, అర్థయేతే, అర్థయంతే. (లట్-ప్రథమపురుష)**

**ఆహ్వాయతి (ఆ+హ్వే - పర –లట్-ప్రథమపురుష )**

**ఆహ్వాయతి, ఆహ్వాయతః, ఆహ్వాయంతి (లట్-ప్రథమపురుష).**

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**ఇతి = ఈ విధంగా, అని,**

**చ = కూడ**

న = లేదు, కాదు.

ఇవ = వలె

ఆహూయ = పిలిచి

దీనిలో సమాసాలు:

అనక్షరమ్

న అక్షరమ్ విద్యతే యస్య తత్, అనక్షరమ్ = అక్షరము లేనిది, అనక్షరమ్ ( నఞ్ బహువ్రీహి).

మృత్స్నార్థకృతగర్తః

మృత్స్నా ఏవ అర్థః/ప్రయోజనం యస్య సః మృత్స్నార్థః = మృత్స్నయే అర్థం/ ప్రయోజనముగా ఉన్నది, మృత్స్నార్థః.

మృత్స్నార్థః చ కృతః చ సః, మృత్స్నార్థకృతః = మృత్స్నార్థం చేయబడినది, మృత్స్నార్థకృతః.

మృత్స్నార్థకృతః చ గర్తః, సః, మృత్స్నార్థకృతగర్తః = మృత్స్నార్థకృతమైన గర్తము, మృత్స్నార్థకృతగర్తః.

కొన్ని వివరాలు:

అంబ+ఇతి = అంబేతి (గుణం)

ఇతి + ఆహూయ = ఇత్యాహూయ (యణాదేశం)

ఆహూయ + అన్నమ్ = ఆహూయాన్నమ్ (సవర్ణదీర్ఘం)

యత్ + చ =యచ్చ (శ్చుత్వసంధి)

న+అర్థయతే = నార్థయతే (సవర్ణదీర్ఘం)

న+ఆహ్వయతి = నాహ్వయతి (సవర్ణదీర్ఘం)

తత్+మృత్స్నా = తన్మృత్స్నా (అనునాసికసంధి)

మృత్స్నా+అర్థ = మృత్స్నార్థ (సవర్ణదీర్ఘం)

అనక్షరమ్ అన్న పదంలో ఉన్న అ, న అనే అవ్యయానికి మారు రూపం.

ఆహూయ లోని ఆ, ఒక ఉపసర్గ.

ఆహ్వయతి లోని ఆ, ఒక ఉపసర్గ.

13. జీవతి శతం హి గోధా,ఫణీ సహస్రం , ప్రాదే బక శ్చ చిరమ్,

కిం జీవనేన, పురుషః పురుషార్థపరో భవే చ్చ , శృణు సుమతే!

మూలం:

ఉడుముండదె నూరేండ్లును , బడియుండదె పేర్మిఁ బాము బదినూరేండ్లున్

మడువునఁ గొక్కెర యుండదె, కడు నిలఁ బురుషార్థపరుడు గావలె సుమతీ!

పదవిభాగం:

జీవతి, శతం, హి గోధా, ఫణీ, సహస్రం, ప్రాదే, బకః, చిరమ్, కిం, జీవనేన, పురుషః, పురుష-అర్థ-పరః, భవేత్, సుమతే.

టీక:

గోధా, శతం, జీవతి హి = ఉడుము నూరేళ్ళు బతుకుతుంది గదా!;

ఫణీ, సహస్రమ్, జీవతి హి =పాము వెయ్యి ఏళ్ళు బతుకుతుంది గదా!;

ప్రాదే, బకః,చ, చిరమ్, జీవతి,హి=మడుగులో కొంగ కూడ చాలకాలం బతుకుతుంది గదా!;

జీవనేన, కిమ్ = బతుకుతో ఏమి లాభం?;

పురుషః, పురుష-అర్థ-పరః, భవేత్, చ = మనిషి, పురుషార్థాలను సాధించటంలో నిమగ్నుడు కూడ కావాలి. (ఊరక బతకటమే కాదు, సార్థకంగా బతకాలి అని భావం.)

పైన చెప్పిన జంతువులు అంతకాలం బ్రదుకుతాయో లేదో నాకు తెలియదు. ఒక విషయాన్ని దృఢంగా చెప్పటానికి కవులు సాధారణంగా వాడే అతిశయోక్తి క్రింద దీనిని లెక్కించాలి.

దీనిలో నామవాచకాలు:

శతమ్ (అ. న.) =నూరు (ఈ సంఖ్యావాచకాల ప్రయోగాలను వేరొకసారి చూద్దాం.)

శతమ్, శతే, శతాని (ప్రథమా, ద్వితీయా)

గోధా (ఆ. స్త్రీ.) = ఉడుము.

గోధా, గోధే, గోధాః (ప్రథమా)

ఫణీ (న. పుం.) = పాము

ఫణీ, ఫణినౌ, ఫణినః (ప్రథమా)

సహస్రమ్ (అ. న.) = వేయి

సహస్రమ్, సహస్రే, సహస్రాణి (ప్రథమా, ద్వితీయా)

హ్రదః (అ. పుం..) =  మడుగు.

హ్రదః, హ్రదౌ, హ్రదాః (ప్రథమా)

హ్రదే, హ్రదయోః, హ్రదేషు (సప్తమీ)

బకః (అ. పు.) = కొంగ

బకః, బకౌ, బకాః (ప్రథమా)

జీవనమ్ (అ, న.) = బ్రదుకు

జీవనమ్, జీవనే, జీవనాని (ప్రథమా, ద్వితీయా)

పురుషః (అ. పు.) =  పురుషుడు, మగవాడు, మనిషి

పురుషః, పురుషౌ, పురుషాః (ప్రథమా)

అర్థః (అ. పు.) = ప్రయోజనం.

అర్థః, అర్థౌ, అర్థాః (ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

అర్థపరః (అ.పుం) = అర్థం ముఖ్యమైనది దేనికో అది.

అర్థపరః (అ.పుం),  అర్థపరా (ఆ.స్త్రీ), అర్థపరమ్ (అ.న)

అర్థపరః, అర్థపరౌ, అర్థపరాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

జీవతి ( జీవ – లట్ – పర - ప్రథమపురుష

జీవతి, జీవతః, జీవంతి (లట్-ప్రథమపురుష )

భవేత్ ( భూ –విధిలిజ్ –పర – ప్రథమపురుష

భవేత్, భవేతామ్, భవేయుః (విధి లిజ్ – ప్రథమపురుష )

దీనిలో అవ్యయాలు:

హి = కదా!

చ = కూడ

కిమ్ =ఏమి

తృతీయతో కిం చేరితే,''ఏమి ఉపయోగము?''అనే ప్రశ్నార్థంతోపాటు,'' ఏమి ఉపయోగము? ఏమీ లేదు." అనే వ్యతిరేకార్థం కూడ వస్తుంది.

ఉదా:- "తేన కిమ్ = దానితో ఏం (లాభం)?".

ఉదా:- "నిర్ధనేన కిం = డబ్బులేనివాడితో ఏం ఉపయోగం?"

చిరమ్ = చాల కాలము

దీనిలో సమాసాలు:

పురుషార్థపరః

పురుషస్య అర్థః, పురుషార్థః = పురుషుని యొక్క అర్థము/ప్రయోజనము, పురుషార్థః.

పురుషార్థః పరః యస్య సః పురుషార్థపరః = పురుషార్థము పరము/ముఖ్యము ఎవనికో వాడు, పురుషార్థపరః.

కొన్ని వివరాలు:

బకః + చ = బక శ్చ (విసర్గసంధి-శాదేశం)

పురుష + అర్థ = పురుషార్థ (సవర్ణదీర్ఘం)

పరః + భవేత్ = పరో భవేత్ (విసర్గసంధి)

భవేత్ + చ = భవే చ్చ (శ్చుత్వం)

దశ, వింశతిః, శతమ్, సహస్రమ్ మొదలైన సంఖ్యాపదాలకు ఉండే రెండురకాల ప్రయోగాలను మరొక సందర్భంలో చూద్దాము.

14. బహుయత్న శిక్షితోవా నీచః కథ ముత్తమాన్ గుణాన్ వ్రజతి?

బహుతప్తద్రావిత మపి   కిం కనకం భవతి పిత్తళం సుమతే

**మూలం:**

**ఉత్తమగుణములు నీచున కెత్తెరగున, గకుగనేర్చు, నెయ్యెడలన్ దా**

**నెత్తిచ్చి కరగిపోసిన నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ!**

**పదవిభాగం:**

బహు-యత్న-శిక్షితః, వా. నీచః, కథమ్, ఉత్తమాన్,గుణాన్, వ్రజతి, బహు-తప్త-ద్రావితమ్, అపి, కిం, కనకం, భవతి, పిత్తళమ్, సుమతే

**టీక:**

బహు-యత్న-శిక్షితః, వా, నీచః = రకరకాల ప్రయత్నాలద్వారా శిక్షణ పొందినప్పటికీ , నీచుడు;  ఉత్తమగుణాన్ కథం, వ్రజతి?= ఉత్తమగుణాలను ఎలా పొందుతాడు?;

బహు-తప్త-ద్రావితమ్, అపి = చాల (చాలసార్లు) కాచి కరగించినదైనా;

పిత్తలమ్, కనకమ్, భవతి, కిమ్ =ఇత్తడి బంగారమౌతుందా? కాదు.

(స్వతః నీచుడైనవాడికి మంచి గుణాలు అబ్బటం కష్టం అని భావం.)

**దీనిలో నామవాచకాలు:**

యత్నః (అ. పుం.) = ప్రయత్నము, పూనిక

యత్నః, యత్నౌ, యత్నాః (ప్రథమా)

యత్నేన, యత్నాభ్యామ్, యత్నైః (తృతీయా)

గుణః (అ. పు.) = గుణము, లక్షణము.

గుణః, గుణౌ, గుణాః (ప్రథమా)

గుణమ్, గుణౌ, గుణాన్ (ద్వితీయా)

కనకమ్ (అ. న.) = బంగారు.

కనకమ్, కనకే, కనకాని (ప్రథమా, ద్వితీయా)

పిత్తళమ్ (అ. న.) = ఇత్తడి.

పిత్తళమ్, పిత్తళే, పిత్తళాని (ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

నీచః (అ. పుం.) = అధముడు, చెడ్డవాడు.

నీచః (అ. పుం.), నీచా (ఆ. స్త్రీ.), నీచమ్ (అ. న.)

నీచః, నీచౌః, నీచాః (అ. పుం.-ప్రథమా)

బహుః (ఉ.పుం) = చాల,ఎక్కువైనది, అధికమైనది, మెండు.

బహుః (ఉ.పుం). బహ్వీ (ఈ.స్త్రీ(,బహు (ఉ.న)

బహుః, బహూ, బహవః (ఉ. పుం-ప్రథమా)

బహునా, బహుభ్యామ్, బహుభిః (ఉ. పుం.- తృతీయా)

శిక్షితః (అ.పుం) = శిక్షింపబడినవాడు= నేర్పించబడినవాడు. (శిక్షా= నేర్పటం.)

శిక్షితః (అ.పుం), శిక్షితా (ఆ.స్త్రీ), శిక్షితమ్ (అ. న.)

శిక్షితః, శిక్షితౌ, శిక్షితాః (అ. పుం. - ప్రథమా)

తప్తః (అ.పుం) = కాచబడినది.

తప్తః (అ.పుం), తప్తా (ఆ.స్త్రీ), తప్తమ్ (అ.న).

ద్రావితః (అ.పుం) = కరగించబడినది.

ద్రావితః (అ.పుం), ద్రావితా (ఆ.స్త్రీ), ద్రావితమ్ (అ.న).

ధ్రావితమ్, ధ్రావితే, ధ్రావితాని (ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

వ్రజతి ( వ్రజ - లట్- పర – ప్రథమపురుష

వ్రజతి, వ్రజతః, వ్రజంతి (లట్-ప్రథమపురుష))

భవతి ( భూ –లట్ –పర – ప్రథమపురుష)

భవతి, భవతః, భవంతి (లట్ –పర – ప్రథమపురుష )

దీనిలో అవ్యయాలు:

వా = లేక, కాని. (వా, వ అనే రెండిటికి వలె అనే అర్థం కూడ ఉందికాని, ఆ వాడుక చాల చాల అరుదు. 'శాత్రవం వ పపు ర్యశః' అని కాళిదాసు ప్రయోగం ఉంది.)

కథమ్ =ఎలా?.

(వాడుకలో 'ఏమీ/ఎట్లా' అనే ఊతపదానికి కూడ ఈ మాట వాడుతారు.

ఉదా:- " కథం త్వం న పఠసి! = ఏమీ నీవు చదువటం లేదూ!" .

ఉదా:- కథం స న ఆగతః = వాడు రాలేదేమి ?)

అపి = కూడ, ఐనా,

కిమ్ = ఏది? ( ఎందుకు అనే అర్థం కూడ ఉంది.)

దీనిలో సమాసాలు:

బహుయత్నశిక్షితః

బహవః యత్నాః, బహుయత్నాః = ఎన్నో యత్నాలు, బహుయత్నాః.

బహుయత్నైః శిక్షితః, బహుయత్నశిక్షితః = బహుయత్నములతో శిక్షితుడు, బహుయత్నశిక్షితః. ఎన్నో యత్నాలతో నేర్పించబడ్డవాడు.

బహుతప్తధ్రావితమ్

తప్తమ్ చ ద్రావితమ్ చ , తప్తద్రావితమ్ = తప్తము మరియు ద్రావితము ఐనది,తప్తద్రావితమ్. కాచబడినది, కరగించబడినది.

బహు తప్తద్రావితమ్, బహుతప్తద్రావితమ్ = బాగా తప్తద్రావితమైనది, బహుతప్తద్రావితమ్, ఎంతో కాచబడి కరగించబడ్డది.

కొన్ని వివరాలు:

శిక్షితః + వా = శిక్షితో వా (విసర్గసంధి)

వా అనే అవ్యయానికి " లేక, కాని, ఐనా, లేదా" అని ముఖ్యమైన అర్థాలు.

రామః వా, హరిః వా = రాముడుగాని, హరి గాని.

తిష్ఠ, గచ్ఛ వా = ఉండు, లేదా పో.

సుతః వా = కొడుకైనా,

త్వం న కరోషి చేత్ , తవ సుతో వా కరోతు = నీవు చేయకపోతే నీ కొడుకైనా చేయాలి/చేయవచ్చు.

15. సలిలం పిబంత మశ్వం, ధేన్వనుగం వృష, మిభం మదోద్రిక్తమ్,
విద్యాగంధవిహీనం నీచం, నైవోపగచ్ఛ శృణు సుమతే!

మూలం:

ఉదకము ద్రావెడు హయమును, మదమున నుప్పొంగుచుండు మత్తేభంబున్,
మొదవుకడనున్న వృషభముఁ, జదువని యా నీచు కడకుఁ జనకుర సుమతీ!

పదవిభాగం:

సలిలమ్, పిబంతమ్, అశ్వమ్, ధేను+అనుగం, వృషం, ఇభం, మద-ఉద్రిక్తమ్, విద్యా-గంధ-విహీనమ్, నీచమ్, న, ఏవ, ఉపగచ్ఛ, శృణు, సుమతే.

టీక:

సలిలమ్, పిబంతమ్, అశ్వమ్ = నీటిని త్రాగుతూ ఉన్న గుర్రాన్ని;

ధేను-అనుగమ్, వృషమ్ = ఆవు వెంట పోతూ ఉన్న ఎద్దును;

మద-ఉద్రిక్తమ్, ఇభమ్ = మదమెక్కి రెచ్చిపోయి ఉన్న ఏనుగునూ;

విద్యా-గంధ-విహీనమ్ = చదువు వాసనే లేనివాడిని;

ఉపగచ్ఛ, న, ఏవ = చేరనే చేరకు.( పైన చెప్పినవి కొన్ని అపాయకారకాలు అని, చివరిది నిష్ప్రయోజనమూ అవమానకరమూ అని భావం.)

పైన మొదటివాక్యాన్ని చూడండి. " సలిలం, పిబంతం, అశ్వమ్" . ఇక్కడ మూడు పదాలూ ద్వితీయావిభక్తిలోనే ఉన్నాయి. ఇలాంటి చోటులలో, ఏది కర్మపదం అని సందేహం రావచ్చు. అన్వయాన్ని బట్టి చూచుకొని, ఉపగచ్ఛ అనే క్రియకు అశ్వమ్ అనేది కర్మపదం అని, పిబంతమ్ అనేది అశ్వశబ్దానికి ప్రాథమికవిశేషణం అని, సలిలమ్ అనేది పిబ ధాతువుకు కర్మపదం అని, 'సలిలం పిబంతం' అనేది మొత్తం అశ్వశబ్దానికి విశేషణమని, వింగడించుకోవాలి.

దీనిలో నామవాచకాలు:

సలిలమ్ (అ. న.) = నీరు

సలిలమ్, సలిలే, సలిలాని (ప్రథమా, ద్వితీయా)

అశ్వః (అ. పుం.) = గుర్రము

అశ్వః, అశ్వౌ, అశ్వాః (ప్రథమా)

అశ్వమ్, అశ్వౌ, అశ్వాన్ (ద్వితీయా)

ధేనుః (ఉ. స్త్రీ.) = ఆవు

ధేనుః, ధేనూ, ధేనవః (ప్రథమా)

ధేనుమ్, ధేనూ, ధేనూః (ద్వితీయా)

వృషః (అ. పు.) = ఎద్దు

వృషః, వృషౌ, వృషాః (ప్రథమా)

వృషమ్, వృషౌ, వృషాన్ (ద్వితీయా)

ఇభః (అ. పు.) = ఏనుగు

**ఇభః, ఇభౌ, ఇభాః (ప్రథమా)**

**ఇభమ్, ఇభౌ, ఇభాన్ (ద్వితీయా)**

**మదః (అ. పు. ) = ఏనుగుకు ఉండే మత్తు లాంటి లక్షణం. (విడిగా గర్వం అని అర్థం.)**

**మదః, మదౌ, మదాః (ప్రథమా)**

**మదేన, మదాభ్యామ్, మదైః (తృతీయా)**

**విద్యా (ఆ. స్త్రీ) = చదువు**

**విద్యా, విద్యే, విద్యాః (ప్రథమా)**

**దీనిలో విశేషణాలు:**

**పిబత్ (త.** పుం.) = త్రాగేది

**పిబన్ (త. పుం.), పిబంతీ (ఈ.స్త్రీ), పిబత్ (త.** న.)

**పిబన్, పిబంతౌ, పిబంతః (త. పుం.ప్రథమా)**

పిబంతమ్, పిబంతౌ, పిబతః (త. పుం.- ద్వితీయా)

**అనుగః (అ.** పుం.) = వెంట పోయేది.

**అనుగః (అ,పుం), అనుగా (ఆ.స్త్రీ), అనుగమ్ (అ.న).**

అనుగమ్, అనుగౌ, అనుగాన్. (అ. పుం. – ద్వితీయా)

**ఉద్రిక్తః (అ.పుం) = ఉద్రేకంతో ఉన్నది, రెచ్చి ఉన్నది.**

**ఉద్రిక్తః (అ.పుం), ఉద్రిక్తా (ఆ.స్త్రీ), ఉద్రిక్తమ్ (అ.న)**

ఉద్రిక్తః, ఉద్రిక్తౌ, ఉద్రిక్తాః (అ. పుం.- ప్రథమా)

ఉద్రిక్తమ్, ఉద్రిక్తౌ, ఉద్రిక్తాన్ (అ. పు.- ద్వితీయా)

**విహీనః (అ.పుం) = లేనిది (ధనవిహీనః = ధనం లేనిది.)**

**విహీనః (అ.పుం), విహీనా (ఆ.స్త్రీ), విహీనమ్ (అ.న)**

విహీనమ్, విహీనౌ, విహీనాన్ (అ. పుం. - ద్వితీయా)

నీచః (అ.పు), నీచా (ఆ.స్త్రీ), నీచమ్ (అ.న)

నీచమ్, నీచౌ, నీచాన్ (అ. పుం. – ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

ఉపగచ్ఛ ( ఉప+గమ్ఌ – లోట్ – పర – ప్రథమపురుష(

గచ్ఛ, గచ్ఛతమ్, గచ్ఛత (లోట్-ప్రథమపురుష).

దీనిలో అవ్యయాలు:

న = కాదు, లేదు, వద్దు.

ఏవ = మాత్రమే, ఏ (నొక్కి చెప్పటం. సః ఏవ = వాడే. తదేవ = అదే.)

దీనిలో సమాసాలు:

ధేన్వనుగః

అను గచ్ఛతి ఇతి, అనుగః =వెంట నడచే/అనుసరించే వాడు, అనుగః .

ధేనుమ్ అనుగచ్ఛతి ఇతి ధేన్వనుగః = ధేనువును అనుసరించేవాడు, ధేన్వనుగః

మదోద్రిక్తః

మదేన ఉద్రిక్తః ఇతి, మదోద్రిక్తః = మదంతో ఉద్రిక్తుడైనవాడు, మదోద్రిక్తః.

విద్యాగంధవిహీనః

విద్యా ఏవ గంధః, విద్యాగంధః = విద్య అనే గంధం, విద్యాగంధః.

విద్యాగంధేన విహీనః ఇతి, విద్యావిహీనః = విద్యాగంధంచేత విహీనుడు (=విద్యాగంధం లేనివాడు), విద్యాగంధవిహీనః.

కొన్ని వివరాలు:

మద + ఉద్రిక్త = మదోద్రిక్త (గుణం)

న + ఏవ = నైవ (వృద్ధి)

ఏవ + ఉప = ఏవోప (గుణం)

అనుగః లో అను, విహీనః లో వి, ఉద్రిక్తః లో ఉత్, ఉపగచ్ఛ లో ఉప, ఉపసర్గలు.

16. ఉపకారిణ ఉపకార స్సాస్సాధారణ ఏవ తత్ర న విశేషః,

అపకారిణ ఉపకారం యః కురుతే శ్లాఘ్య ఏవ స తు సుమతే

మూలం:

ఉపకారికి నుపకారము విపరీతము కాదు సేయ వివరింపంగా,

నపకారికి నుపకారము నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ!

పదవిభాగం:

ఉపకారిణః, ఉపకారః, సాధారణః, ఏవ, తత్ర, న విశేషః, అపకారిణః, ఉపకారమ్, యః, కురుతే, శ్లాఘ్యః, ఏవ, సః, తు, సుమతే.

టీక:

ఉపకారిణః, ఉపకారః, సాధారణః, ఏవ = మేలు చేసినవాడికి మేలు (చేయటం) అనేది అంతటా ఉండేదే.

తత్ర, విశేషః, న = దానిలో విశేషం ఏమీ లేదు;

అపకారిణః, ఉపకారమ్, యః, కురుతే, సః, తు,శ్లాఘ్యః, ఏవ=కీడు చేసినవాడికి మేలు ఎవడు చేస్తాడో వాడు మాత్రం మెచ్చదగ్గ వాడే.

మూలంలో 'నేర్పరి' అని ఉన్నది గాని, అది అంతగా సరిపోలేదని నేను శ్లాఘ్యః అని చేసాను. మూలంలో ఉన్నదే కావాలనుకొంటే, 'నిపుణ ఏవ...' అని మార్చుకోవాలి. (తనకు హాని చేసే వాడికి సైతం మేలు చేసే వాడు గొప్పవాడని భావం. ఐతే, ఈ నీతి వ్యక్తులకే వర్తించాలిగాని, రాజ్యాలకు, పాలకులకు, యుద్ధాదిసందర్భాలలోను కాదు.)

దీనిలో నామవాచకాలు:

ఉపకారః (అ. పుం.) = మేలు.

ఉపకారః, ఉపకారౌ, ఉపకారాః (అ. పుం.-ప్రథమా)

ఉపకారమ్, ఉపకారౌ, ఉపకారాన్ (అ. పుం.-ద్వితీయా)

విశేషః (అ. పుం.) = సాధారణము కానిది, అన్నిటికంటె వేరైనది

విశేషః, విశేషౌ, విశేషాః (అ. పుం.-ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

ఉపకారీ (న. పుం.) = మేలు చేసేవాడు.

ఉపకారీ (న. పుం.), ఉపకారిణీ (ఈ. స్త్రీ.), ఉపకారి (న. న.)

ఉపకారీ, ఉపకారిణౌ, ఉపకారిణః (ప్రథమా)

ఉపకారిణః, ఉపకారిణోః, ఉపకారిణామ్ (షష్ఠీ)

సాధారణః (అ. పుం.) = అంతటా ఉండేది.

సాధారణః (అ. పుం.), సాధారణీ (ఈ. స్రీ.), సాధారణమ్ (అ. న.) (=సామాన్యమైనది.)

(విడిగా సాధారణా అంటే వేశ్య అని, ఒక విధమైన కావ్య నాయిక అని అర్థాలు ఉన్నాయి; సాధారణీ అంటె కుంచెకోల అని అర్థం ఉంది.)

అపకారీ (న. పుం.) = కీడు చేసే వాడు.

అపకారీ (న. పుం.), అపకారిణీ (ఈ. స్త్రీ.), అపకారి (న. న.)

అపకారీ, అపకారిణౌ, అపకారిణః (ప్రథమా)

అపకారిణః, అపకారిణోః, అపకారిణామ్ (షష్ఠీ)

శ్లాఘ్యః (అ. పుం.) = మెచ్చదగ్గది.

శ్లాఘ్యః (అ. పుం.), శ్లాఘ్యా (ఆ. స్త్రీ.), శ్లాఘ్యమ్ (అ. న.)

శ్లాఘ్యః, శ్లాఘ్యౌ, శ్లాఘ్యాః (ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

యః (ద. పుం.- యత్ శబ్దః) =ఎవడైతే, ఏదైతే

యః, యౌ, యాః (ద. పుం.- యత్ శబ్దః -ప్రథమా)

సః (ద. పుం. – తత్ శబ్దః ) =అతడు, అది,

సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః - ప్రథమా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

కురుతే (కృ-లట్- ఆత్మనేపదీ )

కురుతే, కుర్వాతే, కుర్వతే (లట్ - ప్రథమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

ఏవ = మాత్రమే.

తత్ర = అక్కడ, ఆ విషయంలో.

న = లేదు, కాదు, వద్దు.

తు = ...ఐతే, ...మాత్రం, ( ముఖ్యంగా అనే అర్థంలో. '' విద్యా తు ముఖ్యా = చదువు మాత్రం ముఖ్యమైనది'.'' )

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

లేవు.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

ఉపకారిణః + ఉపకారః = ఉపకారిణ ఉపకారః (విసర్గసంధి. ఇలా సంధి తరువాత మిగిలిన అచ్చులకు సంధి ఉండదు. అంటే, ణ లోని అకారానికి,, ఉ తో సంధి ఉండదు.)

ఉపకారః + సాధారణః = ఉపకారస్సాధారణః (విసర్గసంధి) / ఉపకారః సాధారణః

సాధారణః + ఏవ = సాధారణ ఏవ (విసర్గసంధి)

అపకారిణః + ఉపకారం= అపకారిణ ఉపకారం(విసర్గసంధి)

శ్లాఘ్యః + ఏవ = శ్లాఘ్య ఏవ (విసర్గసంధి)

సః + తు = స తు (విసర్గసంధి)

ఉపకారీ లోని ఉప, అపకారీ లోని అప, విశేషః లోని వి - ఉపసర్గలు.

17. ఇక్షావివ మాధుర్యం ప్రారంభే, తత్ర తత్ర కాఠిన్యమ్,

అంతే స్యా ద్విరసత్వం, దోషాన్వేష్యధమసంగతౌ సుమతే!

**మూలం:**

**ఉపమింప మొదలు తియ్యన కపటం బెడనెడను, జెరకు క్రైవడినేపో,**

**నెపములు వెదకును గడపటఁ గపటపు దుర్జాతి పొందు గదరా సుమతీ!**

**పదవిభాగం:**

**ఇక్షౌ, ఇవ, మాధుర్యమ్, ప్రారంభే, తత్ర, తత్ర, కాఠిన్యమ్, అంతే, స్యాత్, విరసత్వమ్, దోష-అన్వేషి, అధమ-సంగతౌ, సుమతే.**

**టీక:**

**దోష-అన్వేషి-అధమ-సంగతౌ = తప్పులు వెదకుతూ ఉండే నీచుల సహవాసంలో;**

**ఇక్షౌ, ఇవ = చెరకులోలాగా;**

**ప్రారంభే, మాధుర్యమ్ = మొదట తీయదనం;**

**తత్ర, తత్ర, కాఠిన్యమ్ = అక్కడక్కడ గట్టిగా ఉండటం;**

**అంతే, విరసత్వమ్, స్యాత్ = చివరలో రుచి లేకపోవటం, ఉంటుంది.**

**ఇక్కడ మాధుర్యమ్(=తీపి, బాగా ఉండటం), కాఠిన్యమ్(=గట్టిగా ఉండటం, మొరటుగా ఉండటం), విరసత్వమ్(=రసం లేకపోవటం, బెడిసిపోవటం) అన్న పదాలు, అర్థభేదంతో చెరకుకూ చెడు చెలిమికీ వర్తిస్తాయి.**

**(చెరకు గడలో మొదటి పర్వాలు బాగా తీయగా ఉంటాయి. ప్రతి పర్వం చివర గట్టి కణుపులు ఉంటాయి. పోను పోను చివరి పర్వాలు తీపి తక్కువగా ఉంటాయి. అలాగే, నీచులతో స్నేహం కూడా – మొదట వాళ్ళ తీరు బాగానే ఉంటుంది. ఒక్కొక్క సారి మొరటుగా అనిపిస్తుంది. చివరకు బెడిసికొట్టుతుంది.)**

**దీనిలో నామవాచకాలు:**

**ఇక్షుః (ఉ. పుం.) = చెరకు**

**ఇక్షుః, ఇక్షూ, ఇక్షవః (ప్రథమా)**

**ఇక్షౌ, ఇక్ష్వోః, ఇక్షుషు (సప్తమి).**

మాధుర్యమ్ (అ. న.) = తీపి

మాధుర్యమ్, మాధుర్యే, మాధుర్యాణి (ప్రథమా, ద్వితీయా)

ప్రారంభః (అ. పుం.) = మొదలు

ప్రారంభః, ప్రారంభౌ, ప్రారంభాః (ప్రథమా)

ప్రారంభే, ప్రారంభయోః, ప్రారంభేషు (సప్తమీ)

కాఠిన్యమ్ (అ. న.) = గట్టిదనం, క్రౌర్యం.

కాఠిన్యమ్, కాఠిన్యే, కాఠిన్యాని (ప్రథమా, ద్వితీయా)

అంతః (అ. పుం.) = చివర, తుది.

అంతః, అంతౌ, అంతాః (ప్రథమా)

అంతే, అంతయోః, అంతేషు (సప్తమీ)

అంతః అని ఒక అవ్యయం ఉంది. అది వేరు. దానికి అర్థం " లోపల" అని.

విరసత్వమ్ (అ. న.) = , రుచిలేనితనము, విరసుల లక్షణం.

విరసత్వమ్, విరసత్వే, విరసత్వాని (ప్రథమా)

దోషః (అ. పుం.) = తప్పు.

దోషః, దోషౌ, దోషాః (ప్రథమా)

దోషస్య, దోషయోః, దోషాణామ్ (షష్ఠీ)

సంగతిః (ఇ.స్త్రీ.) = చెలిమి, కలయిక, కూడిక.

సంగతిః, సంగతీ, సంగతయః (ప్రథమా)

సంగతౌ, సంగత్యోః, సంగతిషు (సప్తమీ)

దీనిలో విశేషణాలు:

విరసః (అ. పు.) = రుచి లేనిది, విరసుడు, సరసుడు కానివాడు,

విరసః (అ. పు.), విరసా (ఆ. స్త్రీ.), విరసమ్ (అ. న.)

అన్వేషీ (న. పుం.) = వెదకేవాడు.

అన్వేషీ (న. పుం.), అన్వేషిణీ (ఈ. స్త్రీ.), అన్వేషి (న. పుం.)

అన్వేషిణః, అన్వేషిణోః, అన్వేషిణామ్ (న. పుం.- షష్ఠీ)

అధమః (అ. పుం.) = నీచుడు, తక్కువవాడు.

అధమః (అ. పుం.), అధమా (ఆ. స్త్రీ.), అధమమ్ (అ. న.)

అధమస్య, అధమయోః, అధమానామ్ (అ. పు. షష్ఠీ)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

స్యాత్ (అస – లిజ్ – పరస్మైపదీ )

స్యాత్, స్యాతామ్, స్యుః . (-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

ఇవ = వలె

తత్ర =అక్కడ , ఆ విషయంలో

తత్ర తత్ర = అక్కడక్కడ

దీనిలో సమాసాలు:

విరసః =విగతో రసో యస్య స విరసః = రసము పోయిన/లేని వాడు, విరసః.

అలాగే, సరసః=రసేన సహ వర్తతే ఇతి సరసః=రసము/రసముతో ఉన్నవాడు, సరసుడు.

దోషాన్వేష్యధమసంగతిః = దోష-అన్వేషి-అధమ-సంగతిః.

దోషాణమ్ అన్వేషీ, దోషాన్వేషీ = దోషములయొక్క అన్వేషి, దోషాన్వేషీ = దోషాలను వెదకేవాడు.

దోషాన్వేషీ చ అధమః స, దోషాన్వేష్యధమః= దోషాన్వేషి ఐన అధముడు దోషాన్వేష్యధమః.

దోషాన్వేష్యధమస్య సంగతిః, దోషాన్వేష్యధమసంగతిః = దోషాన్వేష్యధముడి సంగతి/ సహవాసం = దోషాన్వేష్యధమసంగతిః

**<u>కొన్ని వివరాలు:</u>**

**ఇక్ష్వౌ + ఇవ = ఇక్ష్వావివ (అయవాయావాదేశసంధి. ఏ, ఐ, ఓ, ఔ ల తరువాత అచ్చులు వస్తే, వీటికి అయ్, అవ్, ఆయ్, ఆవ్ – లు ఆదేశంగా వస్తాయి. ఏ మీద అ వస్తే, అ పోతుంది. అక్కడ మనం అవగ్రహాన్ని ఽ వ్రాస్తాము. 'దినే + అస్మిన్ = దినేఽస్మిన్.'. 'వందే + అహమ్ = వందేఽహమ్'. )**

**స్యాత్ + విరసత్వం = స్యాద్విరసత్వం (జశ్త్వం)**

**దోష+అన్వేషి = దోషాన్వేషి (సవర్ణదీర్ఘం)**

**అను+ఏషి = అన్వేషి (యణాదేశం)**

**అన్వేషి + అధమ = అన్వేష్యధమ ( యణాదేశం)**

**ఉపసర్గలు : ప్రారంభః లో ప్ర, ఆ; విరసః లో వి; అన్వేషీ లో అను; సంగతిః లో సం.**

**కఠినస్య భావః, కాఠిన్యమ్ = కఠినుని/కఠినమైనదాని భావం, కాఠిన్యమ్.**

**మధురస్య భావః, మాధుర్యమ్ = మధురమైనదాని భావం, మాధుర్యమ్.**

**విరసస్య లక్షణమ్, విరసత్వమ్ = విరసుడు లక్షణం, విరసత్వమ్.**

18. యత్ర యదా యద్యుక్తం తత్ర తదా తద్వదన్ న లగ్నో యః ,
న వ్యథయన్ న వ్యథితః స కృతీ ధన్య స్స నామ శృణు సుమతే

**మూలం:**

**ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటి కా మాట లాడి, యన్యుల మనముస్
నొప్పింపక తా నొవ్వక తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ!**

(తప్పించుకొని అనటానికి తప్పించుక అనేది వ్యావహారికరూపం. దీనిలోని ' తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ' అనేది జనవ్యవహారంలో పాతుకొని పోయిన ఒక నానుడి.)

**<u>పదవిభాగం:</u>**

యత్ర, యదా, యత్-యుక్తమ్, తత్ర, తదా, తత్, వదన్, న, లగ్నః, యః, న, వ్యథయన్, న, వ్యథితః, సః, కృతీ, ధన్యః, సః, నామ, శృణు, సుమతే.

టీక:

యత్ర, యదా, యత్, యుక్తమ్, తత్ర, తదా, తత్, వదన్ = ఎక్కడ ఎప్పుడు ఏది తగునో అక్కడ అప్పుడు అది మాటాడుతూ;

న వ్యథయన్, న వ్యథితః, = ఒకరిని బాధ పెట్టని వాడు, తాను బాధపడని వాడు,

న, లగ్నః, యః = (ఎక్కడా) ఇరుకుకోనివాడు ఎవడో;

సః, కృతీ, ధన్యః, సః, నామ = వాడు నేర్పరి, ధన్యుడంటే వాడే. (లౌక్యంగా ప్రవర్తించాలని భావం.)

దీనిలో నామవాచకాలు:

లేవు.

దీనిలో విశేషణాలు:

యుక్తః (అ. పుం.) = తగినది.

యుక్తః (అ. పుం.), యుక్తా (ఆ. స్త్రీ.), యుక్తమ్ (అ. న.)

యుక్తమ్, యుక్తే, యుక్తాని (అ. న – ప్రథమా, ద్వితీయా)

వదన్ (త్. పుం.) = పలికేవాడు.

వదన్ (త్. పుం.), వదంతీ (ఈ. స్త్రీ.), వదత్ (త. న.)

వదన్, వదంతౌ, వదంతః (త. పుం. – ప్రథమా)

లగ్నః (అ. పుం.) = తగులుకొన్నవాడు, ఇరుకుకొన్నవాడు.

లగ్నః (అ. పుం.), లగ్నా (ఆ. స్త్రీ.), లగ్నమ్ (అ. న.)

లగ్నః, లగ్నౌ, లగ్నాః (అ. పుం. – ప్రథమా)

వ్యథయన్ (త. న.) = బాధపెట్టేవాడు.

వ్యథయన్ (త. న.), వ్యథయంతీ (ఈ. స్త్రీ.), వ్యథయత్ (త. న.)

వ్యథయస్, వ్యథయంతౌ, వ్యథయంతః (త. పు.- ప్రథమా)

వ్యథితః (అ. పుం.) = బాధ పెట్టబడినవాడు.

వ్యథితః (అ. పుం.), వ్యథితా (ఆ. స్త్రీ.), వ్యథితమ్ (అ. న.)

వ్యథితః, వ్యథితౌ, వ్యథితాః (అ. పుం. – ప్రథమా)

కృతీ (న. పుం.) = , నిపుణుడు, నేర్పరి

కృతీ (న. పుం.), కృతినీ (ఈ. స్త్రీ.), కృతి (న. న.)

కృతీ, కృతినౌ, కృతినః (న. పుం.- ప్రథమా)

ధన్యః (అ. పుం.) = అదృష్టవంతుడు, భాగ్యశాలి, పుణ్యాత్ముడు.

ధన్యః (అ. పుం.), ధన్యా (ఆ. స్త్రీ.), ధన్యమ్ (అ. న.)

ధన్యః, ధన్యౌ, ధన్యాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

యత్  (ద. న.- యత్ శబ్దః )

యత్, యే, యాని (ద. న.- యత్ శబ్దః -ప్రథమా, ద్వితీయా.)

తత్ (ద. న. –తత్ శబ్దః .)

తత్, తే, తాని (ద. న. –తత్ శబ్దః -ప్రథమా, ద్వితీయా)

యః  ( ద. పుం. – యత్ శబ్దః)

యః, యౌ, యే (ద. పుం. – యత్ శబ్దః -ప్రథమా).

సః  (ద. పు.- తత్ శబ్దః )

సః, తౌ, తే (ద. పు.- తత్ శబ్దః -ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

లేవు . క్రియాపదాలు లేని వాక్యాలకు అర్థం చేప్పుకోవటానికి అస్తి, భవతి వంటి క్రియాపదాలను చేర్చుకోవచ్చు. అలా, అర్థపూర్తికోసం అవసరమైన పదాలను చేర్చుకోవటాన్ని అధ్యాహారం  అంటారు.

దీనిలో అవ్యయాలు:

యత్ర = ఎక్కడైతే (=ఎక్కడ అని తెలుగువాడుకలో)

యదా = ఎప్పుడైతే (=ఎప్పుడు అని తెలుగువాడుకలో

తత్ర = అక్కడ

తదా = అప్పుడు

న = కాదు, లేదు, వద్దు.

నామ (ఇక్కడ నొక్కి చెప్పటానికి ఊతంగా వాడబడింది. వాక్యాలంకారం అంటారు దానిని. స నామ ధన్యః = వాడూ ధన్యుడంటే!)

దీనిలో సమాసాలు:

ఒకటికంటె ఎక్కువైన పదాలు కలిసి ఏర్పడిన సమాసాలు దీనిలో లేవు. .

కొన్ని వివరాలు:

యత్ + యుక్తం= యద్యుక్తం (జశ్త్వం)

తత్ + వదస్ = తద్వదస్ (జశ్త్వం)

లగ్నః + యః = లగ్నో యః (విసర్గసంధి)

సః + కృతీ = స కృతీ (విసర్గసంధి)

ధన్యః + సః = ధన్యస్సః (విసర్గసంధి)

సః + నామ = స నామ (విసర్గసంధి)

వ్యథయస్, వ్యథితః, వదస్ అనేవి కృదంతరూపాలు..

ధాతువులకు తిజ్ ప్రత్యయాలు చేరితే వచ్చేవాటిని క్రియాపదాలు అని వ్యవహరిస్తారు. ఈ పదాలు పనులను/చర్యలను తెలుపుతాయి. ధాతువులకు తిజ్ ప్రత్యయాలు కాక, కృత్ ప్రత్యయాలు కూడ చేరి క్రొత్త పదాలను కల్పిస్తాయి. వీటిని కృదంతరూపాలు అంటారు. కృ ధాతువుకు కరోతి అనేది తిజ్-అంతరూపం. కరణం, కర్తా, కృతిః, కృత్వా, కుర్వస్, కుర్వాణః, కృతః మొదలైనవి కృదంతరూపాలు. ఈ పద్యంలో ఉన్న కృదంతాలు – వదస్, వ్యథయస్,

వ్యథితః, యుక్తమ్, లగ్నః, కృతీ, ధన్యః. భాషలో కృదంతరూపాలను గురించి తెలిస్తే భాష మీద పట్టు స్థిరపడుతుంది. ఇంకొక కిటుకు – క్రియాపదాలగురించి బాగా అవగాహన వచ్చేవరకు, భాష నేర్చుకొనేవాళ్ళు క్రియాపదాలకుమారుగా ఈ కృదంతరూపాలతో నెట్టుకొనిరావచ్చు. ఉదా: ' బాలః అపతత్.' అనటానికి, 'బాలః పతితవాన్.' అనవచ్చు. ఈ ప్రక్కదారి కథలు మరొక చోట చూద్దాము.

19. రంధ్రాన్వేషణశీలః పురుషో నో సేవ్య ఏవ, కథమితి చేత్,
భేకస్యేవాహిఫణా-చ్చాయాశ్రయణం భవే న్నకిం సుమతే!

మూలం:

ఎప్పుడు తప్పులు వెదకెడు నప్పురుషుని< గొల్వగూడ దది యెట్లన్నన్,
సర్పంబు పడగనీడను< గప్ప వసించిన విధంబు గదరా సుమతీ!

(దీనిలో మూడవ పాదంలో ప్రాస, పాత కాలపు వ్రాతవిధానాన్ని బట్టి సరిపుచ్చాలి. మనం సర్ప అని వ్రాసేదానిని పూర్వులు సప/సప్ప అని వ్రాసి, ప/ప్ప తరువాత వలపలిగిలక వ్రాస్తారు. ఆ వలపలిగిలక నాకు ఈ అచ్చులో దొరకలేదు. పాతకాలపు వ్రాతలో నకారపు పొల్లుకంటె ఒక మెలిక తక్కువ ఉంటుంది దానికి. అది తన ముందు అక్షరంకంటె మొదట రకారాన్ని పలుకుతుంది. కొందరేమో, సర్పము అనే మాటకు సప్పము అనే తద్భవం ఉంది అంటారు. అప్పుడు పాఠమే సప్పంబు ఔతుంది గాబట్టి, ఏ చిక్కూ లేదు.)

పదవిభాగం:

రంధ్ర-అన్వేషణ-శీలః, పురుషః, నో, సేవ్యః, ఏవ, కథమ్, ఇతి, చేత్, భేకస్య, ఇవ, అహి-ఫణా-ఛాయా-ఆశ్రయణమ్, భవేత్, న, కిం, సుమతే.

టీక:

రంధ్ర-అన్వేషణ-శీలః, పురుషః, నో, సేవ్యః, ఏవ= తప్పులు/లోపాలు ఎన్నటమే అలవాటుగా ఉన్నవాడు సేవ్యుడు కానే కాడు. ( వాడిని కొలవనే కూడదు.)

కథమ్ ఇతి చేత్= ఎలాగంటే;

భేకస్య, అహి-ఫణా-ఛాయా- ఆశ్రయణమ్, ఇవ, భవతి, న కిమ్ = కప్ప, పాము పడగయొక్క నీడను ఆశ్రయించినట్లు కాదా! (ఎప్పుడూ తప్పులుపట్టుతూ వేధించేవాడి దగ్గర కొలువు ఎప్పటికైనా అపాయమే అని భావం.)

దీనిలో నామవాచకాలు:

రంధ్రమ్ (అ.న.) = తప్పిదము (పొరబాటు, లోపము, చిల్లి అని కూడ అర్థాలు.)

రంధ్రమ్, రంధ్రే, రంధ్రాణి (ప్రథమా, ద్వితీయా)

రంధ్రస్య, రంధ్రయోః, రంధ్రాణామ్ (షష్ఠీ)

అన్వేషణమ్ (అ. న.) = వెదకుట.

అన్వేషణమ్, అన్వేషణే, అన్వేషణాని (ప్రథమా)

శీలమ్ (అ. న.) = ప్రవర్తన, లక్షణము, గుణము, స్వభావము,

శీలమ్, శీలే, శీలాని (ప్రథమా, ద్వితీయా)

పురుషః (అ. పుం.) = పురుషుడు, మనిషి

పురుషః, పురుషౌ, పురుషాః (ప్రథమా)

భేకః, (అ. పుం.) = కప్ప.

భేకః, భేకౌ, భేకాః (ప్రథమా)

భేకస్య, భేకయోః, భేకానామ్ (షష్ఠీ)

అహిః (ఇ.పుం.) = పాము.

అహిః, అహీ, అహయః (ప్రథమా)

అహేః, అహ్యోః, అహీనామ్ (షష్ఠీ)

ఫణా (ఆ. స్త్రీ.) = పడగ.

ఫణా, ఫణే, ఫణాః (ప్రథమా)

ఫణాయాః, ఫణయోః, ఫణానామ్ (షష్ఠీ)

ఛాయా (ఆ. స్త్రీ.) = నీడ.

ఛాయా, ఛాయే, ఛాయాః (ప్రథమా)

ఛాయాయాః, ఛాయయోః, ఛాయానామ్ (షష్ఠీ)

ఆశ్రయణమ్ (అ. న.) = చేరటము.

ఆశ్రయణమ్, ఆశ్రయణే, ఆశ్రయణాని (ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

రంధ్రాన్వేషణశీలః (అ.పుం.) = తప్పులు వెదకే వాడు.

రంధ్రాన్వేషణశీలః (పుం), రంధ్రా...శీలా (స్త్రీ), రంధ్రా....శీలమ్ (న)

రంధ్రాన్వేషణశీలః, రంధ్రా... శీలౌ, రంధ్రా... శీలాః (అ.పుం.-ప్రథమా)

సేవ్యః (పుం) = సేవింపదగ్గవాడు.

సేవ్యః (పుం), సేవ్యా (స్త్రీ), సేవ్యమ్ (న)

సేవ్యః, సేవ్యౌ, సేవ్యాః (ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

భవేత్ – ( భూ- విధి లిజ్- పర- ప్రథమపురుష )

భవేత్, భవేతామ్, భవేయుః. (విధి లిజ్- పర- ప్రథమపురుష )

దీనిలో అవ్యయాలు:

నో = కాడు,కాదు, లేదు.

అయమ్ నో పఠతి = వీడు చదువటం లేదు.   ఇదమ్ నో సాధు = ఇది మంచిది కాదు.

ఏవ = మాత్రమే.

కథమ్ = ఎలా?

ఇతి = అని,

చేత్ = ఐతేగనుక,

ఇవ = వలె

న = కాదు,

కిమ్ = ఏమి

కథమ్ అంటే, “ఎలా” అని ప్రశ్నార్థకం.

ఇతి అంటే, “ఇలా” అని నిర్దేశాత్మకం , ‘’అని’’ అని అనుకరణార్థకం కూడ.

‘కథమ్ ఇతి’ అని అంటే, “ఎలా అని” అని అర్థం.

‘కథమ్ ఇతి చేత్’ అంటే, ‘ఎలా అని అంటే గనుక ’ అని అర్థం.

కిమ్ అనేది ప్రశ్నార్థకం. కిం పఠసి = చదువుతున్నావా? / చదువుతున్నావా ఏం?

న కిమ్ అంటే, “ లేదా ఏం ?/కాదా ఏం?” అనే ప్రశ్నార్థకం.

సః నూతనః నకిమ్ = అతడు కొత్తవాడు కాదా? / కాదా ఏం? .

నకిం పఠసి = నీవు చదవటం లేదా ఏం ?

ఇలాంటి అవ్యయాల వాడుక బాగా వస్తే, భాషను వాడటంలో పట్టు పెరుగుతుంది.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

రంధ్రాన్వేషణశీలః

రంధ్రాణామ్ అన్వేషణమ్, రంధ్రాన్వేషణమ్ = రంధ్రాల (లోపాల) యొక్క అన్వేషణం, రంధ్రాన్వేషణమ్.

రంధ్రాన్వేషణమ్ శీలమ్ యస్య, సః, రంధ్రాన్వేషణశీలః = రంధ్రాన్వేషణమే అలవాటుగా ఉన్నవాడు ఎవడో వాడు, రంధ్రాన్వేషణశీలః.

అహిఫణాచ్ఛాయాశ్రయణమ్.

అహేః ఫణా, అహిఫణా = అహియొక్క ఫణ, అహిఫణా.

అహిఫణాయాః ఛాయా, అహిఫణాచ్ఛాయా = అహిఫణ యొక్క ఛాయ, అహిఫణాచ్ఛాయా.

అహిఫణాచ్ఛాయాయాః ఆశ్రయణమ్, అహిఫణాచ్ఛయాశ్రయణమ్ = అహిఫణాచ్ఛాయ యొక్క ఆశ్రయణం, అహిఫణాచ్ఛాయాశ్రయణమ్.

**కొన్ని వివరాలు:**

రంధ్ర + అన్వేషణ = రంధ్రాన్వేషణ (సవర్ణదీర్ఘం)

అను + ఏషణ = అన్వేషణ (యణాదేశం)

పురుషః + నో = పురుషో నో (విసర్గసంధి)

సేవ్యః + ఏవ = సేవ్య ఏవ (విసర్గసంధి)

భేకస్య + ఇవ =భేకస్యేవ (గుణం)

ఇవ + అహి = ఇవాహి (సవర్ణదీర్ఘం)

ఫణా + ఛాయా = ఫణాఛ్ఛాయా (ఛత్వసంధి)

ఛాయా+ ఆశ్రయణమ్ = (సవర్ణదీర్ఘం)

భవేత్ + న = భవేన్న (అనునాసికసంధి)

దీనిలో ఉపసర్గలు – అన్వేషణం లో అను, ఆశ్రయణం లో ఆ.

శీలమ్ అనేది నపుంసకలింగశబ్దమైనా, దానితో ముగిసే బహువ్రీహి సమాసం మొత్తం ఒక పుంలింగవాచకాన్ని సూచించేటప్పుడు దానికి పుంవద్భావం, సమాససానికి ఈ పుంలింగరూపం..

అలాగే, ఆ సమాసం స్త్రీలింగవాచకానినో నపుంసకలింగవాచకానినో సూచించేటప్పుడు, చివరి నపుంసకలింగశబ్దం కూడ ఆయా లింగాలరూపాలను తీసుకొంటుంది..

20. సంపన్నో యది లోకో బహవ స్తం యాంతి తస్య బంధుజనాః,

ఉత్ఫ్కులజలతటాకం మణ్డూకా ఇవ సహస్రశ స్సుమతే

**మూలం:**

**ఎప్పుడు సంపద గలిగిన నప్పుడె బంధువులు వత్తు రది యెట్లన్నన్,**

**తెప్పలుగఁ జెరువు నిండినఁ గప్పలు పదివేలు జేరుగదరా సుమతీ!**

**పదవిభాగం:**

సంపన్నః, యది, లోకః, బహవః, తమ్, యాంతి, తస్య, బంధు-జనాః, ఉత్కూల-జల-తటాకమ్, మణ్డూకాః, ఇవ, సహస్రశః, సుమతే.

టీక:

లోకః, సంపన్నః, యది = మనిషి సంపన్నుడైతే గనుక;

తస్య, బంధు-జనాః, బహవః, తమ్, యాంతి = వాడి చుట్టాలు చాల మంది వాడిని చేరుతారు. అది ఎలాంటిదో ఒక ఉదాహరణ చెప్పబోతున్నాడు.

ఉత్కూల-జల-తటాకమ్, సహస్రశః మండూకాః,ఇవ = గట్లు ఒరసే నీళ్ళు ఉన్న చెరువును వేలకొలది కప్పలు లాగా (కప్పలు చేరినట్లే).

(డబ్బు ఉన్న కాలంలో చుట్టాలు మన చుట్టూ మూగుతూ ఉంటారని, వాళ్ళందరికీ మన మీద ప్రేమ ఉండి రారు అని, భావం.)

దీనిలో నామవాచకాలు:

లోకః (అ. పుం.) = మనిషి (ప్రపంచం అనే అర్థం కూడ ఉంది.)

లోకః, లోకౌ, లోకాః (ప్రథమా)

బంధుః (ఉ. పుం.) = చుట్టము

బంధుః, బంధూ, బంధవః (ప్రథమా)

జనః (అ. పుం.) = మనిషి

జనః, జనౌ, జనాః (ప్రథమా)

కూలమ్ (అ. న.) = ఒడ్డు.

కూలమ్, కూలే, కూలాని (ప్రథమా)

జలమ్ (అ. న.) = నీరు.

జలమ్, జలే, జలాని (ప్రథమా)

తటాకః (అ. పుం.) = చెరువు. దీనికి తడాగః, తడాకః అని రూపాంతరాలు.

తటాకః, తటాకౌ, తటాకాః (ప్రథమా)

తటాకమ్, తటాకౌ, తటాకాన్ (ద్వితీయా)

మణ్డూకః (అ. పుం.) = కప్ప.

మణ్డూకః, మండూకౌ, మండూకాః (ప్రథమా)

సహస్రమ్ (అ. న.) = వేయి.

సహస్రమ్, సహస్రే, సహస్రాణి (ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

సంపన్నః (అ.పుం) = ధనవంతుడు.

సంపన్నః (అపుం), సంపన్నా (ఆ.స్త్రీ), సంపన్నమ్ (అ.న).

సంపన్నః, సంపన్నౌ, సంపన్నాః (అ. పుం. - ప్రథమా)

బహుః (ఉ. పుం.) = అధికమైనది, ఎక్కువ, చాలా.

బహుః (ఉ. పుం.), బహ్వీ (ఈ. స్త్రీ.), బహు (ఉ. న.)

బహుః, బహూ, బహవః (ఉ. పుం.- ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

తమ్, తస్య . (ద. పుం.- తత్ శబ్దః )

సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః -ప్రథమా)

తమ్, తౌ, తాన్ (ద. పుం.- తత్ శబ్దః -ద్వితీయా)

తస్య, తయోః, తేషామ్ (ద. పుం.- తత్ శబ్దః -షష్ఠీ)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

యాంతి (యా-పర-లట్.- ప్రథమపురుష)

యాతి, యాతః, యాంతి (లట్ - ప్రథమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

యది = ఐతె గనుక, ఒకవేళ,

ఇవ - వలె, లాగా.

సహస్రశః =వేలకొద్ది. ఈలాగే, శతశః= నూరులకొద్ది. అల్పశః =కొంచెంగా,

బహుశః =ఎక్కువగా (మనం బహుశా అని తప్పుగా వాడేది దీనినే. )

దీనిలో సమాసాలు:

బంధుజనాః

బంధవః చ జనాః = బంధుజనాః = బంధువులైన జనులు, బంధుజనాః.

ఉత్కూలజలతటాకమ్

కూలమ్ ఉత్క్రామ్య వర్తతే ఇతి, ఉత్కూలమ్ = ఒడ్డును దాటి ఉండేది ఉత్కూలమ్.

ఉత్కూలం చ జలం, ఉత్కూలజలమ్ = ఉత్కూలమైన జలం, ఉత్కూలజలమ్.

ఉత్కూలజలమ్ అస్తి అస్య తటాకస్య ఇతి, ఉత్కూలజలతటాకః = ఉత్కూలజలం ఉన్న తటాకం, ఉత్కూలజలతటాకః.

కొన్ని వివరాలు:

సంపన్నః + యది = సంపన్నో యది (విసర్గసంధి)

లోకః + బహవః = లోకో బహవః (విసర్గసంధి)

బహవః + తమ్ = బహవస్తమ్ (విసర్గసంధి)

మణ్డూకాః + ఇవ = మణ్డూకా ఇవ (విసర్గసంధి)

సహస్రశః + సుమతే = సహస్రశస్సుమతే (విసర్గసంధి)

ఉత్కూలమ్ లో ఉత్, సంపన్నః లో సం, ఉపసర్గలు.

21. మా కురు బాంధవనిందామ్, మా ఛ్చింధి తరోః ఫలాన్యపక్వాని,
మాచ ప్రద్రవ యుద్ధా-, న్మాచోల్లంఘస్వ గురువచ స్సుమతే!

మూలం:

ఏరకుమీ కసుగాయలు,దూరకుమీ బంధుజనుల, దోసము సుమ్మీ!
పారకుమీ రణమందున, మీరకుమీ గురువు నాజ్ఞ మేదిని సుమతీ!

పదవిభాగం:

మా, కురు, బాంధవ-నిందామ్, మా, చింధి, తరోః, ఫలాని, అపక్వాని, మా, చ, ప్రద్రవ, యుద్ధాత్, మా, చ, ఉల్లంఘస్స్వ, గురు-వచః, సుమతే.

టీక:

బాంధవ-నిందామ్, మా  కురు = బంధువులను దూషించవద్దు.;

తరోః, అ-పక్వాని, ఫలాని, మా ఛింధి = చెట్టునుండి పండని కాయలను కోయవద్దు.;

యుద్ధాత్, మా, ప్రద్రవ, చ = యుద్ధం నుండి పారిపోనూ వద్దు.;

గురు-వచః  మా, చ, ఉల్లంఘస్స్వ = గురువుల/పెద్దల మాటను దాటనూ వద్దు.

(పై పనులు మంచివి కావని , వాటి వల్ల కష్టం గాని, నష్టం గాని, చెడుపేరుగాని, వస్తాయని భావం.)

దీనిలో నామవాచకాలు:

బాంధవః (అ. పుం.) = చుట్టము.

బాంధవః, బాంధవౌ, బాంధవాః (అ. పుం.- ప్రథమా)

బాంధవస్య, బాంధవయోః, బాంధవానామ్ (అ. పుం.- షష్ఠీ)

నిందా (ఆ. స్త్రీ.) = నింద, తిట్టు, దూరు.

నిందా, నిందే, నిందాః (ఆ. స్త్రీ. - ప్రథమా)

నిందామ్, నిందే, నిందాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

తరుః (ఉ. పుం.) = చెట్టు.

తరుః, తరూ, తరవః (ఉ. పుం.- ప్రథమా)

తరుమ్, తరూ, తరూన్ (ఉ. పుం. - ద్వితీయా)

తరోః, తర్వోః, తరూణామ్ (ఉ. పుం. - షష్ఠీ)

ఫలమ్ (అ. న.) = కాయ, పండు.

ఫలమ్, ఫలే, ఫలాని (అ. న. - ప్రథమా, ద్వితీయా)

యుద్ధమ్ (అ. న.) = పోరు

యుద్ధమ్, యుద్ధే, యుద్ధాని (ప్రథమా, ద్వితీయా)

యుద్ధాత్, యుద్ధాభ్యామ్, యుద్ధేభ్యః (పంచమీ)

గురుః (ఉ. పుం.) = ఒజ్జ, ఆచార్యుడు.

గురుః, గురూ, గురవః (ప్రథమా)

గురోః, గుర్వోః, గురూణామ్ (షష్ఠి)

వచః (స. న.) = మాట.

వచః, వచసీ, వచాంసి (ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

పక్వమ్ (అ. న.) = పండినది

పక్వః(అ. పుం.), పక్వా(ఆ. స్త్రీ.), పక్వమ్ (అ. న.) . ఇలాగే అపక్వః, అపక్వా, అపక్వమ్.

పక్వమ్, పక్వే, పక్వాని (ప్రథమా, ద్వితీయా)

అపక్వమ్ (అ. న.) = పండనిది.

అపక్వమ్, అపక్వే, అపక్వాని (ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

కురు (కృ-లోట్-పర-మధ్యమపురుష)

కురు/కురుతాత్, కురుతమ్, కురుత (లోట్ -మధ్యమపురుష)

ఛింధి (ఛిద్ -లోట్-పర-మధ్యమపురుష)

ఛింధి, ఛింతమ్, చింత (లోట్ -మధ్యమపురుష)

ఉల్లంఘస్వ =ఉత్+ లంఘస్వ (లంఘ్ – లోట్ – ఆత్మ – మధ్యమపురుష)

ఉల్లంఘస్వ, ఉల్లంఘేథామ్, ఉల్లంఘధ్వమ్ (లోట్ -మధ్యమపురుష)

శృణు (శ్రు-లోట్-పర- మధ్యమపురుష)

శృణు/శృణుతాత్,, శృణుతమ్, శృణుత (లోట్ -మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

మా = వద్దు .

కురు = చేయి, మా కురు = చేయవద్దు.  మా వద = చెప్పవద్దు.

చ = కూడ.

దీనిలో సమాసాలు:

బాంధవనిందా

బాంధవానామ్ నిందా, బాంధవనిందా = బాంధవులయొక్క నింద , బాంధవనిందా.

అపక్వమ్

న పక్వమ్ ఇతి , అపక్వమ్ = పక్వము కానిది, అపక్వమ్.

గురువచః

గురోః వచః, గురువచః = గురువు యొక్క మాట, గురువచః.

కొన్ని వివరాలు:

మా + ఛింధి = మాచ్ఛింధి (ఛత్వం)

ఫలాని + అపక్వాని = ఫలాన్యపక్వాని (యణాదేశం)

యుద్ధాత్ + మా = యుద్ధాన్మా (అనునాసికం)

చ+ఉల్లంఘయ = చోల్లంఘయ (గుణం)

ఉత్ + లంఘుస్వ = ఉల్లంఘుస్వ (లాదేశం-తోర్లి)

గురోః + వచః = గురోర్వచః (విసర్గసంధి)

వచః +సుమతే = వచస్సుమతే (విసర్గసంధి)

ప్రద్రవ లో ప్ర , ఉల్లంఘుస్వలో ఉత్ -  ఉపసర్గలు.

అపక్వాని లో అ, న అనే అవ్యయానికి మారు రూపం.

22. గ్రామస్యైకస్యైకో గణకో,ధర్మాధికార్యథైక స్యాత్,

నో చే, ద్బహునేతృత్వాత్ సర్వం వ్యత్యస్త మస్తి, శృణు సుమతే

**మూలం:**

**ఒక యూరికి నొకకరణము, నొక తీర్పరియైనఁగాక, యొగి దరచైనస్,**

**గకవికలు గాక యుండునె, సకలంబును గొట్టువడక సహజము సుమతీ!**

**పదవిభాగం:**

గ్రామస్య, ఏకస్య, ఏకః, గణకః, ధర్మ-అధికారీ, అథ, ఏకః, స్యాత్, నో, చేత్, బహు-నేతృత్వాత్, సర్వమ్, వ్యత్యస్తమ్, అస్తి, శృణు, సుమతే.

**టీక:**

ఏకస్య, గ్రామస్య, ఏకః, గణకః, స్యాత్ = ఒక గ్రామానికి ఒక్క కరణం ఉండాలి.;

అథ, ఏకః, ధర్మ-అధికారీ, స్యాత్ = మరి, ఒక్క న్యాయధికారి ఉండాలి.;

నో చేత్, బహు-నేతృత్వాత్, సర్వమ్, వ్యత్యస్తమ్, భవతి = అలా కాకపోతే, పెక్కురు నాయకులు కావటంతో, అంతా తారుమారు ఔతుంది.

(ఒక పనికి అనేకుల పెత్తనాలు మంచిదికాదని భావం. బహునాయకత్వంవలన కార్యనాశనం ఔతుంది.. 'నశ్యత్యనాయకం కార్యం, తథైవ శిశునాయకం, స్త్రీనాయకం తథోన్మత్త-నాయకం, బహునాయకమ్' - నీతిపద్యం)

**దీనిలో నామవాచకాలు:**

గ్రామః (అ. పుం.) = ఊరు.

గ్రామః, గ్రామౌ, గ్రామాః (అ. పుం.- ప్రథమా)

గ్రామస్య, గ్రామయోః, గ్రామాణామ్ (అ. పుం.-షష్ఠీ)

గణకః (అ. పుం.) = కరణము, లెక్కలు వ్రాసే వాడు.

గణకః, గణకౌ, గణకాః (అ. పుం.- ప్రథమా)

ధర్మః (అ. పుం.) = ధర్మము, న్యాయము.

ధర్మః, ధర్మౌ, ధర్మాః (అ. పుం.-ప్రథమా)

ధర్మస్య, ధర్మయోః, ధర్మాణామ్ (అ. పుం.- షష్ఠీ)

నేతా (ఋ. పుం.) = నాయకుడు.

నేతా, నేతారౌ, నేతారః (ఋ. పుం. - ప్రథమా)

నేతుః, నేత్రోః, నేతౄణామ్ (షష్ఠీ)

నేతృత్వమ్ (అ. న.) = నాయకత్వము.

నేతృత్వమ్, నేతృత్వే, నేతృత్వాని (అ. న. - ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

అధికారీ (న. పుం.) = అధికారముగలవాడు.

అధికారీ (న. పుం.), అధికారిణీ (ఈ. స్త్రీ.), అధికారి (న. న.)

అధికారీ, అధికారిణౌ, అధికారిణః (న. పుం.- ప్రథమా)

బహుః (ఉ. పుం.) = ఎక్కువ, చాలా.

బహుః (ఉ. పుం.), బహ్వీ (ఈ. స్త్రీ.), బహు (ఉ. న.)

బహుః, బహూ, బహవః (ఉ. పుం. –ప్రథమా).

వ్యత్యస్తః (అ. పుం.) = తారుమారైనది, చెడిపోయినది.

వ్యత్యస్తః (అ. పుం.), వ్యత్యస్తా (ఆ. స్త్రీ.), వ్యత్యస్తమ్ (అ. న.)

వ్యత్యస్తః , వ్యత్యస్తౌ, వ్యత్యస్తాః (అ. పుం. – ప్రథమా)

వ్యత్యస్తమ్, వ్యత్యస్తే, వ్యత్యస్తాని (అ. న. ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

ఏకః (ఇది సంఖ్యావాచకమైనప్పుడు ఏకవచనంలో మాత్రమే ఉంటుంది.)

సర్వమ్ (అ. న.) = అంతా, మొత్తము

సర్వః (అ. పుం.), సర్వా (ఆ. స్త్రీ.), సర్వమ్ (అ. న.)

సర్వమ్, సర్వే, సర్వాణి (అ. న. – ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

స్యాత్ (అస –విధి లిజ్ –పర –ప్రథమపురుష )

స్యాత్ స్యాతామ్, స్యుః (విధి లిజ్ - ప్రథమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

అథ = మరి, ఇక, పిమ్మట. ఇది ఒక్కొక్కసారి, వాక్యలంకారంగా కూడ వాడబడుతుంది.

నో = కాదు

చేత్ = ఐతే గనుక,

నో చేత్ = కాకపోతే గనుక, లేదంటేగనుక,

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

ధర్మాధికారీ

ధర్మస్య అధికారీ, ధర్మాధికారీ =ధర్మమునకు అధికారి, ధర్మాధికారీ

బహునేతృత్వమ్

బహూనామ్ నేతృత్వమ్, బహునేతృత్వమ్ = పెక్కురియొక్క నేతృత్వమ్,

బహునేతృత్వమ్.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

గ్రామస్య + ఏకస్య = గ్రామస్యైకస్య (వృద్ధి)

ఏకస్య + ఏకః = ఏకస్యైకః (వృద్ధి)

ఏకః + గణకః = ఏకో గణకః (విసర్గసంధి)

గణకః + ధర్మ = గణకోధర్మ (విసర్గసంధి)

ధర్మ+అధికారీ = ధర్మాధికారీ (సవర్ణదీర్ఘం)

అధికారీ + అథ = అధికార్యథ (యణాదేశం)

అథ + ఏకః = అథైకః (వృద్ధి)

ఏకః + స్యాత్ = ఏకస్స్యాత్ (విసర్గసంధి)

చేత్ + బహు = చేత్బహు (జశ్త్వం)

నేతుః భావః/లక్షణమ్, నేతృత్వమ్ = నేతయొక్క భావం/లక్షణం, నేతృత్వమ్.

ధికారి లో అధి, ఉపసర్గ. వ్యతస్తమ్ (వి+అతి+అస్తమ్) లో వి, అతి అనేవి ఉపసర్గలు.

23. అస్నిగ్ధమతిం భార్యాం, ప్రభుం సఖాయం న వేత్తి యస్త్యక్తుమ్,
గుణత స్స నామ గోపో, న జాతిగోపస్తు గోపక స్సుమతే

మూలం

ఒల్లని సతి, నొల్లని విభు (పతి), నొల్లని చెలికాని, విడువనొల్లనివాడే
గొల్లండు కాక, ధరలో గొల్లండును గొల్లడౌనె గుణమున సుమతీ!

పదవిభాగం:

అ-స్నిగ్ధ-మతిమ్, భార్యామ్, ప్రభుమ్, సఖాయమ్, న, వేత్తి, యః, త్యక్తుమ్, గుణతః, సః, నామ, గోపః, న, జాతి-గోపః, తు, గోపకః, సుమతే.

టీక:

అ-స్నిగ్ధ-మతిమ్, భార్యామ్ = స్నేహపూరితమైన మనసులేని భార్యను,
అ-స్నిగ్ధ-మతిమ్, ప్రభుమ్ = స్నేహపూరితమైన మనసులేని ఏలికను,
అ-స్నిగ్ధ-మతిమ్, సఖాయమ్ = స్నేహపూరితమైన మనసులేని మిత్రుడిని;
త్యక్తుమ్. యః, న, వేత్తి = వదలివేయటం ఎవడు ఎరుగడో;
సః, గుణతః నామ, గోపః = అతడే తన గుణాన్ని బట్టి గొల్ల.;
జాతి-గోపః, తు, గోపకః, న = కులాన్ని బట్టి గొల్ల ఐన మనిషి గొల్లే కాడు.
(పనికిరానివాటిని వదలించుకోవటం చేతకాని వాడే తెలివి లేనివాడు కాని, ఫలాని కులం వాళ్ళు తెలివి తక్కువ వాళ్ళు కాదని భావం.)

ఇక్కడ, అస్నిగ్ధమతిః అనే విశేషణాన్ని చూడండి. ఇది భార్యా అనే స్త్రీలింగశబ్దానికి విశేషణమైంది, ప్రభుః సఖా అనే రెండు పుంలింగశబ్దాలకూ విశేషణమైంది. అన్వయించేటప్పుడు, ఏ నామవాచకానికి విశేషణంగా దానిని వాడామో ఆ నామవాచకశబ్దపు లింగాన్ని దానికి చెప్పాలి. ఇది పూర్వం ఒకసారి సూచించిన విషయమే.

**దీనిలో నామవాచకాలు:**

**భార్యా (ఆ. స్త్రీ.)**

**భార్యా, భార్యే, భార్యాః (ఆ. స్త్రీ.- ప్రథమా)**

**భార్యామ్, భార్యే, భార్యాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)**

**ప్రభుః (ఉ. పుం.)**

**ప్రభుః, ప్రభూ, ప్రభవః (ఉ. పుం - ప్రథమా)**

**ప్రభుమ్, ప్రభూ, ప్రభూన్ (ఉ. పుం - ద్వితీయా)**

**సఖా (**

**., పుం. సఖి శబ్దః.) = మిత్రుడు, నెచ్చెలి,నేస్తగాడు.**

**సఖా, సఖాయౌ, సఖాయః (**

**., పుం.- ప్రథమా)**

**హే సఖే, హే సఖాయౌ, హే సఖాయః (**

**., పుం. - సంబోధనప్రథమా )**

**సఖాయమ్, సఖాయౌ, సఖీన్ (**

**., పుం.- ద్వితీయా)**

**ఈకారాంత స్త్రీలింగం సఖీ శబ్దం వేరు. అది గౌరీశబ్దం లాంటిదే వివరాలు క్రింద.)**

**గుణః (అ. పుం.)**

**గుణః, గుణౌ, గుణాః (అ. పుం.- ప్రథమా)**

**గోపః (అ. పుం.)**

**గోపః, గోపౌ, గోపాః (అ. పుం - ప్రథమా)**

**జాతిః (**

**. స్త్రీ)**

**జాతిః, జాతీ, జాతయః (**

. స్త్రీ - ప్రథమా)

జాత్యా, జాతిభ్యామ్, జాతిభిః (

. స్త్రీ - తృతీయా)

గోపకః (అ. పుం.)

గోపకః, గోపకౌ, గోపకాః (అ. స్త్రీ ప్రథమా)

దీనిలో విశేషణాలు:

అస్నిగ్ధమతిః (

.పుం.), అస్నిగ్ధమతిః (

. స్త్రీ.), అస్నిగ్ధమతి (

. న.)

అస్నిగ్ధమతిః, అస్నిగ్ధమతీ, అస్నిగ్ధమతయః(

. స్త్రీ.- ప్రథమా)

అస్నిగ్ధమతిమ్, అస్నిగ్ధమతీ, అస్నిగ్ధమతీః (

. స్త్రీ.-ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

యః (ద. పుం. - యత్ శబ్దః) = ఎవడైతే

యః, యౌ, యే (ద. పుం.- యత్ శబ్దః-ప్రథమా)

సః (ద. పుం. – తత్ శబ్దః )

సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః-ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

వేత్తి (విద్ – లట్ – పర –ప్రథమపురుష )

వేత్తి, విత్తః, విదంతి (లట్ – ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = కాదు, కాదు, లేదు.

త్యక్తుమ్ = వదలటానికి

గుణతః = గుణాన్ని బట్టి . ఇలాగే, స్వతః = తనను బట్టి/సొంతంగా. దీనినే మనము స్వతహాగా అని తప్పుగా వాడుతూ ఉంటాము.

ఏవ = మాత్రమే

తు = ఐతే, మరి

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

అస్నిగ్ధమతిః

స్నిగ్ధా మతిః, స్నిగ్ధమతిః =. స్నిగ్ధ ఐన మతి స్నిగ్ధమతిః

స్నిగ్ధమతిః అస్య ఇతి(స్నిగ్ధా మతిః యస్య సః),స్నిగ్ధమతిః=స్నిగ్ధ ఐన మతి ఉన్నవాడు, స్నిగ్ధమతిః.

న స్నిగ్ధమతిః, ఇతి, అస్నిగ్ధమతిః = స్నిగ్ధమతి కానివాడు అస్నిగ్ధమతిః.

జాతిగోపః

జాత్యా గోపః, జాతిగోపః =జాతితో గోపుడు,జాతిగోపః = జాతినిబట్టి గోపుడు

ఇక్కడ, సంస్కృతంలో ఉన్న తృతీయకు తెలుగులో పంచమి అర్థం.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

యః + త్యక్తుమ్ = యస్త్యక్తుమ్ (విసర్గసంధి)

గుణతః + సః = గుణతస్సః (విసర్గసంధి)

సః + నామ = స నామ (విసర్గసంధి)

గోపః + న = గోపో న (విసర్గసంధి)

గోపః + తు = గోపస్తు (విసర్గసంధి)

గోపకః + సుమతే = గోపకస్సుమతే (విసర్గసంధి)

అస్నిగ్ధ లో అ అనేది, న అనే అవ్యయానికి మారురూపం.

**గుణ శబ్దంమీద తసిల్ (తస్=తః) అనే ప్రత్యయం చేర్చితే వచ్చిన రూపం, గుణతః (=గుణాన్నిబట్టి, గుణంకొద్దీ) . శక్తితః, వస్తుతః అనేవి కూడ ఇలాంటివే.**

**గోపః అన్నా గోపకః అన్నా ఒకటే అర్థం. ఇక్కడ ఉన్న కప్ (=క) ప్రత్యయాన్ని స్వార్థకప్ ప్రత్యయం అంటారు. ఆ ప్రత్యయం చేరినా, శబ్దానికి అంతకు ముందు ఉన్న అర్థమే ఉంటుంది. బాలః, బాలకః అన్నట్లు.**

**ఇప్పుడు పైన వచ్చిన సఖిశబ్దాన్ని చూద్దాం.**

**సఖా - ఇ. పుం. సఖి శబ్దః. ఇది ఒక విశిష్టశబ్దం. పతిశబ్దం లాగే. సమాసం చివర ఉన్నప్పుడు ఇది రామ శబ్దంతో సరూపంగా రూపం మార్చుకొంటుంది. ప్రియసఖః, రామసఖః అన్నట్లు.**

**ఈ సఖిశబ్దం విశిష్టం గాబట్టి, అన్ని విభక్తులలోని రూపాలనూ ఇస్తాను. సందర్భం వచ్చినప్పుడు పతిశబ్దాన్ని చూద్దాం.**

**ఇకారాంతపుంలింగః సఖిశబ్దః. సఖా=మిత్రుడు.**

**సఖా, సఖాయౌ, సఖాయః (ప్రథమా)**

**హే సఖే, హే సఖాయౌ, హే సఖాయః, (సం. ప్ర.)**

**సఖాయమ్, సఖాయౌ, సఖీన్, (ద్వితీయా)**

**సఖ్యా, సఖిభ్యామ్, సఖిభిః, (తృతీయా)**

**సఖ్యే, సఖిభ్యామ్, సఖిభ్యః, (చతుర్థీ)**

**సఖ్యుః, సఖిభ్యామ్, సఖిభ్యః, (పంచమీ)**

**సఖ్యుః, సఖ్యోః, సఖీనామ్, (షష్ఠీ)**

**సఖ్యౌ, సఖ్యోః, సఖిషు. (సప్తమీ)**

**ఈకారాంతం, స్త్రీలిగం, ఐన సఖీశబ్దం గౌరీశబ్దం లాంటిదే. ఒకసారి పై పుంలిగసఖిశబ్దపు రూపాలను, ఈ స్త్రీలింగసఖీశబ్దపు రూపాలతో పోల్చి చూచుకోండి.**

**24.** త్యజ భార్యాం పరసక్తాం, తనయాన్ ప్రతివాదినశ్చ న సహస్వ.

త్యజ వినయరహితభృత్యం ,మా వ్రజ భార్యా మపరిమితం సుమతే

మూలం:

ఒరు నాత్మఁ దలచు సతి విడు, మరుమాటలు పలుకు సుతుల మన్నింపకుమీ!
వెరపెరుగని భటు నేలకు, తరచుగ సతిఁ గవయఁబోకు తగదుర సుమతీ!
(దీనిని కొన్ని ముద్రణలలో 'పరునాత్మ...' అని కూడ వేసారు.. రెండిటికీ అర్థం, భావం సమానమే.)

పదవిభాగం:

త్యజ, భార్యామ్, పర-సక్తామ్, తనయాన్, ప్రతివాదినః, చ, న, సహస్వ, త్యజ, వినయ-రహిత-భృత్యమ్, మా, వ్రజ, భార్యామ్, అ-పరిమితమ్, సుమతే.

టీక:

పర-సక్తామ్, భార్యామ్, త్యజ = ఇతరుల పట్ల ఆసక్తితో ఉన్న భార్యను వదలివేయి.;
ప్రతివాదినః, తనయాన్, చ, న, సహస్వ = ఎదురుచెప్పే కొడుకులను కూడ సహించకు.;
వినయ-రహిత-భృత్యమ్, త్యజ= అణకువ లేని పనివాడిని విడిచి పెట్టు.;
భార్యాం, అ-పరిమితమ్, మా, వ్రజ = భార్యను సైతం, పరిమితి లేకుండ పొందవద్దు (అనుభవించవద్దు).
ముప్పది దినాలు ఉండే నెలలో పదమూడు దినాలు మాత్రమే భార్యను కలవవచ్చు. వాటిలో మళ్ళీ పర్వాలు, పితృదినాలు వంటివి పనికిరావు. అదే విషయాన్ని ఇక్కడ చెప్పాడు.

దీనిలో నామవాచకాలు:

భార్యా (ఆ. స్త్రీ.) = ఆలు
భార్యా, భార్యే, భార్యాః (ప్రథమా)
భార్యామ్, భార్యే, భార్యాః (ద్వితీయా)

**తనయః (అ. పుం.) =కొడుకు**

**తనయః, తనయౌ, తనయాః (ప్రథమా)**

**తనయమ్, తనయౌ, తనయాన్ (ద్వితీయా)**

**వినయః (అ. పుం.) = అణకువ.**

**వినయః, వినయౌ, వినయాః (ప్రథమా)**

**వినయేన, వినయాభ్యామ్, వినయైః (తృతీయా)**

**భృత్యః (అ. పుం.) = సేవకుడు, బంటు**

**భృత్యః, భృత్యౌ, భృత్యాః (ప్రథమా)**

**భృత్యమ్, భృత్యౌ, భృత్యాన్ (ద్వితీయా)**

**<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:**

**సక్తః (అ.పుం.) = ఆసక్తిగలిగినది,తగులుకొన్నది,**

**సక్తః (అ.పుం.), సక్తా (ఆ. స్త్రీ.), సక్తమ్ (అ. న.)**

**సక్తామ్, సక్తే, సక్తాః (ఆ. స్త్రీ. ద్వితీయా)**

**ప్రతివాదీ (న. పుం.) = ఎదురు చెప్పువాడు, ( + వాదములో ఎదుటి పక్షపువాడు )**

**ప్రతివాదీ (న. పుం.), ప్రతివాదినీ (ఈ. స్త్రీ.), ప్రతివాది (న. న.)**

**ప్రతివాదీ, ప్రతివాదినౌ, ప్రతివాదినః (న. పుం. ప్రథమా)**

**ప్రతివాదినమ్, ప్రతివాదినౌ, ప్రతివాదినః (ద్వితీయా)**

**రహితః (అ. పుం.) = (ఒకానొకవిషయము తనలో) లేనివాడు**

**రహితః (అ. పుం.), రహితా (ఆ. స్త్రీ.), రహితమ్ (అ. న.)**

**రహితః, రహితౌ, రహితాః (అ. పుం. - ప్రథమా)**

**రహితమ్, రహితౌ, రహితాన్ (ద్వితీయా)**

**<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:**

**పరః (అ. పుం.)**

పరః, పరౌ, పరే (ప్రథమా)

పరస్మిన్, పరయోః, పరేషు (సప్తమీ).

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

త్యజ (త్యజ్ - లోట్-పర)

త్యజ/త్యజతాత్, త్యజతమ్, త్యజత (మధ్యమపురుష)

సహస్వ (సహ – లోట్ -ఆత్మ)

సహస్వ, సహేథామ్, సహధ్వమ్ (మధ్యమపురుష)

వ్రజ (వ్రజ్ - లోట్-పర)

వ్రజ/వ్రజతాత్, వ్రజతమ్, వ్రజత (మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

చ =కూడ,

న =లేదు, కాదు, వద్దు.

అ-పరిమితమ్ = పరిమితం కానిది/ పరిమితం లేనిది = అపరిమితమ్ = పరిమితం కాకుండ . ( ఇక్కడ పరిమితమ్ అంటే సామాన్యార్థంలో పరిమితి.)

మా = వద్దు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

పరసక్తా

పరేషు సక్తా, పరసక్తా = పరులపట్ల ఆసక్తమైనది, పరసక్తా

వినయరహితభృత్యః

వినయేన రహితః, వినయరహితః =వినయము లేనివాడు వినయరహితః.

వినయరహితః చ సః భృత్యః , వినయరహితభృత్యః =వినయరహితుడైన భృత్యుడు, వినయరహితభృత్యః.

అ-పరిమితమ్

న పరిమితమ్, ఇతి, అపరిమితమ్ = పరిమితంకానిది / పరిమితం కాకుండ

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

ప్రతివాదినః + చ = ప్రతివాదినశ్చ (విసర్గసంధి-శాదేశం)

ప్రతివాదీ లోని ప్రతి, వినయః లోని వి, పరిమితమ్ లోని పరి, ఉపసర్గలు.

అపరిమితమ్ లోని అ, న అనే అవ్యయానికి మారురూపం.

25. శకటా సస్థ్స్థలే తు నావో, నావ శ్శ్కటాన్ పున ర్వహంతి జలే
పర్యాయవృత్తి రేవం న్నాణాం ద్రైన్యే శ్రియాం చ, శృణు సుమతే

**మూలం:**

ఓడల బండ్లును వచ్చును, ఓడలు నా బండ్లమీద నొప్పుగ వచ్చున్,
ఓడలు బండ్లును వలెనే వాడంబడుఁ గలిమి లేమి వరుసను సుమతీ!

<u>పదవిభాగం:</u>

శకటాః, స్థలే, తు, నావః, నావః, శకటాన్, పునః, వహంతి, జలే, పర్యాయ-వృత్తిః, ఏవమ్, న్నాణామ్, ద్రైన్యే, శ్రియామ్, చ, శృణు, సుమతే.

**టీక:**

స్థలే, తు, శకటాః, నావః, వహంతి= నేలమీదనైతే బండ్లు పడవలను మోస్తాయి.;

పునః,జలే, నావః, శకటాన్, వహంతి = మరి నీటిలో, పడవలు బండ్లను మోస్తాయి.;

ఏవం, న్నాణామ్, ద్రైన్యే, శ్రియామ్, చ, పర్యాయ-వృత్తిః= ఈ విధంగా, మనుషులకు, దారిద్ర్యం విషయంలోగాని సంపద విషయంలో గాని, ఒకసారి అది ఒకసారి ఇది వస్తూ ఉంటుంది.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

శకటః (అ. పుం.) = బండి.

శకటః, శకటౌ, శకటాః (అ. పుం.- ప్రథమా)

శకటమ్, శకటౌ, శకటాన్ (అ. పుం.- ద్వితీయా)

దీనికి శకటమ్ అని నపుంసకలింగం కూడ ఉంది. శకటమ్, శకటే, శకటాని (ప్ర, ద్వి.)

స్థలమ్ (అ. న.) =నేల, మెట్ట.

స్థలమ్, స్థలే, స్థలాని (అ. న. - ప్రథమా)

స్థలే, స్థలయోః, స్థలేషు (అ. న. - సప్తమీ)

నౌః (ఔ. స్త్రీ.) = ఓడ, పడవ. (వివరాలు క్రింద చూడండి.)

నౌః, నావౌ, నావః (ఔ. స్త్రీ. - ప్రథమా)

నావమ్, నావౌ, నావః (ఔ. స్త్రీ. - ద్వితీయా)

జలమ్ (అ. న.) = నీరు

జలమ్, జలే, జలాని (అ. న. - ప్రథమా)

జలే జలయోః, జలేషు (అ. న. - సప్తమీ)

పర్యాయః (అ. పుం.) = వంతు, వరుస.

పర్యాయః, పర్యాయౌ, పర్యాయాః (అ. పుం. - ప్రథమా)

పర్యాయస్య, పర్యాయయోః, పర్యాయాణామ్ (అ. పుం. - షష్ఠీ)

వృత్తిః (ఇ. స్త్రీ.) = నడక, రాక. ఉనికి.

వృత్తిః, వృత్తీ, వృత్తయః (ఇ. స్త్రీ. - ప్రథమా)

నా (ఋ. పుం. నృశబ్దః.) = మనిషి . (వివరాలు క్రింద చూడండి.)

నా, నరౌ, నరః (ఋ. పుం. - ప్రథమా)

నుః, న్రోః, నృణామ్/నౄణామ్ (ఋ. పుం. - షష్ఠీ)

అకారాంతపుంలింగశబ్దం నరః కూడ ఉంది. నరః, నరౌ, నరాః – ప్రథమా.

దైన్యమ్ (అ. న.) = దీనత్వం, దారిద్ర్యం

దైన్యమ్, దైన్యే, దైన్యాని (అ. న.- ప్రథమా)

దైన్య, దైన్యయోః, దైన్యేషు (అ. న.- సప్తమీ)

శ్రీః (ఈ. స్త్రీ.) = సంపద.

**శ్రీః, శ్రియౌ, శ్రియః (ఈ. స్త్రీ. - ప్రథమా)**

**శ్రియామ్, శ్రియోః, శ్రీషు (ఈ. స్త్రీ. - సప్తమీ)**

**దీనిలో విశేషణాలు:**

**లేవు.**

**దీనిలో సర్వనామాలు:**

**లేవు.**

**దీనిలో క్రియాపదాలు:**

**వహంతి (వహ్ - లట్-పర-**ప్రథమపురుష **)**

**వహతి, వహతః, వహంతి (**లట్ **- ప్రథమపురుష)**

**దీనిలో అవ్యయాలు:**

**తు = ఐతే, ఏమో, మరి**

**స్థలే తు = నేలమీదనైతే / నేలమీదనేమో**

**పునః =మరి (ఇక్కడ వాక్యాలంకారంగా వాడబడ్డది.)**

**ఏవం = ఇలా, ఈవిధంగా.**

**చ = ను, కూడ**

**శ్రియాం చ = సంపదలోను,**

**దీనిలో సమాసాలు:**

**పర్యాయవృత్తిః**

**పర్యాయస్య వృత్తిః , పర్యాయవృత్తిః = పర్యాయము యొక్క వృత్తి/రాక, పర్యాయవృత్తిః**

**కొన్ని వివరాలు:**

**శకటాః+స్థలే =శకటాస్స్థలే (విసర్గసంధి)**

**నావః+నావః = నావో నావః (విసర్గసంధి)**

**నావః + శకటాన్ = నావశ్శకటాన్ (విసర్గసంధి)**

పునః + వహంతి = పునర్వహంతి (విసర్గసంధి)

వృత్తిః+ఏవం = వృత్తిరేవం (విసర్గసంధి)

పర్యాయః లో పరి, ఆ,  ఉపసర్గలు. పరి+ఆ+అయః

దీనస్య భావః, దైన్యమ్ = దీనుడి భావం, దైన్యమ్.

ఇప్పుడు ఒకసారి పైన వచ్చిన నౌః, నా అనే శబ్దాలను చూద్దాం.

నౌః – ఔ. స్త్రీ. = నౌక, నావ, పడవ.

నౌః, నావౌ, నావః (ప్రథమా)

హే నౌః, హే నావౌ, హే నావః, (సం. ప్ర.)

నావమ్, నావౌ, నావః, (ద్వితీయా)

నావా, నౌభ్యామ్, నౌభిః, (తృతీయా)

నావే, నౌభ్యామ్, నౌభ్యః (చతుర్థీ)

నావః, నౌభ్యామ్, నౌభ్యః, (పంచమీ)

నావః, నావోః, నావామ్, (షష్ఠీ)

నావి, నావోః, నౌషు (సప్తమీ).

ఇక నాశబ్దం. నృసింహః, నృలోకః, నృపతిః  అన్నట్లు , సమాసంలోనే దీని వాడుక ఎక్కువ.

నా (ఋ. పుం.) = నరుడు. మనిషి.

నా నరౌ, నరః (ప్రథమా)

హే నః, హే నరౌ, హే నరః, (సం. ప్ర.)

నరమ్, నరౌ, నౄన్, (ద్వితీయా)

న్రా, నృభ్యామ్, నృభిః, (తృతీయా)

న్రే, నృభ్యామ్, నృభ్యః, (చతుర్థీ)

నుః, నృభ్యామ్లు, నృభ్యః, (పంచమీ)

నుః, న్రోః, నృణామ్/నౄణామ్, (షష్ఠీ)

నరి, న్రోః. నృషు. (సప్తమీ)

ఏదో వింతగా ఉన్నదే అనిపిస్తున్నదా? పితృశబ్దరూపాలలో ఉండే ప అనే అక్షరాన్ని తీసివేసి, అప్పుడు తవర్ణంతో మాత్రమే మిగిలి ఉండే రూపాలతో వీటిని పోల్చండి. ఇంకా కావాలంటే, అక్కడ మిగిలిన త మారుగా న పెట్టండి. విషయమేమిటో మీరే చూడండి షష్ఠీబహువచనంలో మాత్రం ఒక్క తేడా ఉంటుంది.

26. శక్తోఽపి జనో యువతిమ్ భార్యాం త్యక్త్వా చిరం పితు ర్గేహే
పణ్యామివ తామ్ కురుతే స్వయమేవ స్వైరిణీం హి శృణు సుమతే!

**మూలం:**

కడు బలవంతుండైనను బుడమినిఁ బ్రాయంపుటాలిఁ బుట్టిన యింటన్
దడ వుండనిచ్చెనేనియుఁ బడుపుగ నంగటికిఁ దానె పంపుట సుమ్మీ!

(అంగటికి = అంగడికి. ఇక్కడ ఔపవిభక్తికం 'టి' ఉండ నక్కరలేదు. )

**పదవిభాగం:**

శక్తః, అపి, జనః, యువతిమ్, భార్యామ్, త్యక్త్వా, చిరమ్, పితుః, గేహే, పణ్యామ్, ఇవ, తామ్, కురుతే, స్వయమ్, ఏవ. స్వైరిణీమ్, హి, శృణు, సుమతే.

**టీక:**

జనః,శక్తః, అపి= మనిషి తాను ఎంత సమర్థుడైనప్పటికీ;

యువతిమ్, భార్యామ్, చిరమ్, పితుః, గేహే, త్యక్త్వా= వయసులో ఉన్న భార్యను చిరకాలం పుట్టింటిలో వదలి(=వదలటంద్వారా/వదలటంవలన.)

తామ్. స్వయమ్, ఏవ, పణ్యామ్, ఇవ, స్వైరిణీమ్, కురుతే =ఆమెను స్వయంగా తానే పడుపు స్త్రీ వలె అడ్డగోలు నడత గలదానినిగా చేసుకొంటున్నాడు.

**దీనిలో నామవాచకాలు:**

జనః (అ. పుం.) = పురుషుడు, మనిషి.

జనః, జనౌ, జనాః (అ. పుం.-ప్రథమా)

యువతిః (ఇ.. స్త్రీ.)= జవరాలు, జవ్వని (యౌవనంలో ఉన్న స్త్రీ.
యువతిః, యువతీ, యువతః (ఇ.. స్త్రీ. - ప్రథమా)
యువతిమ్, యువతీ, యువతీః (
. స్త్రీ. - ద్వితీయా)
దీనిని కొందరు యువతీ అని దీర్ఘంగా వ్రాస్తారు, యువతీయువకులు అన్నట్లు.
యువతియువకులు అని వ్రాయాలి.
కాని, యూ మిశ్రణే అనే ధాతువునుండి వేరే మార్గంలో యువతీ అనే రూపం కూడ వస్తుంది అని అంటారు..)
భార్యా (ఆ, స్త్రీ.) - ఆలు.
భార్యా, భార్యే, భార్యాః (ఆ, స్త్రీ. - ప్రథమా)
భార్యామ్, భార్యే, భార్యాః (ఆ, స్త్రీ. - ద్వితీయా)
పితా (ఋ. పుం.) = తండ్రి
పితా, పితరౌ, పితరః (ఋ. పుం.- ప్రథమా)
పితుః, పిత్రోః, పితౄణామ్ (ఋ. పుం. - షష్ఠీ)
గేహమ్ (అ. న.) = గృహము,ఇల్లు.
గేహమ్, గేహే, గేహాని  (అ. న. - ప్రథమా, ద్వితీయా)
గేహే, గేహయోః, గేహేషు (అ. న. - సప్తమీ)
స్వైరిణీ (ఈ. స్త్రీ.) = జారిణి. తన ఇష్టం వచ్చినట్లు  తిరిగేది.
స్వైరిణీ, స్వైరిణ్యౌ, స్వైరిణీః (ఈ. స్త్రీ. - ప్రథమా)
స్వైరిణీమ్, స్వైరిణ్యౌ, స్వైరిణీః (ఈ. స్త్రీ. - ద్వితీయా)
దీనిలో విశేషణాలు:
శక్తః (అ. పుం.) =  సమర్థము, చాలినది, చేతనైనది.
శక్తః (అ. పుం.), శక్తా (ఆ. స్త్రీ.), శక్తమ్ (అ. న.)

శక్తః, శక్తౌ, శక్తాః (అ. పుం. ప్రథమా)

పణ్యః (అ. పుం.), పణ్యా (ఆ. స్త్రీ.), పణ్యమ్ (అ. న.)

పణ్యా, పణ్యే, పణ్యాః (ఆ. స్త్రీ. ప్రథమా)

పణ్యామ్, పణ్యే, పణ్యాః (ఆ. స్త్రీ. ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

తత్ (ద. స్త్రీ. - తత్ శబ్దః )

సా, తే, తాః (ద. స్త్రీ. - తత్ శబ్దః - ప్రథమా)

తామ్, తే, తాః (ద. స్త్రీ. - తత్ శబ్దః - ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

కురుతే (కృఞ్ - లట్- ఆత్మ- ప్రథమపురుష )

కురుతే, కుర్వాతే, కుర్వతే (లట్ - ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = ఐనప్పటికి,

చిరమ్ = చాలకాలము /చాల సేపు

ఇవ = వలె

స్వయమ్ = తానే

ఏవ = ఏ, మాత్రమే

హి = సుమా, కదా.

త్యక్త్వా = వదలి, విడిచి.

దీనిలో సమాసాలు:

రెండుగాని ఎక్కువగాని పదాలు కలసిన సమాసం దీనిలో లేదు.

కొన్ని వివరాలు:

శక్తః+అపి =శక్తోపి (విసర్గసంధి)

జనః+యువతిమ్ =జనో యువతిమ్ (విసర్గసంధి)

పితుః+గేహే = పితుర్గేహే (విసర్గసంధి)

సంస్కృతంలోకూడ తెలుగులోలాగే క్త్వార్థానికి హేత్వర్థం/కరణార్థం ఉంది.

ఉదా:- వాడిని గారాబం చేసి(=చేయటంవలన/ద్వారా) చెడగొట్టారు;

ఉదా:- నిన్ను నమ్మి నేను మోసపోయాను.

అతిలాలనం కృత్వా నాశయంతి = అతిముద్దు చేసి చెడగొట్టుతున్నారు.

త్వామ్/త్వయి విస్వస్య అహమ్ ముషితః.

27. కనకమయసింహపీఠే, శునకో లగ్నే శుభేఽభిషిక్తోఽపి
ఆజన్మసిద్ధనీచ-స్వీయగుణం త్యజతి కింను శృణు సుమతే

మూలం:

కనకపు సింహాసనమున శునకముఁ గూర్చుండఁబెట్టి శుభలగ్నముననం
దొనరగఁ బట్టముఁ గట్టిన వెనుకటి గుణమేలమాను వినురా సుమతీ!

టీక:

కనకమయ- సింహపీఠే, = బంగారు సింహాసనం మీద

శుభే, లగ్నే, అభిషిక్తః, అపి, శునకః = మంచి ముహూర్తంలో అభిషేకించబడ్డదైనప్పటికి, కుక్క,

ఆ-జన్మ-సిద్ధ-నీచ- స్వీయ- గుణమ్, త్యజతి, కిమ్, ను? =జన్మతో వచ్చిన తన నీచగుణాన్ని వదలుకొంటుందా?

(శుభే, లగ్నే, అభిషిక్తః, అపి, శునకః = మంచి ముహూర్తంలో అభిషేకించబడ్డదైనప్పటికి, కుక్క,)

నీచుడు ఎంత పై స్థానాలకు చేరినా వాడికి తన పాత పాడు బుద్ధులు పోవు అని భావం.

దీనిలో నామవాచకాలు:

కనకమ్ (అ. న.) = బంగారు.

కనకమ్, కనకే, కనకాని (అ. న. - ప్రథమా, ద్వితీయా.)

కనకస్య, కనకయోః, కనకానామ్ (అ. న. - షష్ఠీ)

సింహపీఠమ్ (అ. న.) = రాజాసనం.

సింహపీఠమ్, సింహపీఠే, సింహపీఠాని (అ. న. - ప్రథమా, ద్వితీయా)

సింహపీఠే, సింహపీఠయోః, సింహపీఠేషు (అ. న. - సప్తమీ)

శ్వా (న. పుం.) = కుక్క. ఇది విశిష్టశబ్దంకాబట్టి, అన్ని రూపాలనూ ఇస్తాను.

శ్వా, శ్వానౌ, శ్వానః (ప్రథమా)

హే శ్వన్, హే శ్వానౌ, హే శ్వానః (సం. ప్ర.)

శ్వానమ్, శ్వానౌ, శునః, (ద్వితీయా)

శునా, శ్వభ్యామ్, శ్వభిః, (తృతీయా)

శునే, శ్వభ్యామ్, శ్వభ్యః (చతుర్థీ)

శునః, శ్వభ్యామ్, శ్వభ్యః,( పంచమీ)

శునః, శునోః, శునామ్, (షష్ఠీ)

శుని, శునోః, శ్వసు (సప్తమీ)

లగ్నః (అ. పుం.) = నింగిలో రాశి ఉదయించటం. మనం శుభముహూర్తం అనే అర్థంలో వాడుతున్నాము.

లగ్నః, లగ్నౌ, లగ్నాః (అ. పుం. - ప్రథమా)

లగ్నే, లగ్నయోః, లగ్నేషు (అ. పుం. - సప్తమీ)

అది విడిగా విశేషణం కూడా. లగ్నః (పుం), లగ్నా(స్త్రీ), లగ్నం(న) =తగులుకొన్నది.

అభిషేకః (అ. పుం.) = తడపుట, పట్టం కట్టుట.

అభిషేకః, అభిషేకౌ, అభిషేకాః (అ. పుం. - ప్రథమా)

జన్మ (న. న.) = పుట్టుక

జన్మ, జన్మనీ, జన్మాని (న. న. - ప్రథమా, ద్వితీయా)

జన్మనా, జన్మభ్యామ్, జన్మభిః (న. న. - తృతీయా)

గుణః (అ. పుం.) =లక్షణము, మంచి లక్షణము.

గుణః, గుణౌ, గుణాః (అ. పుం. - ప్రథమా)

గుణమ్, గుణౌ, గుణాన్ (అ. పుం. - ద్వితీయా)

శునకః (అ. పుం.)

శునకః, శునకౌ, శునకాః (అ. పుం. - ప్రథమా)

దీనిలో విశేషణాలు:

కనకమయః (అ. పుం.)

కనకమయః (అ. పుం.), కనకమయీ (ఈ. స్త్రీ.), కనకమయమ్ (అ. న.)

కనకమయమ్, కనకమయే, కనకమయాని (అ. న. - ప్రథమా),

కనకమయే, కనకమయయోః, కనకమయేషు (అ. న. – సప్తమీ).

శుభః (అ. పుం.) = మంచిది, మేలైనది. (మేలు అనే అర్థంలో, శుభమ్ (అ. న.)

శుభః (అ. పుం.), శుభా (ఆ. స్త్రీ.), శుభమ్ (అ. న.)

శుభః, శుభౌ, శుభాః (అ. పుం. - ప్రథమా)

శుభే, శుభయోః, శుభేషు (సప్తమీ)

కృతః (అ. పుం.) =చేయబడినది

కృతః (అ. పుం.), కృతా (ఆ. స్త్రీ.), కృతమ్ (అ. న.)

కృతః, కృతౌ, కృతాః (అ. పుం. - ప్రథమా)

సిద్ధః (అ. పుం.) = ఉన్నది, వచ్చినది, ఏర్పడ్డది.

సిద్ధః (అ. పుం.), సిద్ధా (ఆ. స్త్రీ.), సిద్ధమ్ (అ. న.)

సిద్ధః, సిద్ధౌ, సిద్ధాః (అ. పుం. - ప్రథమా)

సిద్ధమ్, సిద్ధౌ, సిద్ధాన్ (అ. పుం. - ద్వితీయా)

స్వీయః (అ. పుం.) = తనది, సొంతది.

స్వీయః (అ. పుం.), స్వీయా (ఆ. స్త్రీ.), స్వీయమ్ (అ. న.)

నీచః (అ. పుం.) = తక్కువది, అధమము, చెడ్డది.

నీచః (అ. పుం.), నీచా (ఆ. స్త్రీ.), నీచమ్ (అ. న.)

అభిషిక్తః (అ. పుం.) = అభిషేకించబడ్డది.

అభిషిక్తః (అ. పుం.), అభిషిక్తా (ఆ. స్త్రీ.), అభిషిక్తమ్ (అ. న.)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

త్యజతి (త్యజ్ - లట్-పర – ప్రథమపురుష .)

త్యజతి, త్యజతః, త్యజంతి (లట్ - ప్రథమపురుష)

శృణు (శ్రు-లోట్-పర – మధ్యమపురుష )

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్ - మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = ఐనప్పటికి, ఐనాకాని, ధనవాన్ అపి = ధనవంతుడైనప్పటికి,

కింను = ఏమీ! త్యజతి కింను = వదలుతుందా ఏమి? వదలదు అని భావం.

దీనిలో సమాసాలు:

కనకమయసింహపీఠమ్

కనకస్య వికారః,కనకమయమ్ = కనకంతో చేసినది/నిండినది కనకమయమ్.

కనకమయః సింహపీఠమ్, కనకమయసింహపీఠమ్ = కనకమయమైన సింహపీఠము, కనకమయసింహపీఠమ్.

శుభలగ్నః

శుభః చ, అసౌ లగ్నః, శుభలగ్నః =శుభమైన లగ్నము, శుభలగ్నః.

కృతాభిషేకః

కృతః అభిషేకః యస్య, సః, కృతాభిషేకః = కృతమైన అభిషేకం ఎవనికో వాడు, కృతాభిషేకః.

ఆజన్మసిద్ధనీచస్వీయగుణః

జన్మప్రభృతి  సిద్ధః, ఆజన్మసిద్ధః = పుట్టుకనుండి  వచ్చినది, ఆజన్మసిద్ధః.

స్వీయః, గుణః, స్వీయ గుణః = స్వీయమైన  గుణము, స్వీయగుణః.

నీచః చ సః  స్వీయగుణః, నీచస్వీయగుణః = నీచమైన స్వీయగుణము, నీచస్వీయగుణః.

ఆజన్మసిద్ధః చ నీచస్వీయగుణః చ, ఆజన్మసిద్ధనీచస్వీయగుణః = ఆజన్మసిద్ధమైన నీచస్వీయగుణము, ఆజన్మసిద్ధనీచస్వీయగుణః= పుట్టుకనుండి వచ్చిన చెడ్డ గుణము.

కొన్ని వివరాలు:

కృత+అభిషేకః = కృతాభిషేకః (సవర్ణదీర్ఘం).

అభిషిక్తః+అపి = అభిషిక్తోపి (విసర్గసంధి)

శునకః+లగ్నే = శునకో లగ్నే (విసర్గసంధి)

శుభే+అభిషిక్తః = శుభేభిషిక్తః =విసర్గసంధి)

అభిషిక్తః+అపి = అభిషిక్తోఽపి (విసర్గసంధి)

అభిషేకః లో అ, ఒక ఉపసర్గ.

ఆజన్మసిద్ధః లో ఆ, ఒక ఉపసర్గ. దీనికి ' అక్కడనుండి ', 'అక్కడ వరకు'   అనే అర్థాలు ఉన్నాయి. ఆబాల్యమ్ = బాల్యంనుండి. ఇలాగే, ఆసేతుహిమాచలం, ఆమరణం, ఆగర్భం మొదలైనవి.

కనకస్య వికారః, కనకమయః = కనకంతో చేసినది/నిండినది, కనకమయః. దీనిలో ఉన్న మయట్ (మయ) ఒక ప్రత్యయం.

మరి, అయః అంటే ఇనుముగదా! అయోమయమ్ అంటే అర్థం ఏమిటి? మనం ఆ మాటను ఏ అర్థంలో వాడుతున్నాము?

**రెండవపాదానికి మరొక రకమైన అనువాదాన్ని పైన కుండలిలో ఇచ్చాను చూడండి.

28. భేకస్య భగ్నపాదో , వ్యాధిః ఫణిన, స్స తీ చ దుశ్శీలా,

వార్ధక్యే దారిద్ర్యం, నూనం దుఃఖస్య హేతవ సుస్సుమతే !

మూలం:

కప్పకు నొరగాలైనను సర్పమునకు రోగమైన, సతి తులువైనస్,

ముప్పున దరిద్రుడైనను, దప్పదు మరి దుఃఖమగుట తథ్యము సుమతీ!

(దీనిలో ఉన్న ర్ప-ప్ప ప్రాస కూడ, 'ఎప్పుడు తప్పులు ....' అనే 19 వ పద్యంలో ఉన్న ప్ప- ర్ప ప్రాస లాంటిదే. తులువ+ఐనస్=తులువైనస్, విశిష్టసంధిరూపం. తులువయైనస్ అని ఉండాలి.)

పదవిభాగః:

భేకస్య, భగ్న-పాదః, వ్యాధిః, ఫణినః, సతీ, చ, దుః-శీలా, వార్ధక్యే, దారిద్ర్యమ్, నూనమ్, దుఃఖస్య, హేతవః, సుమతే.

టీక:

భేకస్య, భగ్న-పాదః = కప్పకు విరిగినకాలు,;

ఫణినః, వ్యాధిః = కప్పకు రోగం,;

దుఃశీలా, సతీ, చ = చెడు ప్రవర్తన ఉన్న భార్య,

వార్ధక్యే, దారిద్ర్యమ్=ముసలితనంలో దరిద్రత,;

తథ్యమ్, దుఃఖస్య, హేతవః (భవంతి)= తప్పక దుఃఖానికి కారణాలే (ఔతాయి.).

(కప్పకు కాలు విరిగితే దాటు వేయటం కుదరక శత్రువుకు చిక్కుతుందని, రోగం వచ్చిన పాముకు వైద్యం చేయలేరు గనుక అది చస్తుందని, స్త్రీకి చెడు నడత ఉంటే కుటుంబం చెడుతుందని, ముదుసలితనంలో దరిద్రుడైతే పట్టించుకొనే వాళ్ళు లేక ఇబ్బంది అని,భావం.)

దీనిలో నామవాచకాలు:

భేకః (అ. పుం.) = కప్ప.

భేకః, భేకౌ, భేకాః (అ. పుం. - ప్రథమా)

భేకస్య, భేకయోః, భేకానామ్ (అ. పు. - షష్ఠీ)

పాదః (అ. పుం.)

పాదః, పాదౌ, పాదాః (అ. పుం. - ప్రథమా)

ఫణీ (న. పుం.) = పాము

ఫణీ, ఫణినౌ, ఫణినః (న. పుం. ప్రథమా)

ఫణినః, ఫణినోః, ఫణినామ్ (షష్ఠీ)

వ్యాధిః (ఇ. పుం.) = రోగము, తెగులు.

వ్యాధిః, వ్యాధీ, వ్యాధయః (ఇ. పుం. ప్రథమా)

సతీ (ఈ. స్త్రీ.) = భార్య, ఆలు. (విడిగా, పతివ్రత అనే అర్థం కూడ ఉన్నది.)

వార్ధక్యమ్ (అ. న.) = జర, ముదుసలితనం.

వార్ధక్యమ్, వార్ధక్యే, వార్ధక్యాని (అ. న. - ప్రథమా)

వార్ధక్యే, వార్ధక్యయోః, వార్ధక్యేషు (అ. న. సప్తమీ)

(వార్ధకం = వృద్ధుల సమూహం.)

దారిద్ర్యమ్ (అ. న.) = దరిద్రత, లేమి.

దారిద్ర్యమ్, దారిద్ర్యే, దారిద్ర్యాని (అ. న. – ప్రథమా)

దుఃఖమ్ (అ. న.) = కష్టము, ఇడుమ, పాటు.

దుఃఖమ్, దుఃఖే, దుఃఖాని (అ. న. – ప్రథమా)

దుఃఖస్య, దుఃఖయోః, దుఃఖానామ్ (అ. అన. – షష్ఠీ)

హేతుః (ఉ. పుం.) = కారణము.

హేతుః, హేతూ, హేతవః (ఉ. పుం. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

భగ్నః (అ. పుం.) = విరిగినది.

భగ్నః (అ. పుం.), భగ్నా (ఆ. స్త్రీ.), భగ్నమ్ (అ. న.)

భగ్నః, భగ్నౌ, భగ్నాః (అ. పుం.- ప్రథమా)

దుశ్శీలా (ఆ. స్త్రీ.) =చెడు నడత గలిగినది.

దుశ్శీలః (అ. పుం.), దుశ్శీలా (ఆ. స్త్రీ.), దుశ్శీలమ్ (అ. న.)

దుశ్శీలా, దుశ్శీలే, దుశ్శీలాః (ఆ. స్త్రీ. ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవంతి = ఔతాయి అనే క్రియాపదాన్ని అధ్యాహరించుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

చ = కూడ.

నూనం = తప్పక.    సః నూనం గచ్ఛతి = వాడు తప్పక పోతాడు.

దీనిలో సమాసాలు:

భగ్నపాదః

భగ్నః చ అసౌ పాదః , భగ్నపాదః = భగ్నమైన పాదము, భగ్నపాదః = విరిగినకాలు.

దుశ్శీలా

దుష్టమ్ శీలమ్ యస్యాః సా, దుశ్శీలా = దుష్టమైన శీలము ఎవతెకో అది దుశ్శీలా.

కొన్ని వివరాలు:

పాదః + వ్యాధిః = పాదో వ్యాధిః (విసర్గసంధి)

ఫణినః + సతీ = ఫణినస్సతీ (విసర్గసంధి)

దుః + శీలా = దుశ్శీలా (విసర్గసంధి)

హేతవః + సుమతే = హేతవస్సుమతే (విసర్గసంధి)

వృద్ధస్య భావః = వృద్ధుని భావం= వార్ధక్యమ్.

దరిద్రస్య భావః = దరిద్రుని భావం=దారిద్ర్యమ్.

వ్యాధి లో వి, ఆ అనేవి, దుశ్శీల లో దుః, ఉపసర్గలు.

29. జలజాప్తరశ్మియోగా జ్జలజాని జలోద్ధృతాని శుష్యంతి,

స్వస్థానభ్రష్టానాం, స్వజనాశ్చ భవంతి శత్రవ స్సుమతే.

**మూలం:**

**కమలములు నీటఁ బాసినఁ గమలాప్తుని రశ్మి సోకి కమలిన భంగిన్**

**దమతమ నెలవులఁ దప్పినఁ దమ మిత్రులె శత్రులగుట తథ్యము సుమతీ!**

**పదవిభాగం:**

జలజ-ఆప్త-రశ్మి-యోగాత్, జలజాని, జల-ఉద్ధృతాని, శుష్యంతి, స్వ-స్థాన-భ్రష్టానామ్, స్వ-జనాః, చ, భవంతి, శత్రవః, సుమతే

**టీక:**

జల-ఉద్ధృతాని, జలజాని = నీటినుండి పెరికివేయబడ్డ తామరలు,;

జలజాప్త-రశ్మి-సంయోగాత్, శుష్యంతి =(తామరలకు ప్రియుడైన) సూర్యుడి కిరణాలు సోకటంతో ఎండిపోతాయి / వాడిపోతాయి.;

స్వ-స్థాన-భ్రష్టానామ్ = తమ చోటునుండి తప్పిన/పడిపోయిన వాళ్ళకు,;

స్వ-జనాః, చ, శత్రవః, భవంతి = తమ వాళ్ళు కూడ శత్రువులు ఔతారు.

(స్థానం తప్పిన వాళ్ళను సొంతవాళ్ళు సైతం లెక్కచేయరని భావం.)

**దీనిలో నామవాచకాలు:**

జలమ్ (అ. న.) = నీరు

జలమ్, జలే, జలాని (అ. న. – ప్రథమా)

జలాత్, జలాభ్యామ్, జలేభ్యః (అ. న.- పంచమీ)

జలే, జలయోః, జలేషు (అ. న. – సప్తమీ)

జలజమ్ (అ. న.) = తామరపూవు

**జలజమ్, జలజే, జలజాని (అ. న. – ప్రథమా)**

**జలజస్య, జలజయోః, జలజానామ్ (అ. న. – షష్ఠీ)**

**ఈ జలజశబ్దం సందర్భాన్నిబట్టి విశేషణం ఔతుంది.**

**జలజః(అ. పుం.), జలజా(ఆ. స్త్రీ.), జలజమ్ (అ. న.)**

**జలజాప్తః (అ. పుం.) = సూర్యుడు**

**జలజాప్తః, జలజాప్తౌ, జలజాప్తాః (అ. పుం.- ప్రథమా)**

**జలజాప్తస్య, జలజాప్తయోః, జలజాప్తానామ్ (అ. పుం.- షష్ఠీ).**

**రశ్మి (ఇ. పుం.) = కిరణము**

**రశ్మిః, రశ్మీ, రశ్మయః (ఇ. పుం.- ప్రథమా)**

**రశ్మేః, రశ్మ్యోః, రశ్మీనామ్ (ఇ. పుం.- షష్ఠీ)**

**యోగః (అ. పుం.) = కూడిక, కలయిక, తగులుట.**

**యోగః, యోగౌ, యోగాః (అ. పుం.- ప్రథమా)**

**యోగాత్, యోగాభ్యామ్, యోగేభ్యః (అ. పుం.- పంచమీ)**

**స్థానమ్ (అ. న.) = స్థలము, తావు, చోటు.**

**స్వస్థానమ్ (అ. న.) = తమ సొంత చోటు**

**స్థానమ్, స్థానే, స్థానాని (అ.** న.- ప్రథమా, ద్వితీయా)

స్థానాత్, స్థానాభ్యామ్, స్థానేభ్యః (అ. న.- పంచమీ)

**జనః (అ. పుం.) =మనిషి**

**స్వజనః (అ. పుం.) = తనవాడు**

**జనః, జనౌ, జనాః (అ. పుం.- ప్రథమా)**

**శత్రుః (ఉ. పుం.)**

**శత్రుః, శత్రూ, శత్రవః (ఉ. పుం. – ప్రథమా)**

**దీనిలో విశేషణాలు:**

**ఆప్తః (అ. పుం.)= ఇష్టుడైనవాడు.**

**ఆప్తః (అ. పుం.), ఆప్తా(ఆ. స్త్రీ.), ఆప్తమ్ (అ. న.)**

**ఆప్తః, ఆప్తౌ. ఆప్తాః (అ. పుం. – ప్రథమా)**

**ఆప్తస్య, ఆప్తయోః, ఆప్తానామ్ (అ. పుం.- షష్ఠీ)**

**ఉద్ధృతమ్ (అ. న.) = పెరుకబడినది**

**ఉద్ధృతః (అ. పుం.), ఉద్ధృతా(ఆ. స్త్రీ.), ఉద్ధృతమ్ (అ. న.)**

ఉద్ధృతమ్, ఉద్ధృతే, ఉద్ధృతాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

స్వమ్ (అ. న.) = తనది, సొంతది.

స్వః (అ. పుం.), స్వా (ఆ. స్త్రీ.), స్వమ్ (అ. న.)

స్వం, స్వే, స్వాని (అ. న. – ప్రథమా)

స్వాత్, స్వాభ్యామ్, స్వేభ్యః (అ. న.- పంచమీ)

భ్రష్టః (అ. పుం.) = పడిపోయిన/జారిన/తొలగిన/చెడిపోయిన  వాడు,

భ్రష్టః (అ. పుం.), భ్రష్టా (ఆ. స్త్రీ.), భ్రష్టమ్ (అ. న.)

భ్రష్టః, భ్రష్టౌ, భ్రష్టాః (అ. పుం.- ప్రథమా)

భ్రష్టస్య, భ్రష్టయోః, భ్రస్టానామ్ (అ. పుం.- షష్ఠీ)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

**లేవు.**

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

**శుష్యంతి (శుష్ -లట్-పర-ప్రథమపురుష)**

**శుష్యతి, శుష్యతః, శుష్యంతి,( లట్ - ప్రథమపురుష)**

**భవంతి (భూ -లట్-పర – ప్రథమపురుష )**

**భవతి, భవతః, భవంతి (లట్ - ప్రథమపురుష)**

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

**చ = కూడ, సైతము. సఖా చ నిందతి = మిత్రుడు కూడ తిట్టుతాడు.**

**<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:**

**జలజాప్తరశ్మియోగః**

**జలే జాతం, జలజమ్ = జలమునందు జాతము/పుట్టినది, జలజమ్.**

**జలజానామ్ ఆప్తః , జలజాప్తః = జలజములకు ఆప్తుడైనవాడు, జలజాప్తః.**

**జలజాప్తస్య రశ్మిః, జలజాప్తరశ్మిః = జలజాప్తుడియొక్క రశ్మి, జలజాప్తరశ్మిః.**

**జలజాప్తరశ్మేః యోగః, జలజాప్తరశ్మియోగః = జలజాప్తరశ్మి యొక్క యోగము, జలజాప్తరశ్మియోగః.**

**జలోద్ధృతాని**

**జలాత్ ఉద్ధృతాని, జలోద్ధృతాని = జలమునుండి ఉద్ధృతములు, జలోద్ధృతాని.**

**స్వస్థానభ్రష్టః**

**స్వమ్ స్థానమ్, స్వస్థానమ్ =తనదైన స్థానము , స్వస్థానమ్.**

**స్వస్థానాత్ భ్రష్టః = స్వస్థానమునుండి భ్రష్టుడైనవాడు, స్వస్థానభ్రష్టః.**

**స్వజనః**

**స్వః చ అసౌ జనః, స్వజనః = తనవాడైన జనుడు, స్వజనః.**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**జలజ+ఆప్త = జలజాప్త (సవర్ణదీర్ఘం)**

**యోగాత్ + జలజ = యోగాజ్జలజ (శ్చుత్వం)**

**జల + ఉద్ధృత = జలోద్ధృత**

**ఉత్+ధృత = ఉద్ధృత (జశ్త్వం)**

**స్వజనాః + చ = స్వజనాశ్చ (విసర్గసంధి, శాదేశం.)**

**శత్రవః + సుమతే = శత్రవస్సుమతే (విసర్గసంధి)**

**ఉద్ధృత లో ఉత్, ఉపసర్గ.**

ఇప్పుడు, పై పద్యంలో ఉన్న జలజ, రశ్మి, యోగ, జల, స్వ, స్థాన, భ్రష్ట, శత్రు – అనే పదాలకు మారుగా - కమల, కర (కరః -అ. పుం.), స్పర్శ (స్పర్శః - అ. పుం.), ఉదక, స్వీయ, పద, విచ్యుత, వైరి (వైరీ -న. పుం. – వైరీ, వైరిణౌ, వైరిణః) – ఈ పదాలను వాడి, మిగిలిన పదాలను మార్చకుండ, పద్యాన్ని ఎలా మార్చగలరో ప్రయత్నించండి.

సూచన:- పాత పదాలకు ఉన్న విభక్తులనే ఈ క్రొత్త పదాలకు తగిలించండి. అవసరమైతే సంధి చేయండి.

30. విశ్వస్యాన్యం గణకం గణకో మృతకల్పఏవ, న సుఖీ స్యాత్
విశ్వస్యేవాన్యగణక-మనిశం గణకోఽ స్త్వమర్మద సుష్ఠుమతే

మూలం:

కరణము గరణము నమ్మిన మరణాంతకమౌనుగాని మనలేడు సుమీ!
కరణము తన సరి కరణము మరి నమ్మక మర్మమీక మనవలె సుమతీ!

(ఇక్కడ గణకః అంటే గ్రామ కరణం. ఈ గణకపదానికి మారు కరణః అని కూడ అనవచ్చుకాని, ఈ అర్థంలో ఆ ప్రయోగం నాకు దొరకలేదు. వరదాచార్యులుగారు తమ అనువాదంలో కరణః అనే వాడారు.)

పదవిభాగం:

విశ్వస్య, అన్యమ్, గణకమ్, గణకః, మృతకల్పః, ఏవ, న, సుఖీ, స్యాత్, విశ్వస్య, ఇవ, అన్య-గణకమ్, అనిశమ్, గణకః, అస్తు, అ-మర్మదః, సుమతే.

టీక:

గణకః, అన్యమ్, గణకమ్, విశ్వస్య, సుఖీ, న, స్యాత్. = కరణము ఇంకొక కరణాన్ని నమ్మి సుఖంగా ఉండలేడు.

మృతకల్పః, ఏవ, స్యాత్ = చచ్చినవాడితో సమానుడే ఔతాడు.;

గణకః, అనిశమ్,అన్య-గణకమ్, విశ్వస్య, ఇవ =కరణం ఎప్పుడూ మరొక కరణాన్ని నమ్మినట్లు ఉండి,

అ-మర్మదః,అస్తు = తన రహస్యాలను బయటపెట్టుకోనివాడుగా ఉండాలి.

దీనిలో నామవాచకాలు:

గణకః (అ. పుం.) = కరణము , లెక్కలు వ్రాసేవాడు.

గణకః, గణకౌ, గణకాః (అ. పుం. – ప్రథమా)

గణకమ్, గణకౌ, గణకాన్ (అ. పుం.- ద్వితీయా)

మర్మ (న. న.) = రహస్యము, మనసులోని మాట.

మర్మ-మర్మణీ, మర్మాణి (న. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

మృతః (అ. పుం.) = చనిపోయినది.

మృతః (అ. పుం.), మృతా (ఆ. స్త్రీ.), మృతమ్ (అ. న.)

మృతకల్పః (అ. పుం.) = చనిపోయినదానితో సమానమైనది.

మృతకల్పః (అ. పుం.), మృతకల్పా (ఆ. స్త్రీ.), మృతకల్పమ్ (అ. న.)

మృతకల్పః, మృతకల్పౌ, మృతకల్పాః (అ. పుం.- ప్రథమా)

సుఖీ (న. పుం.) = సుఖంగా ఉన్నవాడు.

సుఖీ, సుఖినౌ, సుఖినః (న. పుం. – ప్రథమా)

మర్మదః (అ. పుం.) = మనసులోని మాట చెప్పేవాడు.

మర్మదః (అ. పుం.), మర్మదా(ఆ. స్త్రీ.), మర్మదమ్ (అ. న.)

మర్మదః, మర్మదౌ, మర్మదాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

అన్యః (అ. పుం.) = ఇతరుడు, పరుడు.

అన్యః (అ. పుం.), అన్యా (ఆ. స్త్రీ.), అన్యమ్ (అ. న.)

అన్యః , అన్యౌ, అన్యే (అ. పుం. – ప్రథమా)

అన్యమ్, అన్యౌ, అన్యాన్ (అ. పుం. ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

స్యాత్ (అస- విధి లిఙ్ -పర-ప్రథమపురుష.)

స్యాత్, స్యాతామ్, స్యుః. (విధి లిఙ్ -ప్రథమపురుష )

దీనిలో అవ్యయాలు:

ఏవ = ఏ, మాత్రమే.

న = లేదు.

ఇవ = వలె

విశ్వస్య = నమ్మి.

అనిశమ్ = ఎల్లప్పుడు,

ఉదా:- అనిశమ్ జాగరూకో భవ = ఎల్లప్పుడు జాగరూకుడవుగా ఉండు.

ఉదా:- అనిశమ్ ఖేలస్యేవ, కదానామ పఠసి? = ఎప్పుడూ ఆడుతూనే ఉన్నావు, మరి ఎప్పుడు చదువుతావు?

దీనిలో సమాసాలు:

అన్యగణకః

అన్యః చ సః గణకః, అన్యగణకః = అన్యుడైన గణకుడు, అన్యగణకః.

మర్మదః

మర్మ దదాతి ఇతి, మర్మదః = మర్మమును ఇచ్చువాడు, మర్మదః.( మనసులోనిమాట చెప్పేవాడు.)

అమర్మదః

మర్మదః న భవతి ఇతి, అమర్మదః =మర్మదుడు కాని వాడు, అమర్మదః.( మనసులోని మాటను చెప్పనివాడు.)

<u>కొన్ని వివరాలు:</u>

విశ్వస్య+అన్య = విశ్వస్యాన్య (సవర్ణదీర్ఘం)

గణకః + మృతకల్పః = గణకో మృతకల్పః (విసర్గసంధి)

మృతకల్పః + ఏవ = మృతకల్ప ఏవ (విసర్గసంధి)

విశ్వస్య + ఇవ = విశ్వస్యేవ (గుణం)

ఇవ + అన్య = ఇవాన్య (సవర్ణదీర్ఘం)

గణకః + అస్తు = గణకోస్తు (విసర్గసంధి)

అస్తు + అమర్మదః = అస్త్వమర్మదః (యణాదేశం)

మర్మదః + సుమతే = మర్మదస్సుమతే

విశ్వస్య లో వి, ఉపసర్గ.

*** మృతకల్పః అనే శబ్దం, మృతశబ్దానికి కల్పప్ అనే ప్రత్యయం చేర్చటంద్వారా వచ్చింది.

మృతకల్పః అన్నా మృతప్రాయః అన్నా, "దాదాపు చచ్చినది /చచ్చినదానితో సమం" అని అర్థం.

ఉదా:- అస్మిన్ లోకే నిర్ధనో మృతకల్ప ఏవ = ఈ లోకంలో డబ్బులేనివాడు చచ్చినవాడితో సమానుడు.

ఉదా:- తయా సంస్కృతం పానీయం అమృతకల్పమ్ = (ఆమెచేత చేయబడిన) ఆమె చేసిన పానీయం అమృతంతో సమంగా ఉంది.

*** సమాపకక్రియాపదంమీద, ఇవ అనే అవ్యయాన్ని చేర్చితే

"ఒక పనిని చేసినట్లుగా" అనే ఉత్ప్రేక్షార్థం వస్తుంది.

దృష్ట్వా+ఇవ = చూచినట్లుగా.

ఉదా:- "సాక్షాత్ దృష్ట్వా ఇవ వదసి " = కనులార చూసినట్లు చెప్పుతున్నావు.

భూత్వా + ఇవ = భూత్వేవ = ఐనట్లుగా,

ఉదా:- సః ధనీ భూత్వా ఇవ ప్రవర్తతే = వాడు ధనవంతుడిగా ఐనట్లు ప్రవర్తిస్తున్నాడు.

సమర్ప్య + ఇవ = సమర్ప్యేవ = అర్పించినట్లుగా,

ఉదా:- సా ఏకం రూప్యకం దత్వా, సర్వస్వం సమర్ప్య ఇవ భాషతే = ఆమె ఒక్క రూపాయి ఇచ్చి, తనదంతా అర్పించినట్లు మాటలాడుతున్నది.

ఆ అసమాపకక్రియాపదం ముందు అ (=న) అనే అవ్యయాన్ని చేర్చితే, “ఆ పనిని చేయక ” అనే అర్థం వస్తుంది.

అదృష్ట్వా = చూడక ;   అభూత్వా= ఉండక, కాకుండ.

ఉదా:- సః ఉపాధ్యాయం అదృష్ట్వా ఖేలతి = వాడు, ఉపాధ్యాయుడిని చూడక, ఆడుతున్నాడు (చూచితే ఆడే వాడు కాడు).

ఇప్పుడు, పై ఉదాహరణవాక్యాలలాగే, అదృష్ట్వా+ఇవ = అదృష్ట్వేవ =చూడనట్లుగా,

ఉదా:- తే మాం అదృష్ట్వా ఇవ, తేషాం తే ఏవ సంభాషంతే = వాళ్ళు నన్ను చూడనట్లుగా, వాళ్ళలో వాళ్ళే మాటలాడుకొంటున్నారు.

ఇదే అసమాపక క్రియాపదాలమీద ఏవ అనే అవ్యయాన్ని చేర్చితే వచ్చే అర్థాలగురించి మరొకసారి చూద్దాం.

31. గణకై ర్విరుద్ధ్య లోకో యద్భుంక్తే తన్న తస్య సౌఖ్యాయ,
అక్షమషీరహితం చే న్న యాతి దేవస్య శకట మపి సుమతే.

మూలం:

కరణముల ననుసరింపక విరసంబునఁ దిన్న తిండి వికటించుఁ జుమీ,

యిరుసునఁ గందెనఁ బెట్టక బరమేశుని బండియైనఁ బారదు సుమతీ!

పదవిభాగం

గణకైః, విరుద్ధ్య, లోకః, యత్, భుంక్తే, తత్, న, తస్య, సౌఖ్యాయ, అక్ష-మషీ-రహితం, చేత్, న, యాతి, దేవస్య, శకటమ్, అపి, సుమతే

టీక:

గణకైః, విరుద్ధ్య, లోకః, యత్, భుంక్తే, తత్, తస్య, సౌఖ్యాయ, న = కరణాలతో విరోధపడి ఒక వ్యక్తి తిన్నది (అనుభవించినది) అతడి మంచికి కాదు.;

అక్ష-మషీ-రహితమ్, చేత్ = ఇరుసులో కందెన లేకపోతే గనుక;

దేవస్య, శకటమ్, అపి, న, యాతి = దేవుడి బండి ఐన నడువదు.

పాతకాలంలో, బండి చక్రాలు సులువుగా తిరగటానికి, ఇరుసుకూ చక్రానికీ మధ్య కందెన అనే నల్లని పదార్థం పెట్టేవారు. దానికి అక్షమషి అని పేరు.( అక్షం=ఇరుసు, మషీ=మసి).అదే అనాటి స్నిగ్ధం – అంటే – నేటి 'లూబ్రికెంట్'.

(కీలకంగా ఉన్న అధికారులతో విరోధం సామాన్యులకు మంచిది కాదు అని భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

**గణకః (అ. పుం.) = కరణము, లెక్కలు వ్రాసేవాడు.**

**గణకః, గణకౌ, గణకాః (అ. పుం. – ప్రథమా)**

**గణకేన, గణకాభ్యామ్, గణకైః (అ. పుం. – తృతీయా)**

**లోకః (అ. పుం.) = జనుడు, మనిషి**

**లోకః, లోకౌ, లోకాః (అ. పుం. - ప్రథమా)**

**సౌఖ్యమ్ (అ. న.) = సుఖంగా ఉండటం.**

**సౌఖ్యమ్, సౌఖ్యే, సౌఖ్యాని (అ. న. – ప్రథమా)**

**సౌఖ్యాయ, సౌఖ్యాభ్యామ్, సౌఖ్యేభ్యః (అ. న. – చతుర్థీ)**

**అక్షమ్ (అ. న.) = ఇరుసు**

**అక్షమ్, అక్షే, అక్షాణి (అ. న. – ప్రథమా)**

**అక్షస్య, అక్షయోః, అక్షాణామ్ (అ. న. – షష్ఠీ)**

**అక్షే, అక్షయోః, అక్షేషు (అ. న. – సప్తమీ)**

**మషీ (ఈ. స్త్రీ.) = కందెన (సిరా అని కూడ అర్థం.)**

**మషీ, మష్యౌ, మషీః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

మష్యా, మషీభ్యామ్, మషీభిః (ఈ. స్త్రీ. - తృతీయా)

దేవః (అ. పుం.) = దేవుడు, వేలుపు

దేవః, దేవౌ, దేవాః (అ. పుం. – ప్రథమా)

దేవస్య, దేవయోః, దేవానామ్ (అ. పుం. – షష్ఠీ)

శకటమ్ (అ. న.) = బండి

శకటమ్, శకటే, శకటాని (అ, న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

రహితమ్ (అ. న.)

రహితః (అ. పుం.), రహితా (ఆ. స్త్రీ.), రహితమ్ (అ. న.)

దీనిలో సర్వనామాలు:

యత్ (ద. న.- యత్ శబ్దః ) = ఏదైతే.

యత్, యే, యాని (ద. న. – ప్రథమా, ద్వితీయా)

తత్ (ద. న. –తత్ శబ్దః ) = అది

తత్, తే, తాని (ద. న. – తత్ శబ్దః - ప్రథమా, ద్వితీయా)

తత్ (ద. పుం. – తత్ శబ్దః ) = వాడు/అది

సః, తౌ, తే (ద. పు. – తత్ శబ్దః - ప్రథమా)

తస్య, తయోః, తేషామ్ (ద. పుం. తత్ శబ్దః - షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

భుంక్తే (భుజ - లట్-ఆత్మ-ప్రథమపురుష)).

భుంక్తే, భంజాతే, భుంజతే (లట్ - ప్రథమపురుష)

యాతి (యా--లట్-పర-ప్రథమపురుష)

యాతి, యాతః, యాంతి (లట్ - ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = కాదు, లేదు.

చేత్ = ఐతే గనుక, ఐనట్లైతే,

అపి = ఐనా, ఐనాసరే

విరుధ్ధ్య = విరోధించి

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

అక్షమషీరహితమ్

అక్షే మషీ, అక్షమషీ =అక్షమునందు మషి, అక్షమషీ.

అక్షస్య మషీ, అక్షమషీ = అక్షమునకు మషి, అక్షమషీ.

అక్షమష్యా రహితమ్, అక్షమషీరహితమ్ = అక్షమషి లేనిది, అక్షమషీరహితమ్.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

గణకైః + విరుధ్ధ్య = గణకైర్విరుధ్ధ్య (విసర్గసంధి)

లోకః + యత్ = లోకో యత్ (విసర్గసంధి)

యత్ +భుంక్తే = యద్భుంక్తే (జశ్త్వం)

తత్ + న = తన్న (అనునాసికం)

చేత్ + న = చేన్న (అనునాసికం)

విరుధ్ధ్య లో వి, ఉపసర్గ.

సుఖస్య భావః, సౌఖ్యమ్ = సుఖముయొక్క భావము, సౌఖ్యమ్.

దీనిలోకూడ, యత్-తత్ పదాల ప్రయోగాలన్ని గమనించండి.

32. గణకం మృదుప్రవృత్తిం, మదహీనగజం, భుజంగ మదశంతమ్,

అదశంతం వృశ్చిక మపి, లోకా గణయంతి నైవ శృణు సుమతే

**మూలం:**

**కరణము సాధై యున్ననుఁ, గరి మదముడిగిననుఁ, బాము కరవక యున్నన్,**

**ధరఁ దేలు మీటకున్ననుఁ, గర మరుదుగ లెక్కగొనరు గదరా సుమతీ!**

పదవిభాగం:

గణకమ్, మృదు-ప్రవృత్తిమ్, మద-హీన-గజమ్, భుజంగమ్, అ-దశంతమ్, అ-దశంతమ్, వృశ్చికమ్, అపి, లోకాః, గణయంతి, న, ఏవ, శృణు, సుమతే.

టీక:

మృదు-ప్రవృత్తిమ్, గణకమ్ = మెతకగా ప్రవర్తించే కరణాన్ని;

మద-హీన-గజమ్ = మదం దిగిపోయిన ఏనుగును;

అ-దశంతమ్, భుజంగం = కరవని పామును;

అ-దశంతమ్, వృశ్చికమ్, అపి = కుట్టని తేలును కూడ;

లోకాః, గణయంతి, న, ఏవ = జనం లెక్క చేయరు.

(తమకు సహజమైన శక్తిని వాడని వాళ్ళకు లోకం దృష్టిలో విలువ తగ్గుతుందని భావం.)

దీనిలో నామవాచకాలు:

గణకః (అ. పుం.) = కరణము, లెక్కలు వ్రాసేవాడు.

ప్రవృత్తిః (ఇ. పుం.) = ప్రవర్తన, స్వభావము.

మదః (అ. పుం.) =పొగరు, ఏనుగుకు ఉండే మత్తు.

మదః, మదౌ, మదాః (అ. పు. - ప్రథమా)

మదేన. మదాభ్యామ్, మదైః (అ. పుం. – తృతీయా)

గజః (అ. పుం.) = ఏనుగు

గజః, గజౌ, గజాః (అ. పుం. – ప్రథమా)

గజమ్, గజౌ, గజాన్ (అ. పుం. ద్వితీయా)

భుజంగః (అ. పుం.) = పాము

భుజంగః, భుజంగౌ, భుజంగాః (అ. పుం. – ప్రథమా)

భుజంగమ్, భుజంగౌ, భుజంగాన్ (అ. పుం. – ద్వితీయా)

వృశ్చికః (అ. పుం.) = తేలు

వృశ్చికః, వృశ్చికౌ, వృశ్చికాః (అ. పుం. - ప్రథమా)

వృశ్చికమ్, వృశ్చికౌ, వృశ్చికాన్ (అ. పుం. – ద్వితీయా)

లోకః (అ. పుం.) = జనుడు,మనిషి.

లోకః, లోకౌ, లోకాః (అ. పుం. – ప్రథమా)

లోకమ్, లోకౌ, లోకాన్ (అ. పుం. – ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

మృదుః (ఉ. పుం.) = మెత్తనిది.

మృదుః (అ. పుం.), మృద్వీ (ఈ. స్త్రీ.), మృదు (ఉ. న.).

మృదుః. మృదూ. మృదవః (ఉ. పుం. – ప్రథమా)

మృద్వీ, మృద్వ్యౌ, మృద్వ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

మృదు, మృదూ. మృదూని (ఉ. న. – ప్రథమా)

హీనః (అ. పుం.) = తక్కువైనది

హీనః (అ. పుం.), హీనా (ఆ. స్త్రీ.), హీనమ్ (అ. న.)

దశన్ (త. న.) = కరచేది

దశన్, దశంతౌ, దశంతః (త. పుం. – ప్రథమా)

దశంతమ్, దశంతౌ, దశతః (త. పుం. – ద్వితీయా)

అదశన్ (త. పుం.) = కరవనిది

అదశన్, అదశంతౌ, అదశంతః (త. పుం. – ప్రథమా)

అదశంతమ్, అదశంతౌ, అదశతః (త. పుం. – ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

గణయంతి (గణ - లట్-పర.)

**గణయతి, గణయతః, గణయంతి (లట్ - ప్రథమపురుష)**

**శృణు (శ్రు - లోట్-పర.)**

**శృణు/శృణుతాత్, శృణుతమ్. శృణుత (లోట్ - మధ్యమపురుష)**

**దీనిలో అవ్యయాలు:**

**అపి = కూడ, ఐనా,**

**న = లేదు, కాదు.**

**ఏవ = ఏ, మాత్రమే**

**నైవ = కానేకాదు, లేనేలేదు.**

**దీనిలో సమాసాలు:**

**మృదుప్రవృత్తిః**

**మృద్వీ ప్రవృత్తిః యస్య సః, మృదుప్రవృత్తిః = మృదువైన ప్రవృత్తి ఎవడికో వాడు,**

**మృదుప్రవృత్తిః . మృదుస్వభావము గలవాడు.**

**మదహీనగజః**

**మదేన హీనః, మదహీనః = మదముచేత హీనము, మదహీనః = మదములేనిది.**

**మదహీనః చ అసౌ గజః, మదహీనగజః =మదహీనమైన గజము, మదహీనగజః =**

**మదములేని ఏనుగు.**

**అదశస్**

**న దశస్ ఇతి, అదశస్ = కరచేది కానిది, అదశస్.**

**కొన్ని వివరాలు:**

**లోకాః + గణయంతి = లోకా గణయంతి (విసర్గసంధి)**

న+ఏవ = నైవ (వృద్ధి)

33. భక్షయతోఽపక్వఫలం కషాయరస ఏవ నైవ మాధుర్యమ్

యువతీః ప్రౌఢా స్త్యక్త్వా రిరంసు రతిబాలికాః పశు స్సుమతే

మూలం:

కసుగాయఁ గరచి చూచిన  మసలక పస యొగరుగాక మధురంబగునా!

పస గలుగు యువతు లుండగఁ బసిబాలలఁ బొందువాడు పశువుర సుమతీ!

<u>పదవిభాగం:</u>

భక్షయతః, అ-పక్వ-ఫలమ్, కషాయ-రసః, ఏవ, న, ఎవ, మాధుర్యమ్, యువతీః, ప్రౌఢాః, త్యక్త్వా, రిరంసుః, అతి-బాలికాః, పశుః, సుమతే.

టీక:

అ-పక్వ-ఫలమ్, భక్షయతః = పండని కాయను తింటున్న (= కొరికిన) వాడికి;

కషాయ-రసః, ఏవ (భవతి). మాధుర్యమ్, న, ఏవ = వగరు రుచే(వస్తుంది) కాని, తీపి కానే కాదు.;

ప్రౌఢాః, యువతీః, త్యక్త్వా = దిట్టలైన యువతులను వదలి,

అతిబాలికాః, రిరంసుః, పశుః = చిన్న చిన్న బాలికలను పొందగోరేవాడు పశువే.

(చేసే పనులలో, తగునా కాదా అనే వివేకం ముఖ్యం అని భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ఫలమ్ (అ. న.) = కాయ, పండు.

ఫలమ్, ఫలే, ఫలాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కషాయః (అ. పుం.) = వగరు

కషాయః, కషాయౌ, కషాయాః (అ. పుం.- ప్రథమా)

రసః (అ. పుం.) = రుచి

రసః, రసౌ, రసాః (అ. పుం.- ప్రథమా)

మాధుర్యమ్ = తీపి, తీయదనము.

మాధుర్యమ్, మాధుర్యే, మాధుర్యాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

యువతిః (ఇ. స్త్రీ.) = వయసులో ఉన్న స్త్రీ, జవ్వని.

యువతిః, యువతీ, యువతయః (ఇ. స్త్రీ. - ప్రథమా)

యువతిమ్, యువతీ, యువతీః (ఇ. స్త్రీ. – ద్వితీయా)

బాలికా (ఆ, స్త్రీ.) = అమ్మాయి, చిన్నపిల్ల

బాలికా, బాలికే, బాలికాః (ఆ. స్త్రీ. - ప్రథమా)

బాలికామ్, బాలికే, బాలికాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

పశుః (ఉ. పుం.) = గొడ్డు.

పశుః, పశూ, పశవః (ఉ. పుం. – ప్రథమా)

దీనిలో విశేషణాలు:

పక్వమ్ (అ. న.) = పండినది

పక్వః (అ. పుం.), పక్వా (ఆ. స్త్రీ.), పక్వమ్ (అ. న.)

అపక్వమ్ (అ. న.) = పండనిది

అపక్వః (అ. పుం.), అపక్వా (ఆ. స్త్రీ.), అపక్వమ్ (అ. న.).

అపక్వమ్, అపక్వే, అపక్వాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

భక్షయన్ (త. న.) = తినుచున్నవాడు

ప్రౌఢః (అ. పుం.) = దిట్ట.

ప్రౌఢః (అ. పుం.), ప్రౌఢా (ఆ. స్త్రీ.), ప్రౌఢమ్ (అ. న.)

ప్రౌఢా, ప్రౌఢే, ప్రౌఢాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

ప్రౌఢామ్, ప్రౌఢే, ప్రౌఢాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

రిరంసుః (ఉ. పుం.) = రమించే ఇచ్ఛ గలవాడు.

రిరంసుః, రిరంసూ, రిరంసవః (ఉ. పుం. - ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

సాక్షాత్ క్రియాపదాలు లేవు. భవతి అనే దానిని అధ్యాహరించుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

న = లేదు, కాదు.

ఏవ = ఏ, మాత్రమే.

నైవ = కానేకాదు, లేనే లేదు.

త్యక్త్వా = వదలి, విడిచి.

దీనిలో సమాసాలు:

అపక్వఫలం

పక్వమ్ చ ఇదమ్ ఫలమ్, పక్వఫలమ్ = పందిన కాయ, పక్వఫలమ్.

న పక్వఫలమ్ ఇతి, అపక్వఫలమ్ = పండినకాయ కానిది, అపక్వఫలమ్.

కషాయరసః

కషాయ ఏవ రసః, కషాయరసః = కషాయం అనే రసం, కషాయరసః = వగరురుచి.

కొన్ని వివరాలు:

భక్షయతః +అపక్వ = భక్షయతోఽపక్వ (విసర్గసంధి).

రసః + ఏవ = రస ఏవ (విసర్గసంధి)

న+ఏవ = నైవ (వృద్ధి)

ప్రౌఢాః + త్యక్త్వా = ప్రౌఢా స్త్యక్త్వా (విసర్గసంధి)

రిరంసుః + అతిబాలికాః = రిరంసు రతిబాలికాః (విసర్గసంధి)

పశుః + సుమతే = పశు స్సుమతే (విసర్గసంధి)

అపక్వ లో అ, న అనే అవ్యయానికి మారురూపం.

ప్రౌఢ లో ప్ర, అతిబాలిక లో అతి, ఉపసర్గలు.

ప్ర+ఊఢ =ప్రౌఢ . ఇక్కడ గుణం కాకుండ వృద్ధి వస్తుంది. ఇది ఒక విశేషనియమం.

ప్ర+ఊఢిః=ప్రౌఢిః, ప్ర+ఊహః=ప్రౌహః, అక్ష+ఊహినీ=అక్షౌహిణీ, మొదలైనవి ఇలాంటివే.

మధురస్య భావః, మాధుర్యమ్ = మధురముయొక్క భావము, మాధుర్యమ్

కషాయస్య(వర్ణస్య) భావః,కాషాయమ్= కషాయము(జేగురు)యొక్కభావము, కాషాయమ్.

34. అకవే రచనం, నవరస-భావవిహీనస్త్రియా హృదయరాగః
ధావత్కిటివేధా ఽఫలవివిధాయుధకౌశలం వృథా సుమతే!

మూలం:

కవి గాని వాని వ్రాతయు నవరసభావములు లేని నాతుల వలపుస్,
దవిలి చను పందినేయని వివిధాయుధకౌశలంబు వృథరా సుమతీ!

<u>పదవిభాగం</u>:

అ-కవేః, రచనమ్, నవ-రస-భావ-విహీన-స్త్రియః, హృదయ-రాగః, ధావత్-కిటి-వేధా-అ-ఫల-వివిధ-ఆయుధ-కౌశలమ్,వృథా.

టీక:

అ-కవేః, రచనమ్ = కవి కానివానియొక్క రచనము ( కవిగానివాడు చేసిన రచన),
నవ-రస-భావ-విహీన-స్త్రియాః, హృదయ-రాగః = నవరసభావాలు లేని  స్త్రీయొక్క మనసులోని ప్రేమ,;
(నవ=తొమ్మిది, నవరసాలు=తొమ్మిది రసాలు. వలపు విషయంలో తొమ్మిది రసాలకు అన్నిటికీ తావు ఉండదు. కాని, మూలంలో " నవరసభావములు లేని నాతుల వలపుల్ " అని ఉండటంతో నేను దీనిని మార్చలేదు. 'నవ=కొత్త' అని అనుకొందామంటే, భావ అన్నచోట అర్థం కుదిరినా, రస అన్న చోట అంతగా కుదరదు. కావాలంటే రస=ఇష్టం/కోరిక అని అర్థం చెప్పి సరిపుచ్చాలి. ఇక పండితులే దీనిని తేల్చాలి. )
ధావత్-కిటి-వేధా-అఫల-వివిధ-ఆయుధ-కౌశలమ్ = ఉరుకుతూ ఉన్న పందిని కొట్టటంలో సఫలం కాని రకరకాల ఆయుధప్రయోగనైపుణ్యము,
వృథా= నిరుపయోగాలు.

(పందిని పొడిచిన వాడే బంటు అని సామెత. పందిని పొడిచి పడవేయటం అంత కష్టం. ఇక పరుగెత్తి పారిపోయే పందిని కొట్టటం ఇంకా కష్టం కదా!)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

కవిః (ఇ. పుం.)

కవిః, కవీ, కవయః (ఇ.పుం.-ప్రథమా)

కవేః, కవ్యోః, కవీనామ్ (ఇ. పుం.-షష్ఠీ)

రచనమ్ (అ. న.)

రచనమ్, రచనే, రచనాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

రసః (అ. పుం.) = కావ్యరసము (స్థిరంగా, ఇతరరసాలకు లోబడకుండ కావ్యం అంతటా ఉండే భావమే రసం.)

రసః, రసౌ, రసాః (అ. పుం.- ప్రథమా)

రసేన, రసాభ్యామ్, రసైః (అ. పుం. - తృతీయా)

భావః (అ. పుం.) = మనస్సులో కలిగే ఆలోచనవికారం/ ఆలోచనప్రతిస్పందనం.

భావః, భావౌ, భావాః (అ. పుం.- ప్రథమా)

భావేన, భావాభ్యామ్, భావైః (అ. పుం.- తృతీయా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ.- ప్రథమా)

స్త్రియాః, స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

హృదయమ్ (అ. న.) = మనస్సు, గుండె, రొమ్ము.

హృదయమ్, హృదయే, హృదయాని (అ. న.- ప్రథమా)

హృదయే, హృదయయోః, హృదయేషు (అ. న.- సప్తమీ)

రాగః (అ. పుం.) = ప్రేమ

రాగః, రాగౌ, రాగాః (అ. పుం. - ప్రథమా)

కిటిః (ఇ. పుం.) = పంది

కిటిః, కిటీ, కిటయః (ఇ. పుం. - ప్రథమా)

కిటేః, కిట్యోః, కిటీనామ్ (అ. పుం.- షష్ఠీ)

పేధా (ఆ. స్త్రీ.) = కొట్టుట, భేదించుట.

పేధా, పేధే, పేధాః (ఆ. స్త్రీ.- ప్రథమా, ద్వితీయా)

పేధాయామ్, పేధయోః, పేధాసు (ఆ. స్త్రీ.- సప్తమీ)

ఆయుధమ్ (న. పు.) = ఆయుధము , కైదువు

ఆయుధమ్, ఆయుధే, ఆయుధాని (న. పు.- ప్రథమా, ద్వితీయా)

ఆయుధే, ఆయుధయోః, ఆయుధేషు (న. పు.- సప్తమీ)

కౌశలమ్ (అ. న.) = నేరుపు

కౌశలమ్, కౌశలే, కౌశలాని (న. పు.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

నవ (న. నిత్యబహువచనం, త్రిలింగసమరూపం.)

నవ (న -పుం/స్త్రీ/న.- ప్రథమా, ద్వితీయా)

విహీనః (అ. పుం.)= (ఒకానొకటి తనకు)లేనిది, (ఒకానొకదానితో) తక్కువ ఐనది.

ఉదా: ధనవిహీనః = ధనము లేనివాడు, లేనిది.

విహీనః (అ. పుం.). విహీనా (ఆ. పుం.), విహీనమ్ (అ. న.)

విహీనా, విహీనే, విహీనాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

ధావన్ (త. పుం.) = పరుగుతీయుచున్న,

ధావన్ (త. పుం.), ధావంతీ (ఈ. స్త్రీ.), ధావత్ (త. న.)

ధావన్, ధావంతౌ, ధావంతః (త. పుం. – ప్రథమా)

విఫలమ్ (అ. న.) = ఫలితం లేనిది.

విఫలః (అ. పుం.), విఫలా (ఆ. స్త్రీ.), విఫలమ్ (అ. న.)

విఫలమ్, విఫలే, విఫలాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అఫలమ్ (అ. న.) = ఫలము లేనిది.

అఫలమ్, అఫలే, అఫలాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి అని అధ్యాహారం చేసుకోవాలి. ధావత్ అనేది కృదంతరూపం.

దీనిలో అవ్యయాలు:

వృథా

దీనిలో సమాసాలు:

అకవిః

కవిః న భవతి ఇతి, అకవిః = కవి కానివాడు, అకవిః.

నవరసభావవిహీనస్త్రీ .

నవ సంఖ్యాతాః రసాః, నవరసాః = తొమ్మిదైన రసాలు, నవరసాః.

నవరసానామ్ భావాః, నవరసభావాః = నవరసాల భావాలు, నవరసభావాః.

నవరసభావైః విహీనా, నవరసభావవిహీనా = నవరసభావములచేత విహీనమైనది,

నవరసభావవిహీనా ( నవ రస భావములు లేనిది).

నవరసభావవిహీనా చ సా స్త్రీ, నవరసభావవిహీనస్త్రీ = నవరసభావవిహీన ఐన స్త్రీ,

నవరసభావవిహీనస్త్రీ.

హృదయరాగః

హృదయే రాగః, హృదయరాగః = హృదయమునందలి రాగము, హృదయరాగః .

విఫలమ్.

విగతమ్ ఫలమ్ యస్య తత్, విఫలమ్ = ఫలము పోయినది/లేనిది ఏదో అది, విఫలమ్.

**వివిధాయుధకౌశలమ్.**

**వివిధాని ఆయుధాని, వివిధాయుధాని = వివిధాలైన ఆయుధాలు, వివిధాయుధాని.**

**వివిధాయుధేషు కౌశలమ్, వివిధాయుధకౌశలమ్ = వివిధాలైన ఆయుధాల(వాడుక)లో కౌశలం, వివిధాయుధకౌశలమ్.**

**ధావత్కిటివేధావిఫలాయుధకౌశలమ్ = ధావత్-కిటి-వేధా-విఫల-ఆయుధ-కౌశలమ్.**

**ధావన్ చ అసౌ కిటిః, ధావత్కిటిః = పరుగెత్తుతున్న పంది, ధావత్కిటిః.**

**ధావత్కిటే ర్వేధా, ధావత్కిటివేధా = ధావత్కిటియొక్క వేధ, ధావత్కిటివేధా.**

**ధావత్కిటివేధాయామ్ విఫలమ్ , ధావత్కిటివేధావిఫలమ్ = ధావత్కిటివేధ యందు విఫలం, ధావత్కిటివేధావిఫలమ్.**

**ధావత్కిటివేధావిఫలం చ తత్ వివిధాయుధకౌశలం చ , ధావత్కిటివేధా విఫలాయుధకౌశలమ్ = ధావత్కిటివేధావిఫలమైన వివిధాయుధకౌశలం,. ధావత్కిటివేధావిఫలాయుధకౌశలమ్.**

**అ-ఫలమ్ = న విద్యతే ఫలమ్ యస్య తత్, అఫలమ్ = ఫలము లేనిది.**

**కొన్ని వివరాలు:**

**కవేః + రచనమ్ = కవే రచనమ్ (విసర్గసంధి)**

**స్త్రియాః + హృదయ = స్త్రియా హృదయ (విసర్గసంధి)**

**ధావత్ + వరాహ = ధావద్వరాహ ( జశ్త్వం )**

**వేధా + అఫల = వేధాఫల (సవర్ణదీర్ఘం)**

**వివిధ + ఆయుధ = వివిధాయుధ (సవర్ణదీర్ఘం)**

**కుశలస్య లక్షణం/భావః , కౌశలమ్.**

35. దుర్జనసంగస్త్యాజ్యో, న త్యజతి ప్రథమలబ్ధకీర్తిశ్రీః,
ఋణదానం కలహపదమ్, స్త్రీప్రేమ న సత్య మేవ శృణు  సుమతే

**మూలం:**

**కాదు సుమీ దుస్సంగతి, పోదు సుమీ కీర్తికాంత పొందిన పిదపన్,**

**వాదు సుమీ యప్పిచ్చుట, లేదు సుమీ సతుల వలపు లేశము సుమతీ!**

**పదవిభాగం:**

**దుః+జన-సంగః, త్యాజ్యః, న, త్యజతి, ప్రథమ-లబ్ధ-కీర్తి-శ్రీః, ఋణ-దానమ్, కలహ-పదమ్, స్త్రీ-ప్రేమ, న, సత్యమ్, ఏవ, శృణు.**

**టీక:**

దుర్జన-సంగః, త్యాజ్యః = చెడువాళ్ళతో సహవాసం వదలివేయ వలసినది.

ప్రథమ-లబ్ధ-కీర్తి-శ్రీః, న, త్యజతి =మొదట వచ్చిన కీర్తి అనే లక్ష్మి విడచిపోదు;

ఋణ-దానమ్, కలహ-పదమ్ = అప్పు ఈయటం, తగాదాకు **స్థానం**.;

( అప్పు ఈయటం అంటే తగాదాకు చోటు ఇచ్చినట్లే );

స్త్రీ-ప్రేమ, సత్యమ్,న, ఏవ = స్త్రీల వలపు నిక్కమైనది కానే కాదు.

**దీనిలో నామవాచకాలు:**

**జనః (అ. పుం.) = పురుషుడు,మనిషి.**

**జనః, జనౌ, జనాః (అ. పుం. - ప్రథమా).**

**జనేన, జనాభ్యామ్, జనైః (అ. పుం.- తృతీయా)**

**సంగః (అ. పుం.) = కూడిక, మైత్రి, సహవాసము.**

**సంగః, సంగౌ, సంగాః (అ. పుం.- ప్రథమా)**

**కీర్తిః (ఇ. స్త్రీ. ) = మంచిపేరు, యశస్సు.**

**కీర్తిః, కీర్తీ, కీర్తయః (ఇ. స్త్రీ. – ప్రథమా)**

**శ్రీః (ఈ. స్త్రీ. ) =సంపద**

**శ్రీః , శ్రియౌ, శ్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

**ఋణమ్ (అ. న.) = అప్పు**

**ఋణమ్, ఋణే, ఋణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

ఋణస్య, ఋణయోః, ఋణానామ్ (అ. న. - షష్ఠీ)

దానమ్ (అ. న.- అ. న.) = ఈయటం

దానమ్, దానే, దానాని (అ. న. - ప్రథమా, ద్వితీయా)

కలహః (అ. పుం.) = గొడవ, వాదు, తగాయిదా.

కలహః, కలహౌ, కలహాః (అ. పుం.- ప్రథమా)

కలహస్య, కలహయోః, కలహానామ్ (అ. పుం.- షష్ఠీ)

కలహః, కలహౌ, కలహాః (అ. పుం.- ప్రథమా)

కలహస్య, కలహయోః, కలహానామ్ (అ. పుం.-- షష్ఠీ)

పదమ్ (అ. న.) = తావు, చోటు.

పదమ్, పదే, పదాని (అ.న - ప్రథమా, ద్వితీయా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ.- ప్రథమా)

స్త్రియాః , స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

ప్రేమ (న. న.) = వలపు (ఇది ప్రేమా అని పుంలింగం కూడ ఉందని నిఘంటువు.)

ప్రేమ, ప్రేమణీ, ప్రేమాణి (న. న. - ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

త్యాజ్యః (అ. పుం.) = వదలదగ్గది

త్యాజ్యః (అ. పుం.), త్యాజ్యా (ఆ. స్త్రీ.), త్యాజ్యమ్ (అ. న.)

త్యాజ్యః, త్యాజ్యౌ, త్యాజ్యాః (అ. పుం.- ప్రథమా)

సత్యమ్ (అ. న.) = నిక్కమైనది (ఇది నామవాచకమైనప్పుడు, నిజం అని అర్థం.)

సత్యమ్, సత్యే, సత్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

ప్రథమా (ఆ. స్త్రీ.) = మొదటిది.

ప్రథమః (అ. పుం.). ప్రథమా (ఆ. స్త్రీ.), ప్రథమమ్ (అ. న.)

ప్రథమా, ప్రథమే, ప్రథమాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

లబ్ధా (ఆ. స్త్రీ.) = పొందబడినది.

లబ్ధః (అ. పుం.), లబ్ధా (ఆ. స్త్రీ.), లబ్ధమ్ (అ. న.)

లబ్ధా, లబ్ధే, లబ్ధాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

త్యజతి (త్యజ్ -పర-లట్- ప్రథమపురుష)

త్యజతి, త్యజతః, త్యజంతి ( లట్- ప్రథమపురుష)

శృణు ( శ్రు– పర – లోట్ -మధ్యమపురుష)

శృణు, శృణుతం, శృణుత ( లోట్ -మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = కాదు, లేదు.

దీనిలో సమాసాలు:

దుర్జనసంగః

దుష్టః చ అసౌ జనః, దుర్జనః = దుష్టుడైన జనుడు, దుర్జనః..

దుర్జనైః సంగః, దుర్జనసంగః = దుర్జనులతో సంగము, దుర్జనసంగః .

లేదా, దుర్జనానామ్ సంగః, దుర్జనసంగః = దుర్జనులయొక్క సంగము, దుర్జనసంగః.

ప్రథమలబ్ధకీర్తిశ్రీః

కీర్తిః ఏవ శ్రీః, కీర్తిశ్రీః = కీర్తి అనెడి శ్రీ, కీర్తిశ్రీః.

ప్రథమా చ సా లబ్ధా, ప్రథమలబ్ధా = ప్రథమముగా లబ్ధ ఐనది ప్రథమలబ్ధా

ప్రథమలబ్ధా చ సా కీర్తిశ్రీః, ప్రథమలబ్ధకీర్తిశ్రీః = ప్రథమలబ్ధ ఐన కీర్తిశ్రీ, ప్రథమలబ్ధకీర్తిశ్రీః.

ఋణదానం

**ఋణస్య దానం, ఋణదానమ్ = ఋణముయొక్క/ఋణమును ఇచ్చుట, ఋణదానమ్**

**కలహపదం**

**కలహస్య పదమ్, కలహపదమ్ = కలహమునకు పదము(తావు), కలహపదమ్.**

**స్త్రీప్రేమ**

**స్త్రియాః/స్త్రీణామ్ ప్రేమ, స్త్రీప్రేమ = స్త్రీయొక్క/స్త్రీలయొక్క ప్రేమ, స్త్రీప్రేమ.**

**కొన్ని వివరాలు:**

**దుః +జన = దుర్జన (విసర్గసంధి)**

**సంగః + త్యాజ్యః =సంగస్త్యాజ్యః (విసర్గసంధి)**

**త్యాజ్యః + న = త్యాజ్యో న (విసర్గసంధి)**

**దుర్జనలో దుః/దుర్, ఉపసర్గ.**

---

36. కాముకభుక్తత్యక్తాం వనితా మన్యో విటో య ఇచ్ఛతి సః,
గచ్ఛతి పిష్టేక్షురసిక-పిపీలికాగణసమానతాం సుమతే

**మూలం:**

**కాముకుడు దనిసి విడిచిన కోమలిఁ బరవిటుడు గవయఁగోరుట యెల్లన్**

**బ్రేమమునఁ జెరకు పిప్పికిఁ జీమలు వెస మూగినట్లు సిద్ధము సుమతీ!**

**పదవిభాగం:**

**కాముక-భుక్త-త్యక్తామ్, వనితామ్, అన్యః, విటః, యః, ఇచ్ఛతి, సః, గచ్ఛతి, పిష్ట-ఇక్షు-రసిక-పిపీలికా-గణ-సమానతామ్, సుమతే.**

**టీక:**

**కాముక-భుక్త-త్యక్తామ్, వనితామ్ = కాముకులు అనుభవించి విడిచిన స్త్రీని;**

**అన్యః, విటః, యః, ఇచ్ఛతి, సః = మరొక విటుడు ఎవడు కోరుకొంటాడో వాడు;**

**పిష్ట-ఇక్షు-రసిక-పిపీలికా-గణ-సమానతామ్, యాతి = చెరకు పిప్పి మీద ఆసపడే చీమల గుంపుతో సామ్యం పొందుతాడు( =సమానుడు ఔతాడు.)**

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

వనితా(ఆ. స్త్రీ.) = స్త్రీ.

వనితా, వనితే, వనితాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

వనితామ్, వనితే, వనితాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

విటః (అ. పుం.) = అంటుకాడు, స్త్రీని పొందేవాడు

విటః, విటౌ, విటాః (అ. పుం. – ప్రథమా)

ఇక్షుః (ఉ. పుం.) = చెరకు

ఇక్షుః, ఇక్షూ, ఇక్షవః (ఉ. పుం. - ప్రథమా)

ఇక్షౌ, ఇక్ష్వోః, ఇక్షుషు (ఉ. పుం. - సప్తమీ)

పిపీలికా (ఆ. స్త్రీ. ) = చీమ (పిపీలీ, పిపీలః. పిపీలకః అని ఇతరశబ్దాలు.)

పిపీలికా, పిపీలికే, పిపీలికాః (ఆ. స్త్రీ. – ప్రథమా),

పిపీలికాయాః, పిపీలికయోః, పిపీలికానామ్ (ఆ. స్త్రీ.- షష్ఠీ)

గణః (అ. పుం.) = సమూహము, గుంపు.

గణః, గణౌ, గణాః (అ. పుం. – ప్రథమా)

గణేన, గణాభ్యామ్, గణైః (అ. పుం. - తృతీయా)

సమానతా (ఆ. స్త్రీ.) = సాటి, సమానత్వం,

సమానతా, సమానతే, సమానతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

సమానతామ్, సమానతే, సమానతాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

కాముకః (అ. పుం.)= కామించేవాడు

కాముకః (అ. పుం.), కాముకీ (ఈ. స్త్రీ.), కాముకమ్ (అ. న.)

కాముకః, కాముకౌ, కాముకాః (అ. పుం.- ప్రథమా)

కాముకేన, కాముకాభ్యామ్, కాముకైః (అ. పుం. – తృతీయా)

గమనిక: కాముకీ అంటే శృంగారేచ్ఛగల స్త్రీ అని, కాముకా అంటే (సాధారణవిషయాలలో) కోరుకొనేది అనీ అర్థభేదాన్ని గమనించాలి.

భుక్తా (ఆ. స్త్రీ) = అనుభవింపబడినది.

భుక్తః (అ. పుం.), భుక్తా(ఆ. స్త్రీ.). భుక్తమ్ (అ. న.)

భుక్తా, భుక్తే, భుక్తాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

భుక్తామ్, భుక్తే, భుక్తాః (ఆ. స్త్రీ. ద్వితీయా)

త్యక్తా (ఆ. స్త్రీ.) = వదలబడినది/ విడిచిపెట్టబడినది.

త్యక్తః (అ. పుం.), త్యక్తా (ఆ. స్త్రీ.), త్యక్తమ్ (అ. న.)

త్యక్తా, త్యక్తే, త్యక్తాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

త్యక్తామ్, త్యక్తే, త్యక్తాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

పిష్టః (అ. పుం.) = పిండ/నూర/పిసుక బడినది

పిష్టః (అ. పుం.), పిష్టా (ఆ. స్త్రీ.), పిష్టమ్ (అ. న.)

పిష్టః, పిష్టౌ, పిష్టాః (అ. పుం. – ప్రథమా)

రసికః (అ. పుం.) = ఆనందించువాడు.

రసికః, రసికౌ, రసికాః (అ. పుం. – ప్రథమా)

సమానః (అ. పుం.) = సాటి ఐనది, సమానము

సమానః, సమానౌ, సమానాః (అ. పుం. - ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

అన్యః (అ. పుం.) = ఇతరుడు. మరొకడు.

అన్యః. అన్యౌ, అన్యే (అ. పుం. – ప్రథమా)

యః (ద. పుం. - యత్ శబ్దః )= ఎవడైతే,

యః, యౌ, యే ( ద. పుం. - యత్ శబ్దః - ప్రథమా)

సః (ద. పుం. – తత్ శబ్దః ) = అతడు

**సః, తౌ, తే ( ద. పుం. - యత్ శబ్దః - ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**ఇచ్ఛతి (ఇష్ - పర-లట్ –**ప్రథమపురుష )

ఇచ్ఛతి, ఇచ్ఛతః, ఇచ్ఛంతి (లట్-ప్రథమపురుష)

గచ్ఛతి ( గమ్ఌ - పర-లట్ - ప్రథమపురుష )

గచ్ఛతి, గచ్ఛతః, గచ్ఛంతి (లట్- ప్రథమపురుష)

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**లేవు.**

**<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:**

కాముకభుక్తత్యక్తా.

**భుక్తా చ సా త్యక్తా, భుక్తత్యక్తా =** భుక్త **మరియు** త్యక్త **ఐనది, భుక్తత్యక్తా.**

**కాముకేన భుక్తత్యక్తా, కాముకభుక్తత్యక్తా = కాముకునిచేత భుక్తత్యక్త ఐనది, కాముకభుక్తత్యక్తా.**

**పిష్టేక్షురసికపిపీలికాగణసమానతా = పిష్ట-ఇక్షు-రసిక-పిపీలికా-గణ-సమానతా.**

**పిష్టః చ సః ఇక్షుః, పిష్టేక్షుః = పిష్టమైన ఇక్షువు, పిష్టేక్షువు . పిండబడిన చెరకు.**

**పిష్టేక్షౌ రసికాః, పిష్టేక్షురసికాః = పిష్టేక్షువుపట్ల రసికులు, పిష్టేక్షురసికాః**

**పిష్టేక్షురసికాః చ తాః పిపీలికాః , పిష్టేక్షురసికపిపీలికాః = పిష్టేక్షురసికాలైన పిపీలికలు, పిష్టేక్షురసికపిపీలికాః .**

**పిష్టేక్షురసికపిపీలికానాం గణః, పిష్టేక్షురసికపిపీలికాగణః = పిష్టేక్షురసికపిపీలికలయొక్క గణం, పిష్టేక్షురసికపిపీలికాగణః**

**పిష్టేక్షురసికపిపీలికాగణేన సమానతా, పిష్టేక్షురసికపిపీలికాగణసమానతా = పిష్టేక్షురసిక పిపీలికాగణంతో సమానత, పిష్టేక్షురసికపిపీలికాగణసమానతా**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

అన్యః + విటః = అన్యో విటః (విసర్గసంధి)

విటః + యః = విటో యః (విసర్గసంధి)

యః + ఇచ్ఛతి = య ఇచ్ఛతి (విసర్గసంధి)

పిష్ట + ఇక్షు = పిక్షేష్టు (గుణం)

సమానస్య భావః, సమానతా (సమాన శబ్దంమీద తల్ ప్రత్యయం)

37. కంచుకరహితా  వనితా, హసన మహేతుక, మపూరితాపూపమ్,

తారరసితతూర్యధ్వని-రహితవివాహోత్సవో వృథా సుమతే

**మూలం:**

**కారణము లేని నగవునుఁ బేరణములు లేని లెమ పృథివీస్థలిలోఁ**

**బూరణము లేని బూరెయు వీరణములు లెని పెండ్లి వృథరా సుమతీ!**

(మూలంలో ' కారణములేని, పేరణములులేని, పూరణములేని, వీరణములులేని ' అని, చక్కని అనుప్రాసం ఉన్నది. అనువాదం లో ఇది రాలేదు. ఉత్తరార్ధంలో స్వల్పంగా వృత్త్యనుప్రాసం ఉన్నది, అంతే.)

**పదవిభాగం:**

కంచుక-రహితా, వనితా, హసనమ్, అహేతుకమ్, అ-పూరిత-అపూపమ్, తార-రసిత-తూర్య-ధ్వని-రహిత-వివాహ-ఉత్సవః, వృథా, సుమతే.

**టీక:**

కంచుక-రహితా, వనితా = రవిక లేని మహిళ;

అ-హేతుకమ్, హసనమ్ =కారణంలేక నవ్వటం;

అ-పూరిత-అపూపమ్ =లోపల పిండి నింపని బూరె;

తార-రసిత-తూర్య-ధ్వని-రహిత-వివాహ-ఉత్సవః = తారస్థాయిలో మోగిన వాద్యాల శబ్దాలు లేని పెళ్ళి వేడుక;

వృథా = వ్యర్థం.

(భవతి = ఔతుంది.)

దీనిలో నామవాచకాలు:

కంచుకమ్ (అ. న.) = రవిక; చొక్కా.

కంచుకమ్, కంచుకే, కంచుకాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కంచుకేన, కంచుకాభ్యామ్, కంచుకైః (అ. న. – తృతీయా)

వనితా (ఆ. స్త్రీ.) = స్త్రీ.

వనితా, వనితే, వనితాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

హసనమ్ (అ. న. ) = నవ్వు

హసనమ్, హసనే, హసనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అపూపమ్ (అ. న.) = అప్పము , భక్ష్యము/పిండివంట

అపూపమ్, అపూపే, అపూపాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

తూర్యమ్ (అ. న.) = వాద్యము (వీరణము, డప్పు మొదలైనవి)

తూర్యమ్, తూర్యే, తూర్యాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

ధ్వనిః (ఇ. పుం.) = శబ్దము, మ్రోత.

ధ్వనిః, ధ్వనీ, ధ్వనయః (ఇ. పుం. – ప్రథమా)

ధ్వనినా, ధ్వనిభ్యామ్, ధ్వనిభిః ( ఇ. పుం. – తృతీయా)

వివాహః (అ. పుం.) = పెండ్లి

వివాహః, వివాహౌ, వివాహాః (అ. పుం. –ప్రథమా)

ఉత్సవః (అ. పుం.) = వేడుక.

ఉత్సవః, ఉత్సవౌ, ఉత్సవాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో విశేషణాలు:

రహితా (ఆ. స్త్రీ.) = (ఒకానొక వస్తువు తనలో) లేనిది.

రహితః (అ. పుం.), రహితా(ఆ. స్త్రీ.) రహితమ్ (అ. న.)

**రహితః, రహితౌ, రహితాః (అ. పుం. – ప్రథమా)**

**రహితా, రహితే, రహితాః (ఆ. స్త్రీ. - ప్రథమా)**

**అహేతుకమ్ (అ. న.) = కారణము లేనిది.**

**అహేతుకమ్, అహేతుకే, అహేతుకాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**అపూరితమ్ (అ. న.) = నింపబడనిది.**

**అపూరితమ్, అపూరితే, అపూరితాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**తారః (అ. పుం.) = పెద్దస్థాయి ఉన్న స్వరం /మ్రోత**

**తారః (అ. పుం.), తారా (ఆ. స్త్రీ.), తారమ్ (అ. న.)**

**తారమ్, తారే, తారాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**రసితమ్ (అ. న.) = మ్రోగినది, మ్రోత**

**రసితమ్, రసితే, రసితాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**దీనిలో సర్వనామాలు:**

**లేవు.**

**దీనిలో క్రియాపదాలు:**

**దీనిలో సాక్షాత్ క్రియాపదాలు లేవు.  భవతి  అని అధ్యాహారంచేసుకోవాలి.**

**దీనిలో అవ్యయాలు:**

**వృథా = వ్యర్థం, వమ్ము.**

**దీనిలో సమాసాలు:**

**కంచుకరహితా**

**కంచుకేన రహితా , కంచుకరహితా = కంచుకము లేనిది, కంచుకరహితా.**

**అహేతుకమ్**

**న హేతుః యస్య తత్ , అహేతు = హేతువు లేనిది దేనికో అది,  అహేతు.**

**అహేతు ఏవ అహేతుకమ్ = అహేతు ఏదో అదే, అహేతుకమ్ (స్వార్థంలో కప్ ప్రత్యయం. బాలః=బాలకః , అన్నట్లు.).**

**అపూరితాపూపమ్**

**న పూరితమ్ యత్ తత్, అపూరితమ్ = పూరితం కానిది ఏదో అది, అపూరితమ్**

**అపూరితం చ తత్ అపూపం చ, అపూరితాపూపమ్ = అపూరితమైన అపూపము, అపూరితాపూపమ్.**

**తారరసితతూర్యధ్వనిరహితవివాహోత్సవః**

**తారం రసితం, తారరసితమ్ = తారముగా రసితం ఐనది, తారరసితమ్.**

**తారరసితం చ తూర్యం చ , తారరసితతూర్యమ్= తారరసితమైన తూర్యము, తారరసితతూర్యమ్.**

**తారరసితతూర్యస్య ధ్వనిః, తారరసితతూర్యధ్వనిః = తారరసితతూర్యముయొక్క ధ్వని, తారరసితతూర్యధ్వనిః.**

**తారరసితతూర్యధ్వనినా రహితః, తారరసితతూర్యధ్వనిరహితః = తారరసితతూర్యధ్వని లేనిది , తారరసితతూర్యధ్వనిరహితః.**

**వివాహ ఏవ ఉత్సవః, వివాహోత్సవః=వివాహం అనే ఉత్సవం, వివాహోత్సవః**

**లేదా, వివాహస్య ఉత్సవః, వివాహోత్సవః =వివాహముయొక్క ఉత్సవము, వివాహోత్సవః.**

**తారరసితతూర్యధ్వనిరహితః చ అసౌ వివాహోత్సవః, తారరసితతూర్యధ్వనిరహిత వివాహోత్సవః = తారరసితతూర్యధ్వనిరహితమైన వివాహోత్సవము, తారరసితతూర్య ధ్వనిరహితవివాహోత్సవః.**

**ఇలాంటి సమాసాలకు విగ్రహవాక్యాలు తెలుసుకోగలిగితే, అర్థం చేసుకోవటం సులువు కావటమే కాక, అవసరమైనప్పుడు పెద్ద సమాసాలను కూర్చటం కూడ అలవాటౌతుంది.**

**కొన్ని వివరాలు:**

**పూరిత+అపూపమ్ = పూరితాపూపమ్ (సవర్ణదీర్ఘం)**

**వివాహ+ఉత్సవః =వివాహోత్సవః (గుణం)**

**ఉత్సవః +వృథా = ఉత్సవో వృథా (విసర్గసంధి)**

**అహేతుకంలో అ, అపూరితంలో అ - న అనే అవ్యయానికి మారురూపాలు.**

**వివాహః లో వి, ఉత్సవః లో ఉత్ - ఉపసర్గలు.**

38. పత్న్యా మా కురు కలహం, తస్యాం మా ఘటయ వా వృథాదోషాన్,
న స్థాతు మిచ్ఛతి శ్రీ ర్గృహే సతీబాష్పదూషితే సుమతే

**మూలం:**

**కులకాంత తోడ నెప్పుడుఁ గలహింపకు వట్టి తప్పు ఘటియింపకుమీ,**
**కలకంఠి కంట కన్నీ రొలికిన సిరి యింటనుండ నొల్లదు సుమతీ!**

**పదవిభాగం:**

**పత్న్యా, మా, కురు, కలహం, తస్యాం, మా. ఘటయ, వా, వృథా, దోషాన్, న, స్థాతుమ్, ఇచ్ఛతి, శ్రీః, గృహే, సతీ-బాష్ప-దూషితే, సుమతే.**

**టీక:**

**పత్న్యా, కలహమ్, మా, కురు= భార్యతో కలహం చేయకు (తగాద పెట్టుకోవద్దు); తస్యామ్, వృథా, దోషాన్, మా ఘటయ, వా = ఆమె మీద లేని తప్పులను పెట్టవద్దు కూడ.;**

**సతీ-బాష్ప-దూషితే, గృహే = = ఇల్లాలి కన్నిటితో మలినమైన ఇంటిలో**
**శ్రీః, స్థాతుమ్, న, ఇచ్ఛతి = లక్ష్మి నిలువ గోరదు.**

**దీనిలో నామవాచకాలు:**

**పత్నీ (ఈ. స్త్రీ.) = భార్య**

**పత్నీ, పత్న్యౌ, పత్న్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

**పత్న్యా, పత్నీభ్యామ్, పత్నీభిః (ఈ. స్త్రీ. – తృతీయా)**

**కలహః (అ. పుం.) = తగాద, వాదులాట.**

కలహః, కలహౌ, కలహాః (అ. పుం. – ప్రథమా)

కలహమ్, కలహౌ, కలహాన్ (అ. పు. – ద్వితీయా)

దోషః (అ. పుం.) = తప్పు

దోషః, దోషౌ, దోషాః (అ. పుం. – ప్రథమా)

దోషమ్, దోషౌ, దోషాన్ (అ. పుం. - ద్వితీయా)

శ్రీః (ఈ. స్త్రీ.) = లక్ష్మి, సంపద.

శ్రీః, శ్రియౌ, శ్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

గృహమ్ (అ. న.) = ఇల్లు (ఇది పుంలింగంలో కూడ ఉన్నదికాని, బహువచనంలో మాత్రమే, గృహాః అని..)

గృహమ్, గృహే, గృహాణి (అ. న. – ప్రథమా)

గృహే, గృహయోః, గృహేషు (అ. న. – సప్తమీ )

సతీ (ఈ. స్త్రీ.) = భార్య

సతీ, సత్యౌ, సత్యః ( ఈ. స్త్రీ. – ప్రథమా)

సత్యాః, సత్యోః, సతీనామ్ ( ఈ. స్త్రీ. - షష్ఠీ)

బాష్పః (అ. పుం..) = కన్నీరు . ఇది నపుంసకలింగం కూడ.

బాష్పః, బాష్పౌ, బాష్పాః ( అ.పుం. – ప్రథమా, ద్వితీయా)

బాష్పేణ, బాష్పాభ్యామ్, బాష్పైః ( అ. పుం. – తృతీయా)

దీనిలో విశేషణాలు:

దూషితమ్ (అ. న.) = చెడినది, పాడైనది, మలినపడినది.

దూషితః (అ. పు.), దూషితా (ఆ. స్త్రీ.), దూషితమ్ (అ. న.)

దూషితమ్, దూషితే, దూషితాని (అ. న. – ప్రథమా)

దూషితే, దూషితయోః, దూషితేషు (అ. న. – సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

తస్యామ్ (ద. స్త్రీ. – తత్ శబ్దః)

సా, తే, తాః (ద. స్త్రీ. – తత్ శబ్దః - ప్రథమా)

తస్యామ్, తయోః, తాసు (ద. స్త్రీ. తత్ శబ్దః – సప్తమీ)

దీనిలో క్రియాపదాలు:

కురు (కృ-పర-లోట్- మధ్యమపురుష ). ఈ కృ ధాతువు ఉభయపది.

కురు/కురుతాత్, కురుతమ్, కురుత (లోట్-మధ్యమపురుష)

ఘటయ (ఘట్+ణిచ్, పర-లట్ )

ఘటయ/ఘటయతాత్, ఘటయతమ్, ఘటయత (లోట్-మధ్యమపురుష)

ణిచ్ చేరినప్పుడు ధాతువులకు ప్రేరణార్థం. కృ - కారయతి = చేయిస్తున్నాడు,

దృశ్ – దర్శయతి = చూపుతున్నాడు, శ్రు - శ్రావయతి మొదలైనవి.

ఇచ్ఛతి (ఇష్ - పర-లట్ – ప్రథమపురుష )

ఇచ్ఛతి, ఇచ్ఛతః, ఇచ్ఛంతి (లట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

మా = వద్దు

వా = ఐనా ,

న = కాదు, ఉండదు.

వృథా = వ్యర్థము(గా), అకారణము(గా)

స్థాతుమ్ = ఉండుటకు, ఉండన్.

దీనిలో సమాసాలు:

సతీబాష్పదూషితమ్

సత్యాః బాష్పః, సతీబాష్పః = సతియొక్క బాష్పము, సతీబాష్పః.

సతీబాష్పైః దూషితమ్, సతీబాష్పదూషితమ్ = సతీబాష్పములచేత దూషితమైనది,

సతీబాష్పదూషితమ్.

కొన్ని వివరాలు:

పత్న్యాః + మా = పత్న్యా మా (విసర్గసంధి)

శ్రీః + గృహే = శ్రీర్గృహే (విసర్గసంధి)

వద్దు అని నిషేధార్థాన్ని ఇచ్చే మా అనే అవ్యయం రెండు రూపాలలో ఉంటుంది. మా ఒకటి, మాఙ్ మరొకటి.

1) మా తర్వాత వచ్చే క్రియారూపాలు, లోట్ గాని, లృట్ గాని కావచ్చు.

లోట్ కు ఉదాహరణలు:- మా కురు , మా భవతు. ' మా కురు ధనజనయౌవనగర్వమ్' అని మోహముద్గరంలో. 'మా తే సంగోఽస్తు...' అని గీతలో.

లృట్ కు ఉదాహరణ:- ' మా భవిష్యతి ' అని కాశికలో.

2) మాఙ్ తరువాత క్రియాపదానికి లుఙ్ చేరుతుంది, ఆ క్రియాపదంలో అట్ లోపిస్తుంది. అంటే అకార్షీత్, అభూత్ లు కాస్తా కార్షీత్, భూత్ లుగా మారుతాయి.

ఉదాహరణలు:- 'మా కర్మఫలహేతు ర్భూః' అని గీతలో, 'మా భూత్ త్రైపూరుషీ విద్యా...' అని కాశీఖండంలో..

3) ఈ మాఙ్ తోపాటు స్మ అనే అవ్యయం కూడ రావచ్చు.అప్పుడు లుఙ్ లాగానే లఙ్ కూడ వస్తుంది,దానికి కూడ లట్ లోపిస్తుంది.మాస్మ గాత్/మాస్మ గమః. మాస్మ హార్షీత్ / మాస్మ హరత్.

ఉదాహరణ:- 'మాస్మ ప్రతీపం గమః' అని శాకుంతలంలో.

నిజానికి భాషను ప్రయోగాత్మకంగా నేర్చుకొనేటప్పుడు ఇలాంటి గంధర్వగోళాలు మంచివి కావు గాని, అక్కడక్కడ రవ్వంత, నాకు తెలిసినంత, రుచి కోసమే.

39. స్నేహే తు వర్తమానే, దోషా నామాపి నైవ దృశ్యంతే,
తత్స్నేహే విపరీతే దోషా దృశ్యంత ఏవ శృణు సుమతే

మూలం:

కూరిమి గల దినములలో నేరములే తోచకుండు నిక్కము మరి యా
కూరిమి విరసం బైనను నేరములే తోచకుండు నిక్కము సుమతీ!

<u>పదవిభాగం</u>:

స్నేహే, తు, వర్తమానే, దోషాః, నామ, అపి, న ఏవ, దృశ్యంతే. తత్-స్నేహే, విపరీతే, దోషాః. దృశ్యంతే, ఏవ. శృణు,సుమతే

టీక:

స్నేహే, వర్తమానే, తు = స్నేహం నడుస్తూ ఉంటే గనుక;

దోషాః, నామ, అపి, న, దృశ్యంతే, ఏవ = తప్పులు అనేవే కనబడనే కనబడవు.;

తత్-స్నేహే, విపరీతే = ఆ స్నేహం ఎదురు తిరిగితే (వైరంగా మారితే);

దోషాః, దృశ్యంతే, ఏవ = తప్పులు కనబడుతూనే ఉంటాయి.

(నచ్చినప్పుడు అంతా బాగా ఉన్నట్లు కనిపించటం, నచ్చనప్పుడు ఏదీ బాగా లేనట్లు కనిపించటం మనుషులకు సహజమే కదా!)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

స్నేహః (అ. పుం.) = మైత్రి, చెలిమి

స్నేహః, స్నేహౌ, స్నేహాః (అ. పుం.- ప్రథమా)

స్నేహే, స్నేహయోః, స్నేహేషు (అ. పుం.- సప్తమీ)

దోషః (అ. పుం.) = తప్పు, నేరము

దోషః, దోషౌ, దోషాః (అ. పుం.- ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

వర్తమానః (అ. పుం.) = నడచుచున్నది.

వర్తమానః (అ. పుం.), వర్తమానా (ఆ. స్త్రీ.), వర్తమానమ్ (అ. న.)

వర్తమానః, వర్తమానౌ, వర్తమానాః (అ. పుం.- ప్రథమా)

వర్తమానే, వర్తమానయోః, వర్తమానేషు (అ. పుం.- సప్తమీ)

విపరీతః (అ. పుం.) = వ్యతిరేకమైనది.

విపరీతః (అ. పుం.), విపరీతా (ఆ. స్త్రీ.), విపరీతమ్ (అ. న.)

విపరీతః, విపరీతౌ, విపరీతాః (అ. పుం.- ప్రథమా)

విపరీతే, విపరీతయోః, విపరీతేషు (అ. పుం.- సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

సః (ద. పుం. తత్ శబ్దః) = అది

సః, తౌ, తే (ద. పుం. తత్ శబ్దః - ప్రథమా)

సమాసంలో తత్ అని ఉంటుంది. తత్కార్యం, తత్పురం, తత్స్నేహః (ఈ శ్లోకంలో) ....

దీనిలో క్రియాపదాలు:

దృశ్యంతే (దృశ్ - లట్-కర్మణి-ఆత్మనే- ప్రథమపురుష )

దృశ్యతే, దృశ్యేతే, దృశ్యంతే (లట్-కర్మణి-ప్రథమపురుష)

శృణు (శ్రు - లోట్-పర – మధ్యమపురుష )

శృణు/శృణుతాత్, శృణుతం, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

తు = ఐతే మాత్రము,

నామ = అని, అనే

అపి = ఐనా, కూడ,

న = లేదు, కాదు.

ఏవ = మాత్రమే, ఏ.

దీనిలో సమాసాలు:

తత్స్నేహః

సః స్నేహః, తత్స్నేహః = ఆ స్నేహము, తత్స్నేహః.

<u>కొన్ని వివరాలు</u>:

దోషాః + నామ =దోషా నామ (విసర్గసంధి)

నామ+అపి = నామాపి (సవర్ణదీర్ఘం)

న+ఏవ = నైవ (వృద్ధి)

దోషాః+దృశ్యంతే = దోషా దృశ్యంతే (విసర్గసంధి)

దృశ్యంతే + ఏవ = దృశ్యంత ఏవ (అయవాయావ సంధి, పూర్వరూపం. దృశ్యంత యేవ ఔతుందికాని, దృశ్యంత ఏవ అని వ్రాస్తారు. కాని పరాచ్చు పొట్టి అ,ఇ, ఉ ఐతే – దృశ్యంతే+అపి = దృశ్యంతేఽపి. వనే + ఇవ = వన ఇవ. ముఖే + ఉదిత = ముఖ ఉదిత)

<u>ఒక విశేషం</u>: విపరీతం అంటే అర్థం, ' వ్యతిరేకమైన/తిరుగబడిన' అని అర్థం. కాని, మనం తెలుగులో దీనిని ఈ అర్థంలోనేకాక, ' చాలా ఎక్కువగా' అనే అర్థంలో కూడ వాడుతూ ఉంటాము.

ఉదాహరణ 1 :- వాడు నా మాటలకు విపరీతార్థాలు కల్పించాడు.

ఉదాహరణ 2:- వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినవి.

<u>ఇంకొక విశేషం</u>:

అపినామ , నామాపి అనే అవ్యయాల వాడుక బాగా తెలుసుకోవాలి.

అపినామ అంటే, ' సైతం/కూడా ' అని అర్థం.

ఉదాహరణలు: 1.) మమ అపినామ భయం జాయతే! = నాకుసైతం భయం కలుగుతుందా! (నాకేమిటి, భయమేమిటి?)

2.) త్వం అపినామ ఏవం కురుషే? = నీవు కూడా ఇలా చేసుకొంటావా! (నీవు ఇలా చేయటమా!)

నామాపి అంటే, ' అనేదికూడ / అనేది ఐనా/అనేదే' అని అర్థం.

ఉదాహరణలు: 1.) తస్య విద్యాయాం శ్రద్ధా నామాపి నాస్తి = వాడికి చదువుమీద శ్రద్ధ అనేదే లేదు.

ఏవం కరోతిచేత్, లాభో నామాపి న భవతి = ఇలా చేసాడంటే, లాభం అనేది కూడ ఉండదు.

<u>మరొక విశేషం</u>:

పైన ఉన్న ' స్నేహే వర్తమానే' అన్న ప్రయోగాన్ని చూడండి. ఈ సప్తమీవిభక్తికి సతి సప్తమి అని పేరు (ఈ 'సతి' అనే పదమే 'సత్' అనే దానికి సప్తమీరూపం.). ' ఇది ఇలా ఉండగా/ఉన్నప్పుడు/ఉంటే, మరొక పని జరిగింది.' అనే అర్థంలో దీనిని వాడుతారు.

ఉదాహరణ:- 1.) రామే సతి కిం భయం? = రాముడు ఉండగా ఏం భయం?

ఉదాహరణ:- 2.) ఇంద్రజితి నిహతే రావణో దుఃఖితోఽభవత్ = ఇంద్రజిత్తు నిహతుడుకాగా రావణుడు దుఃఖితుడు అయ్యెను.

ఉదాహరణ:- 3.) బహుషు మిత్రేషు సహాయేషు సత్సు కిం నామ అసాధ్యమ్?= ఎందరో మిత్రులు సహాయులై ఉండగా ఏది మాత్రం అసాధ్యం?

ఉదాహరణ:- 3.) ప్రోత్సాహయత్సు న సత్సు అపి,సా విజయం అలభత.= ప్రోత్సహించే వాళ్ళు లేకపోయినప్పటికీ, ఆమె గెలుపును సాధించింది.

ఉదాహరణ:- 4.) విద్యార్థిషు పఠత్సు ఉపాధ్యాయో గతః = విద్యార్థులు చదువుకొంటూ ఉండగా, ఉపాధ్యాయుడు వెళ్ళాడు.

ఇక్కడ రెండు క్రియాస్థితులు ఒకటి మరొకదానిని సూచిస్తూ ఉంటాయి కాని, రెండు క్రియాపదాలే కానక్కరలేదు, గమనించండి. కృదంతాలు కూడ కావచ్చు.

<u>వేరొక విశేషం</u>: పైన సప్తమిని వాడినట్లే షష్ఠినికూడ వాడే ప్రయోగం ఒకటి ఉన్నది. దానికి ముఖ్యంగా 'అనాదరం/లెక్కచేయక' అని అర్థం. (ఈ అర్థం పై సతి సప్తమికి కూడ వస్తుంది.)

ఉదాహరణ:- 1.) సర్వేషాం పశ్యతామేవ స తస్యా హారం ఆచ్ఛినత్ = అందరూ చూస్తూ ఉండగానే/ఉండగాకూడా వాడు ఆమె గొలుసును లాగుకొన్నాడు.

ఉదాహరణ:- 2.) కర్ణస్య పశ్యతః ఏవ తస్య సుతం వృషసేనం అర్జునః అవధీత్. = కర్ణుడు చూస్తూ ఉండగానే/ఉన్నాకూడా అతడి కొడుకు వృషసేనుడిని అర్జునుడు చంపాడు.

ఈ షష్ఠీసప్తముల ప్రయోగాలు తెలిసి ఉండటం చాల అవసరం. తరువాతి పద్యంలోనే ఈ సతి సప్తమి రానే వస్తుంది చూడండి.

40. అల్పజనసంగదోషా న్నూన్నూనమపాయ   స్సదా భవత్యేవ
సందశతి మత్కుణే ఽపి చ ఖట్వాయా హానిరేవ  ఖలు, సుమతే

మూలం:

కొంచెపు నరు సంగతిచే నంచితముగఁ గీడు వచ్చు, నది యెట్లన్నన్,
గించిత్తు నల్లి గుట్టిన మంచమునకుఁ జేటు వచ్చు మహిలో సుమతీ!

<u>పదవిభాగం</u>:

అల్ప-జన-సంగ-దోషాత్, నూనమ్, అపాయః, సదా, భవతి, ఏవ. సందశతి, మత్కుణే, అపి, చ, ఖట్వాయాః, హానిః, ఏవ, ఖలు, సుమతే.

టీక:

అల్ప-జన-సంగ-దోషాత్ = నీచుడైనవాడితో సహవాసం అనే తప్పు వలన;
సదా, అపాయమ్, నూనమ్, భవతి, ఏవ=ఎప్పుడూ కీడు కలుగుతూనే ఉంటుంది.;
సందశతి, మత్కుణే, అపి, చ = తేలు కుట్టుతూ ఉన్నప్పటికీ(= కుట్టేదేమో తేలైనా);
(ఇదే పై పద్యంలో చెప్పుకొన్న సతి సప్తమి. మత్కుణే దశతి = నల్లి కుట్టుతూ ఉండగా)
ఖట్వాయాః, హానిః, ఏవ, ఖలు = మంచానికి కీడే కదా!.

(ఈ తరం పిల్లలకు తెలియదుగాని, పూర్వం నులకతో అల్లిన పట్టె మంచాలు ఉండేవి. వాటి కూసాలలోను, నులకతాళ్ళ మధ్యలోను. నల్లులు చేరి, ఆ మంచాల మీద నిద్రించిన వాళ్ళను కుట్టుతూ ఉంటాయి. మంచాలను ఎండలో పెట్టి, నేల మీద ఎత్తి కొట్టి, వేడి నీళ్ళను మంచం అంతటా పోసి, ఆ నల్లులను బయటకు రప్పించి చంపే వాళ్ళు. 'నల్లిని బట్టి మంచానికి పెట్లు' అని సామెత కూడ. కుట్టింది నల్లి ఐతే పాట్లు, పెట్లు, మంచానికి! అలానే, అల్పులతో కలిసి ఉన్న మంచివాళ్ళకు కూడ తిప్పలు తప్పవని భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

జనః (అ. పుం.) = పురుషుడు, మనిషి.

జనః, జనౌ, జనాః (అ. పుం. - ప్రథమా)

సంగః (అ. పుం.) = సహవాసము, కూడిక, కలయిక.

సంగః, సంగౌ, సంగాః (అ. పుం. – ప్రథమా)

సంగాత్, సంగాభ్యామ్, సంగేభ్యః (పంచమీ)

సంగస్య, సంగయోః, సంగానామ్ (అ. పుం. – షష్ఠీ)

దోషః (అ. పుం.) = తప్పు, దొసగు

దోషః, దోషౌ, దోషాః (అ. పుం. – ప్రథమా)

దోషాత్, దోషాభ్యామ్, దోషేభ్యః (అ. పుం.– పంచమీ)

అపాయః (అ. పుం.) = కీడు, చేటు.

అపాయః, అపాయౌ, అపాయాః (అ. పుం. – ప్రథమా)

మత్కుణః (అ. పుం.) = నల్లి.

మత్కుణః, మత్కుణౌ, మత్కుణాః (అ. పుం. – ప్రథమా)

మత్కుణే, మత్కుణయోః, మత్కుణేషు (అ. పుం. - సప్తమీ)

ఖట్వా (ఆ. స్త్రీ.) = మంచము.   ఖట్వికా అన్నా మంచమే.

ఖట్వా, ఖట్వే, ఖట్వాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

ఖట్వాయాః, ఖట్వయోః, ఖట్వానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

హానిః (ఇ. స్త్రీ.) = కీడు, నష్టము, తక్కువ.

హానిః, హానీ, హానయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

అల్పః (అ. పుం.) = తక్కువది, నీచమైనది,

అల్పః (అ. పుం.), అల్పా (ఆ. స్త్రీ.), అల్పమ్ (అ. న.)

అల్పః, అల్పౌ, అల్పాః (అ. పుం.– ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

భవతి (భూ - లట్ – పర – ప్రథమపురుష )

భవతి, భవతః, భవంతి (లట్ - ప్రథమపురుష)

సందశతి (సం+ దశ్-లట్ –పర - ప్రథమపురుష)

సందశతి, సందశతః, సందశంతి (లట్- ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

నూనమ్ = తప్పక

సదా = ఎల్లప్పుడు, నిత్యం

అపి = ఐనా, కూడ

చ = కూడ

ఖలు = కదా

ఏవ = ఏ, మాత్రమే

ఈ ఏవ అనే అవ్యయాన్ని, క్రియాపదాలపక్కన వాడితే, ' తప్పక జరుగుతుంది / జరిగి తీరుతుంది' అని అర్థం వస్తుంది.

గచ్ఛతి ఏవ = తప్పకపోతాడు. భవిష్యంతి ఏవ = ఐ తీరుతాయి. పఠంతి ఏవ = తప్పక చదువుతారు.

దీనిలో సమాసాలు:

అల్పజనసంగదోషః

అల్పః చ అసౌ జనః చ , అల్పజనః = అల్పుడైన జనుడు , అల్పజనః.

అల్పజనేన సంగః, అల్పజనసంగః = అల్పజనుడితో సంగము, అల్పజనసంగః.

అల్పజనసంగాత్ దోషః, అల్పజనసంగదోషః = అల్పజనసంగమువలన దోషము, అల్పజనసంగదోషః.

కొన్ని వివరాలు:

దోషాత్ + నూనమ్ = దోషాన్నూనమ్ (అనునాసికసంధి)

అపాయః + సదా = అపాయస్సదా (విసర్గసంధి)

భవతి + ఏవ = భవత్యేవ (యణాదేశం)

మత్కుణే + అపి = మత్కుణేపి ( అయవాదేశం, పూర్వరూపం)

ఖట్వాయాః + హానిః = ఖట్వాయా హానిః (విసర్గసంధి)

హానిః + ఏవ = హానిరేవ (విసర్గసంధి)

అపాయః లో అప, సందశతి లో సం, ఉపసర్గలు.

'సందశతి మత్కుణే ' అనే ప్రయోగం, వెనుకటి పద్యంలో మనం చెప్పుకొన్న సతి సప్తమి (స్నిహి వర్తమానే) అన్న విషయం గమనించారా!

41. అతిసుందరోఽపి పురుషః కామకళాపణ్డితోఽపి రాజాఽపి,
వేశ్యాం న లబ్ధు మీశో బహుధనదానం వినాతు శృణు సుమతే

**మూలం:**

**కొక్కోకమెల్లఁ జదివినఁ జక్కనివాడైన, రాజచంద్రుండైనస్,**
**మిక్కిలి రొక్కము లియ్యక చిక్కదురా వారకాంత సిద్ధము సుమతీ!**

(కొక్కోకం అనేది ప్రసిద్ధ కామశాస్త్రగ్రంథం. వైన్యదత్తుడు కోరగా కొక్కోకుడు వ్రాసాడు అంటారు. ఎర్రన్న అనే కవి దీనిని తెలిగించాడు. ఈ ఎర్రన్న వేరు, భారతకవిత్రయములో ఎర్రన్న వేరు.)

పదవిభాగం:

అతిసుందరః, అపి, పురుషః, కామ-కళా-పండితః, అపి, రాజా, అపి, వేశ్యామ్, న, లబ్ధుమ్, ఈశః, బహు-ధన-దానమ్, వినా, తు, శృణు, సుమతే.

టీక:

అతి-సుందరః, అపి = ఎంతో అందగాడైనా;

కామ-కళా-పణ్డితః, అపి= శృంగారశాస్త్రంలో దిట్ట ఐనప్పటికీ;

రాజా, అపి = రాజు ఐనప్పటికీ;

బహు-ధన-దానమ్, వినా, తు = బోలెడు డబ్బు ఈయటం లేకుండా మాత్రం;

వేశ్యామ్, లబ్ధుమ్, ఈశః, న = వేశ్యను పొందజాలడు.

డబ్బు ఈయకపోతే వేశ్యలు ఎంతటివాడినైనా చేరనీయరని, వాళ్ళకు డబ్బే ముఖ్యమని, భావం.

దీనిలో నామవాచకాలు:

పురుషః (అ. పుం.) = పురుషుడు, మగవాడు.

పురుషః, పురుషౌ, పురుషాః (అ. పుం. - ప్రథమా)

కామః (అ. పుం.) = శృంగారేచ్ఛ; కోరిక; ఒక పురుషార్థము.

కామః, కామౌ, కామాః (అ. పుం. – ప్రథమా)

కళా (ఆ. స్త్రీ.) = శాస్త్రము, విద్య, నేర్పు.

కళా, కళే, కళాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

కళాయామ్, కళయోః, కళాసు (ఆ. స్త్రీ. – సప్తమీ)

పండితః (అ. పుం.) = విద్వాంసుడు, చదివినవాడు, శాస్త్రము తెలిసినవాడు.

పణ్డితః, పణ్డితౌ, పణ్డితాః (అ. పుం. – ప్రథమా)

రాజా (న. పుం. – రాజన్ శబ్దః.) = రాజు, ఏలిక.

రాజా, రాజానౌ, రాజానః (న. పు. – ప్రథమా)

వేశ్యా (ఆ. స్త్రీ.) = వారకాంత, వెలయాలు, పడుపు వెలది.

వేశ్యా, వేశ్యే, వేశ్యాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

వేశ్యామ్, వేశ్యే, వేశ్యాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

**ధనమ్ (అ. న.) = విత్తము, సొమ్ము,**

**ధనమ్, ధనే, ధనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా).**

**ధనస్య, ధనయోః, ధనానామ్ (అ. న. – షష్ఠీ )**

**దానమ్ (అ. న.) = ఇచ్చుట, ఈవి.**

**దానమ్, దానే, దానాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**దీనిలో విశేషణాలు:**

**సుందరః (అ. పుం.) = చక్కనిది, అందమైనది.**

**సుందరః(అ. పుం.), సుందరా(ఆ. స్త్రీ.), సుందరమ్ (అ, న.)**

అందగత్తె అనే అర్థంలో మాత్రం, సుందరీ (ఈ. స్త్రీ.)

**ఈశః (అ. పుం.) = సమర్థుడు, శక్తిమంతుడు.**

**ఈశః (అ. పుం.). ఈశా (ఈ. స్త్రీ.), ఈశమ్ (అ. న.)**

**ఈశః, ఈశౌ, ఈశాః (అ. పుం. – ప్రథమా)**

**బహు (ఉ. న.) = చాల, ఎక్కువ.**

**బహుః (ఉ. పుం.), బహ్వీ (ఈ. స్త్రీ.), బహు (ఉ. న.)**

**బహు, బహూ, బహూని (ఉ. న. – ప్రథమా)**

**దీనిలో సర్వనామాలు:**

**లేవు.**

**దీనిలో క్రియాపదాలు:**

**శృణు (శ్రు – లోట్ – పర - మధ్యమపురుష)**

**శృణు/శృణుతాత్, శృణుతం, శృణుత (లోట్- మధ్యమపురుష)**

**దీనిలో అవ్యయాలు:**

**అపి = కూడ, ఐనా**

**న = లేదు, కాదు.**

తు = మాత్రం, ఐతేమాత్రం.

లబ్ధుమ్ = పొందుటకు

వినా = లేకుండ, కాక, తప్ప

ఈ వినా అనే అవ్యయపు ప్రయోగాలు చూడండి.

వినా రామమ్ సీతా న జీవతి = రాముడు లేకుండ సీత బ్రదుకదు.

వినా రామేణ రక్షకః నాస్తి = రాముడు తప్ప/కాక రక్షకుడు లేడు.

ఉత్కోచం వినా తు కార్యం న సిద్ధ్యతి = లంచం లేకుండ మాత్రం (లంచం ఈయకుండ మాత్రం) పని జరగదు.

దీనిలో సమాసాలు:

అతిసుందరః

అతీవ సుందరః, అతిసుందరః = ఎంతో సుందరుడు, అతిసుందరః.

కామకళాపండితః

కామః ఏవ కళా, కామకళా = కామం అనే కళ, కామకళా.

కామకళాయామ్ పండితః, కామకళాపండితః = కామకళయందు పండితుడు, కామకళాపండితః.

బహు చ ధనం, బహుధనమ్ = ఎంతోఐన/ఎక్కువైన ధనం, బహుధనం.

బహుధనస్య దానమ్, బహుధనదానమ్ = బహుధనముయొక్క దానము, బహుధనదానమ్.

కొన్ని వివరాలు:

సుందరః + అపి = సుందరోపి (విసర్గసంధి, పూర్వరూపం)

పణ్డితః + అపి = పణ్డితోపి = విసర్గసంధి (పూర్వరూపం)

రాజా + అపి = రాజాపి (సవర్ణదీర్ఘం)

ఈశః + బహు = ఈశో బహు (విసర్గసంధి)

**అతిసుందరః లో అతి, ఉపసర్గ.**

42. తనయస్తు దుర్గుణశ్చే న్నిజదౌష్ట్యోపరి పితుర్గుణాన్ హంతి
ఆమూలం హరతి రసం త్విక్షుముఖోద్భూతమంజరీ సుమతే

**మూలం:**

**కొరగాని కొడుకు పుట్టిన కొరగామియె కాదు తండ్రి గుణములు చెరచున్,**

**జెరకు తుద వెన్ను పుట్టినఁ జెరకునఁ దీపెల్లఁ జెరచు సిద్ధము సుమతీ!**

**పదవిభాగం:**

**తనయః, తు, దుర్-గుణః, చేత్, నిజ-దౌష్ట్య-ఉపరి, పితుః, గుణాన్, హంతి, ఆమూలమ్, హరతి, రసమ్, తు, ఇక్షు-ముఖ-ఉద్భూత-మంజరీ, సుమతే.**

**టీక:**

**తనయః, తు, దుర్గుణః, చేత్ = కొడుకు గనుక చెడు గుణాలు ఉన్నవాడైతే;**

**నిజ-దౌష్ట్య-ఉపరి= తన చెడుతనానికి తోడు;**

**పితుః, గుణాన్, హంతి = తండ్రి గుణాలను చెడగొడతాడు.**

**(హంతి= చంపుతుంది అని అర్థమైనా,లాక్షణికంగా ఇక్కడ, 'చెడగొట్టుతుంది' అని అర్థం.)**

**ఇక్షు-ముఖ-ఉద్భూత-మంజరీ = చెరకు చివరన పుట్టిన వెన్ను(కంకి లాంటిది);**

**ఆమూలం, రసం, తు, హరతి = చెరకు మొదటినుండి చివరదాక ఉన్న రుచిని సైతం పోగొట్టుతుంది గదా!**

**దీనిలో నామవాచకాలు:**

**తనయః (అ. పుం.) = కొడుకు)**

**తనయః, తనయౌ, తనయాః (అ. పుం. - ప్రథమా)**

**గుణః (అ. పుం.) = గుణము, లక్షణము.**

**గుణః, గుణౌ, గుణాః (అ. పుం. - ప్రథమా)**

**దౌష్ట్యమ్ (అ. న.) - చెడుతనము.**

దౌష్ట్యమ్, దౌష్ట్యే, దౌష్ట్యాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దౌష్ట్యాత్, దౌష్ట్యాభ్యామ్, దౌష్ట్యేభ్యః (అ. న. – పంచమీ)

దౌష్ట్యస్య, దౌష్టయోః, దౌష్ట్యానామ్ (అ. న. – షష్ఠీ)

పితా (ఋ. పుం.) = తండ్రి

పితా, పితరౌ, పితరః (ఋ. పుం. – ప్రథమా)

పితుః, పిత్రోః, పితౄణామ్ (ఋ. పుం. - షష్ఠీ)

మూలమ్ (అ. న.) = మొదలు; మూలము.

మూలమ్, మూలే, మూలాని (అ. న. – ప్రథమా. ద్వితీయా)

మూలాత్, మూలాభ్యామ్, మూలేభ్యః (అ. న. – పంచమీ)

రసః (అ. పుం.) = రుచి

రసః, రసౌ, రసాః (అ. పుం. - ప్రథమా)

రసమ్, రసౌ, రసాన్ (అ. పుం. – ద్వితీయా)

ఇక్షుః (ఉ. పుం.) = చెరకు

ఇక్షుః, ఇక్షూ, ఇక్షవః (ఉ. పుం. – ప్రథమా)

ఇక్షోః, ఇక్ష్వోః, ఇక్షూణామ్ (ఉ. పుం. – షష్ఠీ)

ముఖమ్ (అ. న.) = అగ్రము, పై కొన (ఇక్కడ మొగము అని అర్థం కాదు)

ముఖాత్, ముఖాభ్యామ్, ముఖేభ్యః (అ. న. – పంచమీ)

ముఖే, ముఖయోః. ముఖేషు (అ. న. – సప్తమీ)

మంజరీ (ఈ. స్త్రీ.) = వెన్ను, గుత్తి, కంకి

మంజరీ, మంజర్యౌ, మంజర్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

ఒకే తొడిమకు ఒక్కచోటనే గుత్తిగా పూవులు ఉంటే గుచ్ఛం, ఒక తొడిమమీద దానిపొడవునా పూవులు కంకిలాగా ఉంటే మంజరి.

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

నిజమ్ (అ.న.) = తనది, సొంతది

నిజః (అ. పుం.). నిజా (ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజమ్, నిజే, నిజాని (అ. న. – ప్రథమా)

నిజాత్, నిజాభ్యామ్, నిజేభ్యః (అ. న. – పంచమీ)

నిజస్య, నిజయోః, నిజానామ్ (అ. న. – షష్ఠీ)

ఉద్భూతా (ఆ. స్త్రీ.) = పుట్టినది

ఉద్భూతః (అ. పుం.), ఉద్భూతా (ఆ. స్త్రీ.), ఉద్భూతమ్ (అ. న.)

ఉద్భూతా, ఉద్భూతే, ఉద్భూతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

హంతి (హన - లట్-పర – ప్రథమపురుష )

హంతి, హతః, ఘ్నంతి (లట్-పర-ప్రథమపురుష)

హరతి (హృ - లట్-పర – ప్రథమపురుష )

హరతి, హరతః, హరంతి (లట్-పర- ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

తు = ఐతే కనుక, ఐతే మాత్రం,

చేత్ = ఐతే, ఐనట్లైతే

ఉపరి = పైగా

దీనిలో సమాసాలు:

దుర్గుణః

దుష్టాః గుణాః యస్య సః, దుర్గుణః = దుష్టములైన గుణములు ఎవనికో వాడు, దుర్గుణః.

నిజదౌష్ట్యోపరి

నిజం చ దౌష్ట్యమ్, నిజదౌష్ట్యమ్ =తనదైన దౌష్ట్యము, నిజదౌష్ట్యమ్.

నిజదౌష్ట్యస్య/నిజదౌష్ట్యాత్  ఉపరి, నిజదౌష్ట్యోపరి = నిజదౌష్ట్యముకంటె/నకు ఉపరి, నిజదౌష్ట్యోపరి.

ఆమూలమ్

మూలాత్ ఆరభ్య, ఆమూలమ్ = మూలంనుండి మొదలుకొని, ఆమూలమ్.

లేదా,

మూలస్య పర్యంతమ్, ఆమూలమ్ = మూలం దాక, ఆమూలమ్.

ఇక్షుముఖోద్భూతమంజరీ

ఇక్షోః ముఖమ్, ఇక్షుముఖమ్ = ఇక్షువుయొక్క ముఖము, ఇక్షుముఖమ్.

ఇక్షుముఖాత్ ఉద్భూతా, ఇక్షుముఖోద్భూతా = ఇక్షుముఖమునుండి ఉద్భూత, ఇక్షుముఖోద్భూతా.

ఇక్షుముఖోద్భూతా చ సా మంజరీ, ఇక్షుముఖోద్భూతమంజరీ = ఇక్షుముఖోద్భూత ఐన మంజరి, ఇక్షుముఖోద్భూతమంజరీ.

కొన్ని వివరాలు:

తనయః + తు = తనయస్తు (విసర్గసంధి, సాదేశం)

దుః+గుణః =దుర్గుణః (విసర్గసంధి)

గుణాః+చేత్ = గుణాశ్చేత్  (విసర్గసంధి, శాదేశం))

చేత్+నిజ =చేన్నిజ  (అనునాసికం)

దౌష్ట్య+ఉపరి = దౌష్ట్యోపరి (గుణం)

పితుః+గుణాన్ = పితుర్గుణాన్ (విసర్గసంధి)

తు+ఇక్షు = త్విక్షు (యణాదేశం)

ముఖ+ఉద్భూత = ముఖోద్భూత (గుణం)

**దుర్గుణః లో దుర్, ఆమూలం లో ఆ, ఉద్భూత లో ఉత్, ఉపసర్గలు.**

**దుష్టస్య లక్షణం/భావః, దౌష్ట్యమ్** = దుష్టుని భావం/లక్షణం, దౌష్ట్యమ్.

43. విశ్వాసో మహిళాయాః,ఫణిభి ర్మైత్రీ , పరస్త్రియా రాగః,

నింబానామ్ మాధుర్యమ్, విస్రంభో భూభృతామ్, మృషా సుమతే

**మూలం:**

**కోమలి విశ్వాసంబును, బాములతోఁ జెలిమి, యన్యభామల వలపుస్,**

**వేముల తియ్యదనంబును, భూమీశుల నమ్మికలును బొంకుర సుమతీ!**

**పదవిభాగం:**

**విశ్వాసః, మహిళాయాః, ఫణిభిః, మైత్రీ, పర-స్త్రియః, రాగః, నింబానామ్, మాధుర్యమ్, విస్రంభః, భూ-భృతామ్, చ, మృషా, సుమతే.**

**టీక:**

**మహిళాయాః,విశ్వాసః= స్త్రీయొక్క (స్త్రీకి) విశ్వాసము;**

**ఫణిభిః, మైత్రీ = పాములతో స్నేహము;**

**పర-స్త్రియాః, రాగః = పరస్త్రీకి ప్రేమ;**

**నింబానామ్,మాధుర్యమ్ = వేపకాయలకు తీపితనం;**

**భూ-భృతామ్, విస్రంభః = రాజులకు నమ్మిక (వాళ్ళు ఒకరిని నమ్మటం),**

**మృషా= అసత్యం ( ఇవన్నీ లేనివే అని భావం.)**

**ఇలాగే, శతకాలలో కొన్నిచోట్ల, కొన్నికులాలమీద, వృత్తులమీద, స్త్రీల మీద, కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చుతారు. అవి ఆకాలపు రీతులు. వాటిని చూచి ఇప్పుడు ఎవరూ మెచ్చవలసిన పనిలేదు, రోదించాల్సిన పని అంతకంటె లేదు.**

**దీనిలో నామవాచకాలు:**

**విశ్వాసః (అ. పుం.) = నమ్మకము.**

**విశ్వాసః, విశ్వాసౌ, విశ్వాసాః (అ. పుం. - ప్రథమా)**

మహిళా (ఆ. స్త్రీ.) =స్త్రీ

మహిళా, మహిళే, మహిళాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

మహిళాయాః, మహిళయోః, మహిళానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

ఫణీ (న. పుం.) =పాము

ఫణీ, ఫణినౌ, ఫణినః (న. పుం. – ప్రథమా)

ఫణినా, ఫణిభ్యామ్, ఫణిభిః (న. పుం. –తృతీయా)

మైత్రీ (ఈ. స్త్రీ.) = స్నేహము, నేస్తము, చెలికారము.

మైత్రీ, మైత్ర్యౌ, మైత్ర్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళా.

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

స్త్రియాః, స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ. షష్ఠీ)

రాగః (అ. పుం.) = అనురాగము, వలపు.

రాగః, రాగౌ, రాగాః (అ. పుం.–ప్రథమా)

నింబః (అ. పుం.) = వేపచెట్టు.

నింబః, నింబౌ, నింబాః (అ. పుం. – ప్రథమా)

నింబస్య, నింబయోః, నింబానామ్ (అ. పుం.- షష్ఠీ)

మాధుర్యమ్ (అ. న.) = తీపిదనము

మాధుర్యమ్, మాధుర్యే, మాధుర్యాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

విస్రంభః (అ. పుం. ) = నమ్మకము, చనవు.

విస్రంభః, విస్రంభౌ, విస్రంభాః (అ. పుం. – ప్రథమా)

భూభృత్  (త. పుం.)= రాజు (కొండ అని కూడ అర్థం.)

భూభృత్, భూభృతౌ, భూభృతః (త. పుం. – ప్రథమా)

భూభృతః, భూభృతోః, భూభృతామ్ (త. పుం. – షష్ఠీ)

దీనిలో విశేషణాలు:

లేవు

దీనిలో సర్వనామాలు:

పరా (ఆ. స్త్రీ.) = అన్య, బయటిది.

పరా, పరే, పరాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

పరాయాః, పరయోః, పరాసామ్ (ఆ. స్త్రీ.- షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

లేదు. అస్తి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

మృషా = వట్టిది, కల్ల, లేనిది, అసత్యము.

దీనిలో సమాసాలు:

పరస్త్రీ

పరా చ సా స్త్రీ, పరస్త్రీ = పర ఐన స్త్రీ, పరస్త్రీ

భూభృత్

భువమ్ బిభర్తి ఇతి, భూభృత్ = భూమిని భరించువాడు, భూభృత్.

కొన్ని వివరాలు:

విశ్వాసః + మహిళా = విశ్వాసో మహిళా (విసర్గసంధి)

ఫణిభిః + మైత్రీ = ఫణిభిర్మైత్రీ (విసర్గసంధి)

స్త్రియాః + రాగః = స్త్రియా రాగః (విసర్గసంధి)

విస్రంభః+భూ = విస్రంభో భూ (విసర్గ సంధి)

విశ్వాసః లో వి, విస్రంభః లో వి, ఉపసర్గలు.

ఫణా అస్య అస్తి ఇతి, ఫణీ = ఫణా కలిగినది, ఫణీ.

మధురస్య లక్షణమ్/భావః, మాధుర్యమ్ = మధురముయొక్క భావము, మాధుర్యమ్.

44. అర్థార్జనవంతం పతి-మాలోక్య భియా స్త్రియః పరిచరంతి,
ఆర్జనహీనం దృష్ట్వా, జీవచ్ఛవమితి హసంతి శృణు సుమతే

మూలం:

గడనగల మగనిఁ జూచిన  నడుగులకును మడుగులిడుదు రతివలు తమలో
గడనుడుగు మగనిఁ జూచిన నడపీనుగు వచ్చెనంచు నగుదురు సుమతీ!

(ఇక్కడ మూలంలో, గడన+ఉడుగు = గడనుడుగు అనే అదంతస్త్రీసమం మీద సంధిని కొందరు సంప్రదాయవాదులు ఒప్పుకోనరు. పద్యంలో డవర్ణంతో వృత్త్యనుప్రాసం బాగున్నది.)

పదవిభాగం:

అర్థ-ఆర్జనవంతమ్, పతిమ్, ఆలోక్య, భియా, స్త్రియః, పరిచరంతి, ఆర్జన-హీనమ్, దృష్ట్వా, జీవత్+శవమ్, ఇతి, హసంతి, శృణు, సుమతే.

టీక:

అర్థ-ఆర్జనవంతమ్, పతిమ్, ఆలోక్య = డబ్బు సంపాదన  ఉన్న మగడిని చూచి;
స్త్రియః,భియా, పరిచరంతి = స్త్రీలు భయపడుతూ పరిచర్యలు చేస్తారు.;
ఆర్జన-హీనమ్, పతిమ్, దృష్ట్వా =  సంపాదన లేని మగడిని చూసి;
“జీవత్-శవమ్”, ఇతి, హసంతి = “నడుస్తూ ఉన్న పీనుగు” అని నవ్వుతారు.

దీనిలో నామవాచకాలు:

అర్థః (అ. పుం.) = ధనము, సొమ్ము.
అర్థః, అర్థౌ, అర్థాః (అ. పుం. – ప్రథమా)
అర్థస్య, అర్థయోః, అర్థానామ్ (అ. పుం. – షష్ఠీ)
ఆర్జనమ్ (అ. న.) = సంపాదన.
పతిః (ఇ. పుం.) = భర్త, మగడు, పెనిమిటి.
పతిః, పతీ, పతయః (ఇ. పుం. – ప్రథమా)

పతిమ్, పతీ, పతీన్ (ఇ. పుం. – ద్వితీయా)

( ఈ పతిశబ్దం, సఖిశబ్దంలాగే విశిష్టశబ్దం. తృతీయనుండి విశేషరూపాలు ఉంటాయి. 23 వ పద్యంచూడండి.)

భీః (ఈ. స్త్రీ.) = భయము.

భీః, భియౌ, భియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

భియా, భీభ్యామ్, భీభిః (ఈ. స్త్రీ. – తృతీయా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

శవమ్ (అ. న.) = పీనుగు.

శవమ్, శవే, శవాని (అ. న. – ప్రథమా, ద్వితీయా. ఇది పుంలింగం కూడ, శవః అని.)

దీనిలో విశేషణాలు:

ఆర్జనవాన్ (త. పుం. – ఆర్జనవత్ శబ్దః)

ఆర్జనవాన్, ఆర్జనవంతౌ, ఆర్జనవంతః (త. పుం. – ప్రథమా)

ఆర్జనవంతమ్, ఆర్జనవంతౌ, ఆర్జనవతః (త. పుం. – ద్వితీయా)

హీనః (అ. పుం.) = తక్కువైనది

హీనః (అ. పుం.), హీనా (ఆ.), హీనమ్ (అ. న.)

హీనః, హీనౌ, హీనాః (అ. పుం. – ప్రథమా)

హీనమ్, హీనౌ, హీనాన్ (అ. పుం. – ద్వితీయా)

జీవన్ ( త. పుం. – జీవత్ శబ్దః)

జీవన్ (త. అ.), జీవంతీ (ఈ. స్త్రీ), జీవత్ (త. న.)

జీవన్, జీవంతౌ, జీవంతః (త. పుం. – ప్రథమా)

జీవంతమ్, జీవంతౌ, జీవతః (త. పుం. – ద్వితీయా)

జీవత్ , జీవతీ, జీవంతి (త. న. – ప్రథమా. ద్వితీయా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

పరిచరంతి (పరి+చర -లట్-పర-ప్రథమపురుష )

పరిచరతి, పరిచరతః, పరిచరంతి ( లట్- ప్రథమపురుష)

హసంతి (హస్- లట్-పర-ప్రథమపురుష)

హసతి, హసతః, హసంతి ( లట్ - ప్రథమపురుష)

శృణు (శ్రు – లోట్ – పర - మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్ - మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

ఇతి = అని, ఈ విధంగా. దీనిని అనుకరణార్థంలోను, ఉదాహరణార్థంలోను, వాడుతారు.

ఉదా:- 1.) సః 'ధనమ్ ఆనయ' ఇతి అవదత్ = అతడు, "డబ్బు తీసుకొని రా." అని అన్నాడు.

ఉదా:- 2.) పురా దశరథః ఇతి ఏకః రాజా ఆసీత్ = పూర్వం దశరథుడు అనే ఒక రాజు ఉండెను.

దృష్ట్వా = చూచి

ఆలోక్య = చూచి

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

అర్థార్జనవాన్

అర్థానామ్ ఆర్జనమ్, అర్థార్జనమ్ = అర్థములయొక్క ఆర్జనం, అర్థార్జనమ్.

అర్థార్జనమ్ అస్య అస్తి ఇతి, అర్థార్జనవాన్ = అర్థార్జనము కలవాడు, అర్థార్జనవాన్.

ఆర్జనహీనః

ఆర్జనేన హీనః, ఆర్జనహీనః = ఆర్జనముచేత హీనుడు, ఆర్జనహీనః (ఆర్జనము లేనివాడు).

**జీవచ్ఛవమ్**

**జీవత్ చ తత్ శవమ్, జీవచ్ఛవమ్ = జీవిస్తూ ఉన్న శవము, జీవచ్ఛవమ్.**

**కొన్ని వివరాలు:**

**అర్ధ + ఆర్జన = అర్థార్జన (సవర్ణదీర్ఘం)**

**జీవత్+శవమ్ = జీవచ్ఛవమ్ (ఛత్వం)**

**ఆలోక్య లో ఆ, పరిచరంతి లో పరి, ఉపసర్గలు.**

45. శోచ న కార్య మతీతం, స్త్రీప్రణయే కించి దపి న విశ్వసిహి
అంతఃపురవనితాభి- ర్న తు సంభాషస్వ రహసి శృణు సుమతే
(అంతఃపురవనితాభి- ర్న రహసి భాషస్వ, మత మిదం సుమతే)

**మూలం:**

**చింతింపకు కడచిన పని కింతులు వలతురని నమ్మ కింతయు మదిలో,**
**నంతఃపురకాంతలతో మంతనములు మాను మదియె మతముర సుమతీ!**

**పదవిభాగం:**

**అతీతమ్, కార్యమ్, న, శోచ. స్త్రీ-ప్రణయే, కించిత్, అపి, న, విశ్వసిహి. అంతఃపుర-వనితాభిః, న, తు, సంభాషస్వ, రహసి, సుమతే**

**(న, రహసి, భాషస్వ, మతమ్, ఇదమ్, సుమతే)**

**టీక:**

**అతీతమ్, కార్యమ్, న, శోచ = ఐపోయిన విషయాన్ని గురించి బాధపడవద్దు.;**

**స్త్రీ-ప్రణయే, కించిత్,అపి, న, విశ్వసిహి = స్త్రీల ప్రేమ విషయంలో కొంచెం కూడ నమ్మకు.**

**అంతఃపుర-వనితాభిః, రహసి, నతు, సంభాషస్వ = రాణివాసపు స్త్రీలతో చాటుమాటుగా మాత్రం మాటలాడనే వద్దు.**

**(అంతఃపుర-వనితాభిః, రహసి, న, భాషస్వ. ఇదమ్, మతమ్ = అంతఃపురంలోని స్త్రీలతో చాటుగా మాటలాడవద్దు. ఇది, సరైన పద్ధతి.)**

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

కార్యమ్ (అ. న.)= పని (ఇది విశేషణం కూడ ఔతుంది. అప్పుడు త్రిలింగాలలో ఉంటుంది.)

కార్యమ్, కార్యే, కార్యాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

విశేషణమైతే, కార్యః(అ. పుం.), కార్యా (ఆ. స్త్రీ.), కార్యమ్ (అ. న.)

స్త్రీ (ఈ.స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ.)

స్త్రియాః, స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ. – షష్ఠీ)

ప్రణయః (అ. పుం.) = ప్రేమ, వలపు, స్నేహము.

ప్రణయః, ప్రణయౌ, ప్రణయాః (అ. పుం. –ప్రథమా)

ప్రణయే, ప్రణయయోః, ప్రణయేషు (అ. పుం. –సప్తమీ)

అంతఃపురమ్ (అ. న.) = రాణివాసము ( ఈ రాణివాసం అనేది ఒక వైరిసమాసం. కాని కవులు వాడారు, సమాసంలో కూడ. ' రాణివాసద్రోహి రావణుఁ జంపి...' అని ప్రయోగం.)

అంతఃపురమ్, అంతఃపురే, అంతఃపురాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అంతఃపురస్య, అంతఃపురయోః, అంతఃపురాణామ్ (అ. న. – షష్ఠీ)

వనితా (ఆ. స్త్రీ.) = మహిళ

వనితా, వనితే, వనితాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

వనితయా, వనితాభ్యామ్, వనితాభిః (ఆ. స్త్రీ. – తృతీయా)

రహః (స. న.) = ఏకాంతస్థలము

(ఈ రహః అనేది అవ్యయంకూడ ఉంది. దానికే వాడుక ఎక్కువ. రహః = చాటుగా )

రహః, రహసీ, రహాంసి (స. న. – ప్రథమా, ద్వితీయ)

రహసి, రహసోః, రహస్సు (స. న.- సప్తమీ)

మతమ్ (అ. న.) = విధానము, పద్ధతి, అభిప్రాయము.

మతమ్, మతే, మతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

అతీతమ్ (అ, న.) = గడచినది

అతీతః (అ. పుం.), అతీతా(ఆ. స్త్రీ.). అతీతమ్ (అ. న.)

అతీతమ్, అతీతే, అతీతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

ఇదమ్ (ద. న. ఇదమ్ శబ్దః ) = ఇది

ఇదమ్, ఇమే, ఇమాని (ద. న. – ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

శోచ (శోచ- పర – లోట్ – మధ్యమపురుష )

శోచ/శోచతాత్, శొచతమ్, శోచత (లోట్-మధ్యమపురుష)

విశ్వసిహి (వి+శ్వస్-పర-లోట్-మధ్యమపురుష )

విశ్వసిహి/విశ్వసితాత్, విశ్వసితమ్, విశ్వసిత (లోట్-మధ్యమపురుష)

సంభాషస్వ (సం+భాష- లోట్-ఆత్మ-మధ్యమపురుష) )

సంభాషస్వ, సంభాషేథామ్, సంభాషధ్వమ్ (లోట్-మధ్యమపురుష)

శృణు (శ్రు - పర-లోట్-మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

న = వద్దు, కాదు, లేదు

కించిత్ = కొంచెము

అపి = ఐన, కూడ

కించిత్+అపి = కించిదపి = కొంచెంకూడ, కొంచెమైన

అంతః =లోపల ; మనసులో

న తు = ... మాత్రం వద్దు, వద్దే వద్దు.

**దీనిలో సమాసాలు:**

**స్త్రీ-ప్రణయః**

**స్త్రీణామ్ ప్రణయః, స్త్రీప్రణయః = స్త్రీల ప్రణయము, స్త్రీప్రణయః.**

**అంతఃపుర-వనితా**

**అంతఃపురస్య వనితా, అంతఃపురవనితా = అంతఃపురముయొక్క వనిత, అంతఃపురవనితా.**

**కొన్ని వివరాలు:**

**కించిత్ + అపి =కించిదపి (జశ్త్వం)**

**వనితాభిః+న = వనితాభిర్న (విసర్గసంధి)**

**రహః అనే అవ్యయం ఉంది, దానికి అర్థం, 'చాటుగా/ఏకాంతంగా' అని.**

**అతీత లో అతి, ప్రణయ లో ప్ర, విశ్వసిహి లో వి - ఉపసర్గలు.**

**మిథః అన్నా 'చాటుగా' అనే అర్థమే కాని, ముఖ్యంగా 'ఇద్దరిమధ్యలో' అని అర్థం. దీనికి 'పరస్పరం' అని కూడ అర్థం ఉంది.**

46. ఫణినాం భవంతి నిలయా వల్మీకాః ఖలు పిపీలికారచితాః
లోభిజనసంచితార్థా- స్తథైవ భూపాన్ వ్రజంతి శృణు సుమతే

**మూలం:**

**చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరవైనయట్లు పామరుడు తగన్**
**హేమంబుఁ గూడఁబెట్టిన భూమీశులపాలఁజేరు భువిలో సుమతీ!**

**పదవిభాగం:**

**ఫణినామ్, భవంతి, నిలయాః, వల్మీకాః, ఖలు, పిపీలికా-రచితాః, లోభి-జన-సంచిత-అర్థాః, తథా, ఏవ, భూపాన్, వ్రజంతి, శృణు, సుమతే.**

**టీక:**

**పిపీలికా-రచితాః, వల్మీకాః, ఫణినామ్, నిలయాః, భవంతి ఖలు = చీమలు నిర్మించుకొన్న పుట్టలు పాములకు ఇళ్ళు ఔతాయి కదా!**

తథా, ఏవ, లోభి-జన-సంచిత-అర్థాః = అదే విధంగా, పిసినారి వాళ్ళు కూడబెట్టిన సంపదలు;

భూపాన్, వ్రజంతి = రాజులను చేరుతాయి. (పూర్వకాలంలో, చనిపోయిన వారి ఆస్తి ఒక్కొక్క సందర్భంలో రాజుకు చెందుతుంది. దానినే ఈ పద్యంలో కవి చెప్పాడు.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ఫణీ (న. పుం.) = పాము

ఫణీ, ఫణినౌ, ఫణినః (న. పు. – ప్రథమా)

ఫణినః, ఫణినోః, ఫణినామ్ (న. పుం. – షష్ఠీ)

నిలయః (అ. పుం.)= ఇల్లు, నివాసము.

నిలయః, నిలయౌ, నిలయాః (అ. పుం.- ప్రథమా)

వల్మీకః (అ. పుం.)= పుట్ట.

(ఇది వల్మికమ్/వల్మీకమ్ అని నపుంసకం కూడ. వల్మీకమ్, వల్మీకే, వల్మీకాని)

వల్మీకః, వల్మీకౌ, వల్మీకాః (అ. పుం. –ప్రథమా)

పిపీలికా (ఆ. స్త్రీ.) = చీమ

పిపీలికా, పిపీలికే, పిపీలికాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

పిపీలికయా, పిపీలికాభ్యామ్, పిపీలికాభిః (ఆ. స్త్రీ.- తృతీయా)

జనః (అ. పుం.) = పురుషుడు, మనిషి

జనః, జనౌ, జనాః (అ. పుం. – ప్రథమా)

జనేన, జనాభ్యామ్, జనైః (అ. పుం. – తృతీయా)

అర్థః (అ. పుం.) = ధనం

అర్థః, అర్థౌ, అర్థాః (అ. పుం. –ప్రథమా)

భూపః (అ. పుం.)= రాజు

భూపః, భూపౌ, భూపాః (అ. పుం. – ప్రథమా)

భూపమ్, భూపౌ, భూపాన్ (అ. పుం. – ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

రచితః (అ. పుం.) = నిర్మించబడినది, చేయబడినది.

రచితః, రచితౌ, రచితాః (అ. పుం. – ప్రథమా)

లోభీ (న. పుం.)= పిసినారి (ఇది అన్యత్ర నామవాచకం కూడ ఔతుంది. పుంలింగంలో ఇవే రూపాలు.)

లోభీ(న. పుం), లోభినీ(ఈ. స్త్రీ.),లోభి(న. న.)

లోభీ, లోభినౌ, లోభినః (న. పుం.- ప్రథమా)

సంచితః (అ. పుం.) = కూడబెట్టబడినది

సంచితః(అ. పుం.) సంచితా(ఆ. స్త్రీ.), సంచితమ్(అ. న.)

సంచితః, సంచితౌ, సంచితాః (స. పుం. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

భవంతి (భూ-పర-లట్)

భవతి, భవతః, భవంతి (భూ-పర-లట్-ప్రథమపురుష)

వ్రజంతి (వ్రజ్-పర-లట్-ప్రథమపురుష)

వ్రజతి, వ్రజతః, వ్రజంతి (వ్రజ్ - పర-లట్ -ప్రథమపురుష)

శృణు (శ్రు - పర-లోట్-మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

ఖలు = కదా, సుమా

తథా = ఆ లాగున, అట్లు, ఆ విధంగా

ఏవ = ఏ , మాత్రమే.

తథా+ఏవ = తథైవ = ఆ విధంగానే

దీనిలో సమాసాలు:

పిపీలికారచితాః

పిపీలికాభిః రచితాః, పిపీలికారచితాః = పిపీలికలచేత రచింపబడినది, పిపీలికారచితః.

లోభిజనసంచితార్థాః

లోభిన చ తే జనాః, లోభిజనాః = లోభులైన జనులు, లోభిజనాః.

లోభిజనైః సంచితాః, లోభిజనసంచితాః – లోభిజనులచేత సంచయింపబడినవి, లోభిజనసంచితాః.

లోభిజనసంచితాశ్చ తే అర్థాః, లోభిజనసంచితార్థాః = లోభిజనసంచితాలైన అర్థాలు, లోభిజనసంచితార్థాః.

కొన్ని వివరాలు:

నిలయాః + వల్మీకాః = నిలయా వల్మీకాః (విసర్గసంధి)

అర్థాః+తథా = అర్థాస్తథా (విసర్గసంధి)

తథా + ఏవ = తథైవ (వృద్ధి)

సంచితః లో సం, ఉపసర్గ.

లోభ అస్య అస్తి ఇతి, లోభీ = లోభంఉన్నవాడు లోభీ. అలాగే, రోగం ఉన్నవాడు - రోగీ, కోపం ఉన్నవాడు – కోపీ, ధనం ఉన్నవాడు – ధనీ...

47. తవ బంధుజనా వయమి-త్యబాంధవా అపి జనం సుసంపన్నమ్
ప్రేమ్ణేవాగత్య జనా స్స్వయ మేవ సమాశ్రయంతి శృణు సుమతే

మూలం:

చుట్టములు గాని వారలు చుట్టములము నీ కటంచు సొంపు దలిర్పన్
నెట్టుకొని యాశ్రయింతురు గట్టిగ ద్రవ్యంబు గలుగఁ గదరా సుమతీ!

పదవిభాగం:

**తవ, బంధు-జనాః, వయమ్, ఇతి, అ-బాంధవాః, అపి, జనమ్, సు-సంపన్నమ్, ప్రేమ్ణా, ఇవ, ఆగత్య, జనాః, స్వయమ్, ఏవ, సమాశ్రయంతి, శృణు, సుమతే.**

టీక:

**శృణు = విను**

**అ-బాంధవాః, జనాః, అపి = చుట్టాలు కాని మనుషులు కూడ;**

**వయమ్, తవ, బంధు-జనాః, ఇతి = ''మేము నీ చుట్టాలము'' అని;**

**ప్రేమ్ణా, ఇవ, స్వయమ్, ఏవ, అగత్య = ప్రేమ ఉన్నట్లుగా తమకు తామే వచ్చి;**

**సు-సంపన్నమ్, జనమ్, సమాశ్రయంతి = బాగా సంపన్నుడైన వ్యక్తిని ఆశ్రయిస్తూ ఉంటారు.**

**ఈ అనువాదపు పద్యంలో జనశబ్దం ఒకే అర్థంలో మూడుసార్లు వచ్చింది. ఇది మంచి శైలికి లక్షణం కాదు గాని, మూడవ జనశబ్దం స్పష్టతకోసం అన్న సందర్భాన్ని పట్టి సర్దుకోవాలి! మూలంలో, 'గట్టిగ ద్రవ్యంబు గలుగ...' అన్నచోట, గట్టిగ అనే ప్రయోగం చూడండి. ఎంత వ్యావహారికగంధం ఉన్న మాటో ఇది! వెయ్యేళ్ళనాటి క్రితమే ఇలా నుడికారంగా గట్టిగ పాతుకొనిపోయింది. అలాగే, నెట్టుకొని అనేది కూడ. చూడటానికి ఏదో ప్రాసకోసం వేసినట్లు కనబడ్డా, ఇది సజీవభాషాశైలి అని నా నమ్మకం. ఇప్పటి వాడుకలో, ఇలాంటి సందర్భంలో, మనం సాధారణంగా వాడే మాట 'ఎగబడి / ఎగబడి మూగుతారు' అని కదా!**

**(బాగా డబ్బు ఉన్నవాడిని ప్రతివాడు తమవాడనే చెప్పుకొంటాడు అని భావం.)**

దీనిలో నామవాచకాలు:

**బంధుః (ఉ. పుం.) = చుట్టము**

**బంధుః, బంధూ, బంధవః (ఉ. పుం. – ప్రథమా)**

**జనః (అ. పుం.) = మనిషి, పురుషుడు.**

**జనః, జనౌ, జనాః (అ. పుం.- ప్రథమా)**

జనమ్, జనౌ, జనాన్ (అ. పుం. –ద్వితీయా)

బాంధవః (అ. పుం.) = చుట్టము

బాంధవః, బాంధవౌ, బాంధవాః (అ. పుం.- ప్రథమా)

ప్రేమ (న. న.) = ప్రేమ, ప్రీతి. (ఇది ప్రేమా అని పుంలింగం కూడ ఉందని నిఘంటువు.)

ప్రేమ, ప్రేమణీ, ప్రేమాణి (న. న. – ప్రథమా, ద్వితీయా)

ప్రేమ్ణా, ప్రేమభ్యామ్, ప్రేమభిః (తృతీయా)

దీనిలో విశేషణాలు:

సంపన్నః (అ. పుం.) = ధనవంతుడు.

సంపన్నః (అ. పుం.), సంపన్నా (ఆ. స్త్రీ.), సంపన్నమ్ (అ. న.)

సంపన్నమ్, సంపన్నౌ, సంపన్నాన్ (అ. పుం. – ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

తవ (ద.– యుష్మత్ శబ్దః. మూడు లింగాలలో ఒకే రూపాలతో ఉంటుంది.)

త్వమ్, యువామ్, యూయమ్ (ద.– యుష్మత్ శబ్దః - ప్రథమా)

తవ/తే, యువయోః, యుష్మాకమ్/వామ్ (ద.– యుష్మత్ శబ్దః - షష్ఠీ)

వయమ్ (ద. - అస్మత్ శబ్దః. మూడు లింగాలలోను ఒకే రూపాలతో ఉంటుంది.)

అహమ్, ఆవామ్, వయమ్ (ద.– యుష్మత్ శబ్దః - ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

ఆశ్రయంతి (ఆ+ శ్రిఞ్ (శ్రి)- పర - లట్). ఇది ఉభయపదిధాతువు.

ఆశ్రయతి, ఆశ్రయతః, ఆశ్రయంతి (లట్ - ప్రథమపురుష)

శృణు (శ్రు -పర-లోట్ - మధ్యమపురుష )

శృణు/శృణుతాత్, శృణుతమ్. శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

ఇతి = ఈవిధంగా, అని, అనుకరణార్థం.

**అపి = కూడ,**

**ఇవ = వలె, లాగున,**

**స్వయమ్ = తానే/తామే**

**ఏవ = ఏ, మాత్రమే**

**ఆగత్య = వచ్చి**

**దీనిలో సమాసాలు:**

**బంధుజనాః**

**బంధవః చ తే జనాః, బంధుజనాః = బంధువులైన జనులు, బంధుజనాః.**

**అబాంధవాః**

**బాంధవాః న భవంతి ఇతి, అబాంధవాః = బాంధవులు కాని వారు, అబాంధవాః.**

**సుసంపన్నః**

**సుష్ఠు సంపన్నః, సుసంపన్నః = బాగా సంపన్నుడు, సుసంపన్నః.**

**కొన్ని వివరాలు:**

**జనాః+వయమ్ = జనావయమ్ (విసర్గసంధి)**

**ఇతి+అబాంధవాః = ఇత్యబాంధవాః (యణాదేశం)**

**బాంధవాః+అపి = బాంధవా అపి (విసర్గసంధి)**

**ప్రేష్ణా+ఇవ = ప్రేష్ణేవ (గుణం)**

**ఇవ+ఆగత్య = ఇవాగత్య (సవర్ణదీర్ఘం)**

**జనాః+స్వయమ్ = జనాస్స్వయమ్ (విసర్గసంధి. ఈ సంధి జరగకుండ, వైకల్పికంగా, జనాః స్వయమ్ అనికూడ ఉండవచ్చు.)**

**అబాంధవాః లో అ, న అనే అవ్యయానికి మారురూపం.**

**సుసంపన్నమ్ లో సు, ఆగత్య లో ఆ, సమాశ్రయంతి లో సమ్, ఉపసర్గలు.**

**బంధుః, బాంధవః – ఈ రెండు మాటలకు చుట్టం అని ఒకటే అర్థం.**

బాంధవమ్, బాంధవ్యమ్, బంధుతా అనే మాటలకు చుట్టరికము అని అర్థం. బంధుతా అంటే చుట్టాల సమూహం అనికూడ మరొక అర్థం ఉన్నది. జనతా అంటే జనుల సమూహం అని ఉన్నట్లు.

48. కరయో ర్దానం భూషా, భూపానాం సత్యనిష్ఠతా భూషా,
స్త్రీణామ్ శీలం భూషా, నీతి స్సర్వస్య  భూషణం సుమతే

మూలం:

చేతులకుఁ దొడవు దానము, భూతలనాథులకుఁ దొడవు బొంకమి ధరలో,
నీతియ తొడవెవ్వారికి, నాతికి మానంబు తొడవు నయముగ సుమతీ!

పదవిభాగం:

కరయోః, దానమ్, భూషా, భూపానామ్, సత్యనిష్ఠతా, భూషా, స్త్రీణామ్, శీలమ్, భూషా, నీతిః, సర్వస్య, భూషణమ్, సుమతే

టీక:

దానమ్, కరయోః, భూషా, (భవతి) = దానం చేయటం, చేతులకు అలంకారం ఔతుంది.
సత్య-నిష్ఠతా, భూపానామ్, భూషా (భవతి) = సత్యానికి కట్టుబడి ఉండటం, రాజులకు అలంకారం,
స్త్రియామ్, తు, శీలమ్, భూషా (భవతి)=స్త్రీలకైతే శీలం అలంకారం ఔతుంది.  ;
నీతిః, సర్వస్య, భూషణమ్ (భవతి)= నీతి , ప్రతి ఒక్కరికి అలంకారం ఔతుంది.,.
(అడ్డగోలుగా వాగ్దానాలు చేసి, ఆ తరువాత వాటిని జాగ్రత్తగా మరచిపోయే నేటి కురచ బుద్ధి పాలకులకు ఈ మంచి మాట నచ్చుతుందా?)

దీనిలో నామవాచకాలు:

కరః (అ. పుం.)= చేయి
కరః, కరౌ, కరాః (అ. పుం. –ప్రథమా)
కరస్య, కరయోః, కరాణామ్ (అ. పుం.- షష్ఠీ)

దానమ్ (అ. న.)= ఇచ్చుట, ఈవి

దానమ్, దానే, దానాని (అ. న. –ప్రథమా, ద్వితీయా)

భూషా (ఆ. స్త్రీ.) = అలంకారము, నగ, తొడవు.

భూషా, భూషే, భూషాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

భూపః (అ. పుం.)= రాజు

భూపః, భూపౌ, భూపాః (అ. పుం. –ప్రథమా)

భూపస్య, భూపయోః, భూపానామ్ (అ. పుం. –షష్ఠీ)

సత్యమ్ (అ. న.) = నిజము, నిక్కము

(ఇది అన్యత్ర విశేషణం కూడ. సత్యః (పుం), సత్యా(స్త్రీ), సత్యమ్(న)

సత్యమ్, సత్యే, సత్యాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సత్యే, సత్యయోః, సత్యేషు (సప్తమీ)

నిష్ఠా (ఆ.స్త్రీ.)

నిష్ఠా,నిష్ఠే,నిష్ఠాః ( ఆ.స్త్రీ.-ప్రథమా)

ఇది అన్యత్ర విశేషణంగా కూడ, నిష్ఠః(అ.పుం.),నిష్ఠా(ఆ.స్త్రీ.),నిష్ఠమ్(అ.న.)

సత్యనిష్ఠతా (ఆ. స్త్రీ.) = సత్యానికి కట్టుబడి ఉండే దాని/వాడి లక్షణం.

సత్యనిష్ఠతా, సత్యనిష్ఠతే, సత్యనిష్ఠాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

స్త్రియాః, స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ. – షష్ఠీ)

శీలమ్ (అ. న.) = ప్రవర్తన, గుణము.

శీలమ్, శీలే, శీలాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

నీతిః (ఇ. స్త్రీ.)= మంచి పద్ధతి

నీతిః,నీతీ,నీతయః (ఇ.స్త్రీ.-ప్రథమా)

భూషణమ్ (అ. న.) = అలంకారం

భూషణమ్, భూషణే, భూషణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

సత్యనిష్ఠః (అ. పుం.) = సత్యమునందు నిలచినది / సత్యమునందు నిష్ఠ ఎవనికో వాడు.

సత్యనిష్ఠః(అ. పుం.), సత్యనిష్ఠా (ఆ. స్త్రీ.), సత్యనిష్ఠమ్ (అ. న.)

సత్యనిష్ఠః, సత్యనిష్ఠౌ, సత్యనిష్ఠాః (అ. పుం. –ప్రథమా)

సత్యే నిష్ఠా =సత్యమునందు నిష్ఠా, అనే అర్థంలో సత్యనిష్ఠా అనే మాట వేరు. అది నామవాచకం.

దీనిలో సర్వనామాలు:

సర్వః (అ. పుం.) = అంత, మొత్తము, అందరు

సర్వః, సర్వౌ, సర్వే (అ. పుం. –ప్రథమా)

సర్వస్య, సర్వయోః, సర్వేషామ్ (అ. పుం. – షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

దీనిలో సాక్షాత్ క్రియాపదాలు లేవు. భవతి అని అధ్యాహరించుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

లేవు.

దీనిలో సమాసాలు:

సత్యనిష్ఠతా

సత్యే నిష్ఠః, సత్యనిష్ఠః = సత్యమునందు నిష్ఠుడు/ సత్యే నిష్ఠా యస్య సః, సత్యనిష్ఠః.

సత్యనిష్ఠస్య లక్షణమ్, సత్యనిష్ఠతా = సత్యనిష్ఠుడి లక్షణం, సత్యనిష్ఠతా.

కొన్ని వివరాలు:

కరయోః + దానమ్ = కరయోర్దానమ్ (విసర్గసంధి)

నీతిః +సర్వస్య = నీతిస్సర్వస్య (విసర్గసంధి). సంధి కాకుండ, నీతిః సర్వస్య అని ఐనా

ఉండవచ్చు.

భూపః

భువమ్ పాతి, ఇతి, భూపః = భువిని పాలించువాడు, భూపః.

భూషా అన్నా భూషణం అన్నా ఒకే అర్థం.

49. శ్రాంతిం వినైవ, సమయం వినైవ సాధ్యం న రభసతః కార్యమ్,

శ్రమసహనాత్ క్షణసహనా, న్నష్టం కార్యం చ సాధ్యతే సుమతే

మూలం:

తడవోర్వక యొడలోర్వక, కడువేగం బడిచిపడిన॑ గార్యం బగునే!

తడవోర్చిన నొడలోర్చిన॑ జెడిపోయిన కార్యమెల్ల॑ జేకురు సుమతీ!

(మూలంలో, 'తడవోర్వక యొడలోర్వక..., తడవోర్చిన యొడలోర్చిన... ' అని 1, 3 పాదాలలో సహజమైన శబ్దాలంకారం ఉన్నది. అనువాదంలో వచ్చిన 'వినైవ..వినైవ.., సహనాత్..సహనాత్...' అనేది మూలమంత సొగసుగా లేదు.)

పదవిభాగం:

శ్రాంతిమ్, వినా, ఏవ, సమయమ్, వినా, ఏవ, సాధ్యమ్, న, రభసతః, కార్యమ్, శ్రమ-సహనాత్, క్షణ-సహనాత్, నష్టమ్, కార్యం, చ, సాధ్యతే, సుమతే.

టీక:

శ్రాంతిం, వినా, ఏవ = శ్రమ లేకుండనే;

సమయం, వినా, ఏవ = సమయం లేకుండనే;

రభసతః, కార్యమ్, న, సాధ్యమ్ = తొందరపాటు వలన పని సిద్ధించదు.;

శ్రమ-సహనాత్, క్షణ-సహనాత్=శ్రమను ఓర్చుకోవటం వలన, సమయాన్ని (విలంబాన్ని) ఓర్చుకోవటం వలన,;

నష్టం, కార్యం చ, సాధ్యతే = చెడినపనికూడ సిద్ధిస్తుంది.

(ఏ పని సాధించాలన్నా, దానికి తగ్గ కష్టం చేయటంతోపాటు దానికి తగ్గ సమయం వెచ్చించాలని భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

శ్రాంతిః (ఇ. స్త్రీ.) = శ్రమ, కష్టము,పాటు.

శ్రాంతిః, శ్రాంతీ, శ్రాంతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

శ్రాంతిమ్, శ్రాంతీ, శ్రాంతీః (ఇ. స్త్రీ. – ద్వితీయా)

శ్రాంతేః, శ్రాంత్యోః, శ్రాంతీనామ్ (ఇ. స్త్రీ. – షష్ఠీ)

సమయః (అ. పుం.) = కాలము, వేళ.

సమయః, సమయౌ, సమయాః (అ. పుం. – ప్రథమా)

సమయస్య, సమయయోః, సమయానామ్ (అ. పుం.- షష్ఠీ)

రభసః (అ. పుం.) = వేగము,తొందర.

రభసః, రభసౌ, రభసాః (అ. పుం. – ప్రథమా)

రభసాత్, రభసాభ్యామ్, రభసేభ్యః (అ. పు. – పంచమీ)

కార్యమ్ (అ. న.) = పని, చేయదగ్గది (ఇది అన్యత్ర విశేషణం కూడ.)

కార్యమ్, కార్యే, కార్యాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

శ్రమః (అ. పుం.) = కష్టము, పాటు. ( తెలుగులో శ్రమము అని,శ్రమ అని, రెండు రకాలుగా)

శ్రమః, శ్రమౌ, శ్రమాః (అ. పుం.- ప్రథమా)

శ్రమస్య, శ్రమయోః, శ్రమాణామ్ (అ. పుం.- షష్ఠీ )

సహనమ్ (అ. న.) = ఓర్పు, ఓర్చుకొనుట.

సహనమ్, సహనే, సహనాని (అ. న.- ప్రథమా)

సహనాత్, సహనాభ్యామ్, సహనేభ్యః (అ. న.- పంచమీ)

క్షణః (అ. పుం.) = కాలము, సమయము, వ్యవధి,

క్షణః, క్షణౌ, క్షణాః (అ. పుం.- ప్రథమా)

క్షణస్య, క్షణయోః, క్షణానామ్ (అ. పుం.- షష్ఠీ)

దీనిలో విశేషణాలు:

సాధ్యమ్ (అ. న.) = సాధింపదగ్గది, వీలైనది.

సాధ్యః (అ. పుం.), సాధ్యా (ఆ. స్త్రీ.), సాధ్యమ్ (అ. న.)

సాధ్యమ్, సాధ్యే, సాధ్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

నష్టమ్ (అ. న.) = పాడైనది, చెడినది, పోయినది.

నష్టః(అ. పుం.), నష్టా(ఆ. స్త్రీ.), నష్టమ్(అ. న.)

నష్టమ్, నష్టే, నష్టాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

సాధ్యతే ( సాధ్ - కర్మణి-ఆత్మ-లట్)

సాధ్యతే, సాధ్యేతే, సాధ్యంతే (కర్మణి-ఆత్మ-లట్- ప్రథమపురుష)

శృణు (శ్రు - పర-లోట్ –మధ్యమపురుష )

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

వినా = తప్ప, లేకుండ.

ఏవ = ఏ. మాత్రము

వినా+ఏవ =వినైవ = లేకుండానే

దీనిలో సమాసాలు:

శ్రమసహనమ్

శ్రమస్య సహనమ్, శ్రమసహనమ్ = శ్రమముయొక్క సహనం, శ్రమసహనమ్ = శ్రమను సైచుట.

**క్షణసహనమ్**

**క్షణస్య సహనమ్, క్షణసహనమ్ = క్షణంయొక్క సహనం, క్షణసహనమ్ = కాలమును/ విలంబమును సహించుట.**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**వినా+ఏవ = వినైవ (వృద్ధి)**

**సహనాత్ + నష్టం = సహనాన్నష్టం(అనునాసికం)**

**రభస శబ్దం మీద తసిల్ (తః) అనే ప్రత్యయం చేర్చితే, రభసతః అనే శబ్దం వస్తుంది. ఈ తసిల్ కు, పంచమీ అర్థం ముఖ్యం. స్వభావతః అంటే, స్వభావాన్నిపట్టి అని అర్థం.**

50. నిజకోపో నిజశత్రూ, రక్షా నిజశాంతి రథ దయా బంధుః,

నిజతోషో నిజనాకో, నిజదుఃఖం నరక ఏవ శృణు సుమతే

**( రెండవపాదం, “నిజశాంతి ర్వర్మ, నిజదయా బంధుః” అనికూడ తట్టిందికాని, అది నాకు నచ్చలేదు. దానిని నచ్చిన పుణ్యాత్ములు దానినే వేసుకోవచ్చు. వర్మ = కవచం. )**

**మూలం:**

**తన కోపమె తన శత్రువు, తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ,**

**తన సంతోషమె స్వర్గము తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!**

**<u>పదవిభాగం</u>:**

**నిజ-కోపః, నిజ-శత్రుః, రక్షా, నిజ-శాంతిః, అథ, దయా, బంధుః, నిజ-తోషః, నిజ-నాకః, నిజ-దుఃఖమ్, నరకః, ఏవ, శృణు, సుమతే.**

**టీక:**

**శృణు =విను.**

**నిజ-కోపః, నిజ-శత్రుః (భవతి) = తన కోపము తనకు శత్రువు (ఔతుంది).**

**నిజ-శాంతిః, రక్షా (భవతి) = తన శాంతి (తనకు) రక్షణకవచము (ఔతుంది).**

**అథ, దయా, బంధుః (భవతి) = ఇక, (తన) దయ (తన) బంధువు (ఔతుంది).**

నిజ-తోషః, నిజ-నాకః (భవతి) = తన సంతోషం, తనకు స్వర్గం (ఔతుంది).

నిజ-దుఃఖమ్,నరకః, ఏవ (భవతి) = తన దుఃఖం (తనకు) నరకమే (ఔతుంది).

(ఏ కాలంలోనైనా మనుషులకు ఉండే ఆత్మమూలదృష్టికి ( సెల్ఫ్-సెంటర్డ్ ఏటిట్యూడ్ ) ఈ పద్యం అద్దం పట్టుతుంది. 52 వ పద్యం కూడ ఇలాంటిదే.)

దీనిలో నామవాచకాలు:

కోపః (అ. పుం.) = కోపము, అలుక.

కోపః, కోపౌ, కోపాః (అ. పుం.- ప్రథమా)

శత్రుః (ఉ. పు.) = శత్రువు, వైరి.

శత్రుః, శత్రూ, శత్రవః (ఉ. పుం. – ప్రథమా)

రక్షా (ఆ. స్త్రీ.) = రక్షణ, కాపు.

రక్షా, రక్షే, రక్షాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

శాంతిః (ఇ. స్త్రీ.) = సహనం, ఓర్పు, కోపం లేకుండటం.

శాంతిః, శాంతీ, శాంతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

దయా (ఆ, స్త్రీ.) = కరుణ, జాలి

దయా, దయే, దయాః (ఆ. స్త్రీ.)

బంధుః (ఉ. పుం.) = బంధువు, చుట్టము.

బంధుః, బంధూ, బంధవః (ఉ. పుం.- ప్రథమా)

తోషః (అ. పుం.) = సంతోషము, తృప్తి, సంతసము.

తోషః, తోషౌ, తోషాః (అ. పుం.- ప్రథమా)

నాకః (అ. పుం.) = స్వర్గము.

నాకః, నాకౌ, నాకాః (అ. పుం.- ప్రథమా)

దుఃఖమ్ (అ. న.) = బాధ,కష్టము, ఏడుపు.

దుఃఖమ్, దుఃఖే, దుఃఖాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

నిరయః (అ. పుం.) = నరకము.

నిరయః, నిరయౌ, నిరయాః (అ. పుం.- ప్రథమా)

వర్మ (న. న.) = కవచం

వర్మ, వర్మణీ, వర్మాణి (న. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

నిజః (అ. పుం.) = తనది

నిజః (అ. పుం.). నిజా(ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజః, నిజౌ, నిజాః (అ. పుం.- ప్రథమా)

నిజా, నిజే, నిజాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

నిజమ్, నిజే, నిజాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

శృణు (శ్రు-పర-లోట్-మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమ)

పైన టీకలో చూపినట్లు, వాక్యాలలో భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

అథ = ఇక, మరి, తరువాత, ఇకపోతే.

ఏవ = ఏ, మాత్రమే.

దీనిలో సమాసాలు:

నిజకోపః

నిజః చ సః కోపః, నిజకోపః = తన కోపము, నిజకోపః.

నిజశత్రుః

నిజః చ అసౌ శత్రుః, నిజశత్రుః = తన శత్రువు, నిజశత్రుః.

నిజశాంతిః

నిజా చ సా శాంతిః, నిజశాంతిః = తన శాంతి, నిజశాంతిః,

నిజతోషః

నిజః చ తోషః, నిజతోషః = తన తోషము, నిజతోషః.

నిజనాశః

నిజః చ నాశః, నిజనాశః = తన నాశము, నిజనాశః.

నిజదుఃఖమ్

నిజమ్ దుఃఖమ్, నిజదుఃఖమ్ = తన దుఃఖము, నిజదుఃఖమ్.

కొన్ని వివరాలు:

కోపః+నిజ = కోపో నిజ (విసర్గసంధి)

శత్రుః +రక్ష = శత్రూ రక్షా (విసర్గసంధి / రోరి సంధి)

తోషః +నిజ = తోషో నిజ ( విసర్గసంధి )

నాకః + నిజ = నాకో నిజ ( విసర్గసంధి )

నిరయః + ఏవ = నిరయ ఏవ (విసర్గసంధి)

సంస్కృతంలో ఉన్న నిజః అనే విశేషణశబ్దానికీ, మన వాడుక తెలుగులో ఉన్న నిజం అనే శబ్దానికీ తేడా తెలుసుకోవాలి.

నిజః/నిజా/నిజమ్ అంటే, తనది అని అర్థం. నిజదారసుతాః = నిజదారసుతులు = తన ఆలుబిడ్డలు,

నిజగృహం = తన ఇల్లు, నిజవాక్యమ్ = తనమాట.

తెలుగు వాడుకలో నిజం అంటే, సత్యం అని అర్థం. నిజం చెప్పడు= సత్యం చెప్పడు, ఇది నిజం = ఇది సత్యం.

అలాగే, ఈ తెలుగు పద్యంలో శాంతము అని నామవాచకంగా వాడిన మాట నిజానికి సంస్కృతంలో విశేషణశబ్దం. శమః, శాంతిః అనే నామవాచకాలకు మారుగా మనం శాంతమ్ అనే విశేషణాన్ని నామవాచకంగా వాడుతూ ఉంటాము, మన మాటలలోను వ్రాతలలోను కూడ. ఈ భేదాన్ని గమనిస్తే మంచిది.

ఉదా:- "భీమసేనా! శాంతింపఁ గదోయి! మీ యన్న శాంతమునకును, నీ కోపమునకును బ్రదుకలేకున్నారము." అని, తి.వేం. కవులంతటి వాళ్ళు తమ పాండవవిజయములో.

51. స్వగ్రామతాపసతప, స్వస్వ్వపుత్రవిద్యాం , స్వదారసౌందర్యమ్
స్వగృహోత్థౌషధిశక్తిం, శ్లాఘుంతే నైవ కేఽపి శృణు సుమతే

**మూలం:**

**తన యూరి తబిసి తపమునుఁ దన పుత్రుని విద్య పెంపుఁ దన సతి రూపున్,**
**దన పెరటి చెట్టు మందును మనసున వర్ణింపరెట్టి మనుజులు సుమతీ!**

(మనసున అంటే మనసులో అని కాదు, మనఃపూర్వకంగా/కావాలని అని అర్థం చెప్పాలి.)

పదవిభాగం:

స్వ-గ్రామ-తాపస-తపః, స్వ-పుత్ర-విద్యామ్, స్వ-దార-సౌందర్యమ్, స్వ-గృహ-ఉత్థ-ఔషధి-శక్తిమ్, శ్లాఘుంతే, న ఏవ, కే, అపి, శృణు, సుమతే.

**టీక:**

శృణు= విను.

స్వ-గ్రామ-తాపస-తపః = తన సొంత ఊరిలో ఉండే ముని తపస్సును గురించి;

స్వ-పుత్ర-విద్యామ్ = తన కొడుకు చదువును గురించి;

స్వ-దార-సౌందర్యమ్ = తన భార్య అందాన్ని గురించి;

స్వ-గృహ-ఉత్థ-ఓషధి-శక్తిమ్ = తన ఇంటిలో మొలచిన మందు మొక్క ప్రభావం గురించి;

కే, అపి, న, ఏవ, శ్లాఘుంతే = ఎవరు గూడ పొగడుకోనే పొగడుకోరు. (అలా పొగడటం మంచిది కాదు అని, వాటికి పెద్దగా విలువ ఈయరు అని కూడ, భావం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

గ్రామః (అ. పుం.) = ఊరు, పల్లె.

గ్రామః. గ్రామౌ, గ్రామాః (అ. పుం. – ప్రథమా)

గ్రామస్య, గ్రామయోః, గ్రామాణామ్ (షష్ఠీ)

తాపసః (అ. పుం.) = ముని, తబిసి.

తాపసః, తాపసౌ, తాపసాః (అ. పుం. – ప్రథమా)

తాపసస్య, తాపసయోః, తాపసానామ్ (అ. పుం. – షష్ఠీ)

తపః (స.న.) = తపస్సు.

తపః, తపసీ, తపాంసి (స. న. – ప్రథమా, ద్వితీయా)

పుత్రః (అ. పుం.) = కొడుకు,

పుత్రః, పుత్రౌ, పుత్రాః (అ. పుం. – ప్రథమా)

పుత్రస్య, పుత్రయోః, పుత్రాణామ్ (అ. పుం. – షష్ఠీ)

విద్యా (ఆ. స్త్రీ.) = చదువు.

విద్యా, విద్యే, విద్యాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

విద్యామ్, విద్యే, విద్యాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

దారాః (అ. పుం.) =భార్య (ఇది పుంలింగ బహువచనంలోనే ఉంటుంది. దారా అని ఆకారాంతస్త్రీలింగంకూడ ఉన్నదని నిఘంటువు.)

దారాః (అ. పుం.- ప్రథమా-బహు)

దారాణామ్ (అ. పుం. – షష్ఠీ- బహు)

సౌందర్యమ్ (అ. న.) = అందము, చక్కదనము.

సౌందర్యమ్, సౌందర్యే, సౌందర్యాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

గృహమ్ (అ. న.) = ఇల్లు (దీనికి, గృహాః అనే నిత్యబహువచనానికి, భార్య అని కూడ అర్థం.)

గృహమ్, గృహే, గృహాణి (అ. న. - ప్రథమా, ద్వితీయా)

గృహస్య, గృహయోః, గృహాణామ్ (అ. న. - షష్ఠీ)

గృహే, గృహయోః, గృహేషు (అ. న. – సప్తమీ)

ఓషధిః (ఇ. స్త్రీ.) = మూలిక, మందు మొక్క.( ఓషధీ అని ఈ. స్త్రీ. కూడ ఉన్నది.)

ఓషధిః, ఓషధీ, ఓషధయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

ఓషధ్యాః, ఓషధ్యోః, ఓషధీనామ్ (ఈ. స్త్రీ. – షష్ఠీ)

శక్తిః (ఇ. స్త్రీ.) = శక్తి, ప్రభావము, సామర్థ్యము, బలిమి, పనితనము.

శక్తిః,శక్తీ,శక్తయః (ఇ.స్త్రీ.-ప్రథమా)

శక్తిమ్,శక్తీ,శక్తీః ( ఇ.స్త్రీ.-ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

స్వః (అ. పుం.) = తనది

స్వః (అ. పుం.), స్వా (ఆ. స్త్రీ.), స్వమ్ (అ. న.)

స్వః, స్వౌ, స్వాః (అ. పుం.- ప్రథమా)

ఉత్థః (అ. పుం.) = మొలచినది , పుట్టినది.

ఉత్థః (అ. పుం.). ఉత్థా (ఆ. స్త్రీ.), ఉత్థమ్ (అ. న.)

ఉత్థా, ఉత్థే, ఉత్థాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

కః (మ. పుం. కిం శబ్దః) = ఎవడు

కః, కౌ, కే (మ. పుం. కిం శబ్దః - ప్రథమా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

శ్లాఘంతే (శ్లాఘ - లట్-ఆత్మ-ప్రథమపురుష)

శ్లాఘతే, శ్లాఘేతే, శ్లాఘంతే (లట్-ప్రథమపురుష)

శృణు (శ్రు - లోట్-పర- మధ్యమపురుష )

**శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్ - మధ్యమపురుష)**

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**న = కాదు**

**ఏవ = మాత్రమే**

**అపి = కూడ, ఐన,**

**<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:**

**స్వ-గ్రామ-తాపస-తపః**

**స్వః చ సః గ్రామః, స్వగ్రామః = తనదైన గ్రామము, స్వగ్రామః.**

**స్వగ్రామస్య తాపసః, స్వగ్రామతాపసః = స్వగ్రామముయొక్క తాపసుడు, స్వగ్రామతాపసః.**

**స్వగ్రామతాపసస్య తపః, స్వగ్రామతాపసతపః = స్వగ్రామతాపసునియొక్క తపస్సు, స్వగ్రామతాపసతపః.**

**స్వపుత్రవిద్యా**

**స్వః చ పుత్రః, స్వపుత్రః = తనవాడైన పుత్రుడు, స్వపుత్రః.**

**స్వపుత్రస్య విద్యా, స్వపుత్రవిద్యా = స్వపుత్రుని విద్య, స్వపుత్రవిద్యా.**

**స్వ-దార-సౌందర్యమ్**

**స్వాః చ దారాః, స్వదారాః = తనదైన దార, స్వదారాః.**

**స్వదారాణమ్ సౌందర్యమ్, స్వదారసౌందర్యమ్ = స్వదార యొక్క సౌందర్యం, స్వదారసౌందర్యమ్.**

**స్వ-గృహ-ఉత్థౌషధిశక్తిః**

**స్వం చ తత్ గృహమ్, స్వగృహమ్ = తనదైన గృహం, స్వగృహమ్.**

**స్వగృహే ఉత్థా, స్వగృహోత్థా = స్వగృహమునందు ఉత్థ, స్వగృహోత్థా.**

**స్వగృహోత్థా చ సా ఓషధిః, స్వగృహోత్థౌషధిః = స్వగృహోత్థ ఐన ఓషధి, స్వగృహోత్థౌషధిః.**

స్వగృహోత్థౌషధ్యాః శక్తిః, స్వగృహోత్థౌషధిశక్తిః = స్వగృహోత్థౌషధియొక్క శక్తి, స్వగృహోత్థౌషధిశక్తి.

<u>కొన్ని వివరాలు</u>:

తపః + స్వ = తపస్స్వ (విసర్గసంధి). తపః స్వ అని కూడ ఉండవచ్చు.

గృహ+ఉత్థ = గృహోత్థ (గుణం)

ఉత్థ+ఓషధి = ఉత్థౌషధి (వృద్ధి)

కే+అపి = కేపి, కేఽపి (విసర్గసంధి – పూర్వరూపం)

సుందరస్య భావః/లక్షణమ్, సౌందర్యమ్.

ఓషధ్యాః జాతమ్ , ఔషధమ్ = ఓషధివలన పుట్టినది, ఔషధమ్.

52. నిజసంపదింద్రభోగో, నిజదైన్యం సర్వ(స్వర్గ)లోకదారిద్ర్యమ్,
నిజమృత్యు ర్జగదంతో, రంభైవ నిజప్రియాంగనా సుమతే!

**మూలం:**

**తన కలిమి యింద్రభోగము, తన లేమియ సర్వ(స్వర్గ) లోకదారిద్ర్యంబున్, దన చావు జగత్ప్రళయము, తను వలచిన యదియె రంభ తథ్యము సుమతీ!**

**(ఇది కూడ 50 వ పద్యంలాంటిదే.)**

<u>పదవిభాగం</u>:

నిజ-సంపత్, ఇంద్ర-భోగః, నిజ-దైన్యమ్, సర్వ-లోక-దారిద్ర్యమ్, నిజ-మృత్యుః, జగత్-అంతః, రంభా, ఏవ, నిజ+ప్రియా, అంగనా, సుమతే.

**టీక:**

నిజ-సంపత్, ఇంద్ర-భోగః = తన సంపద ఇంద్రవైభవం. (ఇంద్రవిభవః అంటే మెరుగు.); నిజ-దైన్యమ్, సర్వ-లోక-దారిద్ర్యమ్ = తన దారిద్ర్యం అన్ని లోకాల దారిద్ర్యం.

( కొన్ని చోట్ల మూలంలో 'సర్వలోకదారిద్ర్యంబుస్' అని, కొన్ని చోట్ల 'స్వర్గలోక దారిద్ర్యంబుస్' అని ఉంది. నేను మొదటి పక్షాన్ని అనుసరించాను. రెండవ పక్షం ప్రకారం అనువాదం,'...స్వర్గలోక...' ఔతుంది. స్వర్గలోకం అన్నా దేవలోకం అన్నా స్వర్గం అనే.)

నిజ-మృత్యుః, జగత్-అంతః = తన చావు, లోకానికే నాశనం.;

నిజ-ప్రియా, అంగనా, రంభా, ఏవ = తనకు ఇష్టమైన స్త్రీ, సాక్షాత్ రంభయే.

దీనిలో నామవాచకాలు:

సంపత్ (ద. స్త్రీ.) = సంపద, కలిమి

సంపత్, సంపదౌ, సంపదః (ద. స్త్రీ. – ప్రథమా)

ఇంద్రః (అ. పుం.) = ఇంద్రుడు

ఇంద్రః, ఇంద్రౌ, ఇంద్రాః (అ. పుం. – ప్రథమా)

ఇంద్రస్య, ఇంద్రయోః, ఇంద్రాణామ్ (అ. పుం.- షష్ఠీ)

భోగః (అ. పుం.) = అనుభవము, వైభవము

భోగః, భోగౌ, భోగాః (అ. పుం. – ప్రథమా)

విభవః (అ. పుం.) = సంపద, వైభవము

విభవః, విభవౌ, విభవాః (అ. పుం.- ప్రథమా)

దైన్యమ్ (అ. న.) = దారిద్ర్యము, లేమి.

దైన్యమ్, దైన్యే, దైన్యాని (అ. న. – ప్రథమా)

స్వర్గః (అ. పుం.) = స్వర్గము, దేవలోకము.

స్వర్గః, స్వర్గౌ, స్వర్గాః (అ. పుం. – ప్రథమా)

లోకః (అ. పు.) = లోకము.( జనుడు అని కూడ అర్థం.)

లోకః, లోకౌ, లోకాః (అ. పుం. – ప్రథమా)

లోకస్య, లోకయోః, లోకానామ్ (షష్ఠీ)

దారిద్ర్యమ్ (అ, న.) = దరిద్రత్వము, లేమి.

దారిద్ర్యమ్, దారిద్ర్యే, దారిద్ర్యాణి (అ. న. – ప్రథమా)

మృత్యుః (ఉ. పుం.) = మరణము, చావు

మృత్యుః, మృత్యూ, మృత్యవః (ఉ. పుం. -ప్రథమా)

జగత్ (త్. న.) = లోకము. (జగతీ అని ఈ. స్త్రీ. కూడ)

జగత్, జగతీ, జగంతి (త. న. – ప్రథమా)

జగతః, జగతోః, జగతామ్ (త. న. – షష్ఠీ)

అంతః (అ. పు.) = చివర, అంతము, నాశము.

అంతః, అంతౌ, అంతాః (అ. పుం. – ప్రథమా)

రంభా (ఆ. స్త్రీ.) = రంభా. ఒక అప్సర.

రంభా, రంభే, రంభాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

అంగనా (ఆ. స్త్రీ.) = స్త్రీ.

అంగనా, అంగనే, అంగనాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

నిజః (అ. పుం.) = తనది

నిజః (అ. పుం.), నిజా (ఆ. స్త్రీ.). నిజమ్ (అ. న.)

నిజా, నిజే, నిజాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

ప్రియా (ఆ. స్త్రీ.) = ఇష్టమైనది

ప్రియః (అ. పుం.). ప్రియా (ఆ. స్త్రీ.), ప్రియమ్ (అ. న.)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు. స్వశబ్దాన్ని తనది అనే అర్థంలో విశేషణంగా వాడాము.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

భావ్యతే(భూ-భావే-ఆత్మ- లట్. ఈ భూ ధాతువు, భూ అవకల్పనే అని, చురాదులలోనిది.)

భావ్యతే, భావ్యేతే, భావ్యంతే (లట్-ప్రథమపురుష)

**దీనిలో అవ్యయాలు:**

**ఏవ = ఏ, మాత్రమే.**

**ఇతి = అని, ఈ విధంగా.**

**దీనిలో సమాసాలు:**

**నిజ-సంపత్**

**నిజా చ సా సంపత్, నిజసంపత్ = నిజ ఐన (తనదైన) సంపత్, నిజసంపత్.**

**ఇంద్ర-భోగః**

**ఇంద్రస్య భోగః, ఇంద్రభోగః = ఇంద్రునియొక్క భోగము, ఇంద్రభోగః**

**ఇంద్ర-విభవః**

**ఇంద్రస్య విభవః, ఇంద్రస్య విభవః = ఇంద్రునియొక్క విభవము, ఇంద్రవిభవః.**

**నిజ-దైన్యమ్**

**నిజం చ తత్  దైన్యమ్, నిజదైన్యమ్ = నిజం(తనది) ఐన దైన్యము, నిజదైన్యమ్.**

**సర్వ-లోక-దారిద్ర్యమ్**

**సర్వే చ లోకాః, సర్వలోకాః = అన్ని లోకాలు, సర్వలోకాః.**

**సర్వలోకానామ్ దారిద్ర్యమ్, సర్వలోకదారిద్ర్యమ్ = సర్వలోకముల దారిద్ర్యము, సర్వలోకదారిద్ర్యమ్.**

**స్వర్గ-లోక-దారిద్ర్యమ్**

**స్వర్గః ఇతి లోకః, స్వర్గలోకః = స్వర్గం అనే లోకం, స్వర్గలోకః.**

**స్వర్గలోకస్య దారిద్ర్యమ్, స్వర్గలోకదారిద్ర్యమ్ = స్వర్గలోకంయొక్క దారిద్ర్యము, స్వర్గలోకదారిద్ర్యమ్.**

**నిజ-మృత్యుః**

**నిజః చ అసౌ మృత్యుః, నిజమృత్యుః = తనదైన మృత్యువు, నిజమృత్యుః.**

**జగదంతః**

జగతామ్ అంతః, జగదంతః = జగత్తులయొక్క అంతము, జగదంతః.

స్వా చ సా ఇష్టా చ, స్వేష్టా = తనదైన ఇష్ట, స్వేష్ట.

నిజ-ప్రియా=నిజప్రియా

నిజా చ సా ప్రియా, నిజప్రియా = తనదైన ప్రియ, నిజప్రియ.

కొన్ని వివరాలు:

సంపత్+ఇంద్ర = సంపదింద్ర (జశ్త్వం)

భోగః + నిజ = భోగో నిజ (విసర్గసంధి)

మృత్యుః + జగత్ = మృత్యుర్జగత్ (విసర్గసంధి)

జగత్+అంతః = జగదంతః (జశ్త్వం)

స్వా+ఇష్టా = స్వేష్టా (గుణం)

రంభా+ ఇతి = రంభేతి (గుణం)

రంభా+ఏవ = రంభైవ (వృద్ధి)

ప్రియా+అంగనా = ప్రియాంగనా (సవర్ణదీర్ఘం)

53. యత్ర జనా నాత్మీయా, యత్ర వివాదశ్చ, యత్ర న ప్రణయః
యత్ర భయం శంకా వా, తత్ర సుధీ ర్నైవ వసతు శృణు సుమతే

మూలం:

తనవారు లేని చోటను౾ జనవించుక లేనిచోట జగడము చోటన్
అనుమానమైనచోటను మనుజునకును నిలువఁదగదు మహిలో సుమతీ!

పదవిభాగం:

యత్ర, జనాః, న, ఆత్మీయాః, యత్ర, వివాదః, చ, యత్ర, న, ప్రణయః, యత్ర, భయం, శంకా, వా, తత్ర, సుధీః, న, ఏవ, వసతు, శృణు, సుమతే.

టీక:

యత్ర, ఆత్మీయాః, జనాః, న, తత్ర = ఎక్కడ తనవాళ్ళైన జనం లేరో అక్కడ, ;

యత్ర, వివాదః, చ, తత్ర = ఎక్కడ తగాదా ఔతుందో అక్కడ;

యత్ర, న, ప్రణయః, తత్ర = ఎక్కడ ఆదరం ఉండదో అక్కడ;

యత్ర, భయం, శంకా,వా, తత్ర =ఎక్కడ భయం గాని అనుమానం గాని ఉంటుందో అక్కడ;

సుధీః, న, ఏవ, వసతు = పండితుడు (బుద్ధిమంతుడు) నివసించనే కూడదు.

దీనిలో నామవాచకాలు:

జనః (అ. పుం.) = పురుషుడు,మనిషి.

జనః, జనౌ, జనాః (అ. పుం. –ప్రథమా)

వివాదః (అ. పుం.)= వాదు, తగాయిదా

వివాదః, వివాదౌ, వివాదాః (అ. పుం. – ప్రథమా)

ప్రణయః (అ. పుం.) = స్నేహము, చనవు.

ప్రణయః, ప్రణయౌ, ప్రణయాః (అ. పుం. – ప్రథమా)

భయమ్ (అ. న.) = భీతి, వెరపు, ఆపద

భయమ్, భయే, భయాని (అ. న. – ప్రథమా)

శంకా (ఆ. స్త్రీ.) = జంకు, ప్రాణభయం.

శంకా, శంకే, శంకాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

సుధీః (ఈ. పుం.) = బుద్ధిమంతుడు.

సుధీః, సుధియౌ, సుధియః (ఈ. పుం. ప్రథమా)

దీనిలో విశేషణాలు:

ఆత్మీయః (అ. పుం.) = తనది

ఆత్మీయః (అ. పుం.), ఆత్మీయా(ఆ. స్త్రీ.), ఆత్మీయమ్ (అ. న.)

ఆత్మీయః, ఆత్మీయౌ, ఆత్మీయాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

వసతు (వస-పర-లోట్-ప్రథమపురుష)

వసతు/వసతాత్, వసతమ్, వసంతు (లోట్- ప్రథమపురుష)

శృణు (శ్రు-పర-లోట్-మధ్యమపురుష)

శృణు/శృణుతాత్, శృణుతమ్, శృణుత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

యత్ర = ఎక్కడైతే

న = లేదు, లేరు

చ = కూడ

వా = ఐన,కాని

ఏవ = ఏ, మాత్రము

న+ఏవ = నైవ = లేనే లేదు, వద్దనే వద్దు.

దీనిలో సమాసాలు:

సుధీః = పండితుడు, బుద్ధిమంతుడు

సుష్ఠు ధీః యస్య సః, సుధీః = మంచి బుద్ధి ఎవనికో వాడు, సుధీః.

కొన్ని వివరాలు:

జనాః + న = జనా న (విసర్గసంధి.)

న+ఆత్మీయాః = నాత్మీయాః ( సవ్రణదీర్ఘం)

ఆత్మీయాః + యత్ర = ఆత్మీయా యత్ర ( విసర్గసంధి)

వివాదః + చ =వివాదశ్చ (విసర్గసంధి)

సుధీః + న = సుధీర్న (విసర్గసంధి)

న+ఏవ = నైవ (వృద్ధి)

ఇక్కడ వచ్చిన ఈకారాంతపుంలింగ సుధీశబ్దం విశేషశబ్దం. కనుక, అన్నిరూపాలు చూడండి. (సుధీః = పండితుడు, మంచి బుద్ధిగలవాడు)

సుధీః, సుధియౌ, సుధియః (ప్రథమా)

హే సుధీః, హేసుధియౌ, హే సుధియః (సంబోధన ప్రథమా)

సుధియమ్, సుధియౌ, సుధియః (ద్వితీయా)

సుధియా, సుధీభ్యామ్, సుధీభిః (తృతీయా)

సుధియే, సుధీభ్యామ్, సుధీభ్యః (చతుర్థీ)

సుధియః, సుధీభ్యామ్, సుధీభ్యః (పంచమీ)

సుధియః, సుధియోః, సుధియామ్ (షష్ఠీ)

సుధియి, సుధియోః, సుధీషు (సప్తమీ)

54. వీటీరసదూరముఖమ్, రిపుమైత్రీజాతభీతివికలమతిః
(గాత్రమకాంతాకుచాగ్ర సంఘృష్టమ్),
నీరజరహితతటాకో, విధుహీనవిభావరీ వృథా సుమతీ

**మూలం:**

**తమలము వేయని నోరును, విమతులతోఁ జెలిమి చేసి వెతబడు తెలివిన్**
**(రమణుల చనుమొనలమీద రాయని మేనున్)**
**గమలములు లేని కొలకును, హిమధాముడు లేని రాత్రి హీనము సుమతీ!**

**పదవిభాగం:**

**వీటీ-రస-దూర-ముఖమ్, రిపు-మైత్రీ-జాత-భీతి-వికల-మతిః, (గాత్రమ్, అ-కాంతా-కుచ-అగ్ర-సంఘృష్టమ్) నీరజ-రహిత-తటాకః, విధు-హీన-విభావరీ, వృథా, సుమతే.**

**టీక:**

**వీటీ-రస-దూర-ముఖమ్ = తాంబూలపు రుచి ఎరుగని నోరు;**

(మూలంలో రెండవ పాదం ‘రమణుల చనుమొనల మీద రాయని మేనుస్’ అని ఒకచోట ఉంది. ఇది నాకు సరైనదని అనిపించలేదుగాని, దానికి అనువాదం కూడ ప్రక్కన కుండలిలో ఇచ్చాను. దానికి అర్థం :- అ-కాంతా=కుచ-అగ్ర-సంఘృష్టమ్, గాత్రమ్ = స్త్రీల వక్షోజాల కొనలతో రాపిడి పడని శరీరం)

రిపు-మైత్రీ-జాత-భీత-వికల-మతిః = శత్రువులతో స్నేహం (చేసి, దాని) వలన వచ్చిపడ్డ భయంతో కలవరపడ్డ బుద్ధి;

నీరజ-రహిత-తటాకః = తామరలు లేని చెరువు;

విధు-హీన-విభావరీ = చంద్రుడు లేని రాత్రి;

వృథా = వ్యర్థం.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

వీటీ (ఈ. స్త్రీ.) = తాంబూలము, తమలము

వీటీ, వీట్యౌ, వీట్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

వీట్యాః, వీట్యోః, వీటీనామ్ (ఈ. స్త్రీ. – షష్ఠీ)

రసః (అ. పుం.) = రుచి (దీనికి చాల అర్థాలున్నవి.)

రసః, రసౌ, రసాః (అ. పుం.)

రసస్య, రసయోః, రసానామ్ (షష్ఠీ)

ముఖమ్ (అ. న.) = మొగము

ముఖమ్, ముఖే, ముఖాని (అ. న. –ప్రథమా, ద్వితీయా)

రిపుః (ఉ. పుం) = శత్రువు, పగవాడు

రిపుః, రిపూ, రిపవః (ఉ. పుం. –ప్రథమా)

రిపుణా, రిపుభ్యామ్, రిపుభిః (ఉ. పుం. – తృతీయా)

మైత్రీ (ఈ. స్త్రీ.) = స్నిగ్ధత, చెలిమి

మైత్రీ. మైత్ర్యౌ, మైత్ర్యః (ఈ. స్త్రీ. –ప్రథమా)

మైత్ర్యాః, మైత్రీభ్యామ్, మైత్రీభ్యః (ఈ. స్త్రీ. – పంచమీ)

భీతిః (ఇ. స్త్రీ.)= భయము

భీతిః, భీతీ, భీతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

భీత్యాః, భీతిభ్యామ్, భీతిభ్యః (ఇ. స్త్రీ. – పంచమీ)

మతిః (ఇ. స్త్రీ.)= బుద్ధి, మనసు.

మతిః, మతీ, మతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

గాత్రమ్ (అ. న.) = శరీరము, మేను

గాత్రమ్, గాత్రే, గాత్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కాంతా (ఆ. స్త్రీ.) = స్త్రీ (ఇది అన్యత్ర విశేషణం - కాంతః, కాంతా, కాంతమ్.)

కాంతా, కాంతే, కాంతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

కాంతాయాః, కాంతయోః, కాంతానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

కుచః (అ. పుం.) = స్తనము

కుచః, కుచౌ, కచాః (అ. పుం. - ప్రథమా)

కుచస్య, కుచయోః, కుచానామ్ (అ. పుం. – షష్ఠీ)

అగ్రమ్ (అ. న.) = కొన, మొన, చివర.

అగ్రమ్, అగ్రే, అగ్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అగ్రేణ, అగ్రాభ్యామ్, అగ్రైః (అ. న. – తృతీయా)

నీరజమ్ (అ. న.) = తామరపూవు

నీరజమ్, నీరజే, నీరజాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

నీరజేన, నీరజాభ్యామ్, నీరజైః (అ. న. – తృతీయా)

తటాకమ్ (అ. న.) = చెరువు.

(తడాగమ్, తటాకమ్, తటాకః,తడాగః అని రూపాలు.. )

తటాకః, తటాకౌ, తటాకాః (అ. పుం.- ప్రథమా)

**తటాకమ్, తటాకే, తటాకాని (అ. న. – ప్రథమా)**

**విధుః (ఉ. పుం.) = చంద్రుడు**

**విధుః, విధూ, విధవః (ఉ. పుం. – ప్రథమా)**

**విధునా, విధుభ్యామ్, విధుభిః (ఉ. పుం. – తృతీయా)**

**విభావరీ (ఈ. స్త్రీ.)= రాత్రి**

**విభావరీ, విభావర్యౌ, విభావర్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

**దీనిలో విశేషణాలు:**

**దూరమ్ (అ. న.) = దూరమైనది, దూరముగా ఉన్నది.**

**దూరః (అ. పుం.), దూరా (ఆ. స్త్రీ.), దూరమ్(అ. న.)**

**దూరమ్, దూరే, దూరాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**జాతా (ఆ. స్త్రీ.) = పుట్టినది**

**జాతః (అ. పుం.). జాతా (ఆ. స్త్రీ.), జాతమ్ (అ. న.)**

**జాతా, జాతే, జాతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)**

**జాతః(అ. పుం.), జాతా (ఆ. స్త్రీ.), జాతమ్ (అ. న.)**

**వికలా (ఆ. స్త్రీ.) = కలతపడ్డది.**

**వికలః (అ. పుం.), వికలా (ఆ. స్త్రీ.), వికలమ్ (అ. న.)**

**వికలా, వికలే, వికలాః (ఆ. స్త్రీ. – ప్రథమా)**

**సంఘృష్టమ్ (అ. న.) = రాచబడినది, రుద్దబడినది.**

**సంఘృష్టః(అ. పుం.), సంఘృష్టా, సంఘృష్టమ్(అ. న.)**

**సంఘృష్టమ్, సంఘృష్టే, సంఘృష్టాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**రహితమ్ (అ. న.) = (ఒకానొక వస్తువు) లేనిది**

**రహితః (అ. పుం), రహితా(ఆ. స్త్రీ.), రహితమ్ (అ. న.)**

**రహితమ్, రహితే, రహితాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

హీనా (ఆ, స్త్రీ.) = (ఒకానొక వస్తువు) లేనిది/ తగ్గినది

హీనః (అ. పుం.) , హీనా (ఆ. స్త్రీ.), హీనమ్ (అ. న.)

హీనా, హీనే, హీనాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

లేవు. భవతి=ఔతుంది,  అని అధ్యాహారం చేసుకోవాలి.

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

వృథా = వ్యర్థము, వట్టిది, లేనిది, నిరుపయోగము.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

వీటీరసదూరముఖమ్

వీట్యాః రసః, వీటీరసః = వీటియొక్క రసము, వీటీరసః.

వీటీరసస్య దూరమ్, వీటీరసదూరమ్ = వీటీరసానికి దూరమైనది, వీటీరసదూరమ్.

వీటీరసదూరం చ తత్ ముఖమ్, వీటీరసదూరముఖమ్ = వీటీరసదూరమైన ముఖము, వీటీరసదూరముఖమ్.

రిపుమైత్రీజాతభీతివికలమతిః

రిపుభిః మైత్రీ, రిపుమైత్రీ = రిపులతో మైత్రి, రిపుమైత్రీ.

రిపుమైత్ర్యాః జాతా, రిపుమైత్రీజాతా = రిపుమైత్రివలన పుట్టినది, రిపుమైత్రీజాతా.

రిపుమైత్రీజాతా చ సా భీతిః, రిపుమైత్రీజాతభీతిః = రిపుమైత్రీజాత ఐన భీతి, రిపుమైత్రీజాతభీతిః.

రిపుమైత్రీజాతభీత్యాః వికలా, రిపుమైత్రీజాతభీతివికలా = రిపుమైత్రీజాతభీతివలన వికల ఐనది, రిపుమైత్రీజాతభీతివికలా.

రిపుమైత్రీజాతభీతివికలా చ సా మతిః, రిపుమైత్రీజాతభీతివికలమతిః = రిపుమైత్రీజాత భీతివికల ఐన మతి, రిపుమైత్రీజాతభీతివికలమతిః.

అకాంతాకుచాగ్రసంఘృష్టమ్

కాంతాయాః  కుచః, కాంతాకుచః = కాంతయొక్కకుచము, కాంతాకుచః.

కాంతాకుచస్య అగ్రమ్, కాంతాకుచాగ్రమ్ = కాంతాకుచముయొక్క అగ్రము, కాంతాకుచాగ్రమ్.

కాంతాకుచాగ్రైః సంఘృష్టమ్, కాంతాకుచాగ్రసంఘృష్టమ్ = కాంతాకుచాగ్రములచేత సంఘృష్టమైనది, కాంతాకుచాగ్రసంఘృష్టమ్.

కాంతాకుచాగ్రసంఘృష్టమ్ న భవతి ఇతి, అకాంతాకుచాగ్రసంఘృష్టమ్ = కాంతాకుచాగ్రసంఘృష్టం కానిది, అకాంతాకుచాగ్రసంఘృష్టమ్.

నీరజరహితతటాకః

నీరజైః రహితః, నీరజరహితః = నీరజములచేత రహితము, నీరజరహితః.

నీరజరహితః చ సః తటాకః, నీరజరహితతటాకః = నీరజరహితమైన తటాకము, నీరజరహితతటాకః.

విధుహీనవిభావరీ

విధునా హీనా, విధుహీనా = విధువుచేత హీన ఐనది (విధువు లేనిది), విధుహీనా

విధుహీనా చ సా విభావరీ, విధుహీనవిభావరీ = విధుహీన ఐన విభావరి, విధుహీనవిభావరీ.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

తటాకః + విధు = తటాకో విధు (విసర్గసంధి)

కుచ+అగ్ర =కుచాగ్ర = సవర్ణదీర్ఘం

వికలా లో వి, సంఘృష్టమ్ లో సం, ఉపసర్గలు.

'అకాంతా...' లో అ అన్నది, న అనే అవ్యయానికి మారురూపం.

55. శిరసి విషమస్తి ఫణినః, పుచ్ఛే విష మస్తి వృశ్చికస్య పరమ్ ,

శిరసీతి న, పుచ్ఛ ఇతి న, కుజనస్యాపదశిఖం విషం సుమతే!

**మూలం:**

**తలనుండు విషము ఫణికిని వెలయంగాఁ దోకనుండు వృశ్చికమునకున్**

**దల తోక యనక యుండును ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!**

**పదవిభాగం:**

**శిరసి, విషమ్, అస్తి, ఫణినః, పుచ్ఛే, విషమ్, అస్తి, వృశ్చికస్య, పరమ్, శిరసి, ఇతి, న, పుచ్ఛే, ఇతి, న, కుజనస్య, ఆపదశిఖం, విషం, (అస్తి) సుమతే.**

**టీక:**

**ఫణినః,విషమ్, శిరసి, పరమ్, అస్తి= పాముకు విషం, తలలో మాత్రమే ఉంటుంది.;**

**వృశ్చికస్య, విషమ్, పరమ్, పుచ్ఛే, అస్తి = తేలుకు విషం, తోకలో మాత్రమే ఉంటుంది.;**

**ఖలస్య, విషమ్ = చెడ్డవాడికి విషం;**

**శిరసి, ఇతి, న, పుచ్ఛే, ఇతి, న = తలలో అని కాదు, తోకలో అని కాదు;**

**ఆపదశిఖమ్ (అస్తి) = పాదాలనుండి జుట్టు దాక అంతా ఉంటుంది.**

**దీనిలో నామవాచకాలు:**

**శిరః (స. న)= తల**

**శిరః, శిరసీ, శిరాంసి (స. న. – ప్రథమా)**

**శిరసి, శిరసోః, శిరస్సు (స. న. – సప్తమీ)**

**విషమ్ (అ. న.)= విషము.**

**విషమ్, విషే, విషాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**ఫణీ (న. పుం.) = పాము**

**ఫణీ, ఫణినౌ, ఫణినః (న. పుం. – ప్రథమా)**

**ఫణినః, ఫణినోః, ఫణినామ్ (న. పుం. – షష్ఠీ)**

పుచ్ఛమ్ (అ. న.) = తోక

పుచ్ఛమ్, పుచ్ఛే, పుచ్ఛాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

పుచ్ఛే, పుచ్ఛయోః, పుచ్ఛేషు (అ. న. – సప్తమీ)

వృశ్చికః (అ. పుం.) = తేలు

వృశ్చికః, వృశ్చికౌ, వృశ్చికాః (అ. పుం. – ప్రథమా)

వృశ్చికస్య, వృశ్చికయోః, వృశ్చికానామ్ (అ. పుం. – షష్ఠీ)

కుజనః (అ. పుం.) = చెడ్డవాడు.

కుజనః, కుజనౌ, కుజనాః (అ. పుం. – ప్రథమా)

కుజనే, కుజనయోః, కుజనేషు (అ. పుం. – సప్తమీ)

పదమ్ (అ. న.) = పాదము, అడుగు

పదమ్, పదే, పదాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

పదాత్, పదాభ్యామ్, పదేభ్యః (అ. న. – పంచమీ)

శిఖా (ఆ. స్త్రీ.) = సిగ. జుట్టు.

శిఖా, శిఖే, శిఖాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

శిఖాయాః, శిఖయోః, శిఖానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

దీనిలో విశేషణాలు:

లేవు .

కుజనః లో కు అనేది, కుత్సితః అనే విశేషణానికి సంక్షిప్తరూపం.

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

అస్తి (అస-పర-లట్-ప్రథమపురుష)

అస్తి, స్తః, సంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

పరమ్ = కేవలము, మాత్రము.

దీనిలో సమాసాలు:

కుజనః

కుత్సితః అసౌ జనః, కుజనః = కుత్సితుడైన జనుడు, కుజనః.

ఆపదశిఖమ్

పదాత్ ఆరభ్య శిఖాయాః పర్యంతమ్, ఆపదశిఖమ్ = పదంనుండి శిఖవరకు, ఆపదశిఖం.

కొన్ని వివరాలు:

శిరసి + ఇతి = శిరసీతి (సవర్ణదీర్ఘం)

పుచ్ఛే + ఇతి = పుచ్ఛ ఇతి (అయవాదేశం, యవలోపం, పూర్వరూపం)

బాలః+ఇతి = బాల ఇతి, బాలే+ఇతి = బాల ఇతి. ఇలా రెండు సంధులు ఒకే రూపాన్ని ఇచ్చినపుడు సందర్భాన్నిపట్టి పదవిభాగాన్ని అర్థం చేసుకోవాలి.

కుజనస్య + ఆపద = కుజనస్యాపద (సవర్ణదీర్ఘం)

పైన ఆపదశిఖమ్ అనే సమాసం చూసాం గదా! ఇలాంటి సమాసాలు - మనం సాధారణంగా వినేవి - ఆపాదమస్తకం, ఆసేతుహిమాచలం, ఆబాలగోపాలం, ఆమూలాగ్రం.

56. పురుషప్రమాణవిత్తే దత్తేఽపి న సత్యమస్తి వేశ్యాయాః,
తామాత్మనైవ శపథం కుర్వాణా మపి న విశ్వసిహి సుమతే

**మూలం**

తల వొడుగు ధనముఁ బోసిన వెలయాలికి నిజము లేదు వివరింపంగాఁ,

దలఁ దడవి బాసఁ జేసిన వెలయాలిని నమ్మరాదు వినురా సుమతీ!

పదవిభాగం:

పురుష-ప్రమాణ-విత్తే, దత్తే, అపి, న, సత్యమ్, అస్తి, వేశ్యాయాః, తామ్, ఆత్మనా, ఏవ, శపథమ్, కుర్వాణామ్, అపి, న, విశ్వసిహి, సుమతే.

టీక:

పురుష-ప్రమాణ-విత్తే, దత్తే, అపి = నిలువెత్తు ధనం ఇచ్చినప్పటికీ,

(పురుషః=మనిషి, ప్రమాణమ్=కొలత. పురుషప్రమాణం అంటే ఒక మనిషి ఎంత ఎత్తు ఉంటాడో అంత ఎత్తు అని అర్థం.);

వేశ్యాయాః, సత్యమ్, న, అస్తి = వేశ్యకు నిజం అనేది ఉండదు.;

ఆత్మనా, ఏవ, శపథమ్, కుర్వాణామ్, అపి = సాక్షాత్తు తన మీదనే ఒట్టు పెట్టుకొంటున్నప్పటికీ;

తామ్, న, విశ్వసిహి = ఆమెను (వేశ్యను ) నమ్మకు.

(వేశ్యల స్వభావం మీద ఆ నాటి సమాజపు భావన ఇది.)

దీనిలో నామవాచకాలు:

పురుషః (అ. పుం.) = మనిషి

పురుషః, పురుషౌ, పురుషాః (అ. పుం. – ప్రథమా)

పురుషస్య, పురుషయోః, పురుషాణామ్ (అ. పుం. – షష్ఠీ)

ప్రమాణమ్ (అ. న.) = కొలత, పొడవు.

ప్రమాణమ్, ప్రమాణే, ప్రమాణాని (అ. న. - ప్రథమా, ద్వితీయా)

విత్తమ్ (అ. న.) = ధనం,డబ్బు.

విత్తమ్, విత్తే, విత్తాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సత్యమ్ (అ. న.) = నిజము, నిక్కము.

సత్యమ్, సత్యే, సత్యాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

వేశ్యా (ఆ. స్త్రీ.) = పడుపు వెలది

వేశ్యాయాః, వేశ్యయోః. వేశ్యానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

ఆత్మా (న. పుం.) = తాను

ఆత్మా, ఆత్మానౌ, ఆత్మానః (న. పుం. - ప్రథమ)

ఆత్మనా, ఆత్మభ్యామ్, ఆత్మభిః (న. పుం. – తృతీయా)

శపథః (అ. పుం. )= ఒట్టు

శపథః, శపథౌ, శపథాః (అ. పుం. – ప్రథమా)

శపథమ్, శపథౌ, శపథాన్ (అ. పుం. – ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

దత్తమ్ (అ. పుం.) = ఈయబడినది.

దత్తః (అ. పుం.), దత్తా (ఆ. స్త్రీ.), దత్తమ్ (అ. న.)

దత్తమ్, దత్తే, దత్తాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కుర్వాణా (ఆ. స్త్రీ.) = చేయుచున్నట్టిది

కుర్వాణా, కుర్వాణే, కుర్వాణాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

కుర్వాణామ్, కుర్వాణే, కుర్వాణాః (ఈ. స్త్రీ. – ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

సా (ద. స్త్రీ. తత్ శబ్దః)

సా, తే, తాః (ద. స్త్రీ. – తత్ శబ్దః- ప్రథమా)

తామ్, తే, తాః (ద. స్త్రీ. – తత్ శబ్దః - ద్వితీయా)

ఆత్మా (న. పుం.) = తాను

ఆత్మా, ఆత్మానౌ, ఆత్మానః (న. పుం.- ప్రథమా)

ఆత్మనా, ఆత్మభ్యామ్, ఆత్మభిః (న. పుం.- తృతీయా)

దీనిలో క్రియాపదాలు:

విశ్వసిహి (వి+శ్వస్-పర-లోట్-మధ్యమ)

విశ్వసిహి/విశ్వసితాత్, విశ్వసితమ్, విశ్వసిత (లోట్-మధ్యమపురుష)

అస్తి (అస-పర-లట్-ప్రథమపురుష)

అస్తి, స్తః, సంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = కూడ, ఐనా

న = కాదు, లేదు

ఏవ = ఏ, మాత్రమే

దీనిలో సమాసాలు:

పురుషప్రమాణవిత్తమ్

పురుషస్య ప్రమాణమ్, పురుషప్రమాణమ్ = పురుషుని ప్రమాణము, పురుషప్రమాణమ్ = మనిషి ఎత్తు, నిలువెత్తు

పురుషప్రమాణం యావత్ తావత్ విత్తం, పురుషప్రమాణవిత్తమ్ = పురుషప్రమాణం ఎంతో అంత విత్తము, పురుషప్రమాణవిత్తమ్ = నిలువెత్తు ధనం

కొన్ని వివరాలు:

దత్తే + అపి = దత్తేపి (అయవాదేశం, యవలోపం)

ఆత్మనా + ఏవ = ఆత్మనైవ (వృద్ధి)

విశ్వసిహి లో వి, ఉపసర్గ.

'విత్తే దత్తే' అన్న చోట సతి సప్తమి.

పురుషప్రమాణం అనేది ఒక నుడికారం. మనిషి ఎత్తున రాసిగా పోసిన ధనం అని అర్థం. తెలుగులో కూడ, 'నిలువున' 'నిలువెత్తు సొమ్ము', 'నిలువులోతున', నిలువు లోతున', 'ఆరు నిలువుల లోతున' అని అంటారు కదా!

57. మలినశిరా, మలినముఖో,మలినశరీర శ్చ, మలినవస్త్రధరః,
ప్రాణప్రియోఽపి పురుషో నిజదారై రపి జుగుప్సిత స్సుమతే

మూలం:

తల మాసిన నోలు మాసిన వలువలు మాసినను౯ బ్రాణవల్లభునైనన్
గులకాంతలైన రోతురు తిలకింపగ భూమిలోన౯ దిరముగ సుమతీ!

(రోతురు అనే క్రియాపదరూపం తప్పని, రోయుదురు అని ఉండాలని కొందరి అభిప్రాయం.)

**పదవిభాగం:**

**మలిన-శిరాః, మలిన-ముఖః, మలిన-శరీరః, చ, మలిన-వస్త్ర-ధరః, ప్రాణ-ప్రియః, అపి, పురుషః, నిజ-దారైః, అపి, జుగుప్సితః, (భవతి), సుమతే.**

**టీక:**

**మలిన-శిరాః = తల మాసినవాడు (తలకు మాసిన వాడు గాదు)- అంటే- జుట్టు మురికి పట్టి ఉన్నవాడు;**

**మలినముఖః = నోరు మురికిగా ఉన్నవాడు;**

**మలిన-శరీరః, చ = ఒళ్ళు మురికిగా ఉన్నవాడు:**

**మలిన-వస్త్ర-ధరః, పురుషః =మాసిన బట్టలు వేసుకొన్న వాడు, ఐన మనిషి;**

**ప్రాణ-ప్రియః, అపి, = ప్రాణాలతో సమానుడైనాసరే ,**

**నిజ-దారైః, అపి, జుగుప్సితః, (భవతి) = తన భార్యలచేత గూడ (చీదరించుకొనబడ్డవాడౌతాడు) చీదరించుకోబడుతాడు.**

**దీనిలో నామవాచకాలు:**

**శిరః (అ. న.) = తల**

**శిరః, సిరసీ, శిరాంసి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**ముఖమ్ (అ. న.) = నోరు**

**ముఖమ్, ముఖే, ముఖాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**శరీరమ్ (అ. న.) = దేహము, మేను**

**శరీరమ్, శరీరే, శరీరాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**వస్త్రమ్ (అ. న.) = ఉడుపు,బట్ట, గుడ్డ.**

**వస్త్రమ్, వస్త్రే, వస్త్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

ప్రాణాః (అ. పుం. - నిత్యబహువచనం)

ప్రాణాః (అ. పుం. – ప్రథమా – బహు)

అసువు, ఊపిరి అనే అర్థంలో నిత్యబహువచనాంతమైన ఈ శబ్దం, 'ఐదు ప్రాణ వాయువులలో ఒకటైన ప్రాణము' అనే అర్థం ఇచ్చేటప్పుడు మాత్రం ఏకవచనంలో ఉంటుంది. 'శ్రద్ధాయామ్ ప్రాణే నివిశ్య...', 'ప్రాణాయ స్వాహా', 'ప్రాణాపానసమాయుక్తః'.

పురుషః (అ. పుం.) = పురుషుడు,మనిషి

పురుషః, పురుషౌ, పురుషాః (అ. పుం. – ప్రథమా)

దారాః (అ. పుం. -నిత్యబహువచనశబ్దః) = భార్య

దారాః (అ. పుం. ప్రథమా - బహు)

దారైః (అ. పుం. తృతీయా - బహు)

దీనిలో విశేషణాలు:

మలినమ్ (అ. న.) = మురికిది

మలినశిరాః (స. పుం.) = జుట్టు మురికిగా ఉన్న వాడు.

మలినశిరాః, మలినసిరసౌ, మలినశిరసః (స.- పుం. – ప్రథమా)

ఈ సమాసం, వికల్పంగా, మలినశిరస్కః అని అ.పుం. కూడ ఔతుంది.

మలినముఖః (అ. పుం.) = మురికినోరు ఉన్నవాడు.

మలినముఖః (అ. పుం.), మలినముఖీ(ఈ. స్త్రీ.), మలినముఖమ్ (అ. న.)

మలినముఖః, మలినముఖౌ, మలినముఖాః (అ. పుం. – ప్రథమా)

మలినశరీరః (అ. పుం.) = మురికి మేను ఉన్నవాడు

మలినశరీరః (అ. పుం.), మలినశరీరా(ఆ. స్త్రీ.), మలినశరీరమ్ (అ. న.)

మలినశరీరః. మలినశరీరౌ, మలినశరీరాః (అ. పుం. – ప్రథమా)

మలినవస్త్రధరః (అ. పుం.) = మురికిబట్టలు ధరించినవాడు.

మలినవస్త్రధరః (అ. పుం.), మలినవస్త్రధరా(ఆ. స్త్రీ.), మలినవస్త్రధరమ్ (అ. న.)

మలినవస్త్రధరః, మలినవస్త్రధరౌ, మలినవస్త్రధరాః (అ. పుం. – ప్రథమా)

ప్రియః (అ. పుం.) = ఇష్టమైనది

ప్రియః (అ. పుం.), ప్రియా (ఆ. స్త్రీ.), ప్రియమ్ (అ. న.)

ప్రియః, ప్రియౌ, ప్రియాః (అ. పుం. – ప్రథమా)

జుగుప్సితః (అ. పుం.) = రోయబడినది.

జుగుప్సితః (అ. పుం.), జుగుప్సితా(ఆ. స్త్రీ.), జుగుప్సితమ్ (అ. న.)

జుగుప్సితః, జుగుప్సితౌ, జుగుప్సితాః (అ. పుం. – ప్రథమా)

నిజః (అ. పుం.) = తనది/తమది

నిజః (అ. పుం.), నిజా (ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజః, నిజౌ, నిజాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి అని అధ్యారంచేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

చ = కూడ

అపి = ఐనా, కూడ

దీనిలో సమాసాలు:

మలినశిరాః (వికల్పంగా మలినశిరస్కః అని అ.పుం. కూడ.)

మలినం శిరః యస్య సః, మలినశిరాః = మలినమైన శిరస్సు ఎవనికో వాడు, మలినశిరాః

మలినముఖః

మలినమ్ ముఖమ్ యస్య సః మలినముఖః = మలినమైన ముఖము ఎవనికో వాడు, మలినముఖః.

**మలినశరీరః**

**మలినమ్ శరీరమ్ యస్య సః, మలినముఖః = మలినమైన ముఖము ఎవనికో వాడు, మలినముఖః.**

**మలినవస్త్రధరః**

**మలినం చ తత్ వస్త్రమ్, మలినవస్త్రమ్ = మలినమైన వస్త్రము, మలినవస్త్రమ్.**

**మలినవస్త్రమ్ దధాతి/ధారయతి ఇతి, మలినవస్త్రధరః = మలినవస్త్రమును ధరించువాడు, మలినవస్త్రధరః.**

**ప్రాణప్రియః**

**ప్రాణాః ఇవ ప్రియః యః, సః, ప్రాణప్రియః = ప్రాణములవలె ప్రియుడు ఎవడో వాడు, ప్రాణప్రియుడు.**

**నిజదారాః**

**నిజాః చ తే దారాః , నిజదారాః = తమవారైన దారలు, నిజదారాః = తమభార్యలు**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**మలినశిరాః + మలిన = మలినశిరా మలిన (విసర్గసంధి)**

**మలినముఖః + మలిన = మలినముఖో మలిన (విసర్గసంధి)**

**శరీరః + చ = శరీరశ్చ (విసర్గసంధి)**

**ప్రియః + అపి = ప్రియోపి (విసర్గసంధి, పూర్వరూపం)**

**పురుషః + నిజ = పురుషో నిజ (విసర్గసంధి)**

**దారైః + అపి = దారైరపి (విసర్గసంధి)**

**జుగుప్సితః + సుమతే = జుగుప్సితస్సుమతే (విసర్గసంధి) లేదా, జుగుప్సితః సుమతే అని.**

ప్రాణాః లో ప్ర , ఉపసర్గః.

58. విత్తాన్యనాత్మభుక్తా-న్యవనిపతిం యాంతి, యాంతి ధరణిం వా,
విపినే సరఘాసంచిత-మపి మధు పరసా ద్వ్యథా తథా సుమతే

**మూలం:**

**తాను భుజింపని యర్థము (తాననుభవింపనర్థము) మానవపతిఁ జేరుఁ గొంత, మరి భూగతమౌఁ,**

**గానల నీగలు గూర్చిన  తేనియ యొరుఁ జేరునట్లుఁ దిరముగ సుమతీ!**

**పదవిభాగం:**

**విత్తాని, న+ఆత్మ-భుక్తాని, అవని-పతిం, యాంతి, యాంతి, ధరణిం, వా, విపినే, సరఘా-సంచితమ్, అపి, మధు, పరసాత్, యథా, తథా, సుమతే.**

**టీక:**

**విపినే,సరఘా-సంచితమ్,అపి,మధు = అడవిలో తేనెటీగలు కూర్చుకొన్నదైనప్పటికీ,తేనె;**

**యథా, పరసాత్, (భవతి),తథా = ఎలా పరులపాలౌతుందో, అలా;**

**న-ఆత్మ-భుక్తాని, విత్తాని = తాను అనుభవించని ఆస్తులు (సంపద);**

**అవని-పతిం, యాంతి = రాజును చేరుతాయి.**

**ధరణిమ్, వా, యాంతి = భూమినైనా చేరుతాయి. అంటే భూగర్భంలోనైనా కలిసిపోతాయి.**

**( పాతకాలంలో ధనం చిన్న పాత్రలలో పెట్టి భూమిలో పాతి దాచేవారు. పిసినారి వాళ్ళు తాము అనుభవించక, ఇంకొకరికి ఈయక, అలా కూడబెట్టి దాచుతూనే ఉంటారు. అప్పటి శాసనాల ప్రకారం, ధనవంతులు చనిపోతే, కొన్ని సందర్భాలలో, వాళ్ళ ధనం కొంత భాగంగాని మొత్తంగాని, రాజులకు చెందుతుంది. అలా జరుగనప్పుడుగాని, కొంత ధనం ఆచూకీ దొరకనప్పుడు గాని, ఇక ఆ ధనం భూమిలోనే ఉండిపోతుంది. భవిష్యత్తులో ఎవరికైనా దొరికితే దొరక వచ్చు,లేదా అది శాశ్వతంగా భూగర్భంలో ఉండవలసిందే.ఈ పద్యంలో చెప్పినది ఇదే. నరసింహశతకంలో శేషప్ప అన్నదీ ఇదే. 'పొందుగా మరుగైన భూమిలోపలఁ బెట్టి దానధర్మము లేక దాచి దాచి, తుదకు దొంగలకిత్తురో, దొరల కగునొ, తేనె జుంటీగ లియ్యవా తెరువరులకు...')**

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

**విత్తమ్ (అ. న.) = ధనం, సొమ్ము.**

**విత్తమ్, విత్తే, విత్తాని (అ. న. – ప్రథమా)**

**ఆత్మా (న. పుం.) = తాను**

**ఆత్మా, ఆత్మానౌ, ఆత్మానః (న. పుం. – ప్రథమా)**

**ఆత్మనా, ఆత్మభ్యామ్, ఆత్మభిః (న. పుం. – తృతీయా)**

**అవనిః (ఇ. స్త్రీ.) = భూమి. (అవనీ అని ఈకారాంతం కూడ. అవనీ, అవన్యౌ, అవన్యః.)**

**అవనిః, అవనీ, అవనయః (ఇ. స్త్రీ. – ప్రథమా)**

**అవనేః, అవన్యోః, అవనీనామ్ (ఇ. స్త్రీ. – షష్ఠీ)**

**పతిః (ఇ. పుం.) = భర్త, పాలకుడు.**

**ఇది విశిష్టశబ్దం గనుక అన్ని రూపాలనూ మళ్ళీ చూడండి. తృతీయనుండి మారుతుంది.**

**సమాసంలో మాత్రం, దీని రూపాలు హరిశబ్దానికి ఉన్నట్లె ఉంటాయి.**

**పతిః, పతీ, పతయః ( ప్రథమా)**

**హే పతే, హేపతీ, హే పతయః (సం. ప్రథమా)**

**పతిమ్, పతీ, పతీన్ (ద్వితీయా)**

**పత్యా, పతిభ్యామ్, పతిభిః (తృతీయా)**

**పత్యే, పతిభ్యామ్, పతిభ్యః (చతుర్థీ)**

**పత్యుః, పతిభ్యామ్, పతిభ్యః (పంచమీ)**

**పత్యుః, పత్యోః, పతీనామ్ (షష్ఠీ)**

**పత్యౌ, పత్యోః, పతిషు (సప్తమీ)**

**సమాసంలో ఐతే, అంతా హరిశబ్దంలాగే.**

**అవనిపతినా, అవనిపతిభ్యామ్, అవనిపతిభిః (తృతీయా)**

**అవనిపతయే, అవనిపతిభ్యామ్, అవనిపతిభ్యః (చతుర్థీ)**

అవనిపతేః, అవనిపతిభ్యామ్, అవనిపతిభ్యః (పంచమీ)

అవనిపతేః, అవనిపత్యోః, అవనిపతీనామ్ (షష్ఠీ)

అవనిపతౌ, అవనిపత్యోః, అవనిపతిషు (సప్తమి)

ధరణిః ( ఇ. స్త్రీ) = భూమి . ఇది ధరణీ అని ఈకారాంతం కూడ. ధరణీ, ధరణ్యౌ, ధరణ్యః.

ధరణిః, ధరణీ, ధరణయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

ధరణిమ్, ధరణీ, ధరణీః (ఇ. స్త్రీ. – ద్వితీయా)

విపినమ్ (అ. న.+ = అడవి

విపినమ్, విపినే, విపినాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సరఘా (ఆ. స్త్రీ.) = తేనెటీగ

సరఘా, సరఘే, సరఘాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

సరఘయా, సరఘాభ్యామ్, సరఘాభిః (ఆ. స్త్రీ. – తృతీయా)

మధు (ఉ. న.) = తేనె

మధు. మధూ, మధూని (ఉ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

భుక్తమ్ (అ. న.) = తినబడ్డది/అనుభవింపబడ్డది.

భుక్తః (అ. పుం.), భుక్తా(ఆ. స్త్రీ.), భుక్తమ్ (అ. న.)

భుక్తమ్, భుక్తే, భుక్తాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సంచితమ్ (అ. న.) = కూడబెట్టబడినది

సంచితః (అ. పుం.). సంచితా (ఆ. స్త్రీ.), సంచితమ్ (అ, న.)

సంచితమ్, సంచితే, సంచితాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

**యాంతి (యా-పర-లట్-ప్రథమపురుష)**

**యాతి, యాతః, యాంతి (లట్-ప్రథమపురుష)**

**దీనిలో అవ్యయాలు:**

**వా = ఓ, కాని, ఐనా**

**అపి = కూడ, ఐనా**

**పరసాత్ = పరులపాలు , పరుల అధీనం**

**యథా = ఎట్లైతే, ఏ విధంగానైతే,**

**తథా = అట్లు,అలా, ఆ విధంగా**

**దీనిలో సమాసాలు:**

**అనాత్మభుక్తాని**

**ఆత్మనా భుక్తాని, ఆత్మభుక్తాని = తనచే భుక్తములు, ఆత్మభుక్తాని.**

**ఆత్మభుక్తాని న భవంతి ఇతి, అనాత్మభుక్తాని = ఆత్మభుక్తాలు కానివి, అనాత్మభుక్తాని.**

**అవనిపతిః**

**అవనేః పతిః, అవనిపతిః = అవనియొక్క పతి, అవనిపతిః.**

**సరఘాసంచితమ్**

**సరఘాభిః సంచితమ్, సరఘాసంచితమ్ = సరఘులచేత సంచితము, సరఘాసంచితమ్.**

**కొన్ని వివరాలు:**

**విత్తాని+అనాత్మ = విత్తాన్యనాత్మ (యణాదేశం)**

**న+ఆత్మ= అన్+ఆత్మ = అనాత్మ . అచ్చుముందు ఉన్న న, అన్ గా మారింది.**

**భుక్తాని+అవని = భుక్తాన్యవని (యణాదేశం)**

**సంచిత లో సం, ఉపసర్గ.**

**పరసాత్ + యథా = పరసాద్యథా (జశ్త్వం)**

**పథికసాత్ = పథికులపాలు (ఔతున్నది) = దారినపోయేవాళ్ళపాలౌతున్నది.**

'వాడి అధీనం చేస్తున్నాడు/ఔతున్నది' అనే అర్థంలో సాతిల్ (సాత్) ప్రత్యయం చేరుతుంది.
రాజసాత్ భవతి/కరోతి = రాజుపాలు ఔతున్నది/ చేస్తున్నాడు.'
'మొత్తం దానిలాగా ఔతున్నది/చేస్తున్నది' అనే అర్థంలో కూడ, ఈ ప్రత్యయం వస్తుంది.
భస్మసాత్ భవతి/కరోతి = బూడిదగా ఔతున్నది/చేస్తున్నది.

59. లోకా నుద్వేజయతే రాజా యో దుష్టమంత్రిపైశున్యాత్,
అంగారసాధనార్థం స దిధక్షుః కల్పవృక్ష మివ సుమతే
(లోకానుద్వేజయతి క్షితిపో యో దుష్టమంత్రిపైశున్యాత్)

**మూలం:**

**దగ్గర కొండెము సెప్పెడు ప్రెగ్గడ పలుకులకు రాజు ప్రియుడై మరి తా
నెగ్గుఁ బ్రజ కాచరించుట బొగ్గులకై కల్పతరువుఁ బొడుచుట సుమతీ!**

**పదవిభాగం:**

లోకాన్, ఉద్వేజయతే(ఉత్+వేజయతే), రాజా, యః, దుష్ట-మంత్రి-పైశున్యాత్, అంగార-సాధన-అర్థం, సః, దిధక్షుః, కల్పవృక్షమ్, ఇవ, సుమతే.

**టీక:**

దుష్ట-మంత్రి-పైశున్యాత్ = చెడ్డ మంత్రి చాడీలమారితనంవలన;
యః, రాజా (క్షితిపః), లోకాన్, ఉద్వేజయతే (ఉద్వేజయతి) = ఏ రాజు ప్రజలను బాధపెట్టుతాడో;
సః = ఆ రాజు;
అంగార-సాధన-అర్థమ్ = బొగ్గులు చేసుకోవటానికి/పొందటానికి;
కల్ప-వృక్షమ్, దిధక్షుః, ఇవ = కల్పవృక్షాన్ని కాల్చాలనుకొనేవాడి వంటి వాడు.
(ఏది కావాలంటే దానిని ఇచ్చేది కల్పవృక్షం. బొగ్గులు కావాలంటే ఆ కల్పవృక్షాన్ని అడుగకుండ, దానినే కాల్చి బొగ్గులు చేసుకొని, ఇక కల్పవృక్షాన్ని శాశ్వతంగా కోల్పోవటం కేవలం అవివేకం గదా!)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

లోకః (అ. పుం.) = జనుడు (బహువచనంలో, ప్రజలు అని అర్థం.)

లోకః, లోకౌ, లోకాః (అ. పుం. – ప్రథమా)

లోకమ్, లోకౌ, లోకాన్ (అ. పుం.- ద్వితీయా)

రాజా (న. పుం.) = రాజు

రాజా, రాజానౌ, రాజానః (న. పుం.- ప్రథమా)

క్షితిపః (అ. పుం) = రాజు

క్షితిపః, క్షితిపౌ, క్షితిపాః (అ. పుం. – ప్రథమా)

మంత్రీ (న. పుం.) = మంత్రి, సచివుడు.

మంత్రీ, మంత్రిణౌ, మంత్రిణః (న. పుం. – ప్రథమా)

మంత్రిణః, మంత్రిణోః, మంత్రిణామ్ (న. పుం. – షష్ఠీ)

పైశున్యమ్ (అ. న.) = చాడీలుచెప్పే స్వభావం.

పైశున్యమ్, పైశున్యే, పైశున్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

పైశున్యాత్, పైశున్యాభ్యామ్, పైశున్యేభ్యః (అ. న. –పంచమీ)

అంగారమ్ (అ. న.)= బొగ్గు. (ఇది అంగారః అని పుంలింగం కూడ.)

అంగారమ్, అంగారే, అంగారాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అంగారస్య, అంగారయోః, అంగారాణామ్ (అ. న.- షష్ఠీ)

అంగారః, అంగారౌ, అంగారాః (అ. పుం. – ప్రథమా)

అంగారస్య, అంగారయోః, అంగారాణామ్ (అ. పుం. – షష్ఠీ)

సాధనమ్ (అ. న.) = సాధించుట, పొందుట.

సాధనమ్, సాధనే, సాధనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సాధనాయ, సాధనాభ్యామ్, సాధనేభ్యః (అ. న. – చతుర్థీ)

అర్థః (అ. పుం.) = ప్రయోజనం

అర్థః, అర్థౌ, అర్థాః (అ. పుం. – ప్రథమా)

దిధక్షుః (ఉ. పుం.) = కాల్చగోరేవాడు

దిధక్షుః, దిధక్షూ, దిధక్షవః (ఉ. పుం. – ప్రథమా)

కల్పః (అ. పుం.) = కల్పంఅనే దేవలోకవృక్షం.

కల్పః, కల్పౌ, కల్పాః (అ. పుం.- ప్రథమా)

వృక్షః (అ. పుం.) = చెట్టు

వృక్షః, వృక్షౌ, వృక్షాః (అ. పుం. – ప్రథమా)

వృక్షమ్, వృక్షౌ, వృక్షాన్ (అ. పుం. – ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

దుష్టః (అ. పుం.) = చెడ్డది

దుష్టః (అ. పుం.), దుష్టా (ఆ. స్త్రీ.), దుష్టమ్ (అ. న.)

దుష్టస్య, దుష్టయోః, దుష్టానామ్ (అ. పుం. – షష్ఠీ)

దీనిలో సర్వనామాలు:

యః (ద. పుం. – యత్ శబ్దః) = ఎవడైతే

యః, యౌ, యాః (ద. పుం. –ప్రథమా)

సః (ద. పుం. - తత్ శబ్దః) = అతడు

సః, తౌ, తే (ద.పుం. – ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

ఉద్వేజయతే (ఉత్+విజ్ (ఓ విజీ)-ణిచ్-ఆత్మ – లట్.

ఉద్వేజయతే, ఉద్వేజయేతే. ఉద్వేజయంతే (ఆత్మ-లట్-ప్రథమపురుష)

కాని, దీనికి ఉద్వేజయతి అని పరస్మైపదిరూపప్రయోగం కుమారసంభవంలో ఉన్నది.

అందుకే విద్యార్థులకు తెలియాలి అనే ఉద్దేశంతో, 'క్షితిపః' అని మరొక పాఠం వ్రాసాను.

దీనిలో అవ్యయాలు:

ఇవ = వలె

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

దుష్టమంత్రిపైశున్యమ్

దుష్టః చ అసౌ మంత్రీ, దుష్టమంత్రీ = దుష్టుడైన మంత్రి, దుష్టమంత్రీ.

దుష్టమంత్రిణః, పైశున్యమ్, దుష్టమంత్రిపైశున్యమ్ = దుష్టమంత్రియొక్క పైశున్యము, దుష్టమంత్రిపైశున్యమ్.

అంగారసాధనార్థమ్

అంగారాణామ్ సాధనమ్, అంగారసాధనమ్ = అంగారములయొక్క సాధనము, అంగారసాధనమ్.

అంగారసాధనమ్ అర్థః యథా తథా, అంగారసాధనార్థమ్ (అంగారసాధనాయ) = అంగార సాధనమే అర్థం ఎలానో అలా, అంగారసాధనార్థమ్.

కల్పవృక్షః

కల్పః ఇతి (కల్పో నామ) వృక్షః, కల్పవృక్షః = కల్పం అనే పేరుగల వృక్షం, కల్పవృక్షః.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

క్షితిపః+యః = క్షితిపో యః (విసర్గసంధి)

యః+దుష్ట = యో దుష్ట (విసర్గసంధి)

సాధన-అర్థమ్ = సాధనార్థమ్ (సవర్ణదీర్ఘం)

సః + దిధక్షుః = సదిధక్షుః (విసర్గసంధి)

పిశునస్య లక్షణమ్/భావః, పైశున్యమ్ = పిశునముయొక్క భావము, పైశున్యమ్

60. ధనదే మిత్రే సత్యపి భిక్షాటనమేవ కార్య మభవస్య,
స్వజనస్య ధనం కియదపి, నిజభాగ్యత ఏవ నిజధనం సుమతే!

**మూలం:**

**ధనదుడు సఖుడై యుండియు నెనయంగా శివుడు భిక్షమెత్తగ వలసెన్,**

దనవారి కెంత గలిగినఁ దన భాగ్యమె తనకుఁగాక తథ్యము సుమతీ!

<u>పదవిభాగం</u>:

ధనదే, మిత్రే, సతి, అపి, భిక్షా-అటనమ్, ఏవ, కార్యమ్, అభవస్య, స్వ-జనస్య, ధనమ్, కియత్, అపి, నిజ-భాగ్యతః, ఏవ, నిజ-ధనమ్, సుమతే.

టీక:

ధనదే, మిత్రే, సతి, అపి = కుబేరుడు తన మిత్రుడై ఉన్నప్పటికీ;

అభవస్య, భిక్షా-అటనమ్, ఏవ, కార్యమ్,( అభవత్) = శివుడికి భిక్షాటనమే చేయవలసే వచ్చింది.;

స్వ-జనస్య, ధనమ్, కియత్ అపి = తనవాళ్ళ సంపద ఎంతటిదైనప్పటికి,

నిజ-ధనమ్, నిజ-భాగ్యతః, ఏవ, (భవతి)  = తన సంపద తన అదృష్టాన్ని బట్టి మాత్రమే (ఉంటుంది)..

[ స్వ-జనేషు, మహా(మహత్)-ధనేషు, వా = తమ వాళ్ళు  గొప్ప ధనవంతులు కావచ్చుగాక;       నిజ-సంపత్, ఏవ, సంపత్ = తనకున్న సంపదే సంపద.]

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ధనదః (అ. పుం.) = కుబేరుడు

ధనదః, ధనదౌ, ధనదాః (అ. పుం. – ప్రథమా)

ధనదే, ధనదయోః, ధనదేషు (అ. పుం. – సప్తమీ)

మిత్రమ్ (అ. న.) = చెలికాడు (ఇది పుంలింగమైతే, మిత్రః=సూర్యుడు.)

మిత్రమ్, మిత్రే, మిత్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

మిత్రే, మిత్రయోః, మిత్రేషు (అ. న. – సప్తమీ)

భిక్షా (ఆ. స్త్రీ.) = బిచ్చము

భిక్షా, భిక్షే, భిక్షాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

భిక్షాయై, భిక్షాభ్యామ్, భిక్షాభ్యః (ఆ. స్త్రీ. – చతుర్థీ)

అటనమ్ (అ. న.) = తిరగటం.

అటనమ్, అటానే, అటనాని (అ. న. – ప్రథమా)

భిక్షాటనమ్ (అ. న.) = బిచ్చమెత్తుకొనటం

బిక్షాటనమ్, భిక్షాటనే, భిక్షాటనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కార్యమ్ (అ. న.) = పని, చేయవలసినది

కార్యమ్, కార్యే, కార్యాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

( ఇది అన్యత్ర విశేషణం కూడ. కార్యః(పుం), కార్యా(స్త్రీ), కార్యమ్(న)

అభవః (అ. పుం.) = శివుడు

అభవః, అభవౌ, అభవాః (అ. పుం. – ప్రథమా)

అభవస్య, అభవయోః, అభవానామ్ (అ. పుం. – షష్ఠీ)

జనః (అ. పుం.) = మనుష్యుడు, మనిషి

జనః, జనౌ, జనాః (అ. పుం. – ప్రథమా)

జనస్య, జనయోః, జనానామ్ (అ. పుం. – షష్ఠీ)

జనే, జనయోః, జనేషు (అ. పుం. – సప్తమీ)

ఇలాగే స్వజనః అనే పదంకూడ.

ధనమ్ (అ. న.) = సొమ్ము, సంపద

ధనమ్, ధనే, ధనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

ఇలాగే నిజధనం అనే పదం కూడ.

భాగ్యమ్ (అ. న.) = అదృష్టము

భాగ్యమ్, భాగ్యే, భాగ్యాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

భాగ్యాత్, భాగ్యాభ్యామ్, భాగ్యేభ్యః (అ. న. – పంచమీ)

ఇలాగే నిజభాగ్యం అనే పదం కూడ.

దీనిలో విశేషణాలు:

సత్ (త. పుం. – సస్ శబ్దః.) = ఉన్నది

సత్(త. పుం.), సన్తీ (ఈ. స్త్రీ.), సత్ (త. న.)

సస్, సంతౌ, సంతః (త. పుం. - ప్రథమా)

సతి, సతోః, సత్సు (త. పుం. – సప్తమీ)

స్వః (అ. పుం.) = తనవాడు

స్వః (అ. పుం.), స్వా (ఆ. స్త్రీ.), స్వమ్ (అ. న.)

స్వః, స్వౌ, స్వాః (అ. పుం. – ప్రథమా)

స్వే, స్వయోః, స్వేషు (అ. పుం. – సప్తమీ)

కియాన్ (త. పుం. – కియత్ శబ్దః) = ఎంతటిది

కియాన్(త. పుం.), కియతీ (ఈ. స్త్రీ.), కియత్ (త. న.)

కియాన్, కియంతౌ, కియంతః (త. పుం. – ప్రథమా)

కియత్, కియతీ, కియంతి (త. న. – ప్రథమా, ద్వితీయా)

నిజమ్ (అ. న.) = తనది

నిజః (అ. పుం.), నిజా(ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజమ్, నిజే, నిజాని (అ. పుం. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు. పైన ఉన్న స్వశబ్దం విశేషణంగా వాడాము.

దీనిలో క్రియాపదాలు:

లేవు. అభవత్, భవతి, అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

అపి =ఐనా, కూడ

ఏవ = ఏ. మాత్రమే

దీనిలో సమాసాలు:

భిక్షాటనమ్

భిక్షాయై అటనమ్, భిక్షాటనమ్ = భిక్షకొరకు అటనము, భిక్షాటనమ్.

స్వజనః

స్వః చ అసౌ జనః, స్వజనః = తనవాడైన జనుడు, స్వజనః.

నిజభాగ్యతః

నిజం చ తత్ భాగ్యమ్, నిజభాగ్యమ్ = తనదైన భాగ్యము, నిజభాగ్యమ్,

నిజభాగ్యాత్, నిజభాగ్యతః = నిజభాగ్యమునుపట్టి, నిజభాగ్యతః (తసిల్ =తస్=తః అనే ప్రత్యయం ముఖ్యంగా పంచమి అర్థంలో వస్తుంది. అప్పుడు ఆశబ్దం అవ్యయం ఔతుంది.)

నిజధనమ్

నిజం చ తత్ ధనమ్, నిజధనమ్ = తనదైన ధనము, నిజధనమ్.

నిజసంపత్

నిజా చ సా సంపత్, నిజసంపత్ = తనదైన సంపత్, నిజసంపత్.

స్వజనః

స్వః చ అసౌ జనః, స్వజనః = తనవాడైన జనుడు, స్వజనుడు.

మహాధనః

మహత్ ధనమ్ యస్య సః, మహాధనః = చాల ధనం ఎవడికో వాడు, మహాధనః.

(బహువ్రీహిసమాసాంతకార్యంవలన ధనశబ్దానికి పుంవద్భావం, అంటే పుంలింగం లాగ.)

కొన్ని వివరాలు:

సతి+అపి = సత్యపి (యణాదేశం)

భిక్షా+అటనమ్ = భిక్షాటనమ్ (సవర్ణదీర్ఘమ్)

కియత్ + అపి = కియదపి (జశ్త్వం)

భాగ్యతః + ఏవ = భాగ్యత ఏవ (విసర్గసంధి)

'ధనదే మిత్రే సతి' అన్నచోట సతి సప్తమి.

61. సుజనానాముపకారో జలప్రసేక ఇవ నారికేళానామ్,

కర్తు ర్గౌరవహేతు-ర్భావిని చిరసౌఖ్యద శ్చ ఖలు  సుమతే!

మూలం:

ధీరులకుఁ జేయు మేలది సారంబగు నారికేళసలిలము భంగిన్

గారవమును మరి మీదట భూరిసుఖావహము నగును భువిలో సుమతీ!

పదవిభాగం:

సుజనానామ్, ఉపకారః, జల-ప్రసేకః, ఇవ, నారికేళానామ్, కర్తుః, గౌరవ-హేతుః, భావిని, చిర-సౌఖ్య-దః, చ, ఖలు, సుమతే.

టీక:

సుజనానామ్, ఉపకారః = మంచివాళ్ళకు  చేసిన మేలు;

నారికేళానామ్, జల-ప్రసేకః, ఇవ = కొబ్బరి చెట్టుకు నీళ్ళు పెట్టటం లాంటిది.;

కర్తుః, గౌరవ-హేతుః = చేసినవాడికి గౌరవానికి కారణం;

భావిని,చిర-సౌఖ్యదః, చ,ఖలు = భవిష్యత్తులో చాలకాలం పాటు సుఖాన్ని ఇచ్చేది గూడ కదా!

ఇక్కడ నారికేళసలిలము అంటే, ' సిరి దా వచ్చిన...'  అనే 107 వ పద్యంలో చెప్పినట్లు 'కొబ్బరికాయలోని నీళ్ళు'  అని అర్థం కాదు. 'కొబ్బరి చెట్లకు నీళ్ళు' అని అర్థం. అది స్పష్టపడాటానికే అనువాదంలో, జలప్రసేకః అని ప్రసేక శబ్దాన్ని వాడాను.

నీరు పెట్టి కొబ్బరి చెట్లను పెంచినవాడికి, పండ్ల చెట్లు  పెంచాడన్న మంచి పేరూ వస్తుంది, తరువాత చాల ఏళ్ళపాటు కొబ్బరి చెట్టునుండి వచ్చే  వస్తువులు - కొబ్బరి, కొబ్బరి నీళ్ళు, కొబ్బరి పుల్లలూ, అన్నీ- దొరకుతాయి గదా! అలాగే మంచివాడికి మేలు చేస్తే మంచి వాడికి సాయపడ్డాడన్న పేరూ దక్కుతుంది, ముందు కాలంలో ఆ మంచివాడి వల్ల ఇంకా ఎక్కువ మేలూ జరుగుతుంది.

దీనిలో నామవాచకాలు:

సుజనః (అ. పుం.) = సజ్జనుడు,మంచివాడు.

సుజనః, సుజనౌ, సుజనాః (అ. పుం. - ప్రథమా)

సుజనస్య, సుజనయోః, సుజనానామ్ (అ. పుం. – షష్ఠీ)

ఉపకారః (అ.పుం.) = మేలు

ఉపకారః, ఉపకారౌ, ఉపకారాః (అ. పుం. – ప్రథమా)

జలమ్ (అ. న.) = నీరు

జలమ్, జలే, జలాని (ప్రథమా)

జలేన, జలాభ్యామ్, జలైః (అ. న. – తృతీయా)

ప్రసేకః (అ. పుం.) = తడుపటం (ఇలాంటిదే, అభిషేకః)

ప్రసేకః, ప్రసేకౌ, ప్రసేకాః (అ. పుం. –ప్రథమా)

నారికేళః (అ. పుం.)= కొబ్బరిచెట్టు. నారికేళమ్ అని నపుంసకమైతే, కొబ్బరికాయ.

(నాళికేరః అని రూపాంతరం. )

నారికేళః, నారికేళౌ, నారికేళాః (అ. పుం. -ప్రథమా)

నారికేళస్య, నారికేళయోః, నారికేళానామ్ (అ. పుం.–షష్ఠీ)

కర్తా (ఋ. పుం.) = చేసేవాడు.(ఇది అన్యత్ర విశేషణం కూడ. కర్తా(పు). కర్త్రీ(స్త్రీ), కర్తృ(న ).

కర్తా, కర్తారౌ, కర్తారః (ఋ. పుం. - ప్రథమా)

కర్తుః, కర్త్రోః, కర్తౄణామ్ (ఋ. పుం. – షష్ఠీ)

గౌరవమ్ (అ, న,) = గొప్పదనము, ఆదరణ.

గౌరవమ్ , గౌరవే, గౌరవాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

గౌరవస్య, గౌరవయోః, గౌరవాణామ్ (అ. న. – షష్ఠీ)

హేతుః (ఉ. పుం.) = కారణము, కతము (ఇది అచ్చతెలుగు మాట)

హేతుః, హేతూ, హేతవః (ఉ. పుం.- ప్రథమా)

భావీ (న. పుం.) =భవిష్యత్తు, రానున్నది.

[ఇది అన్యత్ర విశేషణం కూడ. భావీ(న.పు), భావినీ(ఈ. స్త్రీ), భావి(న. పు.) ]

భావీ, భావినౌ, భావినః (న. పుం.- ప్రథమా)

భావిని, భావినోః, భావిషు (న. పుం.- సప్తమీ)

సౌఖ్యమ్ (అ. న.) = సుఖముగా ఉండటం,

సౌఖ్యమ్, సౌఖ్యే, సౌఖ్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

సౌఖ్యదః (అ. పుం. ) = సౌఖ్యమును ఇచ్చేది.

సౌఖ్యదః(అ. పుం.), సౌఖ్యదా(ఆ. స్త్రీ.), సౌఖ్యదమ్ (అ. న.)

సౌఖ్యదః, సౌఖ్యదౌ, సౌఖ్యదాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

ఇవ = వలె

చ = కూడ, ను.

చిరమ్ = చాలకాలము (చిరేణ, చిరాయ, చిరస్య అని కూడ.)

ఖలు = సుమా, కదా

దీనిలో సమాసాలు:

జలప్రసేకః

ప్రకృష్టః సేకః, ప్రసేకః= లెస్స ఐన సేకము, ప్రసేకః

జలేన ప్రసేకః, జలప్రసేకః = జలముతో ప్రసేకము, జలప్రసేకః

గౌరవహేతుః

గౌరవస్య హేతుః, గౌరవహేతుః = గౌరవమునకు హేతువు, గౌరవహేతుః.

చిరసౌఖ్యదః

చిరమ్ వర్తమానమ్ సౌఖ్యమ్, చిరసౌఖ్యమ్ = చిరకాలం ఉండే సౌఖ్యం, చిరసౌఖ్యమ్.

చిరసౌఖ్యమ్ దదాతి ఇతి, చిరసౌఖ్యదః = చిరసౌఖ్యాన్ని ఇచ్చేది, చిరసౌఖ్యదః.

కొన్ని వివరాలు:

ఉపకారః + జల = ఉపకారో జల (విసర్గసంధి)

ప్రసేకః + ఇవ = ప్రసేక ఇవ (విసర్గసంధి)

కర్తుః + గౌరవ = కర్తుర్గౌరవ (విసర్గసంధి)

హేతుః + భావిని = హేతుర్భావిని (విసర్గసంధి)

సౌఖ్యదః + చ = సౌఖ్యదశ్చ (విసర్గసంధి)

సుజనః లో సు, ఉపకారః లో ఉప, ప్రసేకః లో ప్ర, ఉపసర్గలు.

గురోః భావః, గౌరవమ్ = గురువుయొక్క భావము/లక్షణము, గౌరవమ్.

సుఖస్య భావః, సౌఖ్యమ్ = సుఖముయొక్క భావం/లక్షణము, సౌఖ్యమ్.

62. అసహాయః పథి మా చర, మా భుంక్ష్వ గృహేషు వైరిణాం ప్రీత్యా,
మా హర ధనం పరేషామ్, మా వద పరహృదయభి ద్వచః సుమతే

**మూలం:**

**నడువకుమీ తెరు వొక్కటఁ గుడువకుమీ శత్రునింటఁ గూరిమితోడన్**
**ముడువకుమీ పరధనముల నుడువకుమీ యొరుల మనసు నొవ్వగ సుమతీ!**

('నడువకుమీ...,కుడువకుమీ...,ముడువకుమీ...,నుడువకుమీ...' అని మూలంలో చక్కని అనుప్రాసం, అప్రయత్నమైన చతురక్షరప్రాసం కూడ. ఇవి అనువాదంలో లేవు.)

పదవిభాగం:

అ-సహాయః, పథి, మా, చర, మా, భుంక్ష్వ, గృహేషు, వైరిణామ్, ప్రీత్యా, మా, హర, ధనమ్, పరేషామ్, మా, వద, పర-హృదయ-భిత్, వచః, సుమతే.

**టీక:**

అ-సహాయః, పథి, మా, చర = తోడు లేకుండా దారిలో వెళ్ళవద్దు.;

వైరిణాం, గృహేషు, ప్రీత్యా, మా, భుంక్ష్వ = శత్రువుల ఇళ్ళలో ఇష్టపడి భోజనం చేయవద్దు.;

పరేషామ్, ధనమ్, మా, హర= ఇతరుల సొత్తును కాజేయ వద్దు.;

పర-హృదయ-భిత్, వచః, మా, వద = ఇతరుల మనస్సుకు బాధ కలిగించే మాటను పలుకవద్దు..

దీనిలో నామవాచకాలు:

సహాయః (అ. పుం.) = తోడుగా ఉన్నవాడు

(దీనిని మనం తప్పుగా సహాయం అని, సాయం/తోడ్పాటు అనే అర్థంలో వాడుతాము.)

సహాయః, సహాయౌ, సహాయాః (అ. పుం. – ప్రథమా)

సహాయమ్, సహాయౌ, సహాయాన్ (అ. పుం.- ద్వితీయా)

పంథాః (న. పుం. –పథిన్ శబ్దః.) = మార్గము, దారి. ఇది విశిష్టశబ్దం కాబట్టి, అన్ని రూపాలను చూద్దాము.

పంథాః, పంథానౌ, పంథానః (న. పుం. – ప్రథమా)

పంథానమ్, పంథానౌ, పథః (న. పుం.- ద్వితీయా)

పథా, పథిభ్యామ్, పథిభిః (న. పుం.-తృతీయా)

పథే, పథిభ్యామ్, పథిభ్యః (న. పుం.-చతుర్థీ)

పథః, పథిభ్యామ్, పథిభ్యః (న. పుం.-పంచమీ)

పథః, పథోః, పథామ్ (న. పుం.-షష్ఠీ)

పథి, పథోః, పథిషు (న. పుం.-సప్తమీ)

గృహమ్ (అ. న.) = ఇల్లు

గృహమ్, గృహే, గృహాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

గృహే, గృహయోః, గృహేషు (సప్తమీ)

వైరీ (న. పుం.) = శత్రువు

వైరీ, వైరిణీ, వైరిణః (న. పుం.- ప్రథమా)

వైరిణః, వైరిణోః, వైరిణామ్ (న. పుం. – షష్ఠీ)

ప్రీతిః (ఇ. స్త్రీ.) = ఇష్టత, సంతోషము.

ప్రీతిః, ప్రీతీ, ప్రీతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

ప్రీత్యా, ప్రీతిభ్యామ్, ప్రీతిభిః (ఇ. స్త్రీ. – తృతీయా)

ధనమ్ (అ. న.) = సొమ్ము, సంపద.

ధనమ్, ధనే, ధనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

హృదయమ్ (అ. న.) = మనస్సు; గుండె

హృదయమ్, హృదయే, హృదయాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

వచః (స. న.)= మాట

వచః, వచసీ, వచాంసి (స. న. –ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

అసహాయః (అ. పుం.) = తోడులేనివాడు

అసహాయః, అసహాయౌ, అసహాయాః (అ. పు. – ప్రథమా)

భిత్ (ద. న.) = భేదించునది, చీల్చునది, బాధించునది.

భిత్(ద. పుం.). భిత్ (ద.స్త్రీ.), భిత్ (ద. న.)

భిత్, భిదీ, భింది (ద. న. –ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

పరః (అ. పుం.) = శత్రువు, ఇతరుడు.

పరః, పరౌ, పరే (అ. పుం. – ప్రథమా)

పరస్య, పరయోః, పరేషామ్ (అ. పుం.– షష్ఠీ)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

చర (చర - పర-లోట్--మధ్యమపురుష)

చర/చరతాత్, చరతమ్, చరత (లోట్-మధ్యమపురుష)

భుంక్ష్వ  (భుజ - ఆత్మ-లోట్)

భుంక్ష్వ , భుంజాథామ్, భుంగ్ధ్వమ్ ఆత్మ-లోట్-మధ్యమపురుష)

వద (వద-పర-లోట్ - మధ్యమపురుష)

వద/వదతాత్, వదతమ్, వదత (పర-లోట్-మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

మా = వద్దు

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

అసహాయః

సహాయోః యస్య న విద్యతే సః, అసహాయః = సహాయుడు లేనిది ఎవడికో వాడు, అసహాయః.

పరహృదయభిత్

పరేషామ్ హృదయాని, పరహృదయాని = పరులయొక్క హృదయాలు, పరహృదయాని.

ప్రహృదయాని భినత్తి ఇతి, పరహృదయభిత్ = పరహృదయాలను భేదించేది, పరహృదయభిత్.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

భిత్+వచః = భిద్వచః (జశ్త్వం)

వచః + సుమతే = వచస్సుమతే (విసర్గసంధి)

సహాయః అంటే తోడుపడేవాడు అని అర్థం. తెలుగులోకి వచ్చేటప్పటికి ఇది సహాయం = సాయము అని వేరే అర్థంలో స్థిరపడింది.

ఉదా:- నాకు ఎవరూ సహాయం చేయలేదు.

మనం తరచుగా వాడే అసహాయుడు, అసహాయశూరుడు, నిస్సహాయంగా అనే మాటలను పరిశీలిస్తే ఈ మాటకు ఉన్న మొదటి అర్థం స్పష్టమౌతుంది.

ఐతే, సాయపడేవాడు అనే అర్థంలో మనం తెలుగులో వాడే సహాయకుడు (సహాయకః) అనే మాట ఒప్పే. ఇకపోతే, 'సహాయతా' అంటే, 'సహాయుల సమూహం' అని అర్థం.

63. శుల్కహరో, ద్యూతకరో, విక్రేతా,స్వర్ణకారకో,వేశ్యా,
వామకరాభ్యాసజనో, నైషాం విశ్వాసయోగ్యతా సుమతే

మూలం:

నమ్మకు సుంకరి, జూదరి నమ్మకు మగసాలివాని, నటు వెలయాలిన్,
నమ్మకు మంగడి వానిని, నమ్మకుమీ వామహస్తు నవనిని సుమతీ!

( 'నమ్మకు...హస్తునవనిని...' అన్నచోట, అఖండయతి. దీనిని కొందరు ఒప్పుకోరు. )

పదవిభాగం:

శుల్క-హరః, ద్యూత-కరః, విక్రేతా, స్వర్ణ-కారకః, వేశ్యా, వామ-కర-అభ్యాస-జనః, న, ఏషామ్, విస్వాస-యోగ్యతా, సుమతే.

టీక:

శుల్క-హరః, ద్యూతకరః, విక్రేతా = సుంకాలు రాబట్టేవాడు, జూదగాడు, అమ్ముకొనే వాడు, స్వర్ణకారకః, వేశ్యా, వామ-కర-అభ్యాస-జనః = అగసాలి, వేశ్య, ఎడమచేతి వాటం వాడు; ఏషామ్, విశ్వాస-యోగ్యతా, న = వీళ్ళకు నమ్మకానికి అర్హత లేదు.

(పైన చెప్పిన వాళ్ళలో, ఆయా వృత్తులలో ఉన్నవాళ్ళు తమ వృత్తిధర్మం ప్రకారం చేసే దగా చేయక మానరని కవి ఉద్దేశం. ఇక, ఎడమ చేతి వాలు ఉన్నవాడితో కలసి ఏదైనా పని చేస్తున్నప్పుడు, సాధారణంగా కుడిచేతివాటం ఉండే వాళ్ళకు వాడితో వాలు వీలు కుదురక ఇబ్బంది పడవలసి రావచ్చు అని భావం.)

దీనిలో నామవాచకాలు:

శుల్కమ్ (అ. న.) = సుంకము, పన్ను, కట్టడి

శుల్కమ్, శుల్కే, శుల్కాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

ద్యూతమ్ (అ. న.) = జూదము

ద్యూతమ్, ద్యూతే, ద్యూతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

శుల్కహరః (అ. పుం.) = సుంకాలను రాబట్టేవాడు, సుంకరి

శుల్కహరః, శుల్కహరౌ, శుల్కహరాః (అ. పుం. –ప్రథమా)

శుల్కహరస్య, శుల్కహరయోః, శుల్కహరాణామ్ (అ. పుం. – షష్ఠీ)

ద్యూతకరః (అ. పుం.) = ద్యూతం ఆడేవాడు, జూదరి.

ద్యూతకరః, ద్యూతకరౌ, ద్యూతకరాః (అ. పుం. – ప్రథమా)

ద్యూతకరస్య, ద్యూతకరయోః, ద్యూతకరాణామ్ (అ. పుం.- షష్ఠీ)

విక్రేతా (ఋ. పుం.) = అమ్మేవాడు, కొట్టువాడు.

విక్రేతా, విక్రేతారౌ, విక్రేతారః (ఋ. పుం. – ప్రథమా)

విక్రేతుః, విక్రేత్రోః, విక్రేతౄణామ్ (ఋ. పుం.–షష్ఠీ)

స్వర్ణమ్ (అ. న.) = బంగారు

స్వర్ణమ్, స్వర్ణే, స్వర్ణాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

స్వర్ణకారకః (అ. పుం.) = అగసాలి.

స్వర్ణకారకః, స్వర్ణకారకౌ, స్వర్ణకారకాః (అ. పుం. – ప్రథమా)

స్వర్ణకారకస్య, స్వర్ణకారకయోః, స్వర్ణకారకానామ్ (అ. పుం.- షష్ఠీ)

వేశ్యా (ఆ. స్త్రీ.) = పడుపు వెలది.

వేశ్యా, వేశ్యే, వేశ్యాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

వేశ్యాయాః, వేశ్యయోః, వేశ్యానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

కరః (అ. పుం.) = చేయి

కరః, కరౌ, కరాః (అ. పుం. – ప్రథమా)

కరేణ, కరాభ్యామ్. కరైః (అ. పుం.- తృతీయా)

కరస్య, కరయోః, కరాణామ్ (అ. పుం.–షష్ఠీ)

అభ్యాసః (అ. పుం.) = అలవాటు, నేర్చుకొనుట.

అభ్యాసః, అభ్యాసౌ, అభ్యాసాః (అ. పుం. –ప్రథమా)

అభ్యాసస్య, అభ్యాసయోః, అభ్యాసానామ్ (అ. పుం. – షష్ఠీ)

జనః (అ. పుం.) = మనిషి

జనః, జనౌ, జనాః (అ. పుం. – ప్రథమా)

జనస్య, జనయోః, జనానామ్ (అ. పుం. – షష్ఠీ)

విశ్వాసః (అ. పుం.) = నమ్మిక, నమ్మకము.

విశ్వాసః, విశ్వాసౌ, విశ్వాసాః (అ. పుం. - ప్రథమా)

విశ్వాసస్య, విశ్వాసయోః, విశ్వాసానామ్ (అ. పుం. – షష్ఠీ)

యోగ్యతా (ఆ. స్త్రీ.) = తగుట, తగి ఉండుట,

యోగ్యతా, యోగ్యతే, యోగ్యతాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

దీనిలో విశేషణాలు:

వామః (అ. పుం.) = ఎడమది

వామః (అ. పుం.), వామా(ఆ. స్త్రీ.), వామమ్ (అ. న.)

వామః, వామౌ, వామాః (అ. పుం. – ప్రథమా)

వామా (స్త్రీ.) అంటే, అందమైనది అని, వ్యతిరేకమైనది అని, వేరేఅర్థాలు ఉన్నాయి.

యోగ్యః (అ. పుం.) = తగినది

యోగ్యః, యోగ్యౌ, యోగ్యాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

ఏషామ్ (మ. పుం. – ఇదమ్ శబ్దః)

అయమ్, ఇమౌ, ఇమే (మ. పు. – ప్రథమా)

అస్య, అనయోః/ఏనయోః, ఏషామ్ (మ. పుం.-షష్ఠీ)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

లేవు. అస్తి అని అధ్యాహారం చేసుకోవాలి.

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

న = లేదు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

శుల్కహరః

శుల్కమ్ హరతి ఇతి, శుల్కహరః = శుల్కములను హరించువాడు/గ్రహించువాడు , శుల్కహరః

ద్యూతకరః

ద్యూతమ్ కరోతి (క్రీడతి) ఇతి, ద్యూతకరః = ద్యూతమును చేయువాడు/ఆడువాడు, ద్యూతకరః.

స్వర్ణకారకః

స్వర్ణమ్ (ఆభరణముగా) కరోతి ఇతి, స్వర్ణకారః = స్వర్ణమును (నగలుగా) చేయువాడు, స్వర్ణకారుడు.

స్వర్ణకారః ఏవ, స్వర్ణకారకః = స్వర్ణకారుడే స్వర్ణకారకః.

వామకరాభ్యాసజనః

వామః చ అసౌ కరః, వామకరః =వామమైన కరము, వామకరః

వామకరేణ అభ్యాసః, వామకరాభ్యాసః = వామకరముతో అభ్యాసము, వామకరాభ్యాసః.

వామకరాభ్యాసః అస్య అస్తి ఇతి వామకరాభ్యాసః = వామకరాభ్యాసం ఉన్నవాడు, వామకరాభ్యాసః.

వామకరాభ్యాసః చ అసౌ జనః ఇతి, వామకరాభ్యాసజనః = వామకరాభ్యాసుడైన జనుడు, వామకరాభ్యాసజనః.

విశ్వాసయోగ్యతా

యోగ్యస్య లక్షణమ్, యోగ్యతా = యోగ్యుని లక్షణము యోగ్యత.

విశ్వాసస్య యోగ్యతా, విశ్వాసయోగ్యతా = విశ్వాసమునకు యోగ్యత, విశ్వాసయోగ్యతా.

కొన్ని వివరాలు:

హరః+ద్యూత = హరో ద్యూత (విసర్గసంధి)

కరః+విక్రేతా= కరో విక్రేతా (విసర్గసంధి)

కారకః + వేశ్యా = కారకో వేశ్యా (విసర్గసంధి)

కర-అభ్యాస = కరాభ్యాస (సవర్ణదీర్ఘం)

జనః + న = జనో న (విసర్గసంధి)

న+ఏషామ్ = నైషామ్ (వృద్ధి)

విక్రేతా లో వి, విశ్వాసః లో వి, ఉపసర్గలు.

యోగ్యస్య భావః/లక్షణమ్, యోగ్యతా = యోగ్యుని భావం/లక్షణం, యోగ్యతా

స్వర్ణకారః అన్నా, స్వర్ణకారకః అన్నా ఒకటే.

యోగ్యస్య లక్షణమ్/స్వభావః యోగ్యతా = యోగ్యుని లక్షణం/స్వభావం, యోగ్యతా.

64. న పిబంతి పయోఽనునయా-,ద్విషమపి ఖాదంతి భయవశా లోకాః.

దోషాస్పదం త్వనునయో,భయమేవ జనేషు యుజ్యతే సుమతే!

మూలం:

నయమునఁ బాలుస్ ద్రావరు భయముననును విషమ్మునైన భక్షింతురుగా,

నయ మెంత దోసకారియొ! భయమే చూపంగవలయు బాగుగ సుమతీ!

(దోసకారి అనేది వైరిసమాసం.)

పదవిభాగం:

న, పిబంతి, పయః, అనునయాత్, విషమ్, అపి, ఖాదంతి, భయవశాః, లోకాః,

దోష+ఆస్పదమ్, తు, అనునయః, భయమ్, ఏవ, జనేషు, యుజ్యతే, సుమతే.

**టీక:**

అనునయాత్, లోకాః, పయః, న, పిబంతి = నచ్చజెప్పటం ద్వారా (నయాన) జనం పాలు త్రాగరు.;

భయవశాః,లోకాః, విషమ్,అపి,ఖాదంతి = భయానికి లొంగిన జనం విషాన్నైనా తింటారు.;

అనునయః, తు, దోష-ఆస్పదమ్ = బుజ్జగించటం అనేది తప్పులకు/దోషాలకు చోటు.;

జనేషు, భయమ్, ఏవ, యుజ్యతే = జనం విషయంలో, భయమే తగి ఉంటుంది (సరి ఐనది).

(నయాన భయాన అని తెలుగు నానుడి. నయాన చెప్పితే మేలు చేసే పనులు కూడ జనం చేయరని, అదే గనుక భయం పుట్టేటట్లు చెప్పితే తమకు నష్టం కలిగించే పనులను సైతం చేస్తారని, కవి భావం. ఇది చాల సార్లు నిజమే కద! వ్రాసిన ఆయన రాజుకదా, ఆయనకు ఇది బాగానే తెలుసు!)

దీనిలో నామవాచకాలు:

పయః (స్. న.) = పాలు (నీరు అని కూడ అర్థం.)

పయః, పయసీ, పయాంసి (స. న.- ప్రథమా, ద్వితీయా)

అనునయః (అ. పుం.) = బుజ్జగింపు, నచ్చచెప్పటం.

అనునయః, అనునయౌ, అనునయాః (అ. పుం. – ప్రథమా)

అనునయాత్, అనునయాభ్యామ్, అనునయేభ్యః (అ. పుం. – పంచమీ)

విషమ్ (అ. న. ) = విషము, విసము.

విషమ్, విషే, విషాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

భయమ్ (అ. న.) = భయము, వెరపు.

భయమ్, భయే, భయాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

భయస్య, భయయోః, భయానామ్ (అ. న. – షష్ఠీ)

లోకః (అ. పుం.) = జనుడు, మనిషి.

లోకః, లోకౌ, లోకాః (అ. పుం. – ప్రథమా)

దోషః (అ. పుం.) = తప్పు, పొరబాటు.

దోషః, దోషౌ, దోషాః (అ. పుం. – ప్రథమా)

దోషస్య, దోషయోః, దోషాణామ్ (అ. పుం. – షష్ఠీ)

ఆస్పదమ్ (అ. న.) = స్థానము, చోటు.

ఆస్పదమ్, ఆస్పదే, ఆస్పదాని (అ, న. – ప్రథమా, ద్వితీయా)

జనః (అ. పుం.) = జనుడు, మనిషి

జనః, జనౌ, జనాః (అ. పుం. – ప్రథమా)

జనే, జనయోః, జనేషు (అ. పుం. –సప్తమీ)

దీనిలో విశేషణాలు:

(భయ)వశః (అ. పుం.) = (భయమునకు) లోనైనది, అధీనమైనది.

వశః (అ. పుం.), వశా (ఆ. స్త్రీ.),వశమ్ (అ. న.)

వశః, వశౌ, వశాః (అ. పుం. –ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

పిబంతి (పిబ/పా -పర-లట్)

పిబతి, పిబతః, పిబంతి (లట్-ప్రథమపురుష)

ఖాదంతి (ఖాద-పర-లట్)

ఖాదతి, ఖాదతః, ఖాదంతి (లట్-ప్రథమపురుష)

యుజ్యతే (యుజ్-కర్మణి-ఆత్మ-లట్)

యుజ్యతే, యుజ్యేతే, యుజ్యంతే (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = కాదు, లేదు.

అపి = కూడ, ఐన.

తు = మాత్రం, ఐతే.

ఏవ = ఏ, మాత్రం, మాత్రమే.

దీనిలో సమాసాలు:

భయవశాః

భయస్య వశాః, భయవశాః = భయమునకు వశులు, భయవశాః.

దోషాస్పదమ్

దోషాణామ్ ఆస్పదమ్, దోషాస్పదమ్ = దోషములకు ఆస్పదము, దోషాస్పదమ్.

కొన్ని వివరాలు:

పయః+అనునయాత్ = పయోఽనునయాత్ (విసర్గసంధి)

అనునయాత్+విషమ్ = అనునయాద్విషమ్ (జశ్త్వం)

భయవశాః+లోకాః = భయవశా లోకాః (విసర్గసంధి)

దోష+ఆస్పదమ్ =దోషాస్పదమ్ (సవర్ణదీర్ఘం)

తు+అనునయః = త్వనునయః (యణాదేశం)

అనునయః + భయమ్ = అనునయో భయమ్ (విసర్గసంధి)

అనునయః లో అను, ఉపసర్గ.

65. రాజ్ఞి కృతనియమభంగే, విధవాయాం నిజగృహాధికారిణ్యామ్,
గణకే చ వైదికే వా, మరణాంతకమేవ నాపరం సుమతే

మూలం:

నరపతులు మేరఁ దప్పినఁ దిరమొప్పగ విధవ యింటఁ దీర్పరి యైనన్
గరణము వైదికు డైనను మరణాంతముగాకపోదు మహిలో సుమతీ!

పదవిభాగం:

రాజ్ఞి, కృత-నియమ-భంగే, విధవాయామ్, నిజ-గృహ-అధికారిణ్యామ్, గణకే, చ, వైదికే, వా, మరణ-అంతకమ్, ఏవ, న, అపరం, సుమతే.

టీక:

రాజ్ఞి, కృత-నియమ-భంగే = రాజు, చేసిన నియమం తప్పేవాడైతే గనుక;

విధవాయామ్, నిజ-గృహ-అధికారిణ్యామ్,యది=భర్త లేని స్త్రీ తన ఇంటి పెత్తనం చేస్తూ ఉంటే గనుక;

గణకే, చ, వైదికే, వా = కరణం వైదికుడైతే (లౌక్యం లేని ఛాందసుడైతే) గనుక;

మరణ-అంతకమ్,ఏవ, న, అపరమ్ (భవతి)= చావుదలకు తెచ్చేదే తప్ప మరొకటి కాదు.

(భర్త లేని స్త్రీ ఇల్లు నడపేటప్పుడు దక్షత లోపించే అవకాశం ఉంటుందని భావం.)

దీనిలో నామవాచకాలు:

రాజా (న. పుం.) = రాజు

రాజా, రాజానౌ, రాజానః (న. పుం. – ప్రథమా)

రాజ్ఞి/రాజని, రాజ్ఞోః, రాజసు (న. పుం. – సప్తమీ)

నియమః (అ. పుం.) = కట్టుబాటు.

నియమః, నియమౌ, నియమాః (అ. పుం. – ప్రథమా)

నియమస్య, నియమయోః, నియమానామ్ (అ. పుం.- షష్ఠీ)

భంగః (అ. పు.) = తప్పటం, చెడగొట్టటం, పాడుచేయటం.

భంగః, భంగౌ, భంగాః (అ. పుం. – ప్రథమా)

విధవా (ఆ. స్త్రీ.) = భర్త లేని స్త్రీ.

విధవా, విధవే, విధవాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

విధవాయామ్, విధవయోః, విధవాసు (ఆ. స్త్రీ. – ఆ. స్త్రీ. –సప్తమీ)

గృహమ్ (అ. న.) = ఇల్లు

గృహమ్, గృహే, గృహాణి (అ. న. – ప్రథమా)

గృహే, గృహయోః, గృహేషు (అ. న. – సప్తమీ)

గణకః (అ. పుం.) = కరణము

గణకః, గణకౌ, గణకాః (అ. పుం. – ప్రథమా)

గణకే, గణకయోః, గణకేషు (అ. పుం. – సప్తమీ)

మరణమ్ (అ. న.) = చావ

మరణమ్, మరణే, మరణాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అంతః (అ. పు.) = చివర, ముగింపు.

దీనిలో విశేషణాలు:

కృతః (అ. పుం.) = చేయబడినది

కృతః (అ. పుం.), కృతా, కృతమ్(అ. న.)

కృతః, కృతౌ, కృతాః (అ. పుం. – ప్రథమా)

నిజమ్ (అ. న.) = తనది

నిజః (అ. పుం.), నిజా (ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజే, నిజయోః, నిజేషు (అ. న. – సప్తమీ)

అధికారిణీ (ఈ. స్త్రీ.) = పెద్దతనం గలది

అధికారీ(న. పుం.), అధికారిణీ (ఈ. స్త్రీ.), అధికారి (న. న.)

అధికారిణీ, అధికారిణ్యౌ, అధికారిణ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

అధికారిణ్యామ్, అధికారిణ్యోః, అధికారిణీషు (ఈ. స్త్రీ. – సప్తమీ)

మరణాంతకమ్, మరణాంతకే, మరణాంతకాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

అపరమ్ (అ. న.) = మరొకటి

అపరమ్, అపరే, అపరాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

లేదు. భవతి=ఔతుంది అని అధ్యాహారంచేసుకోవాలి . న భవతి = కాదు.

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

చ = కూడ,

వా = లేదా, ఐనా,

ఏవ = ఏ, మాత్రమే

న = కాదు, లేదు

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

కృతనియమభంగః

నియమస్య భంగః, నియమభంగః = నియమముయొక్క భంగము, నియమభంగః.

నియమభంగః యేన కృతః సః, కృతనియమభంగః = నియమభంగము ఎవనిచేత కృతమో వాడు, కృతనియమభంగః.

నిజగృహాధికారిణీ

నిజమ్ గృహమ్, నిజగృహమ్ = తనదైన గృహము, నిజగృహమ్.

నిజగృహే అధికారిణీ యా సా = నిజగృహమునందు అధికారిణి, నిజగృహాధికారిణీ

మరణాంతకమ్

మరణమ్ యస్య అంతమ్ తత్, మరణాంతమ్ = మరణము దేనికి అంతమో అది

మరణాంతమ్ = మరణంతో ముగిసేది

మరణాంతమ్ ఏవ, మరణాంతకమ్ = మరణాంతమే మరణాంతకమ్.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

గృహ+అధికారిణీ = గృహాధికారిణీ (సవర్ణదీర్ఘం)

మరణ+అంతకమ్ = మరణాంతకమ్ (సవర్ణదీర్ఘం)

న+అపరమ్ = నాపరం(సవర్ణదీర్ఘం)

విధవ లో వి, ఉపసర్గ.

ఈ పద్యంలో మూడు చోటులలోను సతి సప్తమి ప్రయోగం, గమనించండి.

రాజ్ఞి కృతనియమభంగే, విధవాయాం నిజగృహాధికారిణ్యామ్, గణకే వైదికే.

66. నవరసభావాలంకృత-కవితాగోష్ఠీ చ మధురగానం చ,

రసికేతరస్య సర్వం కింన బధిరశంఖరావ ఇవ సుమతే

**మూలం:**

**నవరసభావాలంకృత కవితాగోష్ఠియును మధురగానంబును దా**

**నవివేకి కెంత జెప్పినఁ జెవిటికి సంకూదినట్లు సిద్ధము సుమతీ!**

**పదవిభాగం:**

**నవ-రస-భావ-అలంకృత-కవితా-గోష్ఠీ, చ, మధుర-గానం, చ, రసిక+ఇతరస్య, సర్వం, కిం, న, బధిర-శంఖ-రావః, ఇవ, సుమతే.**

**టీక:**

**నవ-రస-భావ-అలంకృత-కవితా-గోష్ఠీ, చ = తొమ్మిది రసాలతోను, భావాలతోను అందంగా ఉండే కవిత్వపు చర్చ;**

**మధుర-గానమ్, చ, సర్వమ్, = తీయని గానము, ఇదంతా;**

**రసిక-ఇతరస్య, రసికుడుగాని వాడికి;**

**బధిర-శంఖ-రావః, ఇవ, కిం న ?= చెవిటివానికి శంఖం ఊదిన చప్పుడు వంటిది కాదా?**

**రసికుడు కానివానికి సంగీతసాహిత్యాలు మదికెక్కవు. ఎలాగంటే, చెవిటి మనిషి ముందు శంఖాన్ని ఎంత ఊదినా అతడు దానిని వినలేడు కదా!**

**చాలసేపటినుండి తన ముందు రకరకాలగా శంఖాన్ని ఊదుతున్న ఒకడిని చూచి చెవిటివాడు, ' దానిని కొరకాలంటే నీ తరం కాదుగదా నీ అబ్బ తరం కూడ కాదు పో.' అని అన్నాడట!**

**దీనిలో నామవాచకాలు:**

**రసః (అ. పుం.) = కావ్యంలో రసము.**

రసః, రసౌ, రసాః (అ. పుం. – ప్రథమా)

రసేన, రసాభ్యామ్, రసైః (అ. పుం. – తృతీయా)

భావః (అ. పుం.) = భావము (రసానికి మూలం.); కవియొక్క ఊహ ;ఉద్దేశం; తాత్పర్యము.

భావః, భావౌ, భావాః (అ. పుం.- ప్రథమా)

భావేన, భావాభ్యామ్, భావైః (అ. పుం.- తృతీయా)

నిర్దిష్టమైన స్థాయిగా, మిగిలినభావాలకంటె ప్రస్ఫుటంగా, కావ్యమంతట నిలచి ఉండే భావమే రసం. ఇంకా సులభంగా చెప్పాలంటే, స్థాయిభావము = రసము.

కవితా (ఆ. స్త్రీ.) = కవిత్వము, కైత.

కవితా, కవితే, కవితాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

కవితాయాః, కవితయోః, కవితానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

గోష్ఠీ (ఈ. స్త్రీ.) =చర్చ (బృందసంభాషణం)

గోష్ఠీ, గోష్ఠ్యౌ, గోష్ఠ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

గానమ్ (అ. న.) = పాట, సంగీతము.

గానమ్, గానే, గానాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

శంఖః (అ. పుం.) = శంఖము, సంకు.

శంఖః, శంఖౌ, శంఖాః (అ. పుం. – ప్రథమా)

శంఖస్య, శంఖయోః, శంఖానామ్ (అ. పుం. – షష్ఠీ)

రావః (అ. పుం.) = ధ్వని, చప్పుడు.

రావః, రావౌ, రావాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో విశేషణాలు:

నవ (న.) = తొమ్మిది. ఇది  త్రిలింగాలలో సమరూపం, నిత్యబహువచనం.

నవ (న.- ప్రథమా-బహు)

అలంకృతా (ఆ. స్త్రీ.) = అలంకరించబడ్డది

అలంకృతః(అ. పుం.), అలంకృతా(ఆ. స్త్రీ.), అలంకృతమ్(అ. న.)

అలంకృతా, అలంకృతే, అలంకృతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

మధురమ్ (అ. న.) = తీయనిది, అందమైనది, మనోహరమైనది.

మధురః(అ. పుం.), మధురా (ఆ. స్త్రీ.), మధురమ్ (అ. న.)

మధురమ్, మధురే, మధురాణి (అ. న. - ప్రథమా, ద్వితీయా)

రసికః (అ. పుం.) = రసమును ఆస్వాదించే వాడు.

రసికః (అ. పుం.), రసికా(ఆ. స్త్రీ.), రసికమ్ (అ. న.)

రసికః, రసికౌ, రసికాః (అ. పుం. – ప్రథమా)

రసికాత్, రసికాభ్యామ్, రసికేభ్యః (అ. పుం. – పంచమీ)

రసికస్య, రసికయోః, రసికానామ్ (అ. పుం. – షష్ఠీ)

బధిరః (అ. పుం.) = చెవిటివాడు

బధిరః (అ. పుం.), బధిరా (ఆ. స్త్రీ.), బధిరమ్(అ. న.)

బధిరః, బధిరౌ, బధిరాః (అ. పుం. – ప్రథమా)

బధిరస్య, బధిరయోః, బధిరాణామ్ (అ. పుం. – షష్ఠీ)

బధిరే, బధిరయోః, బధిరేషు (అ. పుం. – సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

ఇతరః (అ. పుం.) = వేరైనవాడు

ఇతరః(అ. పుం.), ఇతరా (ఆ. స్త్రీ.), ఇతరమ్ (అ. న.)

ఇతరః, ఇతరౌ, ఇతరే (అ. పుం. – ప్రథమా)

ఇతరస్య, ఇతరయోః, ఇతరేషామ్ (అ. పుం. – షష్ఠీ)

సర్వమ్ (అ. న.) = అంతయు, మొత్తము,అన్ని

సర్వః (అ. పుం.), సర్వా(ఆ. స్త్రీ.), సర్వమ్ (అ. న.)

సర్వమ్, సర్వే, సర్వాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

లేవు. భవతి=ఔతుంది అని అధ్యాహారం చేసుకోవాలి.

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

చ = కూడ, ను,

కిం = ఏమిటి?

కిం న = కాదా? / కాదా ఏమి?

ఇవ = వలె

అలమ్ = చాలు, అని ఈ అవ్యయానికి ఒక అర్థం. కాని, ప్రక్కన కృ ధాతువు వచ్చినప్పుడు దీనికి 'భూషించుట', 'అలంకరించుట' అని అర్థం.మిగిలిన అర్థాలను ఇంకొకసారి చూద్దాం.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

నవరసభావాలంకృతకవితాగోష్ఠి

నవ తే రసాః, నవరసాః = తొమ్మిది ఐన రసాలు, నవరసాః

నవరసాః చ నవ భావాః చ, నవరసభావాః = నవరసాలు నవభావాలు, నవరసభావాః.

లేదా, నవరసానాం భావాః, నవరసభావాః = నవరసాల భావాలు, నవరసభావాః.

నవరసభావైః అలంకృతా, నవరసభావాలంకృతా = నవరసభావాలతో అలంకృత ఐనది, నవరసభావాలంకృత.

నవరసభావాలంకృతా సా కవితా, నవరసభావాలంకృతకవితా =నవరసభావాలంకృత ఐన కవిత, నవరసభావాలంకృతకవితా.

నవరసభావాలంకృతకవితాయాః గోష్ఠీ, నవరసభావాలంకృతకవితాగోష్ఠీ = నవరసభావాలం కృతకవితయొక్క గోష్ఠి, నవరసభావాలంకృతకవితాగోష్ఠీ.

మధురగానమ్

మధురం చ తత్ గానం, మధురగానమ్ = మధురమైన గానము, మధురగానమ్.

రసికేతరః

**రసికాత్ ఇతరః, రసికేతరః = రసికునికంటె ఇతరుడు, రసికేతరః. రసికుడు కానివాడు. ఇప్పుడు పత్రికలలో వచ్చే కాంగ్రెసేతర, బీజెపీయేతర, హిందూయేతర,...మొదలైన విచిత్రశబ్దాలు దీనివంటివాని వింత పిల్లలే.**

**బధిరశంఖరావః**

**శంఖస్య రావః, శంఖరావః=శంఖముయొక్క రావము, శంఖరావః.**

**బధిరస్య/బధిరే శంఖరావః, బధిరశంఖరావః = బధిరునికి/బధిరునిపట్ల శంఖరావము, బధిరశంఖరావః.**

**కొన్ని వివరాలు:**

**భావ+అలంకృత = భావాలంకృత (సవర్ణదీర్ఘం)**

**రసిక+ఇతరః = రసికేతరః (గుణం)**

**రావః + ఇవ = రావ ఇవ (విసర్గసంధి)**

67. మా హస సంసది, మా హస నికటే పిత్రోశ్చ, భూపతే స్సవిధే
పరకాంతయా చ మా హస, మా హేడస్వార్యభూసురాన్, సుమతే

**మూలం:**

**నవ్వకుమీ సభలోపల నవ్వకుమీ తల్లి దండ్రి నరనాథులతోన్,**
**నవ్వకుమీ పరసతితో, నవ్వకుమీ విప్రవరుల, నయమిది సుమతీ!**

**పదవిభాగం:**

**మా, హస, సంసది, మా, హస, నికటే, పిత్రోః, చ, భూ-పతేః, సవిధే, పర-కాంతయా, చ, మా, హస. మా, హేడస్వ, ఆర్య-భూసురాన్, సుమతే.**

**టీక:**

**సంసది, మా, హస = సభలో నవ్వ వద్దు.;**

**పిత్రోః, నికటే, చ, భూపతేః, సవిధేః, చ, మా, హస = తల్లిదండ్రుల దగ్గర కూడ , రాజు ముందర కూడ, నవ్వ వద్దు.;**

పర-కాంతయా, చ, మా, హస = పరస్త్రీతో కూడ నవ్వవద్దు.;

ఆర్య-భూసురాన్, మా, హేడస్వ = మన్నించదగ్గ బ్రాహ్మణులను అవమానించవద్దు.

దీనిలో నామవాచకాలు:

సంసత్ (ద్. స్త్రీ.) = సభ.

సంసత్, సంసదౌ, సంసదః (ద. స్త్రీ. – ప్రథమా)

సంసది, సంసదోః, సంసత్సు (ద. స్త్రీ. – సప్తమీ)

నికటమ్ (అ. న.) = సమీపము .

నికటమ్, నికటే, నికటాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

నికటే, నికటయోః, నికటేషు (అ. న. – సప్తమీ)

ఇది విశేషణమైనప్పుడు ( = దగ్గరగా ఉన్నది.) త్రిలింగాలలో, నికటః(పుం), నికటా(స్త్రీ), నికటమ్(అ).

పితా (ఋ. పుం.) = తండ్రి .

ఏకశేషవృత్తినిపట్టి, ఇది ద్వివచనంలో పితృశబ్దాన్ని, మాతృశబ్దాన్ని కూడ చెప్పుతుంది.

పితా, పితరౌ, పితరః (ఋ. పుం. – ప్రథమా)

పితుః, పిత్రోః, పితౄణామ్ (ఋ. పుం.- షష్ఠీ)

భూపతిః (ఇ. పుం.) = రాజు

భూపతిః, భూపతీ, భూపతయః (ఇ. పుం.)

భూపతేః, భూపత్యోః, భూపతీనామ్ (ఇ. పుం. – షష్ఠీ)

సవిధమ్ (అ. న.) = సమీపము

సవిధమ్, సవిధే, సవిధాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సవిధే, సవిధయోః, సవిధేషు (అ. న. – సప్తమీ)

ఇది విశేషణమైనప్పుడు, (= దగ్గరగా ఉన్నది.)

త్రిలింగాలలో, సవిధః(పుం.), సవిధా(స్త్రీ.), సవిధమ్ (న.).

కాంతా (ఆ. స్త్రీ.) = స్త్రీ, భార్య.

కాంతా, కాంతే, కాంతాః (ఆ. స్త్రీ. - ప్రథమా)

కాంతయా, కాంతాభ్యామ్. కాంతాభిః (ఆ. స్త్రీ. తృతీయా)

ఇది విశేషణమైనప్పుడు, (=అందమైనది) త్రిలింగాలలో, కాంతః (పుం.), కాంతా(స్త్రీ.), కాంతమ్(న.)

భూః (ఊ. స్త్రీ,) = భూమి

భూః, భువౌ, భువః (ఊ. స్త్రీ. – ప్రథమా)

భువి, భువోః, భూషు (ఊ. స్త్రీ. – సప్తమీ)

భూసురః (అ. పుం.) = బ్రాహ్మణుడు

భూసురః, భూసురౌ, భూసురాః (అ. పుం. – ప్రథమా)

భూసురమ్, భూసురౌ, భూసురాన్ (అ. పుం.- ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

ఆర్యః (అ. పుం.) = పూజ్యుడు

ఆర్యః (అ. పుం.), ఆర్యా(ఆ. స్త్రీ.), ఆర్యమ్ (అ. న.)

ఆర్యః, ఆర్యౌ, ఆర్యాః (అ. పుం. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

పరః (అ. పుం.) = ఇతరుడు

పరః, పరౌ, పరే (అ. పుం. – ప్రథమా)

పరస్య, పరయోః, పరాణామ్ (అ. పుం.– షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

హస (హస-పర-లోట్)

హస/హసతాత్, హసతమ్, హసత (లోట్-మధ్యమపురుష)

హేడస్వ (హేడ-ఆత్మ-లోట్)

హేడస్వ, హేడేథామ్, హేడధ్వమ్ (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

మా = వద్దు

చ = కూడ

దీనిలో సమాసాలు:

పితరౌ

మాతా చ పితా చ, పితరౌ = మాతయు పితయు, పితరౌ (మాతాపితరౌ అని కూడ)

తయోః, పిత్రోః = ఆ ఇద్దరియొక్క, పిత్రోః

భూపతిః

భువః పతిః, భూపతిః = భువియొక్క పతి, భూపతిః.

పరకాంతా

పరస్య కాంతా, పరకాంతా = పరునియొక్క కాంత, పరకాంతా.

ఆర్యభూసురః

భువి సురః, భూసురః = భువియందు సురుడు, భూసురుడు. (సురలు అని తప్పు, ఈ సురుడు అనే శబ్దం ఎక్కడా కనబడదు. అసుర /అసురుడు అన్నది మనకు తెలిసినదే.)

ఆర్యః చ అసౌ భూసురః, ఆర్యభూసురః = అర్యుడైన భూసురుడు, ఆర్యభూసురః.

కొన్ని వివరాలు:.

పిత్రోః+చ = పిత్రోశ్చ (విసర్గ సంధి)

భూపతేః+సవిధే = భూపతేస్సవిధే (విసర్గసంధి)

లేదా, 'భూపతేః సవిధే' అని ఐనా ఉండవచ్చు.

హేడస్వ+ఆర్య = హేడస్వార్య (సవర్ణదీర్ఘం)

మా అనే అవ్యయం మీద హస అనే లోట్ రూపమే కాక, అహాసీః అనే లుఙ్ రూపం కూడ రావచ్చు. ఐతే, అప్పుడు ఆ లుఙ్ రూపంలో అట్ (అ) రాదు. మా హాసీః అని ఔతుంది.

మాతాచ పితా చ, మాతృపితరౌ = మాతా ,పితా, ఇరువురు- అనే అర్థంలో మాతృపితరౌ అని ఔతుంది. కాని - తల్లి, తండ్రి,ఇద్దరిని కలిపి పితరౌ అని కూడ చెప్పవచ్చు. ఇదే ఏకశేషం. సరూపాలైన శబ్దాలను ఒకే విభక్తిలో చెప్పేటప్పుడు, ఆ శబ్దాలలో ఒకటి మాత్రమే మిగలటం ఏకశేషం. పితరౌ, శ్వశురౌ, భ్రాతరౌ, పుత్రౌ... మొదలైనవి ముఖ్యమైన ఉదాహరణలు.

68. నీరం ప్రాణాధార-స్సరసోక్తిచయస్య వక్త్రమాధారః,
నారీ పుంసాం భూషా, స్త్రీణాం సౌందర్య మంబరం సుమతే

**మూలం:**

**నీరే ప్రాణాధారము నోరే రసభరితమైన నుడువుల కెల్లస్,**
**నారియె నరులకు రత్నము చీరయె శృంగారమండ్రు సిద్ధము సుమతీ!**

(మూలంలో, 'చీరయ శృంగారమండ్రు...' అన్నచోట ఉన్న 'చీర' అన్న మాటకు వస్త్రం అని, 'శృంగారం' అన్న మాటకు అందం అని,అర్థం. పైగా,మూలంలో 'స్త్రీలకు' అని నిర్దేశం లేదు.)

పదవిభాగం:

ప్రాణ-ఆధారః, నీరమ్, సరస-ఉక్తి-చయస్య, వక్త్రమ్, ఆధారః, నారీ, పుంసామ్, భూషా, స్త్రీణామ్, సౌందర్యమ్, అంబరమ్.

**టీక:**

ప్రాణ-ఆధారః, నీరమ్ (భవతి) = ప్రాణాలకు ఆధారం నీరు (ఔతుంది.).;
సరస-ఉక్తి-చయస్య, ఆధారః, వక్త్రమ్ (భవతి)= రసవంతమైన మాటల కెన్నిటికో నోరే ఆధారం (ఔతుంది.).;
పుంసామ్, భూషా, నారీ (భవతి) = పురుషులకు అలంకారం, స్త్రీ/భార్య (ఔతుంది.).;
స్త్రీణామ్, సౌందర్యమ్, అంబరమ్ (భవతి) = స్త్రీలకు అందం, వస్త్రం. (ఔతుంది.)
(మూలంలో 'స్త్రీలకు' అని నిర్దేశం లేదు.)

దీనిలో నామవాచకాలు:

నీరమ్ (అ. న.) = నీరు

ప్రాణాః (అ. పుం.- నిత్యబహు) = అసువు,ఊపిరి, ఉసురు. ఈ శబ్దాన్ని మనం క్రితమే చూచాము.

ప్రాణాః (అ. పుం. – ప్రథమా-బహు)

ప్రాణానామ్ (అ. పుం. – సప్తమీ-బహు)

ఆధారః (అ. పుం.) = ఆధారము, నిలుపు, పట్టు.

రసః (అ. పుం.) = ఇక్కడ, రమ్యత అని.

రసః, రసౌ, రసాః (అ. పుం. – ప్రథమా)

రసేన, రసాభ్యామ్, రసైః (అ. పుం. – తృతీయా)

ఉక్తిః (ఇ. స్త్రీ.) = మాట

ఉక్తిః, ఉక్తీ, ఉక్తయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

ఉక్తేః, ఉక్త్యోః, ఉక్తీనామ్ (ఇ, స్త్రీ. – షష్ఠీ)

చయః (అ. పుం.) = సమూహము

చయః, చయౌ, చయాః (అ. పుం. – ప్రథమా)

చయస్య, చయయోః, చయానామ్ (అ. పుం. – షష్ఠీ)

వక్త్రమ్ (అ. న.) = నోరు

వక్త్రమ్, వక్త్రే, వక్త్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

నారీ (ఈ. స్త్రీ.) = స్త్రీ

నారీ, నార్యౌ, నార్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

నార్యాః, నార్యోః, నారీణామ్ (ఈ. స్త్రీ. – షష్ఠీ)

పుమాన్ (స. పుం.) = పురుషుడు

పుమాన్, పుమాంసౌ, పుమాంసః (స. పుం. – ప్రథమా)

పుంసః, పుంసోః, పుంసామ్ (స. పుం. –షష్ఠీ)

భూషా (ఆ. స్త్రీ.) = అలంకారం

భూషా, భూషే, భూషాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ. – ప్రథమా)

స్త్రియాః, స్త్రియోః, స్త్రీణామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

సౌందర్యమ్ (అ, న.) = అందము,చక్కదనము.

సౌందర్యమ్, సౌందర్యే, సౌందర్యాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

అంబరమ్ (అ. న.) = వస్త్రం

అంబరమ్,అంబరే. అంబరాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

సరసః (అ. పుం.) = రసముతోకూడినది, అందమైనది.

సరసః (అ. పుం). సరసా(ఆ. స్త్రీ.), సరసమ్ (అ. న.)

సరసా, సరసే, సరసాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి=ఔతుంది అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

లేవు.

దీనిలో సమాసాలు:

ప్రాణాధారః

ప్రాణానామ్ ఆధారః, ప్రాణాధారః = ప్రాణములకు ఆధారము, ప్రాణాధారః.

సరసోక్తిచయః

రసేన సహితా, సరసా = రసముతో కూడినది, సరసా.

సరసా చ సా ఉక్తిః, సరసోక్తిః = సరస ఐన ఉక్తి, సరసోక్తిః.

సరసోక్తీనామ్ చయః, సరసోక్తిచయః = సరసోక్తులయొక్క చయము, సరసోక్తిచయః.

కొన్ని వివరాలు:

ప్రాణ+ఆధారః = ప్రాణాధారః (సవర్ణదీర్ఘం)

ఆధారః + సరస =ఆధారస్సరస (విసర్గసంధి)

సరస+ఉక్తి = సరసోక్తి (గుణం)

ప్రాణాః లో ప్ర, ఆధారః లో ఆ, ఉపసర్గలు.

సరసంలో స, సహ అనే అవ్యయానికి మారురూపం.

సుందరస్య భావః/లక్షణమ్, సౌందర్యమ్ = సుందరముయొక్క భావము, సౌందర్యమ్.

69. కేనాపి మాఽస్తు వైరం, సంప్రాప్తే మా వ్యథాఽస్తు దారిద్ర్యే,
మా వద సభాసు పరుషం, మా దేహి మనః స్త్రియై సుమతే **(ఆర్యా)**

మూలం:

పగ వల దెవ్వరితోడను వగవంగా వలదు లేమి వచ్చినపిదపన్

దెగనాడవలదు సభలను, మగువకు మనసీయవలదు మహిలో సుమతీ!'

పదవిభాగం:

ఇది ఆర్యాచ్ఛందస్సు.

కేన, అపి, మా, అస్తు, వైరమ్, సంప్రాప్తే, మా, వ్యథా, అస్తు, దారిద్ర్యే, మా, వద, సభాసు, పరుషమ్, మా, దేహి, మనః, స్త్రియై, సుమతే.

టీక:

కేన, అపి, వైరమ్, మా, అస్తు = ఎవరితోను పగ వద్దు.;

దారిద్ర్యే, సంప్రాప్తే, వ్యథా, మా, అస్తు = దారిద్ర్యం వచ్చినప్పుడు దిగులు పడవద్దు.;

సభాసు, పరుషమ్, మా, వద = సభలలో కఠినంగా మాటలాడ వద్దు.;

స్త్రియై, మనః, మా, దేహి = స్త్రీకి మనస్సు ఈయవద్దు.;

దీనిలో నామవాచకాలు:

వైరమ్ (అ. న.) = పగ, శత్రుత్వము.

వైరమ్, వైరే, వైరాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

వ్యథా (ఆ. స్త్రీ.) = బాధ,దిగులు.

వ్యథా, వ్యథే, వ్యథాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దారిద్ర్యమ్ (అ. న.) = దరిద్రత్వం, దీనత్వం, బీదరికం, లేమి.

దారిద్ర్యమ్, దారిద్ర్యే, దారిద్ర్యాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)

దారిద్ర్యే, దారిద్ర్యయోః, దారిద్ర్యేషు (అ. న.- సప్తమీ)

సభా (ఆ. స్త్రీ.) = సభ, కొలువు

సభా, సభే, సభాః (ఆ. స్త్రీ, -ప్రథమా)

సభాయామ్, సభయోః, సభాసు (ఆ. స్త్రీ. – సప్తమీ)

మనః (స. న.) = మనస్సు, హృదయము, మది

మనః, మనసీ, మనాంసి (స. న.– ప్రథమా, ద్వితీయా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = స్త్రీ.

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ.- ప్రథమా)

స్త్రియై, స్త్రీభ్యామ్, స్త్రీభ్యః (ఈ. స్త్రీ. – చతుర్థీ)

దీనిలో విశేషణాలు:

ప్రాప్తమ్ (అ. న.) = వచ్చినది, చెందినది/చెందబడినది.

ప్రాప్తమ్. ప్రాప్తే, ప్రాప్తాని(న. పుం.- ప్రథమా. ద్వితీయా)

ప్రాప్తే, ప్రాప్తయోః, ప్రాప్తేషు (అ. న.- సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

కః (మ. పుం.- కిమ్ శబ్దః)

కః, కౌ, కే (మ. కిమ్-పుం.- ప్రథమా)

కేన, కాభ్యామ్, కైః (మ. పు.- తృతీయా)

దీనిలో క్రియాపదాలు:

అస్తు (అస-పర-లోట్)

అస్తు/స్తాత్, స్తః, సంతు (లోట్-ప్రథమపురుష)

వద (వద-పర-లోట్)

వద/వదతాత్, వదతమ్, వదత (లోట్-మధ్యమపురుష)

దేహి (దా - పర-లోట్)

దేహి/దత్తత్, దత్తమ్, దత్త (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = ఐనా, కూడ

మా = వద్దు , మా అస్తు = కా రాదు.

పరుషమ్ = పరుషమైన విధంగా (ఇది నపుంసకలింగంలాగా అనిపిస్తుందికాని, కాదు.

క్రియావిశేషణమైన అవ్యయం. మధురం చుకూజ (=మధురముగా కూసెను) అన్నట్లు.

దీనిలో సమాసాలు:

రెండుగాని ఎక్కువగాని పదాలు కలసిన సమాసాలు దీనిలో లేవు.

కొన్ని వివరాలు:

కేన+అపి = కేనాపి (సవర్ణదీర్ఘం)

మా+అస్తు = మాస్తు (సవర్ణదీర్ఘం)

వృథా + అస్తు = వృథాస్తు (సవర్ణదీర్ఘం)

మనః+స్త్రియై = మనస్స్త్రియై/మనఃస్త్రియై

సంప్రాప్తం లో సం, ఉపసర్గ.

పరుషస్య భావః, పారుష్యమ్ = పరుషముయొక్క భావం, పారుష్యమ్.

**అలాగే, దరిద్రస్య భావః, దారిద్ర్యమ్ = దరిద్రుని భావం, దారిద్ర్యమ్.**

**మనం వాడుకలో బీదరికం/లేమి/లేమిడి అనే అర్థంలో దరిద్రం అనే మాటను వాడుతాము.**

**ఉదా:- వాళ్ళు కటికి దరిద్రం అనుభవిస్తున్నారు. వాడికి దరిద్రం పట్టింది.**

**కాని నిజానికి, దరిద్రః అనేది విశేషణం, దారిద్ర్యం అనేది నామవాచకం. కాబట్టి, పేదరికం/లేమిడి అనే అర్థంలో దారిద్ర్యం అనటం ఒప్పు, లేనివాడు/బీదవాడు అనే అర్థంలో దరిద్రుడు  అనటం ఒప్పు. మనం ఈ రెండవది బాగానే అంటాముగాని, ఆ మొదటిదానిని తప్పుగా అంటూ ఉంటాము. ఇంతకు ముందు శాంతము అనే మాటనుగురించి చెప్పుకొన్నాము ఇలాగే.**

70. ఆచార్యం చ, సుతం చ, క్ష్మాపం చ, ప్రియసతీం చ,దేవం చ,

నో యాంతి రిక్తహస్తాః  ప్రాజ్ఞాః, సుధియా మిదం మతం  సుమతే

**మూలం:**

**పతి కడకుఁ దన్నుఁ గూర్చిన సతికడకును వేల్పుకడకు సద్గురుకడకున్**

**సుతుకడకు రిత్త చేతులఁ  మతిమంతులు జనరు నీతి మార్గము సుమతీ!'**

**పదవిభాగం:**

**ఆచార్యం, చ, సుతం, చ, క్ష్మాపం, చ, ప్రియ-సతీం, చ, దేవం, చ, నో, యాంతి, రిక్త-హస్తాః, ప్రాజ్ఞాః, సుధియామ్, ఇదమ్, మతమ్, సుమతే.**

టీక:

ఆచార్యమ్ , చ, సుతమ్, చ, క్ష్మాపమ్, చ = గురువును, కొడుకును, రాజును,

ప్రియ-సతీం, చ, దేవం, చ  = ప్రియమైన భార్యను, దేవుడిని (దేవతాదర్శనానికి);

ప్రాజ్ఞాః, రిక-హస్తాః, నో, యాంతి = అన్నీ తెలిసినవాళ్ళు, వట్టి చేతులతో చేరరు.;

ఇదమ్, సుధియామ్, మతమ్ = ఇది, పండితుల మాట.

(పైన చెప్పిన వాళ్ళను చూడటానికి వెళ్ళేటప్పుడు ఏదైన కానుక/బహుమతి తీసుకోని పోవటం సంప్రదాయం.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ఆచార్యః (అ. పుం.) = గురువు

**ఆచార్యః, ఆచార్యౌ, ఆచార్యాః (అ. పుం.- ప్రథమా)**

**ఆచార్యమ్, ఆచార్యౌ, ఆచార్యాన్ (అ. పుం.- ద్వితీయా)**

**సుతః (అ. పుం.) = కొడుకు**

**సుతః, సుతౌ, సుతాః (అ. పుం. – ప్రథమా)**

**సుతమ్, సుతౌ, సుతాన్ (అ. పుం.– ద్వితీయా)**

**క్ష్మా (ఆ. స్త్రీ.) = భూమి**

**క్ష్మా, క్ష్మే, క్ష్మాః (ఆ. స్త్రీ. - ప్రథమా)**

**క్ష్మామ్, క్ష్మే, క్ష్మాః (ఆ. సీ. ద్వితీయా)**

**క్ష్మాయాః, క్ష్మయోః, క్ష్మాణామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)**

**క్ష్మాపః (అ. పుం.) = రాజు**

**క్ష్మాపః. క్ష్మాపౌ, క్ష్మాపాః (అ. పుం. –ప్రథమా)**

**క్ష్మాపమ్, క్ష్మాపౌ, క్ష్మాపాన్ (అ. పుం. – ద్వితీయా)**

**సతీ (ఈ. స్త్రీ.) = భార్య**

**సతీ, సత్యౌ, సత్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

**సతీమ్, సత్యౌ, సతీః (ఈ. స్త్రీ. – ద్వితీయా)**

**దేవః (అ. పుం.) = దేవుడు**

**దేవః, దేవౌ, దేవాః (అ. పుం. – ప్రథమా)**

**దేవమ్, దేవౌ, దేవాన్ (అ. పుం. – ద్వితీయా)**

**హస్తః (అ. పుం.) = చేయి**

**హస్తః, హస్తౌ, హస్తాః (అ. పుం. – ప్రథమా)**

**హస్తేన, హస్తాభ్యామ్, హస్తైః (అ. పుం. - తృతీయా)**

ప్రాజ్ఞః (అ. పుం.) = అంత తెలిసినవాడు, పండితుడు

ప్రాజ్ఞః, ప్రాజ్ఞౌ, ప్రాజ్ఞాః (అ. పుం. – ప్రథమా)

ప్రాజ్ఞస్య, ప్రాజ్ఞయోః, ప్రాజ్ఞానామ్ (అ. పుం.- షష్ఠీ)

ఇది అన్యత్ర విశేషణంకూడ.

సుధీః (ఈ. పుం.) = పండితుడు, తెలిసినవాడు.

సుధీః, సుధియౌ, సుధియః (ఈ. పుం.- ప్రథమా)

సుధియః, సుధియోః, సుధియామ్ (ఈ. పుం.- షష్ఠీ)

మతమ్ (అ. న.) = పద్ధతి, తీరు

మతమ్, మతే, మతాని (అ. పుం.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

ప్రియా (ఆ. స్త్రీ.) = ఇష్టమైనది

ప్రియః (అ. పుం.), ప్రియా(ఆ. స్త్రీ.), ప్రియమ్ (అ. న.)

ప్రియా, ప్రియే, ప్రియాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

రిక్తః (అ. పుం.) = వట్టిది

రిక్తః(అ. పుం.). రిక్తా(ఆ. స్త్రీ.), రిక్తమ్(అ. న.)

రిక్తః, రిక్తౌ, రిక్తాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

ఇదమ్ (మ. న. – ఇదమ్ శబ్దః )

ఇదమ్, ఇమే, ఇమాని (మ. న.- ఇదమ్ శబ్దః ప్రథమా, ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

యాంతి (యా-పర-లట్ –ప్ర.పు-బహు)

యాతి, యాతః, యాంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

చ = కూడ

నో = కాదు, లేదు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

క్ష్మాపః

క్ష్మామ్ పాతి ఇతి, క్ష్మాపః = క్ష్మాను పాలించువాడు, క్ష్మాపః.

ప్రియసతీ

ప్రియా చ సా సతీ, ప్రియసతీ = ప్రియ ఐన సతి, ప్రియసతీ.

రిక్తహస్తః

రిక్తౌ హస్తౌ యస్య సః, రిక్తహస్తః = రిక్తములైన హస్తములు ఎవనికో/ఎవనివో వాడు, రిక్తహస్తః.

సుధీః

సుష్ఠు/శోభనం ధీః యస్య సః, సుధీః = సుష్ఠు ఐన ధీ ఎవనికో అతడు, సుధీః.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

ప్రాజ్ఞాః + సుధియామ్ = ప్రాజ్ఞాస్సుధియామ్ / ప్రాజ్ఞాః సుధియామ్

ఆచార్యః లో ఆ, ప్రాజ్ఞః లో ప్ర, ఆ, ఉపసర్గలు.

ఇక్కడ ఆచార్యః అంటే గురువు అని అర్థం. ఆచర్యః అని ఇంకొక పదం ఉంది. దానికి అర్థం, 'సంచరించదగ్గ స్థలం' అని అర్థం. ఈ రెండు శబ్దాలూ చర ధాతువునుండి వచ్చినవేకాని, చేరిన కృత్ ప్రత్యయాలు వేరు వేరు.

తెలుగు విభక్తుల వాడుకకు, సంస్కృతవిభక్తుల వాడుకకు మధ్య ఉన్న ఒక ముఖ్యమైన భేదాన్ని గమనించే సందర్భం ఇక్కడ వచ్చింది.

ఉదా : 'ఒక చోటకుగాని, ఒక వ్యక్తి దగ్గరకుగాని వెళ్ళాడు'అనే అర్థంలో తెలుగు వాక్యాలు ఇలా ఉంటాయి. 'ఆమె అడవికి వెళ్ళింది', 'వాడు తన తండ్రి దగ్గరకు వెళ్ళాడు.' రెండు

చోట్లకూడ, గమ్యవస్తువాచకశబ్దంమీద షష్ఠీవిభక్తి -కి,కు - చేరింది.
వీటికి సంస్కృతవాక్యాలు ఇలా ఉంటాయి. 'సా వనం అగచ్ఛత్.' , 'సః ఆత్మనః తాతం అగచ్ఛత్.'
ఇక్కడ, రెండు గమ్యవాచకశబ్దాలకు ద్వితీయావిభక్తి చేరింది. అంటే, తెలుగు షష్ఠికి సంస్కృతద్వితీయ అన్నమాట. సాంప్రదాయపండితులు చెప్పే రీతిలో ఐతే వీటికి, 'ఆమె అడవినిగురించి వెళ్ళెను, ' అని, 'అతడు తన తండ్రినిగురించి వెళ్ళెను.' అని, చెప్పాలి.
'ఆమె యిల్లు సేరెను.' అన్నట్లు కావ్యభాషలో ఉండే తెలుగు వాక్యాలలో ద్వితీయార్థంలో కనబడే ప్రథమకుకూడ, సంస్కృతవాక్యంలో వ్రాసేటప్పుడు, పైన చెప్పినట్లు ద్వితీయావిభక్తే వస్తుంది, 'సా గృహం ప్రాప.' అని.
ఐతే, 'వాడు తినటానికి పోతున్నాడు. ' అనేచోట ఉన్న షష్ఠి, గమ్యవస్తువాచకంమీద లేదు కాబట్టి పై నియమం వర్తించదు. ఇక్కడ, 'ఫలానా పనిని చేయటానికి' అని అర్థం కాబట్టి, ఆ అర్థంలో ఉభయభాషలలోనువాడే 'తుమున్' ప్రత్యయమే వచ్చి, 'సః భోక్తుమ్ గచ్ఛతి.' అని ఔతుంది.
ఇలాంటి విషయాలు ప్రారంభకులను కొంత తికమక పెట్టేవేకాని, కొద్ది కొద్దిగా వాటిని కూడ స్పృశించాలి.

71. దాసీ చ కార్యకరణే, రతేషు రంభా చ , మంత్రణే సచివః,
మాతా చ భుక్తిసమయే, పత్యుః పత్నీ భవేత్సదా సుమతే

**మూలం:**

**పని చేయు నెడల దాసియు ననుభవమున రంభ, మంత్రి యాలోచనలన్,**
**దన భుక్తి యెడలఁ దల్లియు ననఁ దన కులకాంత యుండ నగురా సుమతీ!**

**పదవిభాగం:**

దాసీ, చ, కార్య-కరణే, రతేషు, రంభా, చ, మంత్రణే, సచివః, మాతా, చ, భుక్తి-సమయే, పత్యుః, పత్నీ, భవేత్, సదా, సుమతే.

టీక:

పత్యుః, పత్నీ, సదా = భర్తకు భార్య ఎప్పుడూ;

కర్మ-కరణే, దాసీ, చ = పనులు చేయటంలో పనికత్తెగాను;

రతేషు, రంభా, చ = శృంగారచర్యలలో రంభగాను;

మంత్రణే, సచివః = ఆలోచన చేసేటప్పుడు మంత్రిగాను,

భుక్తి-సమయే, మాతా, చ = భోజనసమయంలో  తల్లిగాను;

భవేత్ = ఉండాలి.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

దాసీ (ఈ. స్త్రీ.) = పనికత్తె

దాసీ, దాస్యౌ, దాస్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

కార్యమ్ (న. న.) = పని

కార్యమ్, కార్యే, కార్యాణి(న. న. – ప్రథమా, ద్వితీయా)

కార్యస్య, కార్యయోః, కార్యాణామ్ (న. న. – షష్ఠీ)

రతమ్ (అ. న.) = శృంగారచర్య

రతమ్, రతే, రతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

రతే, రతయోః, రతేషు (అ. న.- సప్తమీ)

రంభా (ఆ. స్త్రీ.) = ఒక అప్సరస పేరు

రంభా, రంభే, రంభాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

మంత్రణమ్ (అ. న.) = పర్యాలోచనము, మంతనము.

మంత్రణే, మంత్రణయోః, మంత్రణేషు (అ. న. – సప్తమీ)

సచివః (అ. పుం.) = మంత్రి

సచివః, సచివౌ, సచివాః (అ. పుం. – ప్రథమా)

మాతా (ఋ. స్త్రీ.) = అమ్మ

మాతా, మాతరౌ, మాతరః (ఋ. స్త్రీ. –ప్రథమా)

భుక్తిః (ఇ. స్త్రీ.) = తిండి

భుక్తిః, భుక్తీ, భుక్తయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

భుక్తేః, భుక్త్యోః, భుక్తీనామ్ (ఇ. స్త్రీ. – షష్ఠీ)

సమయః (అ. పుం.) = కాలము, వేళ.

సమయః, సమయౌ, సమయాః (అ. పుం. – ప్రథమా)

సమయే, సమయయోః, సమయేషు (అ. పుం. – సప్తమీ)

పతిః (ఇ. పుం.) = భర్త, మగడు. ఇది విశిష్టశబ్దమని ఇంతకు మునుపే చూసాము.

పతిః, పతీ, పతయః (ఇ. పుం.- ప్రథమా)

పత్యుః, పత్యోః, పతీనామ్ (ఇ. పుం.- షష్ఠీ)

పత్నీ (ఈ. స్త్రీ.) = భార్య

పత్నీ, పత్న్యౌ, పత్న్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

లేవు.

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

భవేత్ (భూ-పర-విధి లిఙ్)

భవేత్, భవేతామ్, భవేయుః (విధి లిఙ్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

చ = కూడ

సదా = ఎల్లప్పుడు

దీనిలో సమాసాలు:

**కార్యకరణం**

**కార్యాణామ్ కరణమ్, కార్యకరణమ్= కార్యములయొక్క కరణము(చేయుట), కార్యకరణమ్.**

**భుక్తిసమయః**

**భుక్తేః సమయః, భుక్తిసమయః = భుక్తియొక్క సమయము, భుక్తియొక్క సమయః.**

**కొన్ని వివరాలు:**

**పతి శబ్దం విశిష్టం. దానిని ఇంతకు ముందే చూచాము.**

72. పరనారీసోదర ఇవ, పరవిత్తే నిస్పృహశ్చ, పరహితకృత్,

పరరోషసహ శ్చరతి, స్తుతిమూకో య స్స ఉత్తమ స్సుమతే!

**మూలం:**

**పరనారీసోదరుడై, పరధనముల కాస పడక, పరులకు హితుడై,**

**పరులు దనుఁ బొగడ నెగడక, పరు లలిగిన నలుగనతడు పరముడు సుమతీ!**

**(నెగడుట అంటే వర్ధిల్లటం అని నిఘంటువులో అర్థం కాని, ఇక్కడ నెగడక అంటే 'పొంగిపోక' అని అర్థం. ఈ పద్యానికి 'వేమా' అనే తోకను తగిలించి, ఎవరో వేమనపద్యాలలో కలిపారు. దానిని వేమనపద్యాల అనువాదంలో చూద్దాము.)**

**పదవిభాగం:**

**పర-నారీ-సోదరః, ఇవ, పర-విత్తే, నిః+స్పృహః, చ, పర-హిత-కృత్, పర-రోష-సహః, చరతి,స్తుతి-మూకః, యః, సః, ఉత్తమః, సుమతే.**

**టీక:**

**పర-నారీ-సోదరః, ఇవ = పరస్త్రీలకు సోదరుడిలాగా;**

**పర-విత్తే, నిః-స్పృహః, చ = ఇతరుల సొత్తు మీద ఆస లేనివాడై;**

**పర-హిత-కృత్ = పరులకు మేలు చేసేవాడై;**

**పర-రోష-సహః = పరుల కోపాన్ని సహించేవాడై,**

స్తుతి-మూకః =మెప్పుల విషయంలో మూగగా ఉండేవాడై (మౌనం వహించేవాడై. పట్టించుకోక అని భావం.);

యః, చరతి, సః, ఉత్తమః = ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో వాడు ఉత్తముడు.

దీనిలో నామవాచకాలు:

నారీ (ఈ. స్త్రీ.) = స్త్రీ

నారీ, నార్యౌ, నార్యః (ఈ. స్త్రీ.–ప్రథమా)

నార్యాః, నార్యోః, నారీణామ్ (ఈ. స్త్రీ.–షష్ఠీ)

సోదరః (అ. పుం.) = తోబుట్టువు, అన్న/తమ్ముడు

సోదరః, సోదరౌ, సోదరాః (అ. పుం.- ప్రథమా)

విత్తమ్ (అ. న.) = ధనం, సొమ్ము.

విత్తమ్, విత్తే, విత్తాని (అ. న. - ప్రథమా)

విత్తే, విత్తయోః, విత్తేషు (అ. న. – సప్తమీ)

స్పృహా (ఆ. స్త్రీ.) = కోరిక.

స్పృహా, స్పృహే, స్పృహాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

స్తుతిః (ఇ. స్త్రీ.) = పొగడిత, మెప్పు, మెచ్చుకోలు.

స్తుతిః, స్తుతీ, స్తుతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

స్తుతౌ/స్తుత్యామ్, స్తుత్యోః, స్తుతిషు (ఇ. స్త్రీ. – సప్తమీ)

దీనిలో విశేషణాలు:

నిస్స్పృహః (అ. పుం.) = కోరిక లేని వాడు.

నిస్స్పృహః (అ. పుం.), నిస్స్పృహా(ఆ. స్త్రీ.), నిస్స్పృహమ్ (అ. న.)

నిస్స్పృహః, నిస్స్పృహౌ, నిస్స్పృహాః (అ. పుం. – ప్రథమా)

హితమ్ (అ. న.) = మేలైనది

హితః (అ. పుం.), హితా (ఆ. స్త్రీ.), హితమ్ (అ. న.)

హితమ్, హితే, హితాని (అ. న. –ప్రథమా, ద్వితీయా)

హితకృత్ (త. పుం.) = మేలుచేయునది

హితకృత్(త. పుం.), హితకృత్ (త. స్త్రీ.) హితకృత్ (త. న.)

హితకృత్, హితకృతౌ, హితకృతః (అ. పుం.- ప్రథమా)

(*ఇలాంటి పదాలు స్త్రీ, పుం,లింగాలలో ఒకలాగే ఉంటాయి, నపుంసకలింగంలో ప్రథమ,ద్వితీయలలో మాత్రం మారుతాయి. హితకృత్, హితకృతీ, హితకృంతి - నపుం..)

రోషసహః (అ. పుం.) = రోషమును సైచువాడు.

రోషసహః(అ. పుం.), రోషసహా(అ. స్త్రీ.), రోషసహమ్ (అ. న.)

రోషసహః, రోషసహౌ, రోషసహాః (అ. పుం. – ప్రథమా)

మూకః (అ. పుం.) = మూగది (ఇక్కడ, 'మౌనంగా ఉండేవాడు' అని అర్థం.)

మూకః (అ. పుం.), మూకా(ఆ. స్త్రీ.), మూకమ్ (అ. న.)

మూకః, మూకౌ, మూకాః (అ. పుం. – ప్రథమా)

ఉత్తమః (అ. పుం.) = ఉత్తముదు, అందరను మించినవాడు

ఉత్తమః, ఉత్తమౌ, ఉత్తమాః (అ. పుం. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

పరః (అ. పుం.) = ఇతరుడు

పరః, పరౌ, పరే (అ. పుం. - ప్రథమా)

పరస్య, పరయోః, పరేషామ్ (అ. పుం. – షష్ఠీ)

యః (ద. పుం.- తత్ శబ్దః)

యః, యౌ, యే (ద. పుం. – యత్ శబ్దః –ప్రథమా)

సః (ద. పుం. – తత్ శబ్దః) =వాడు, అతడు.

సః, తౌ, తే (ద. పుం. – తత్ శబ్దః -ప్రథమా)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

చరతి (చర-పర-లట్)

చరతి, చరతః, చరంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

ఇవ = వలె

చ = కూడ

దీనిలో సమాసాలు:

పరనారీసోదరః

పరేషాంనార్యః, పరనార్యః = పరుల నారులు, పరనార్యః.

పరనారీణాం సోదరః, పరనారీసోదరః = పరనారులకు సోదరుడు, పరనారీసోదరః.

పరవిత్తమ్

పరేషామ్ విత్తమ్, పరవిత్తమ్ = పరులయొక్క విత్తము, పరవిత్తమ్.

నిస్స్పృహః

నిర్గతా, స్పృహా యస్య సః, నిస్స్పృహః = నిర్గతమైన(పోయిన/లేని) స్పృహ ఎవనికో వాడు, నిర్గతస్స్పృహః (స్పృహా అనేది స్త్రీలింగశబ్దమైనా, సమాసాంతకార్యాలవలన పుంవద్భావంతో, మొత్తం శబ్దానికి పుంలింగం.)

పరహితకృత్

పరేషాం హితమ్, పరహితమ్ = పరులకు హితము, పరహితమ్.

పరహితం కరోతి యః, సః , పరహితకృత్ = పరహితమును చేయువాడు ఎవడో వాడు, పరహితకృత్

పరరోషసహః

పరేషాం రోషః, పరరోషః, పరులయొక్క రోషము, పరరోషః.

పరరోషమ్ సహతే యః సః, పరరోషసహః = పరరోషమును సైచువాడు, పరరోషసహః.

స్తుతిమూకః

**స్తుతౌ మూకః, స్తుతిమూకః = స్తుతిపట్ల మూకుడు (పలుకని/పట్టించుకోని వాడు), స్తుతిమూకః.**

**కొన్ని వివరాలు:**

**సోదరః+ఇవ = సోదర ఇవ (విసర్గసంధి)**

**నిః+స్పృహః = నిస్స్పృహః/నిఃస్పృహః (విసర్గసంధి)**

**నిస్పృహః+చ = నిస్స్పృహశ్చ (విసర్గసంధి)**

**రోషసహః+చరతి= రోషసహశ్చరతి (విసర్గసంధి)**

**మూకః+యః = మూకో యః (విసర్గసంధి)**

**యః +సః =యస్సః (విసర్గసంధి)**

**సః+ఉత్తమః = స ఉత్తమః (విసర్గసంధి)**

**ఉత్తమః+సుమతే = ఉత్తమస్సుమతే / ఉత్తమః సుమతే (విసర్గసంధి)**

**యః చరతి సః ఉత్తమః – ఈ వాక్యంలో యత్తచ్ఛబ్దాల ప్రయోగాన్ని చూడండి.**

73. మా వహ పరదారరతిం, మా నింద పరాన్, న కాంక్ష పరవిత్తమ్.
మా కురు గోష్ఠి మసమై, ర్మా వ్రజ దైన్యే తు బాంధవాన్ సుమతే

**మూలం:**

**పరసతి కూటమిఁ గోరకు పరధనముల కాసపడకు, పరు నెంచకుమీ!**
**సరిగాని గోష్ఠిఁ జేయకు సిరి చెడి చుట్టంబుకడకుఁ జేరకు సుమతీ!**

**పదవిభాగం:**

**మా, వహ, పర-దార-రతిమ్, మా, నింద, పరాన్, చ, మా, గృధః, అన్య-ధనమ్, మా, కురు, గోష్ఠీమ్, అసమైః, మా, వ్రజ, దైన్యే, తు, బాంధవాన్, సుమతే.**

**టీక:**

**పర-దార-రతిమ్, మా, వహ = ఇతరుల భార్యలపట్ల అభిలాషను పెట్టుకోవద్దు,;**

**పరాన్, మా నింద, చ = ఇతరులను నిందించ వద్దు కూడ.;**

పర-విత్తమ్, న, కాంక్ష = మరొకరి సొమ్మును ఆసించకు.;

అ-సమైః, గోష్ఠీమ్, మా, కురు = నీకు సరికాని వాళ్ళతో ముచ్చట చేయవద్దు.;

దైన్యే. తు, బాంధవాన్, మా, వ్రజ = దారిద్ర్యంలో మాత్రం బంధువులను చేరవద్దు.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

దారాః (అ. పుం.- నిత్యబహు) = భార్య

ఈ శబ్దాన్ని ఇంతకు ముందే చూచి ఉన్నాము.

ఇది అకారాంతం, నిత్యబహువచనం.

దారాః (అ. పుం.- ప్రథమా-బహు)

దారేషు (అ. పుం. – సప్తమీ-బహు)

రతిః (ఇ. స్త్రీ.) = ఆసక్తి, కోరిక

రతిః, రతీ, రతయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

రతిమ్, రతీ, రతీః (ఇ. స్త్రీ. – ద్వితీయా)

విత్తమ్ (అ. న.) = ధనం, సొమ్ము.

విత్తమ్, విత్తే, విత్తాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

గోష్ఠీ (ఈ. స్త్రీ.) = సంభాషణం, చర్చ, ముచ్చట.

గోష్ఠీ, గోష్ఠ్యౌ, గోష్ఠ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

గోష్ఠీమ్, గోష్ఠ్యౌ, గోష్ఠీః (ఈ. స్త్రీ. – ద్వితీయా)

దైన్యమ్ (అ. న.) = దారిద్ర్యము , దురవస్థ

దైన్యమ్, దైన్యే, దైన్యాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

బాంధవః (అ. పుం.) = చుట్టము.

బాంధవః, బాంధవౌ, బాంధవాః (అ. పుం. – ప్రథమా)

బాంధవమ్, బాంధవౌ, బాంధవాన్ (అ. పుం. – ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

సమః (అ. పుం.) = సమానుడు, సరి, దీటు

సమః (అ. పుం.), సమా (ఆ. స్త్రీ.), సమమ్ (అ. న.)

సమః, సమౌ, సమాః (అ. పుం.- ప్రథమా)

సమేన, సమాభ్యామ్, సమైః (అ. పుం. - తృతీయా)

అసమః (అ. పుం.) = సరికానిది

అసమః(అ. పుం.), అసమా(ఆ. స్త్రీ.), అసమమ్(న.)

అసమేన, అసమాభ్యామ్, అసమైః (అ. పుం. –తృతీయా)

దీనిలో సర్వనామాలు:

పరః (అ. పుం.) = ఇతరుడు

పరః, పరౌ, పరే (అ. పుం. – ప్రథమా)

పరస్య, పరయోః, పరేషామ్ (అ. పుం.- షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

వహ (వహ-పర-లోట్ )

వహ/వహతాత్, వహతమ్, వహత (లోట్-మధ్యమపురుష)

నింద (ణిది/నింద్-పర-లోట్ )

నింద/నిందతాత్. నిందతమ్, నిందత (లోట్-మధ్యమపురుష)

కాంక్ష (కాక్షి/కాంక్ష-పర-లోట్ )

కాంక్ష/కాంక్షతాత్, కాంక్షతమ్, కాంక్షత (లోట్-మధ్యమపురుష)

కురు (కృ-పర-లోట్ - మధ్యమపురుష)

కురు/కురుతాత్, కురుతమ్. కురుత (లోట్- మధ్యమపురుష)

వ్రజ (వ్రజ-పర-లోట్)

వ్రజ/వ్రజతాత్, వ్రజతమ్, వ్రజత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

మా = వద్దు . మా వహ = పెట్టుకొనవద్దు

న = కాదు, వద్దు.  న కాంక్ష= కోరవద్దు.

తు = ఐతే, మాత్రము. దైన్యే తు = దారిద్ర్యంలో మాత్రం.

తు అనే ఈ అవ్యయానికి వాడుకలో చాల ఉపయోగం ఉంది. కొన్ని వాక్యాలు చూద్దాం.

స తు ముఖ్యః = వాడు మాత్రం ముఖ్యుడే.

తయోస్తు నైవ మైత్రీ = వాళ్లిద్దరికైతే మైత్రి అన్నదే లేదు.

కథం తు సమ్యక్ ? = ఎలా ఐతే మరి బాగుంటుంది?

ధనం తు కియదపి దేయం, బుద్ధి స్తు కుతః? = డబ్బంటే ఎంతైనా ఇయ్యవచ్చు, బుద్ధి అనేది ఎక్కడనుండి (ఇచ్చేది)?

'న చుంబితం తు.' అని కాళిదాసు ఒకచోట వ్రాసిన 'తు' ను పట్టుకొని మన వాళ్ళు ఎంత సారస్యాన్ని చెప్పేవాళ్ళో!

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

పరదారరతిః

పరేషామ్ దారాః, పరదారాః = పరులయొక్క దారలు, పరదారాః.

పరదారేషు రతిః, పరదారరతిః = పరదారలపట్ల రతి, పరదారరతిః.

పరవిత్తమ్

పరేషామ్ విత్తమ్, పరవిత్తమ్ = పరులయొక్క విత్తము, పరవిత్తమ్.

అసమః

సమః న భవతి ఇత్ అసమః = సముడు కానివాడు, అసమః.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

అసమైః+మా = అసమైర్మా (విసర్గసంధి)

అసమః లో అ, న అనే అవ్యయానికి మారురూపం.

దీనస్య భావః/లక్షణమ్ దైన్యమ్ = దీనుని భావం, దైన్యమ్.

దీనః = దరిద్రః , దైన్యమ్ = దారిద్ర్యమ్

74. పరకాంతాగోష్ఠీభ్యః సాక్షాత్ భీష్మోఽపి యాతి జననిందామ్,

పరపురుషసమీపస్థా సతీ సుశీలాపి నింద్యతే సుమతే

**మూలం:**

**పరసతుల గోష్ఠినుండిన పురుషుడు గాంగేయుడైన భువి నిందఁబడుస్,**

**గరిత సుశీలయ యైనను బరు సంగతినున్న నిందపాలగు సుమతీ!**

**పదవిభాగం:**

**పర-కాంతా-గోష్ఠీభ్యః, సాక్షాత్, భీష్మః, అపి, యాతి, జన-నిందామ్, పర-పురుష-సమీపస్థా, సతీ, సుశీలా, అపి, నింద్యతే, సుమతే.**

**టీక:**

**పర-కాంతా-గోష్ఠీభ్యః, = పరస్త్రీలతో ముచ్చటల వలన,**

**సాక్షాత్,భీష్మః,అపి, జన-నిందామ్, యాతి= సాక్షాత్తూ భీష్ముడే ఐనా జనంచేత నింద పడుతాడు.**

**పర-పురుష-సమీపస్థా, సతీ, = పరపురుషుల దగ్గర ఉన్న ఇల్లాలు,**

**సుశీలా, అపి, నింద్యతే = శీలవతి ఐనప్పటికీ నిందపడుతుంది.**

**దీనిలో నామవాచకాలు:**

**కాంతా (ఆ. స్త్రీ.) = మహిళ (ఇది అన్యత్ర విశేషం- కాంతః, కాంతా, కాంతమ్)**

**కాంతా, కాంతే, కాంతాః (ఆ. స్త్రీ. – ప్రథమా)**

**కాంతయా, కాంతాభ్యామ్, కాంతాభిః (ఆ. స్త్రీ. – తృతీయా)**

**గోష్ఠీ (ఈ. స్త్రీ.) = ముచ్చట, సంభాషణము, చర్చ.**

**గోష్ఠీ, గోష్ఠ్యౌ, గోష్ఠ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)**

**గోష్ఠ్యాః, గోష్ఠీభ్యామ్, గోష్ఠీభ్యః (ఈ. స్త్రీ. – పంచమీ)**

**భీష్మః (అ. పుం.) = భీష్ముడు. (ఇది అన్యత్ర విశేషణం కూడ. భీష్మః, భిష్మా, భీష్మమ్.)**

భీష్మః, భీష్మౌ, భీష్మాః (అ. పుం. – ప్రథమా)

భీష్మేణ, భీష్మాభ్యామ్, భీష్మైః (అ. పుం. - తృతీయా

జనః (అ. పుం.) = పురుషుడు, జనుడు .

జనః, జనౌ, జనాః(అ. పుం. – ప్రథమా)

జనేన, జనాభ్యామ్, జనైః (అ. పుం.- తృతీయా)

నిందా (ఆ. స్త్రీ.) = నింద, దూరు.

నిందా, నిందే, నిందాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

నిందామ్, నిందే, నిందాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

పురుషః (అ. పుం.) = పురుషుడు. మగవాడు.

పురుషః, పురుషౌ, పురుషాః (అ. పుం. – ప్రథమా)

పురుషస్య, పురుషయోః, పురుషాణామ్ (అ. పుం.– షష్ఠీ)

సమీపమ్ (అ. న.) = దగ్గర

సమీపమ్, సమీపే, సమీపాని (అ. న. – ప్రథమా)

సమీపే, సమీపయోః, సమీపేషు (సప్తమీ)

సతీ (ఈ. స్త్రీ.) = స్త్రీ.

సతీ, సత్యౌ, సత్యః (ఈ. స్త్రీ. - ప్రథమా)

దీనిలో విశేషణాలు:

సమీపస్థః (అ. పుం.) = దగ్గర ఉన్నది, చేరువలోఉన్నది.

సమీపస్థః (అ. పుం.), సమీపస్థా (ఆ. స్త్రీ.), సమీపస్థమ్ (అ. న.)

సమీపస్థా, సమీపస్థే, సమీపస్థాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

సుశీలః (అ. పుం.) = మంచి శీలముగలవాడు.

సుశీలః (అ. పుం.), సుశీలా(ఆ. స్త్రీ.), సుశీలమ్(అ. న.)

సుశీలా, సుశీలే, సుశీలాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

పరః (అ. పుం.) = ఇతరము, వేరైనది.

పరః(అ. పుం.), పరా (ఆ. స్త్రీ.), పరమ్(అ. న.)

పరః, పరౌ, పరే (అ. పుం. – ప్రథమా)

పరస్య, పరయోః, పరేషామ్ (అ. పుం.- షష్ఠీ)

దీనిలో క్రియాపదాలు:

యాతి (యా-పర-లట్-ప్రథమపురుష)

యాతి, యాతః, యాంతి (లట్-ప్రథమపురుష)

నిన్ద్యతే (ణిది/నిన్ద్-కర్మణి-ఆత్మ-లట్)

నిన్ద్యతే, నిన్ద్యేతే, నిన్ద్యంతే (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

సాక్షాత్ = స్వయంగా.

అపి = ఐనా, కూడ.

దీనిలో సమాసాలు:

పరకాంతాగోష్ఠీ

పరేషాం కాంతాః, పరకాంతాః = పరులయొక్క కాంతలు, పరకాంతాః.

పరకాంతాభిః గోష్ఠీ, పరకాంతాగోష్ఠీ = పరకాంతలతో గోష్ఠి, పరకాంతాగోష్ఠీ.

పరపురుషసమీపస్థా

పరే చ తే పురుషాః, పరపురుషాః = పరులైన పురుషులు, పరపురుషులు.

పరపురుషాణాం సమీపమ్, పరపురుషసమీపమ్ = పరపురుషులయొక్క సమీపం, పరపురుషసమీపమ్.

పరపురుషసమీపే తిష్ఠతి/అస్తి ఇత్, పరపురుషసమీపస్థా = పరపురుషసమీపంలో ఉండేది, పరపురుషసమీపస్థా.

**సుశీలా**

**శోభనం శీలం యస్యాః సా, సుశీలా = చక్కని శీలము ఎవతికో ఆమె, సుశీలా.**

**కొన్ని వివరాలు:**

**భీష్మః + అపి = భీష్మో పి (విసర్గసంధి - పూర్వరూపం)**

**సుశీలా+అపి = సుశీలాపి (సవర్ణదీర్ఘం)**

**సుశీల లో సు, ఉపసర్గ.**

75. నాన్యేషాం వద హృద్గత, మహేతుకం నైవ గచ్ఛ పరగేహమ్,

త్యజ పరసక్తాం వనితాం, మాఽఽరోహ జ్ఞాతదుష్ట హయమపి సుమతే

**మూలం:**

**పరులకు నిష్టము సెప్పకు, పొరుగిండ్లకుఁ బనులు లేక పోవకు మెపుడున్,**

**బరుఁ గదిసిన సతిఁ గవయకు, మెరిగియు బిరుసైన హయము నెక్కకు సుమతీ!**

**(మూలం ఇక్కడ, 'పరులకనిష్టము సెప్పకు = పరులకు+అనిష్టము సెప్పకు' అని ఐ ఉండవచ్చేమో అని నా అనుమానం. కాని, అలా నాకు ఎక్కడా కనబడలేదు.**

**ఒకవేళ అదే సరైనదైతే, దానికి అనువాదం ఇలా ఉంటుంది.**

**'వద నాహిత మన్యేషామ్ = వద ,న, అ-హితమ్, అన్యేషామ్ = ఇతరులకు అహితమైనదానిని మాటలాడకు. = ఇతరులకు మేలు కానిదానిని పలుకవద్దు.') _**

**పదవిభాగం:**

**న, అన్యేషామ్, వద, హృత్-గతమ్, అ-హేతుకమ్, న, ఏవ, గచ్ఛ, పర-గేహమ్, త్యజ, పర-సక్తామ్, వనితామ్, మా, ఆరోహ, జ్ఞాత-దుష్ట-హయమ్, అపి, సుమతే**

**టీక:**

**హృత్-గతమ్, అన్యేషామ్, న, వద = మనసులోఉన్నది ఇతరులకు చెప్పకు.;**

**పర-గేహమ్, అ-హేతుకమ్, న, ఏవ, గచ్ఛ = ఇతరుల ఇంటికి కారణం లేకుండ పోనే పోవద్దు.;**

పర-సక్తామ్, వనితామ్, త్యజ = మరొకరిపట్ల ఆసక్తి ఉన్న స్త్రీని వదలివేయి.;

జ్ఞాత-దుష్ట-హయమ్, అపి, మా, ఆరోహ = దుడుకుది అని తెలిసిన గుర్రాన్ని ఎక్కవద్దు కూడ.

దీనిలో నామవాచకాలు:

హృత్ (ద్. న.) = మనస్సు

హృత్, హృదీ, హృంది (ద. న.- ప్రథమా)

హృది, హృదోః, హృత్సు (ద. న.- సప్తమీ)

హేతుః (ఉ. పుం.) = కారణము, కతము

హేతుః, హేతూ, హేతవః (ఉ. పుం. - ప్రథమా)

హేతుమ్, హేతూ, హేతూన్ (ఉ, పుం. –ద్వితీయా)

గేహమ్ (అ. న.) = ఇల్లు

గేహమ్, గేహే, గేహాని (అ. అ. – ప్రథమా, ద్వితీయా)

వనితా (ఆ. స్త్రీ.) = మహిళా

వనితా, వనితే, వనితాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

వనితామ్, వనితే, వనితాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

హయః (అ. పుం.) = గుర్రము

హయః, హయౌ, హయాః (అ. పుం. - ప్రథమ)

హయమ్, హయౌ, హయాన్ (అ. పుం.- ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

గతమ్ (అ. న.) = పొందినది, చెందినది ; గడచినది.

గతః (అ. పుం.), గతా(ఆ. స్త్రీ.), గతమ్ (అ. న.)

గతమ్, గతే, గతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

సక్తః (అ. పుం.) = ఆసక్తమైనది, తగులుకొనినది.

సక్తః(అ. పుం.), సక్తా (ఆ. స్త్రీ.), సక్తమ్ (అ. న.) సక్తా, సక్తే, సక్తాః (ఆ. స్త్రీ. - ప్రథమా)

సక్తామ్, సక్తే, సక్తాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

జ్ఞాతః (అ. పుం.) = తెలియబడినది (తెలిసినది.)

జ్ఞాతః (అ. పుం.),జ్ఞాతా(ఆ. స్త్రీ.), జ్ఞాతమ్(అ. న.)

జ్ఞాతః, జ్ఞాతౌ, జ్ఞాతాః (అ. పుం.- ప్రథమా)

జ్ఞాతమ్, జ్ఞాతౌ,జ్ఞాతాన్ (అ. పుం. – ద్వితీయా)

దుష్టః (అ. పుం.) = చెడ్డది, (ఇక్కడ, దుడుకు/లొంగనిది అని అర్థం.)

దుష్టః(అ. పుం.), దుష్టా(ఆ. స్త్రీ.), దుష్టమ్ (అ. న.)

దుష్టః, దుష్టౌ, దుష్టాః (అ. పుం.- ప్రథమా)

దుష్టమ్, దుష్టౌ, దుష్టాన్ (అ. పుం.-ద్వితీయా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

అన్యః (అ. పుం.) = ఇతరుడు

అన్యః, అన్యౌ, అన్యే (అ. పుం. -ప్రథమా )

అన్యస్య, అన్యయోః, అన్యేషామ్ (అ. పుం. – షష్ఠీ)

పరః (అ. పుం.) – ఇతరుడు

పరః, పరౌ, పరే (అ. పుం. - ప్రథమా)

పరస్య, పరయోః, పరేషామ్ (అ. పుం.–షష్ఠీ)

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

వద (వద-పర-లోట్)

వద/వదతాత్, వదతమ్, వదత (లోట్-మధ్యమపురుష)

గచ్ఛ (గమ్ఌ-గమ్-పర-లోట్)

గచ్ఛ/గచ్ఛతాత్, గచ్ఛతమ్, గచ్ఛత (లోట్-మధ్యమపురుష)

త్యజ (త్యజ-పర-లోట్)

త్యజ/త్యజతాత్, త్యజతమ్, త్యజత (లోట్ - మధ్యమపురుష)

ఆ+రోహ = ఆరోహ (ఆ+ రుహ- పర-లోట్ )

ఆరోహ/ఆరోహతాత్, ఆరోహతమ్, ఆరోహత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = లేదు, కాదు, వద్దు.    న వద= చెప్పవద్దు.

అహేతుకమ్ = హేతువులేకుండ (ఇది అన్యత్ర విశేషణం కూడ.)

ఏవ = మాత్రమే

అపి = కూడ.

న+ఏవ = నైవ = వద్దే వద్దు.

మా = వద్దు.

మా గచ్ఛ = పోవద్దు. మా భవతు = కాకూడదు /కా వద్దు/కాకుండుగాక.

దీనిలో సమాసాలు:

హృద్గతమ్

హృత్ గతమ్ ఇతి, హృద్గతమ్ (హృది స్థితమ్) =హృదయమును పొందినది

(హృదయములో ఉన్నది)

అహేతుకమ్

హేతుః న అస్తి/విద్యతే యథా తథా, అహేతుకమ్ = హేతువు లేకుండ ఎట్లో అట్లు,

అహేతుకమ్.

పరగేహమ్

పరేషామ్ గేహమ్, పరగేహమ్ = పరులయొక్క గేహము, పరగేహమ్.

పరసక్తా

పరేషు సక్తా, పరసక్తా = పరులయందు సక్త, పరసక్తా.

జ్ఞాతదుష్టహాయః

దుష్టః చ సః హయః, దుష్టహయః = దుష్టమైన హయము, దుష్టహయః.

జ్ఞాతః చ దుష్టహయః, జ్ఞాతదుష్టహయః = జ్ఞాతమైన దుష్టహయము, జ్ఞాతదుష్టహయః.

కొన్ని వివరాలు:

న+అన్యేషాం = నాన్యేషాం (సవర్ణదీర్ఘం)

హృత్+గతమ్ = (జశ్త్వం)

న+ఏవ = నైవ (వృద్ధి)

మా+ఆరోహ = మారోహ (సవర్ణదీర్ఘం)

అహేతుకం లో అ, న అనే అవ్యయానికి మారురూపం.

ఆరోహ లో ఆ, ఉపసర్గ.

76. పర్వసు మా వ్రజ పత్నీ, ర్న తుష్య విశ్వస్య రాజకరుణాం చ,
భార్యాం మా కురు దృప్తాం; స్థాన మశక్యం త్యజ స్వయం సుమతే

**మూలం:**

**పర్వముల సతులఁ గవయకు, ముర్వీశుల కరుణ నమ్మి యుండకు మదిలో,**
**గర్వింప నాలిఁ బెంపకు, నిర్వహణము లేని చోట నిలువకు సుమతీ!**

పదవిభాగం:

పర్వసు, మా, వ్రజ, పత్నీః, న, తుష్య, విశ్వస్య, రాజ-కరుణామ్, చ, భార్యామ్, మా, కురు, దృప్తామ్, స్థానమ్, అ-శక్యమ్, త్యజ, స్వయం, సుమతే.

**టీక:**

పర్వసు = అమావాస్య మొదలైన నాళ్ళలో;

పత్నీః, మా, వ్రజ = భార్యలను పొంద వద్దు,;

(ధర్మం ప్రకారం నెల మొత్తం మీద 13 దినాలే భార్యతో సంగమించాలి. వానిలోకూడ, కొన్ని తిథులను,, తద్దినం మొదలైన దినాలను వదలాలి. అదే ఈ పద్యంలో కవి చెప్పినది.)

రాజ-కరుణామ్, విశ్వస్య, న, తుష్య, చ = రాజుల దయను నమ్మి సంతోషపడనూ వద్దు.;

భార్యామ్, దృప్తామ్, మా, కురు = భార్యను గర్వపడ్డదానిగా కానీయకు.;

అశక్యమ్, స్థానమ్, స్వయమ్, త్యజ = వల్లగాని చోటును నీవే స్వయంగా విడచిపెట్టు.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

పర్వ (న. న.) = పర్వదినం, అమావాస్య, పౌర్ణమి.

పర్వ, పర్వణీ, పర్వాణి (న. న. –ప్రథమా, ద్వితీయా)

పర్వణి, పర్వణోః, పర్వసు (న. న. – సప్తమీ)

పత్నీ (ఈ. స్త్రీ.)

రాజా (న. పుం.) =రాజు

రాజా, రాజానౌ, రాజానః (న.పుం.–ప్రథమా)

రాజ్ఞః, రాజ్ఞోః, రాజ్ఞాం (న.పుం.-షష్ఠీ)

కరుణా (ఆ. స్త్రీ.) = దయ, జాలి

కరుణా, కరుణే, కరుణాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

కరుణామ్, కరుణే, కరుణాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

భార్యా (ఆ. స్త్రీ.) = భార్య, ఆలు

భార్యా, భార్యే, భార్యాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

భార్యామ్, భార్యే, భార్యాః (ఆ. స్త్రీ.–ద్వితీయా)

స్థానమ్ (అ. న.) = తావు, చోటు

స్థానమ్, స్థానే, స్థానాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

దృప్తః (అ. పుం.) = గర్వించినవాడు.

దృప్తః(అ. పుం.), దృప్తా (ఆ. స్త్రీ.), దృప్తమ్ (అ. న.)

దృప్తా, దృప్తే, దృప్తాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

దృప్తామ్, దృప్తే, దృప్తాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

శక్యమ్ (అ. న.) = వలనైనది, వీలైనది, సాధ్యమైనది..

శక్యమ్, శక్యే, శక్యాని (అ. న.–ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

వ్రజ (వ్రజ-పర-లోట్)

వ్రజ/వ్రజతాత్, వ్రజతమ్, వ్రజత (లోట్- మధ్యమపురుష).

తుష్య (తుష్ - పర-లోట్)

తుష్య/తుష్యతాత్, తుష్యతమ్, తుష్యత (లోట్-మధ్యమపురుష)

కురు (కృఞ్-ఉ. ప.- - పర-లోట్)

కురు/కురుతాత్. కురుతమ్, కురుత (లోట్-మధ్యమపురుష)

త్యజ  (త్యజ-పర-లోట్)

త్యజ/త్యజతాత్, త్యజతమ్, త్యజత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

మా = వద్దు

న  = లేదు, కాదు, వద్దు.

స్వయమ్  =తానే/తామే(నేనే, మేమే,నీవే,...)

చ = కూడ

దీనిలో సమాసాలు:

రాజకరుణా

రాజ్ఞాం కరుణా, రాజకరుణా= రాజులయొక్క కరుణ,  రాజకరుణా.

అశక్యమ్

న శక్యమ్ ఇత్, అశక్యమ్ = శక్యం కానిది, అశక్యమ్.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

పత్నీః+న = పత్నీర్న (విసర్గసంధి)

శక్ఌ (శక్) శక్తౌ అనే అకర్మకధాతువుయొక్క భావప్రయోగపు లట్ రూపం శక్యతే. దాని కృదంతరూపాలలో ఒకటి శక్యమ్ (యత్ ప్రత్యయం చేరగా). తృతీయతోను తుమున్నంతం తోను ఈ రెండు పదాలను ఎలా ప్రయోగించాలో వేరే సందర్భంలో చూద్దాము. అంటే, 'తేన గంతుం శక్యమ్', 'తేన గంతుం శక్యతే', అనేవి అన్నమాట.

77. నవధౌతముఖే వీటీ, క్రీడా చ ప్రణయకుపితతరుణీభిః

అభ్యంగనదిననిద్రా నూన మనర్ఘా ఇమా స్సదా సుమతే

**మూలం:**

**పలుదోమి సేయు విడియము, తలగడిగిననాటి నిద్ర, తరుణులతోడన్**

**బొలయలుక నాటి కూటమి వెల యింతని చెప్పరాదు వినరా సుమతీ!**

<u>పదవిభాగం</u>:

నవ-ధౌత-ముఖే, వీటీ, క్రీడా, చ, ప్రణయ-కుపిత-తరుణీభిః, అభ్యంగన-దిన-నిద్రా, నూనమ్, (న-అర్ఘా)అనర్ఘాః, ఇమాః, సుమతే.

**టీక:**

నవ-ధౌత-ముఖే, వీటీ = అప్పుడే పళ్ళు తోముకొని ఉన్నప్పుడు (వేసుకొన్న) తాంబూలమూ;

ప్రణయ-కుపిత-తరుణీభిః, క్రీడా చ = ప్రేమకోపంతో ఉన్న యువతులతో విహారాలూ; (అనువాదంలో భాష కొంచెం మార్చాను. కారణం,స్పష్టం.)

అభ్యంగన-దిన-నిద్రా = తల అంటుకొన్న నాటి ( నాడు వచ్చే) నిద్రా;

నూనమ్, ఇమాః, సదా, అనర్ఘాః = తప్పక, ఇవి ఎప్పుడూ వెలలేనివే.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ముఖమ్ (అ. న.) = నోరు, మొగము.

ముఖమ్, ముఖే, ముఖాని (అ. న. –ప్రథమా, ద్వితీయా)

ముఖే, ముఖయోః, ముఖేషు (అ. న.- సప్తమీ)

వీటీ (ఈ. స్త్రీ.) = తాంబూలము. 'వీటికా' అన్నా తాంబూలమే.

వీటీ, వీట్యౌ, వీట్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

క్రీడా (ఆ. స్త్రీ.) = స్త్రీపురుషుల విహారాలు (ఈ సందర్భంలో)

క్రీడా, క్రీడే, క్రీడాః (ఆ. స్త్రీ. – ప్రథమా)

ప్రణయః (అ. పుం.) = ప్రేమ, స్నేహము.

ప్రణయః, ప్రణయౌ, ప్రణయాః (అ.పుం.- ప్రథమా)

ప్రణయేన, ప్రణయాభ్యామ్, ప్రణయైః (అ. పుం.- తృతీయా)

ప్రణయాత్, ప్రణయాభ్యామ్, ప్రణయేభ్యః (అ. పుం. – పంచమీ)

ప్రణయే, ప్రణయయోః, ప్రణయేషు (అ. పుం.- సప్తమీ)

తరుణీ (ఈ. స్త్రీ.) = యువతి, జవ్వని. తలునీ అని రూపాంతరం. కాని, వాడుక అరుదు.

తరుణీ, తరుణ్యౌ, తరుణ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

తరుణ్యా, తరుణీభ్యామ్, తరుణీభిః (ఈ. స్త్రీ. – తృతీయా)

అభ్యంగనమ్ (అ. న.) = తలంటు

అభ్యంగనమ్, అభ్యంగనే, అభ్యంగనాని (అ. న. – ప్రథమా)

అభ్యంగనస్య, అభ్యంగనయోః, అభ్యంగనానామ్ (అ. న.- షష్ఠీ)

దినమ్ (అ. న.) = దినము

దినమ్, దినే, దినాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దినస్య, దినయోః, దినానామ్ (అ. న.- షష్ఠీ)

నిద్రా (ఆ. స్త్రీ. ) = నిద్ర, కూరుకు

నిద్రా, నిద్రే, నిద్రాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

అర్ఘః (అ. పుం.)= వెల

**అర్ఘః, అర్ఘౌ, అర్ఘాః (అ. పుం.- ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:**

**నవమ్ (అ. న.) = కొత్తది, అప్పుడేవచ్చినది.**

**నవః(అ. పుం.), నవా(ఆ. స్త్రీ.), నవమ్(అ. న.)**

**నవమ్, నవే, నవాని(అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**ధౌతమ్ (అ. న.) = కడుగ/తోమ/ఉదుక బడినది.**

**ధౌతమ్, ధౌతే, ధౌతాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**కుపితా (ఆ. స్త్రీ.) = కోపించినది**

**కుపితః(అ. పుం.). కుపితా(ఆ. స్త్రీ.), కుపితమ్(అ. న.)**

**కుపితా, కుపితే, కుపితాః (ఆ. స్త్రీ. – ప్రథమా)**

**కుపితయా, కుపితాభ్యామ్, కుపితాభిః (ఆ. స్త్రీ. – తృతీయా)**

**అనర్ఘః (అ.పుం.) = వెలలేనిది.**

**అనర్ఘః(అ. పుం.), అనర్ఘా(ఆ. స్త్రీ.), అనర్ఘమ్(అ. న.)**

**అనర్ఘా, అనర్ఘే, అనర్ఘాః (ఆ. స్త్రీ.- ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:**

**ఇయమ్ (మ. స్త్రీ.- ఇదమ్ శబ్దః )**

**ఇయమ్, ఇమే, ఇమాః (మ. స్త్రీ. - ఇదమ్ శబ్దః –ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**లేవు. భవంతి=ఔతాయి అని అధ్యాహారం చేసుకోవాలి.**

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**చ = కూడ**

**నూనమ్ = తప్పక**

**సదా = ఎల్లప్పుడు**

దీనిలో సమాసాలు:

**నవధౌతముఖమ్**

నవం చ ధౌతం చ, నవధౌతమ్ = క్రొత్తగా/అప్పుడే ధౌతమైనది నవధౌతమ్.

నవధౌతం చ తత్ ముఖమ్, నవధౌతముఖమ్ = నవధౌతమైన ముఖము, నవధౌతముఖమ్.

**ప్రణయకుపితతరుణీ**

ప్రణయేన కుపితా, ప్రణయకుపితా = ప్రణయంతో కుపిత ఐనది, ప్రణయకుపితా.

ప్రణయకుపితా చ సా తరుణీ, ప్రణయకుపితతరుణీ = ప్రణయకుపిత ఐన తరుణి, ప్రణయకుపితతరుణీ.

**అభ్యంగనదిననిద్రా**

అభ్యంగనస్య దినమ్, అభ్యంగనదినమ్ = అభ్యంగనముయొక్క దినము, అభ్యంగనదినమ్.

అభ్యంగనదినే నిద్రా, అభ్యంగనదిననిద్రా = అభ్యంగనదినమునందలి నిద్ర, అభ్యంగనదిననిద్రా.

**అనర్ఘః**

అర్ఘః న విద్యతే యస్యాః సా, అనర్ఘా = అర్ఘము లేనిది ఏదో అది, అనర్ఘా.

కొన్ని వివరాలు:

ఇమాః + సదా = ఇమాస్సదా /ఇమాః సదా(విసర్గసంధి)

ప్రణయః లో ప్ర, అభ్యంగనం లో అభి, ఉపసర్గలు.

అనర్ఘం లో అ, న అనే అవ్యయానికి మారు రూపం.

అర్ఘం అంటే వెల. అనర్ఘం అంటే వెలలేనిది. మురారి వ్రాసిన అనర్ఘరాఘవం అనే నాటకం సుప్రసిద్ధం.సంవత్సరాదినాడు పంచాంగంలో సంవత్సరఫలాలు చెప్పేటప్పుడు అర్ఘాధిపతి అనే మాట వస్తుంది కదా! నవనాయకులలో రసాధిపతిగా నీరసాధిపతిగా అర్ఘాధిపతిగా ఎవరు ఉన్నారో అనే దానిమీద ఆధారపడి వస్తువుల ధరల పోకడలను చెప్పుతుంటారు.

**78.** సేవాఽక్లేశజ్ఞస్య చ, రతిశ్చ శృంగారమూఢ(విముఖ)వనితాయాః,
మైత్రీ చ భేదకరణీ, ప్రతికూలసరిత్ప్రతరణ మివ సుమతే

**మూలం:**

**పాటెరుగని పతి కొలువునుఁ గూటంబున కెరుకపడని కోమలి రతియున్,**
**బే టెత్తఁ జేయు చెలిమియు, నేటికి నెదురీదినట్టు లెన్నగ సుమతీ!** '

**పదవిభాగం:**

**సేవా, అ-క్లేశజ్ఞస్య, చ, రతిః, చ, శృంగార-మూఢ(విముఖ)-వనితాయాః, మైత్రీ, చ, భేద-కరణీ, ప్రతికూల-సరిత్-ప్రతరరణమ్, ఇవ, సుమతే**

**టీక:**

**అ-క్లేశజ్ఞస్య, సేవా, చ = కష్టాన్ని గుర్తించని వాడికి చేసే సేవ;**

**శృంగార-మూఢ(విముఖ)-వనితాయాః, రతిశ్చ = శృంగారంలో పటిమ లేని (ఆసక్తిలేని) స్త్రీయొక్క కలయిక;**

**భేద-కరణీ, మైత్రీ, చ = పొరపొచ్చం కలిగించే స్నేహమూ, ఇవన్నీ;**

**ప్రతికూల-సరిత్-ప్రతరణమ్, ఇవ = ఎదురు వాలున మళ్ళీ ఏటిని ఈది దాటటం వంటివి. అంటే, ఏటికి ఎదురు ఈదటం వంటివి.**

**దీనిలో నామవాచకాలు:**

**సేవా (ఆ. స్త్రీ.) = కొలువు**

**సేవా, సేవే, సేవాః (ఆ. స్త్రీ. - ప్రథమ)**

**క్లేశః (అ. పుం.) = కష్టము, శ్రమ.**

**క్లేశః, క్లేశౌ, క్లేశాః (అ. పుం.- ప్రథమా)**

**క్లేశమ్, క్లేశౌ, క్లేశాన్ (అ. పుం.- ద్వితీయా)**

**రతిః (ఇ. స్త్రీ) = సంగమము**

**రతిః, తతీ, రతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)**

శృంగారః (అ. పుం.) =శృంగారరసము, శృంగారవిషయము.

శృంగారః, శృంగారౌ, శృంగారాః (అ. పుం.- ప్రథమా)

శృంగారస్య, శృంగారయోః, శృంగారాణామ్ (అ. పుం.- షష్ఠీ)

శృంగారే, శృంగారయోః, శృంగారేషు (అ. పుం.- సప్తమీ)

వనితా (ఆ. స్త్రీ.) స్త్రీ.

వనితా, వనితే, వనితాః (ఆ. స్త్రీ.)

వనితాయాః, వనితయోః, వనితానామ్ (ఆ. స్త్రీ.- షష్ఠీ)

మైత్రీ (ఈ. స్త్రీ.) = స్నేహము, నెయ్యము.

భేదః (అ. పుం.) = విభాగము, చీలిక, పొరపొచ్చము.

దీనిలో విశేషణాలు:

క్లేశజ్ఞః (అ. పుం.) = శ్రమను తెలుకొనేవాడు.

క్లేశజ్ఞః , క్లేశజ్ఞౌ, క్లేశజ్ఞాః (అ. పుం.- ప్రథమా)

క్లేశజ్ఞస్య, క్లేశజ్ఞయోః, క్లేశజ్ఞానామ్ (అ. పుం.–షష్ఠీ)

మూఢః (అ. పుం.) = తెలివితక్కువవాడు, తెలియనివాడు.

మూఢః(అ. పుం.), మూఢా(ఆ. స్త్రీ.). మూఢమ్ (అ. న.)

మూఢా, మూఢే, మూఢాః (ఆ. స్త్రీ. – ప్రథమా) విముఖః (అ. పుం.) = ఆసక్తిలేని వాడు.

విముఖః (అ. పుం), విముఖీ (ఈ. స్త్రీ.), విముఖమ్ (అ. న.)

విముఖీ, విముఖ్యౌ, విముఖ్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)

ప్రతికూలః (అ. పుం.) = వ్యతిరేకము, ఎదురుమొగముగా ఉన్నది.

ప్రతికూలః(అ. పుం.), ప్రతికూలా(ఆ. స్త్రీ.), ప్రతికూలమ్(అ. న.)

ప్రతికూలా, ప్రతికూలే, ప్రతికూలాః (ఆ. స్త్రీ. –ప్రథమా)

భేదకరణః (అ. పుం.) = చీలిక/వైరం కలిగించేది.

భేదకరణః(అ. పుం.), భేదకరణీ(ఈ. స్త్రీ.), భేదకరణమ్ (అ. న.)

భేదకరణీ, భేదకరణ్యౌ, భేదకరణ్యః (ఈ. స్త్రీ. – ప్రథమా)

సరిత్ (త. స్త్రీ.)= నది

సరిత్, సరితౌ, సరితః (త. స్త్రీ.- ప్రథమా)

సరితః, సరితోః, సరితామ్ (త. స్త్రీ.- షష్ఠీ)

(ప్ర)తరణమ్ (అ. న.) = దాటటం

తరణమ్. తరణే, తరణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవంతి=ఔతాయి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

చ = కూడ

ఇవ = వలె

దీనిలో సమాసాలు:

అక్లేశజ్ఞః

క్లేశం జానాతి ఇతి, క్లేశజ్ఞః = క్లేశమును ఎరిగినవాడు, క్లేశజ్ఞః.

క్లేశజ్ఞః న భవతి ఇతి, అక్లేశజ్ఞః = క్లేశజ్ఞుడు కానివాడు, అక్లేశజ్ఞః.

శృంగారమూఢ(విముఖ)వనితా

శృంగారే మూఢా, శృంగారమూఢా = శృంగారమునందు మూఢ, శృంగారమూఢా.

శృంగారమూఢా చ సా వనితా, శృంగారమూఢవనితా = శృంగారమూఢ ఐన వనిత, శృంగారమూఢవనితా.

శృంగారవిముఖవనితా

శృంగారాత్/శృంగారస్య/శృంగారే విముఖీ యా సా, శృంగారవిముఖీ = శృంగారమునకు/

**శృంగారమువలన/శృంగారమునందు విముఖి, శృంగారవిముఖీ.**

**శృంగారవిముఖీ చ సా వనితా, శృంగారవిముఖవనితా.**

**భేదకరణః (అ. పుం.), భేదకరణీ (ఈ. స్త్రీ.), భేదకరణమ్ (అ. న.)**

**భేదకరణీ, భేదకరణ్యౌ, భేదకరణ్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)**

**ప్రతికూలసరిత్ప్రతరణమ్.**

**సరితః ప్రతరణమ్, సరిత్ప్రతరణమ్ = సరిత్తుయొక్క ప్రతరణము, సరిత్ప్రతరణమ్ (ఏటిని ఈదటం)**

**ప్రతికూలం చ తత్ సరిత్ప్రతరణం, ప్రతికూలసరిత్ప్రతరణమ్ = ప్రతికూలమైన సరిత్ప్రతరణము, ప్రతికూలసరిత్ప్రతరణమ్ (ఎదురుమళ్ళి ఏటిని ఈదటం)**

**కొన్ని వివరాలు:**

**సేవా+అక్లేశ = సేవాక్లేశ (సవర్ణదీర్ఘం)**

**రతిః+చ = రతిశ్చ (విసర్గసంధి)**

**పైన భేదకరణః అనే సమాసంలో ఉన్న కరణంఅనే శబ్దం విడిగా దానికది నపుంసకమే. కాని భేదమును చేయునది అనే కర్తర్థంలో భేదకరణః అనే సమాసం చివర దానికి పుంవద్భావం వస్తుంది. దానినిబట్టి, భేదకరణీ అని స్త్రీలింగరూపం.**

79. క్షీరే మిళితం నీరం క్షీరవదేవాస్తి హరతి తస్య రసమ్,
అత ఏవ మిత్రరూపై ర్దుష్టై రుచితా న సంగతి స్సుమతే!

**మూలం:**

**పాలనుఁ గలసిన జలమునుఁ బాల విధంబుననె యుండు, మఱి పరికింపంగాఁ,**
**బాల చవిఁ జెరచుఁ గావునఁ బాలసుడగువాని పొందు వలదుర సుమతీ!**

**పదవిభాగం:**

**క్షీరే, మిళితమ్, నీరమ్, క్షీరవత్,** ఏవ, **అస్తి,** హరతి, **తస్య, రసమ్, అతః,** ఏవ, **మిత్రరూపైః,** **దుష్టైః,** ఉచితా, న, సంగతిః, సుమతే..

**టీక:**

**క్షీరే, మిళితమ్, నీరమ్, క్షీరవత్, ఏవ, అస్తి = పాలలో కలసిన నీరు పాలలాగే ఉంటుంది.;**

**తస్య, రసమ్, హరతి = దాని రుచిని పోగొట్టుతుంది (చెడగొట్టుతుంది).**

**అతః, ఏవ = అందుకనే,**

**అతః, ఏవ, మిత్ర-రూపైః,దుష్టైః, సంగతిః, ఉచితా, న = అందుకనే, మిత్రుల రూపంలో ఉన్న దుష్టులతో పొందు తగినది కాదు.**

**దీనిలో నామవాచకాలు:**

**క్షీరమ్ (అ. న.) = పాలు**

**క్షీరమ్, క్షీరే, క్షీరాణి (అ. న. – ప్రథమా)**

**క్షీరే, క్షీరయోః, క్షీరేషు (అ. న.- సప్తమీ)**

**నీరమ్ (అ. న.) = నీరు**

**నీరమ్, నీరే, నీరాణి (అ. న. – ప్రథమా)**

**రసః (అ. పుం.) = రుచి**

**రసః, రసౌ, రసాః (అ. పుం. – ప్రథమా)**

**రసమ్, రసౌ, రసాన్ (అ. పుం.- ద్వితీయా)**

**మిత్రమ్ (అ. న.) = మిత్రుడు, నెచ్చెలి (ఇది పుంలింగంలో మిత్రః=సూర్యుడు.)**

**మిత్రమ్, మిత్రే, మిత్రాణి (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**మిత్రస్య, మిత్రయోః, మిత్రాణామ్ (అ. న.- షష్ఠీ)**

**రూపమ్ (అ. న.) = రూపము.**

రూపమ్, రూపే, రూపాణి (అ. న.- ప్రథమా)

రూపేణ, రూపాభ్యామ్, రూపైః (అ. న.- తృతీయా)

రూపస్య, రూపయోః, రూపాణామ్ (షష్ఠీ)

సంగతిః (ఇ. స్త్రీ.) = పొందు, చెలిమి, సహవాసము, కలయిక.

సంగతిః, సంగతీ, సంగతయః (ఇ. స్త్రీ. – ప్రథమా)

**<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:**

**మిళితమ్ (అ. న.) =కలసినది**

**మిళితః(అ. పుం.), మిళితా, మిళితమ్(అ. న.)**

**మిళితమ్, మిళితే, మిళితాని (అ. న. –ప్రథమా)**

**మిత్రరూపః (అ. పు.) = మిత్రరూపంతో ఉన్నవాడు**

**మిత్రరూపః, మిత్రరూపౌ, మిత్రరూపాః (అ. పుం.- ప్రథమా)**

**మిత్రరూపేణ, మిత్రరూపాభ్యామ్, మిత్రరూపైః (అ. పుం.- ద్వితీయా)**

**దుష్టః (అ. పుం.) = చెడ్డవాడు.**

**దుష్టః(అ. పుం.), దుష్టా (ఆ. స్త్రీ.), దుష్టమ్ (అ. న.)**

**దుష్టః, దుష్టౌ, దుష్టాః (అ. పుం.- షష్ఠీ)**

**దుష్టేన, దుష్టాభ్యామ్, దుష్టైః (అ. పుం.- తృతీయా)**

**ఉచితా (ఆ. స్త్రీ.) = తగినది**

**ఉచితః (అ. పుం.), ఉచితా(ఆ. స్త్రీ.), ఉచితమ్ (అ. న.)**

**ఉచితా, ఉచితే, ఉచితాః (ఆ. స్త్రీ. – ప్రథమా)**

**<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:**

**సః (ద. పుం. – తత్ శబ్దః) = వాడు**

**సః, తౌ, తే (ద. పుం.- తత్ శబ్దః – ప్రథమా)**

**తస్య, తయోః, తేషామ్ (ద. పుం.- తత్ శబ్దః -షష్ఠీ)**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**అస్తి (అస-పర-లట్)**

**అస్తి,స్తః, సంతి (లట్-ప్రథమపురుష)**

**హరతి (హృ-పర-లట్)**

హరతి, హరతః, హరంతి (లట్-ప్రథమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

క్షీరవత్ = పాలవలె (క్షీరవత్ వర్తతే=పాలలాగా ఉంటుంది, అని అర్థం.

ఏవ = ఏ, మాత్రమే

అతః = ఇందువలన, ఇకనుండి, అందుకే.

అతః ఏవ = అత ఏవ = దానివలననే, అందుకనే, అందుకే,

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

మిత్రరూపః

మిత్రస్య ఇవ రూపమ్ యస్య సః, మిత్రరూపః = మిత్రునివలె రూపము ఎవనికో వాడు, మిత్రరూపః

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

క్షీరవత్+ఏవ = క్షీరవదేవ (జశ్త్వం)

ఏవ+అస్తి = ఏవాస్తి (సవర్ణదీర్ఘం)

అతః+ఏవ = అత ఏవ (విసర్గసంధి)

రూపైః+దుష్టైః = రూపైర్దుష్టైః (విసర్గసంధి)

దుష్టైః + ఉచితా = దుష్టై రుచితా (విసర్గసంధి)

సంగతిః + సుమతే = సంగతిస్సుమతే / సంగతిః సుమతే (విసర్గసంధి)

ఒక వస్తువుకు మరొక వస్తువుతో క్రియాసారూప్యం ఉంటే ఆ రెండవ వస్తువును చెప్పే శబ్దానికి వతి ప్రత్యయం చేరుతుంది.

పాయసం అమృతవత్ అస్తి = పాయసం అమృతంలాగా ఉన్నది.

ఉచితం అంటే తగినది అని అర్థం. కాని, మనం ఇప్పుడు, 'మూల్యం లేకుండ వచ్చేది' అనే అర్థంలో వాడుతున్నాము. ఒకప్పుడు ఈ అర్థంలో, ' ధర్మం/ధర్మానికి, పుణ్యం/పుణ్యానికి' అని వాడేవాళ్ళు. పుక్కట్ల అని తెలంగాణా ప్రజల వ్యవహారం.

80. నతు రక్షే దాపన్నం దుష్టం కృపయాఽపి లోకనీతిజ్ఞః,
త్రాతార మగ్నిపాతా-దకృతజ్ఞో దశతి వృశ్చికః సుమతే.

మూలం:

పొలసునకైన యాపదఁ జాలింబడి తీర్పఁ దగదు సర్వజ్ఞునకున్,
దేలగ్నిఁబడగఁ బట్టిన మేలెరుగునె, మీటుఁగాక ధరలో నరయన్.

పదవిభాగం:

న, తు, రక్షేత్, ఆపన్నమ్, దుష్టం, కృపయా, అపి, లోక-నీతి-జ్ఞః, త్రాతారమ్, అగ్ని-పాతాత్, అ-కృత- జ్ఞః, దశతి, వృశ్చికః, సుమతే.

టీక:

లోక-నీతిజ్ఞః, = లోకనీతి తెలిసినవాడు,
ఆపన్నమ్, దుష్టమ్, = ఆపదలో పడ్డ చెడ్డవాడిని,
కృపయా, అపి, నతు, రక్షేత్ = దయదలచి ఐన సరే, కాపాడనేకూడదు.;
అగ్ని-పాతాత్, త్రాతారమ్= మంటపాటునుండి (మంటలో పడకుండ) కాపాడినవాడిని,
అ-కృతజ్ఞః, వృశ్చికః, దశతి = మేలు గుర్తుపెట్టుకొనని తేలు, కుట్టుతుంది.

దీనిలో నామవాచకాలు:

కృపా (ఆ. స్త్రీ.) = దయ, జాలి
కృపా, కృపే, కృపాః (ఆ. స్త్రీ.- ప్రథమా)
కృపయా, కృపాభ్యామ్, కృపాభిః (ఆ. స్త్రీ.- తృతీయా)
లోకః (అ. పుం.)
లోకః, లోకౌ, లోకాః (అ. పుం.- ప్రథమా)
లోకస్య, లోకయోః, లోకానామ్ (అ. పుం.- షష్ఠీ)
నీతిః (ఇ. స్త్రీ.) = విధానము, మంచి పద్ధతి.
నీతిః, నీతీ, నీతయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

నీతిమ్, నీతీ, నీతీః (ఇ. స్త్రీ. – ద్వితీయా)

త్రాతా (ఋ. పుం.) = కాపాడేవాడు

త్రాతా, త్రాతారౌ, త్రాతారః (ఋ. పుం.- ప్రథమా)

త్రాతారమ్, త్రాతారౌ, త్రాతౄన్ (ఋ. పుం.- ద్వితీయా)

అగ్నిః (ఇ. పుం.) = మంట, నిప్పు

అగ్నిః, అగ్నీ, అగ్నయః (ఇ. పుం.- ప్రథమా)

అగ్నౌ, అగ్న్యోః, అగ్నిషు (ఇ. పుం.- సప్తమీ)

పాతః (అ. పుం.) = పడుట, పాటు.

పాతః, పాతౌ, పాతాః (అ. పుం.- ప్రథమా)

పాతాత్, పాతాభ్యామ్, పాతేభ్యః (అ. పుం.- పంచమీ)

వృశ్చికః (అ. పుం.) = తేలు

వృశ్చికః, వృశ్చికౌ, వృశ్చికాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

ఆపన్నః (అ. పుం.)

ఆపన్నః (అ. పుం.). ఆపన్నా (ఆ. స్త్రీ.), ఆపన్నమ్ (అ. న.)

ఆపన్నః, ఆపన్నౌ, ఆపన్నాః (అ. పుం.- ప్రథమా)

ఆపన్నమ్, ఆపన్నౌ, ఆపన్నాన్ (అ. పుం.- ద్వితీయా)

దుష్టః (అ. పుం.)

దుష్టః(అ. పుం.), దుష్టా(ఆ. స్త్రీ.), దుష్టమ్(అ. న.)

దుష్టః, దుష్టౌ, దుష్టాః (అ. పుం.- ప్రథమా)

దుష్టమ్, దుష్టౌ, దుష్టాన్ (అ. పుం.- ద్వితీయా)

నీతిజ్ఞః (అ. పుం.)

నీతిజ్ఞః(అ. పుం.),  నీతిజ్ఞా (ఆ. స్త్రీ.), నీతిజ్ఞమ్ (అ. న.)

నీతిజ్ఞః, నీతిజ్ఞౌ, నీతిజ్ఞాః (అ. పుం.- ప్రథమా),

నీతిజ్ఞమ్, నీతిజ్ఞౌ, నీతిజ్ఞాన్ (అ. పుం.- ద్వితీయా)

కృతమ్ (అ. న.) = (చేయబడినది) మేలు.

కృతః (అ. పుం.), కృతా (ఆ. స్త్రీ.), కృతమ్ (అ. న.)

కృతమ్, కృతే, కృతాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

కృతజ్ఞః (అ. పుం.)

కృతజ్ఞః (అ. పుం.), కృతజ్ఞా (ఆ. స్త్రీ.), కృతజ్ఞమ్ (అ. న.)

కృతజ్ఞః, కృతజ్ఞౌ, కృతజ్ఞాః (అ. పుం.- ప్రథమా)

కృతజ్ఞమ్ , కృతజ్ఞౌ కృతజ్ఞాన్ (అ. పుం.- ద్వితీయా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

రక్షేత్.

రక్ష-పర- విధిలిఙ్ -మధ్యమపురుష (రక్షేత్, రక్షేతామ్, రక్షేయుః )

దశతి

దంశ్-పర-లట్-ప్రథమపురుష (దశతి, దశతః, దశంతి )

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

న = లేదు, కాదు, వద్దు. న కురు = చేయకు. నతు కురు = చేయటం మాత్రం చేయవద్దు.

తు = ఐతే, మాత్రము,

అపి = కూడ, ఐనా,

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

లోకనీతిజ్ఞః

లోకస్య నీతిః, లోకనీతిః = లోకపునీతి , లోకనీతిః.

**లోకనీతిమ్ జానాతి ఇతి, లోకనీతిజ్ఞః = లోకనీతిని తెలియువాడు, లోకనీతిజ్ఞః.**

**అకృతజ్ఞః**

**కృతమ్ జానాతి ఇతి, కృతజ్ఞః = కృతమును ఎరుగువాడు, కృతజ్ఞః = కృతజ్ఞః న భవతి ఇతి, అకృతజ్ఞః = కృతమును ఎరిగినవాడు కానివాడు, అకృతజ్ఞః.**

**అగ్నిపాతః**

**అగ్నౌ పాతః, అగ్నిపాతః = అగ్నియందు పాతము, అగ్నిపాతః.**

**కొన్ని వివరాలు:**

**రక్షేత్+ఆపన్నమ్ =రక్షేదాపన్నమ్ (జశ్త్వం)**

**కృపయా+అపి = కృపయాపి (సవర్ణదీర్ఘం)**

**పాతాత్+అకృత = పాతాదకృత (జశ్త్వం)**

**కృతజ్ఞః + దశతి = కృతజ్ఞో దశతి (విసర్గసంధి)**

**వృశ్చికః + సుమతే = వృశ్చికస్సుమతే / వృశ్చికః సుమతే (విసర్గసంధి)**

**ఆపన్నః లో ఆ, ఉపసర్గ.**

**నీతిం జానాతి ఇతి నీతిజ్ఞః = నీతిని ఎరిగినవాడు, నీతిజ్ఞుడు.**

**కృతం జానాతి ఇతి, కృతజ్ఞః = కృతమును ఎరిగినవాడు, కృతజ్ఞుడు.**

**త్రాయతే ఇతి త్రాతా (త్రా+తృచ్/తృ=త్రాతృ శబ్దం.) = కాపాడేవాడు.**

81. కర్తు మనర్థితకార్యం, రంతు మరక్తా, మవేదినం భక్తుమ్,
గంతు మనాహ్వానమహం, మిళితు మయోగ్యై ర్న యుజ్యతే సుమతే.

**మూలం:**

**పిలువని పనులకుఁ బోవుట, కలియని సతి రతియు, రాజు గానని కొలువున్,**
**బిలువని పేరంటంబును, వలవని చెలిమియునుఁ జేయ వలదుర సుమతీ!**

**పదవిభాగం:**

**కర్తుమ్, న+అర్థిత-కార్యమ్, రంతుమ్, అరక్తామ్, అ-వేదినమ్, భక్తుమ్, గంతుమ్,**

**న+ఆహ్వాన-మహం, మిళితుమ్, అయోగ్యైః, న, యుజ్యతే, సుమతే.**

టీక:

**న-అర్థిత-కార్యమ్, కర్తుమ్, న, యుజ్యతే= అడగని పనిని చేయదగదు.;**

అ-రక్తామ్, రంతుమ్, న, యుజ్యతే = తన మీద కోరిక లేని స్త్రీని పొందటం తగదు.;

అ-వేదినః, సేవా, న, యుజ్యతే = చేసిన శ్రమను గుర్తించనివాడిని సేవించటం తగదు.;

న-ఆహ్వాన-మహమ్, గంతుమ్, న, యుజ్యతే = పిలుపు లేని వేడుకకు పోవటం తగదు.

('పిలవని పేరంటానికి పోతే పిర్రలు కోసి ఉప్పు, కారం పెట్టారట.' అని ఒక సామెత.)

అ-యోగ్యైః, మిళితుమ్, న, యుజ్యతే = కలవదగనివారితో కలవటం తగదు.

**దీనిలో నామవాచకాలు:**

**కార్యమ్ (అ. న.) = పని (ఇది అన్యత్ర విశేషణం కూడ. కార్యః, కార్యా, కార్యమ్.)**

**కార్యమ్, కార్యే, కార్యాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**ఆహ్వానమ్ (అ. న.)= పిలుపు**

**ఆహ్వానమ్, ఆహ్వానే, ఆహ్వానాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**మహః (అ. పుం.) = ఉత్సవము,వేడుక. క్రింద ఇచ్చిన విశేషాలు చూడండి.**

**మహః, మహౌ, మహాః (అ. పుం.- ప్రథమా)**

**మహమ్, మహౌ, మహాన్ (అ. పుం.- ద్వితీయా)**

**దీనిలో విశేషణాలు:**

**అర్థితమ్ (అ. న.) = కోరబడినది**

**అర్థితః (అ. పుం.), అర్థితా (ఆ. స్త్రీ.), అర్థితమ్ (అ. న.)**

**అర్థితమ్, అర్థితే, అర్థితాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)**

**దీనిలాగే అనర్థితః(అ. పుం.), అనర్థితా(ఆ. స్త్రీ.),అనర్థితమ్(అ. న.) అని కూడ.**

**రక్తా (ఆ. స్త్రీ.)**

**రక్తః (అ. పుం.), రక్తా(ఆ. స్త్రీ.), రక్తమ్ (అ. న.)**

రక్తా, రక్తే, రక్తాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

రక్తామ్, రక్తే, రక్తాః (ఆ. స్త్రీ. – ద్వితీయా)

దీనిలాగే, అరక్తః(అ. పుం.), అరక్తా(ఆ. స్త్రీ.), అరక్తమ్ (అ. న.) అని కూడ.

వేదీ (న. పు.) = తెలియువాడు, తెలిసికొనువాడు.

వేదీ(న. పుం.), వేదినీ (ఈ. స్త్రీ.), వేది (న. న.)

వేదీ, వేదినౌ, వేదినః (న. పుం.- ప్రథమా)

వేదినమ్, వేదినౌ, వేదినః (న. పుం.- ద్వితీయా)

దీనిలాగే, అవేదీ(న. పుం.), అవేదినీ (ఈ. స్త్రీ.), అవేది (అ. న.) అని కూడ.

యోగ్యః (అ. పుం.) = తగినవాడు.

యోగ్యః (అ. పుం.), యోగ్యా(ఆ. స్త్రీ.), యోగ్యమ్ (అ. న.)

ఇదే విధంగా అయోగ్యః (అ. పుం.), అయోగ్యా (ఆ. స్త్రీ.), అయోగ్యమ్ (అ. న.)

యోగ్యేన, యోగ్యాభ్యామ్, యోగ్యైః (అ. పుం.- తృతీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

యుజ్యతే (యుజ్-భావే-ఆత్మ-లట్-ప్రథమపురుష) = తగుచున్నది/తగును.

యుజ్యతే, యుజ్యేతే, యుజ్యంతే (ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = లేదు, కాదు, లేదు, వద్దు.

కర్తుమ్ = చేయుటకు,

రంతుమ్ = క్రీడించుటకు

భక్తుమ్ = భజించుటకు

గంతుమ్ = పోవుటకు,

మిళితుమ్ = కలియుటకు, కూడుటకు.

కర్తుం...ఈ ఐదు శబ్దాలు (తుమున్ ప్రత్యయం ఉన్నవి.) లాక్షణికావ్యయాలు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

అనర్థితకార్యమ్

అర్థితమ్ కార్యమ్, అర్థితకార్యమ్ = అర్థితమైన కార్యము, అర్థితకార్యమ్.

అర్థితకార్యం న భవతి ఇతి, అనర్థితకార్యమ్ = అర్థితకార్యం కానిది, అనర్థితకార్యమ్.

అరక్తా

రజ్యతి/రజ్యతే ఇతి, రక్తా = రాగించేది/రాగము కలది, రక్తా.

రక్తా న  భవతి ఇతి, అరక్తా = రక్త కానిది, అరక్తా.

అవేదీ

వేత్తి ఇతి వేదీ, తెలిసికొనువాడు, వేదీ.

వేదీ న భవతి ఇతి, అవేదీ = వేది కానివాడు, అవేదీ.

అనాహ్వానమహః

ఆహ్వానం న విద్యతే యస్య సః, అనాహ్వానః = ఆహ్వానం లేనిది, అనాహ్వానః.

అనాహ్వానః చ అసౌ మహః, అనాహ్వానమహః = అనాహ్వానమైన మహము,

అనాహ్వానమహః.

అయోగ్యః

యోక్తుమ్ అర్హః, యోగ్యః = కలియుటకు అర్హుడు, యోగ్యః.

యోగ్యః న భవతి ఇతి, యోగ్యః = యోగ్యుడు కానివాడు, అయోగ్యుడు.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

యోగ్యైః+న=యోగ్యైర్న (విసర్గసంధి)

పైన ఉన్న ఐదు సమాసాలలో మొదట ఉన్న అ అనేది, న అనే అవ్యయానికి మారురూపం.

మహస్ అనే సకారాంతనపుంసక శబ్దానికి తేజస్సు అని అర్థం. మహః అనే అకారాంత పుంలింగశబ్దానికి ఉత్సవం అని అర్థం. మహ ఉద్ధవ ఉత్సవః అని అమరం. "నామహామక్షరరసం ...= న-అ-మహామ్, అక్షర-రసమ్..." (3 వ శ్లో.) అన్న చోట బహువ్రీహిసమాసాంతంలోను- " కైకేయీ మహదా హహ = కైకేయీ మహ-దా హహ" (10 వ శ్లో.) అన్నచోట తత్పురుష సమాసపూర్వపదంగాను - రెండు చోటులలో అకారాంతంగా, రాఘవయాదవీయవిలోమకావ్యంలో వేంకటాధ్వరి ప్రయోగాలు. మహమ్ అని ద్వితీయావిభక్తిలో దీనికి మాఘకావ్యంలో కూడ ప్రయోగం –

" న ఖలు దూరగతో౽ ప్యతివర్తతే <u>మహ</u> మసా వితి బంధుతయోదితైః,

ప్రణయినో నిశమయ్య వధూర్బహిః స్వరమృతై రమృతై రివ నిర్వవౌ " (శిశు- 6-19)

ఇలాంటి శిరోవేదనలు ఈ దశలో మనకు వద్దుగాని, అక్కడక్కడ సరదాగా.

82. పుత్రోత్సాహం జనకః పుత్రజననకాల ఏవ నహి లభతే

తత్పుత్రే జనవంద్యే పుత్రోత్సాహం తదా వ్రజతి సుమతే

**మూలం:**

**పుత్రోత్సాహము తండ్రికిఁ బుత్రులు జన్మించినపుడె పుట్టదు, జనులా**

**పుత్రునిఁ గనుగొని పొగడగఁ బుత్రోత్సాహంబు నాడె పొందుర సుమతీ!**

<u>**పదవిభాగః:**</u>

పుత్ర+ఉత్సాహమ్, జనకః, పుత్ర-జనన-కాలే, ఏవ, న హి, లభతే. తత్+పుత్రే, జన-వంద్యే, పుత్ర+ఉత్సాహమ్, తదా, వ్రజతి, సుమతే.

**టీక:**

సంస్కృతంలో, ఉత్సాహం అంటే పూనిక అని అర్థం. కాని. పుత్రోత్సాహం అనే పదబంధానికి అర్థం, 'పుత్రుడు పుట్టినందువలన ఆనందం.'

జనకః, పుత్ర-ఉత్సహమ్=తండ్రి, తనకు కొడుకు పుట్టాడన్న ఆనందాన్ని,

పుత్ర-జనన-కాల-ఏవ, న, లభతే, హి = కొడుకు పుట్టినప్పుడే పొందడు సుమా!;

తత్-పుత్రే, జన-వంద్యే= ఆ కొడుకు జనం మెచ్చదగ్గవాడు కాగా;

పుత్ర-ఉత్సాహమ్, తదా,ప్రజతి = కొడుకు పుట్టిన ఆనందాన్ని అప్పుడు పొందుతాడు.

దీనిలో నామవాచకాలు:

పుత్రః (అ. పుం.) = కొడుకు

పుత్రః, పుత్రౌ, పుత్రాః (అ. పుం.- ప్రథమా)

పుత్రాత్, పుత్రాభ్యామ్, పుత్రేభ్యః (అ. పుం.- పంచమీ)

పుత్రస్య, పుత్రయోః, పుత్రాణామ్ (అ. పుం.- షష్ఠీ)

ఉత్సాహః (అ. పుం.) = మనఃప్రీతి, ఉల్లాసము, సంతోషము.

ఉత్సాహః, ఉత్సాహౌ. ఉత్సాహాః (అ. పుం.- ప్రథమా)

ఉత్సాహమ్, ఉత్సాహౌ, ఉత్సాహాన్ (అ. పుం.- ద్వితీయా)

జనకః (అ. పుం.) = తండ్రి

జనకః, జనకౌ, జనకాః (అ. పుం.- ప్రథమా)

జననమ్ (అ. న.) = పుట్టుక

జననమ్, జననే, జననాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

జననస్య, జననయోః, జననానామ్ (అ. న.- షష్ఠీ)

కాలః (అ. పుం.) = సమయము

కాలః, కాలౌ, కాలాః (అ. పుం.- ప్రథమా)

కాలే, కాలయోః, కాలేషు (అ. పుం.- సప్తమీ)

జనః (అ. పుం.)= జనుడు,లోకుడు, మనిషి

జనః, జనౌ, జనాః (అ. పుం.- ప్రథమా)

జనేన, జనాభ్యామ్, జనైః (అ. పుం.- తృతీయా)

దీనిలో విశేషణాలు:

వంద్యః (అ. పుం.) = పొగడదగినవాడు

**వంద్యః (అ. పుం.), వంద్యా (ఆ. స్త్రీ.), వంద్యమ్ (అ. న.)**

**వంద్యః, వంద్యౌ, వంద్యాః (అ. పుం.- ప్రథమా)**

**వంద్యే, వంద్యయోః, వద్యేషు (అ. పుం.- సప్తమీ)**

**<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:**

**తత్ (ద. పుం. తత్ శబ్దః )**

**సః, తౌ, తే (ద. పుం.- ప్రథమా)**

**తస్మిన్, తయోః, తేషు (ద. పుం.- సప్తమీ)**

**<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:**

**లభతే (లభ్ -ఆత్మ-లట్-ప్రథమపురుష)**

**లభతే, లభేతే, లభంతే (ఆత్మ-లట్-ప్రథమపురుష)**

**వ్రజతి (వ్రజ-పర-లట్-ప్రథమపురుష)**

**వ్రజతి, వ్రజతః, వ్రజంతి (పర-లట్-ప్రథమపురుష)**

**<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:**

**ఏవ = మాత్రమే**

**న = కాదు, లేదు, వద్దు.**

**హి = సుమా, కదా, మరి, ఎందుకంటే,**

**నహి = కాదు కదా/సుమా, లేదుసుమా, వద్దుసుమా.**

**నహి లభతే = పొందడు సుమా/ పొందడుకదా!**

**తదా = అప్పుడు, అట్లైతే.**

**అట్లైతే అనే అర్థంలో మనం తెలుగులో అప్పుడు అని వాడినట్లే, సంస్కృతంలో కూడ వాడ వచ్చు.**

**ఉదా:' ఏవం కరోషి చేత్,తవ పితా ధనం న దాస్యతి. తదా తవ విధ్యాభ్యాస ఏవ న వర్తతే.= నీవు ఇలా చేస్తే, నీతండ్రి డబ్బు ఇవ్వడు. అప్పుడు నీ చదువే సాగదు.'**

ఇక్కడ, తదా=తథా చేత్ = అప్పుడు/అలాగైతే.

దీనిలో సమాసాలు:

పుత్రోత్సాహః

పుత్రాత్ ఉత్సాహః, పుత్రోత్సాహః = పుత్రునివలన ఉత్సాహము, పుత్రోత్సాహః.

పుత్రోత్సాహః = పుత్రజననాత్ ఆనందః = పుత్రుడు పుట్టినందువలన ఆనందం.

పుత్రజననకాలః

పుత్రస్య జననమ్, పుత్రజననమ్ = పుత్రునియొక్క జననము, పుత్రజననమ్.

పుత్రజననస్య కాలః, పుత్రజననకాలః= పుత్రజననముయొక్క కాలము, పుత్రజననకాలః.

తత్పుత్రః

సః చ పుత్రః, తత్పుత్రః. (ఇది మూలానుసారం, మనకు ఇప్పుడు కావలసినది ఇదే. )

అథవా

తస్య పుత్రః, తత్పుత్రః ఈ విగ్రహవాక్యం కూడ సాధ్యమే. 'అతనియొక్క పుత్రుడు' అని అర్థం. ఐతే, మనకు ప్రస్తుతసందర్భానికి అది అక్కరలేదు.

జనవంద్యః

జనైః వంద్యః, జనవంద్యః = జనులచేత వంద్యుడు, జనవంద్యః.

కొన్ని వివరాలు:

పుత్ర+ఉత్సాహః = పుత్రోత్సాహః (గుణ)

కాలే+ఏవ = కాల ఏవ (అయవాదేశం, పూర్వరూపం)

ఉత్సాహః లో ఉత్, ఉపసర్గ.

83. నగరస్య వణిఙ్ముఖ్యో, ముఖ్యం కలమప్రవర్ధనస్య జలమ్ ,
కరిణ స్తు కరో ముఖ్యో, గృహిణీ ముఖ్యా శ్రియామ్ సదా సుమతే.

మూలం:

పురికినిఁ బ్రాణము కోమటి, వరికినిఁ బ్రాణంబు నీరు వసుమతిలోనన్,

గరికినిఁ బ్రాణము తొండము, సిరికినిఁ బ్రాణంబు మగువ సిద్ధము సుమతీ!'

పదవిభాగం:

నగరస్య, వణిక్, ముఖ్యః, ముఖ్యమ్, కలమప్రవర్ధనస్య, జలమ్, కరిణః, తు, కరః, ముఖ్యః, గృహిణీ, ముఖ్యా, శ్రియామ్, సదా, సుమతే.

టీక:

సదా = ఎప్పుడుగూడ,

నగరస్య, వణిక్, ముఖ్యః = నగరానికి బేహారి (వాడుకలో వ్యాపారి అంటారు.) ముఖ్యుడు.;

కలమప్రవర్ధనస్య, జలమ్, ముఖ్యమ్ = వరిపంటయొక్క మంచి పెరుగుదలకు నీరు ముఖ్యం.;

కరిణః,తు, కరః,ముఖ్యః = ఏనుగుకైతే తొండము ముఖ్యము.;

శ్రియామ్, గృహిణీ, ముఖ్యా =సంపదలకు ఇల్లాలు ముఖ్యం.

మూలంలో, తెలుగు పలుకడికి అనువుగా 'ప్రాణము' అని అన్న దానికి నేను అనువాదంలో 'ముఖ్యమ్' అన్నాను. అనువాదంలో కూడ అదే కావాలనుకొంటే, 'ప్రాణాః' అని అనవచ్చు (ఏకవచనం వాడరు గాబట్టి). పూర్వపు అనువక్త ఆచార్యులుగారు అలాగే వాడారు.

దీనిలో నామవాచకాలు:

నగరమ్ (అ. న.) = పురము.

నగరమ్, నగరే, నగరాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

నగరస్య, నగరయోః, నగరాణామ్ (అ. న. –షష్ఠీ)

వణిక్ (జ. పుం.) = వణిజుడు, బేహారి, బేరి, వ్యాపారి

వణిక్, వణిజౌ, వణిజః (జ. న.- ప్రథమా)

కలమమ్ (అ.న.) = వరి

కలమమ్, కలమే, కలమాని (అ. న.- ప్రథమా)

కలమస్య, కలమయోః, కలమానామ్ (అ. న.- షష్ఠీ)

ప్రవర్ధనమ్ (అ. న.) = బాగుగా పెరుగుట.

ప్రవర్ధనమ్, ప్రవర్ధనే, ప్రవర్ధనాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

ప్రవర్ధనస్య, ప్రవర్ధనయోః, ప్రవర్ధనానామ్ (అ. న.- షష్ఠీ)

జలమ్ (అ. న.) = నీరు

జలమ్, జలే, జలాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కరీ (న. పుం.) = ఏనుగు.

కరీ, కరిణౌ, కరిణః (న. పుం.-ప్రథమా)

కరిణః, కరిణోః, కరిణామ్ (న. పుం.- షష్ఠీ)

కరః (అ. పుం.) = తుండము .( వేరే అర్థాలు కూడ ఉన్నాయి.)

కరః, కరౌ, కరాః (అ.పుం.- ప్రథమా)

గృహిణీ (ఈ. స్త్రీ.) = భార్య

శ్రీః (ఈ. స్త్రీ.) = సంపద.

శ్రీః, శ్రియౌ, శ్రియః (ఈ.స్త్రీ.- ప్రథమా)

శ్రియః, శ్రియోః, శ్రియామ్ (ఈ.స్త్రీ. – షష్ఠీ)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

ముఖ్యః (అ. పుం.) = ప్రధానమైనది.

ముఖ్యః (అ. పుం.), ముఖ్యా(ఆ. స్త్రీ.), ముఖ్యమ్ (అ. న.)

ముఖ్యః, ముఖ్యౌ, ముఖ్యాః (అ. పుం.- ప్రథమా)

ముఖ్యా, ముఖ్యే, ముఖ్యాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

ముఖ్యమ్, ముఖ్యే, ముఖ్యాని (అ. న. – ప్రథమా)

<u>దీనిలో</u> <u>సర్వనామాలు</u>:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

**లేవు. భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.**

**దీనిలో అవ్యయాలు:**

**తు = ఐతే, మాత్రం,**

**సదా = ఎల్లప్పుడు**

**దీనిలో సమాసాలు:**

**కలమప్రవర్ధనమ్**

**ప్రకృష్టమ్ వర్ధనమ్, ప్రవర్ధనమ్ = ప్రకృష్టమైన వర్ధనము, ప్రవర్ధనమ్.**

**కలమస్య ప్రవర్ధనమ్, కలమప్రవర్ధనమ్ = కలమముయొక్క ప్రవర్ధనము, కలమప్రవర్ధనమ్.**

**కొన్ని వివరాలు:**

**వణిక్ = ముఖ్యః = వణిఙ్ముఖ్యః (అనునాసికం)**

**ముఖ్యః+ముఖ్యమ్ =ముఖ్యో ముఖ్యమ్ (విసర్గసంధి)**

**కరిణః+తు = కరిణస్తు (విసర్గసంధి )**

**కరః+ముఖ్యః = కరో ముఖ్యః (విసర్గసంధి)**

**ముఖ్యః+గృహిణీ = ముఖ్యో గృహిణీ (విసర్గసంధి)**

**ప్రవర్ధనమ్ లో ప్ర, ఉపసర్గ.**

**కరః అస్య అస్తి ఇతి, కరీ = కరము గలది, కరి. దీనికి కరిణీ అని స్త్రీలింగం. ( కరిణీ= ఆడు ఏనుగు) .**

**అలాగే గృహిశబ్దం కూడ. గృహీ=గృహస్థుడు, గృహిణీ= ఇల్లాలు.**

84. వ్యాఘ్రీపయోఽపి దత్వా, హృదయం ఛిత్వా కరే నిధాయాపి
దత్వాఽప్యాశీర్షం వసు, వేశ్యారాగం తు న లభతే సుమతే

**మూలం:**

**పులి పాలు దెచ్చి యిచ్చిన, నలవడగా గుండెఁ గోసి యరచే నిడినన్,**

దలపొడుగు ధనముఁ బోసిన, వెలయాలికిఁ గూర్మి లేదు వినురా సుమతీ!

పదవిభాగం:

వ్యాఘ్రీ, పయః, అపి, దత్వా, హృదయమ్, ఛిత్వా, కరే, నిధాయ, అపి, దత్వా, అపి, ఆశీర్షమ్, వసు, వేశ్యా-రాగమ్, తు, న, లభతే, సుమతే.

టీక:

వ్యాఘ్రీ-పయః, దత్వా, అపి = పులి పాలు తెచ్చి ఇచ్చినాగాని;

హృదయం, ఛిత్వా, కరే, నిధాయ, అపి = గుండె కోసి చేతిలో పెట్టినా గాని;

ఆశీర్షమ్, వసు, దత్వా, అపి = తలపొడుగు ఎత్తు ధనం ఇచ్చినాగాని;

వేశ్యా-రాగమ్, తు, న, లభతే = వేశ్య యొక్క ప్రేమను మాత్రం పొందడు (పొందలేడు.)

వేశ్య, ఎవరి దగ్గర ఎంతైనా గుంజుకొంటుందిగాని, ఎవరిమీద గూడ ప్రేమ చూపదని భావం.

దీనిలో నామవాచకాలు:

వ్యాఘ్రీ (ఈ. స్త్రీ.) = ఆడుపులి.

వ్యాఘ్రీ, వ్యాఘ్ర్యౌ, వ్యాఘ్ర్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)

వ్యాఘ్ర్యాః, వ్యాఘ్ర్యోః, వ్యాఘ్రీణామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

పయః (స. న.)= పాలు.

పయః, పయసీ, పయాంసి (స. న.- ప్రథమా, ద్వితీయా)

హృదయమ్ (అ. న.) = గుండె

హృదయమ్, హృదయే, హృదయాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కరః (అ. పుం.) = చేయి

కరః, కరౌ, కరాః (అ. పుం.- ప్రథమా)

కరే, కరయోః, కరేషు (అ. పుం.- సప్తమీ)

శీర్షమ్ (అ. న.) = తల

శీర్షమ్, శీర్షే, శీర్షాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

శీర్షస్య, శీర్షయోః, శీర్షాణామ్ (అ. న.- షష్ఠీ)

వసు (ఉ.న.) = ధనం

వసు, వసునీ, వసూని (ఉ. న.- ప్రథమా, ద్వితీయా)

వేశ్యా (ఆ. స్త్రీ.) = పడుపు స్త్రీ.

వేశ్యా, వేశ్యే, వేశ్యాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

వేశ్యాయాః, వేశ్యయోః, వేశ్యానామ్ (ఆ. స్త్రీ. – షష్ఠీ)

రాగః (అ. పుం.) = అనురాగం, ప్రేమ

రాగః, రాగౌ, రాగాః (అ. పుం.- ప్రథమా)

రాగమ్, రాగౌ, రాగాన్ (అ. పుం.- ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

లేవు.

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లభతే_(లభ్-ఆత్మ-లట్-ప్రథమపురుష)

లభతే, లభేతే, అభంతే (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = కూడ, ఐనా

తు =ఐతే. మాత్రం,

న =లేదు, కాదు, వద్దు.

దత్వా = ఇచ్చి

ఛిత్త్వా = కోసి, చీల్చి

నిధాయ = ఉంచి

**ఆశీర్షమ్ = శీర్షముదాక (తలదాక, తల అంత ఎత్తు)**

**<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:**

**వ్యాఘ్రీపయః**

**వ్యాఘ్ర్యాః పయః, వ్యాఘ్రీపయః = వ్యాఘ్రియొక్క పయస్సు, వ్యాఘ్రీపయః.**

**ఆశీర్షమ్**

**శీర్షస్య పర్యంతమ్, ఆశీర్షమ్ = శీర్షం దాక, ఆశీర్షమ్.**

**వేశ్యారాగః**

**వేశ్యాయాః రాగః, వేశ్యారాగః = వేశ్యయొక్క రాగము, వేశ్యారాగః.**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**పయః+అపి = పయోపి (విసర్గసంధి)**

**నిధాయ+అపి = నిధాయాపి (సవర్ణదీర్ఘం)**

**దత్వా+అపి = దత్వాపి (సవర్ణదీర్ఘం)**

**అపి+ఆశీర్షమ్ = అప్యాశీర్షమ్ (యణాదేశం)**

**నిధాయ లో ని, ఆశీర్షమ్ లో అ, ఉపసర్గలు.**

**10 వ పద్యంలో మేకపాలనుగురించి చెప్పుకొనేటప్పుడు మనం ఈ 84 వ పద్యంలో రాబోయే పులిపాలనుగురించి కూడ చెప్పుకొన్నాము గదా! తెలుగులో పులిపాలు అంటే సరిపోతుంది. ఆడుపులిపాలు అని చెప్పనక్కర లేదు. కాని, సంస్కృతంలో మగ జంతువులను చెప్పటానికి పుంలింగశబ్దాలను(వ్యాఘ్రః=పులి), ఆడు జంతువులను చెప్పటానికి స్త్రీలింగశబ్దాలను (వ్యాఘ్రీ), వేరువేరుగా వాడుతాముగాబట్టి, పులిపాలు అని చెప్పాలంటే వ్యాఘ్రీపయః అని వ్యాఘ్రీశబ్దాన్ని వాడి చెప్పాలి.**

85. బలవతి పుణ్యే విలసతి, లభ్యాః స్యుః కాననేఽపి సర్వేఽర్థాః,
క్షీణే పుణ్యే, కిమపిచ కనకగిరావపి న లభ్యతే సుమతే

**మూలం:**

పెట్టిన దినముల లోపల నట్టడవులనైన వచ్చు నానార్థములున్,
బెట్టని దినములఁ గనకపు గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ!

పదవిభాగం:

బలవతి. పుణ్యే, విలసతి, లభ్యాః, స్యుః, కాననే, అపి, సర్వే, అర్థాః, క్షీణే, పుణ్యే, కిమ్, అపి, చ, కనకగిరౌ, అపి, న, లభ్యతే, సుమతే.

టీక:

పుణ్యే, బలవతి, విలసతి =మన పుణ్యం బలంగా ఉండి వెలుగుతూ ఉన్నప్పుడు;

కాననే, అపి, అర్థాః,సర్వే, లభ్యాః, స్యుః = అడవిలో నైనా కావలసినవి దొరుకుతాయి.;

పుణ్యే, క్షీణే =పుణ్యము తక్కువైనప్పుడు;

కనక-గిరౌ, అపి, కిమ్, అపి, చ, లభ్యతే, న = బంగారు కొండ(మేరుపర్వతం) మీదనైనాసరే, ఏ మాత్రం కూడ దొరకదు.

దీనిలో నామవాచకాలు:

పుణ్యమ్ (అ. న.) = పుణ్యము, పూర్వకర్మ, అదృష్టము (ఇది అన్యత్ర విశేషణం కూడ.)

పుణ్యమ్, పుణ్యే, పుణ్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

పుణ్యే, పుణ్యయోః, పుణ్యేషు (అ. న.- సప్తమీ)

కాననమ్ (అ. న.) = అడవి

కాననమ్, కాననే, కాననాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కాననే, కాననయోః, కాననేషు (అ.న.-సప్తమీ)

అర్థః (అ. పుం.) = కావలసినది, ప్రయోజనము.

అర్థః, అర్థౌ, అర్థాః (అ. పుం.- ప్రథమా)

కనకమ్ (అ. న.) = బంగారు

కనకమ్, కనకే, కనకాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కనకస్య, కనకయోః, కనకానామ్ (అ. న.- షష్ఠీ)

గిరిః (

. పుం.) = కొండ

గిరిః, గిరీ, గిరయః (

. పుం.- ప్రథమా)

గిరౌ, గిర్యోః, గిరిషు (

. పుం.- సప్తమీ)

దీనిలో విశేషణాలు:

బలవత్ (త. న.) = బలమైనది, గొప్పది

బలవాన్ (త. పుం.), బలవతీ (ఈ. స్త్రీ.), బలవత్ (త. న.)

బలవతి, బలవతోః, బలవత్సు (త. న./ త. పుం.- సప్తమీ)

లసత్ (త. న.) = వెలుగొందుతున్నది

లసన్(త. పుం.), లసంతీ (ఈ. స్త్రీ.), లసత్ (త. న.)

లసతి, లసతోః, లసత్సు (త. న./ త. పుం.- సప్తమీ)

లభ్యః (అ. పుం.) = దొరకేది.

లభ్యః (అ. పుం.), లభ్యా(ఆ. స్త్రీ.), లభ్యమ్ (అ. న.)

లభ్యః, లభ్యౌ, లభ్యాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

సర్వే (అ. పుం.) అన్ని, అందరు.

సర్వః, సర్వౌ, సర్వే (అ.పుం.- ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

స్యుః (అస- విధిలిఙ్-పర-ప్రథమపురుష)

స్యాత్, స్యాతామ్. స్యుః (విధిలిఙ్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = ఐన, కూడ.

కిమపి = ఏదో, ఏదైనా

చ = కూడ

కిమపిచ = ఏమికూడ, ఎదైనాకూడ, ఇంతైనా కూడ,

న = లేదు, కాదు, వద్దు.

దీనిలో సమాసాలు:

కనకగిరిః

కనకస్య గిరిః, కనకగిరిః = కనకముయొక్క గిరి, కనకగిరిః.

కొన్ని వివరాలు:

లభ్యాః+స్యుః = లభ్యాస్స్యుః/లభ్యాః, స్యుః (విసర్గసంధి)

కాననే+అపి =కాననేపి (పూర్వరూపం)

సర్వే+అర్థాః = సర్వేర్థాః (పూర్వరూపం)

గిరౌ+అపి = గిరావపి (అయవాయావాదేశం)

బలవతి పుణ్యే, క్షీణే పుణ్యే - ఈ రెండు చోటుల, సతి సప్తమి.

86. ప్రతివేశే విమతిశ్చే-, ద్యద్యధికారీ స్వయం చ గణకశ్చేత్,

కృషికా అపి పిశునా శ్చే-, ద్గణకానాం నైవ జీవనం సుమతే.

మూలం:

పొరుగునఁ బగవాడుండిన, నిరవొందగ వ్రాతగాడె యేలిక యైనన్,

ధరఁ గాపు కొండెమాడినఁ, గరణాలకు బ్రతుకు లేదు గదరా సుమతీ

పదవిభాగం:

ప్రతివేశే, విమతిః, చేత్, యది, అధికారీ, స్వయం, చ, గణకః, చేత్, కృషకాః, అపి, పిశునాః, చేత్, గణకానామ్, న, ఏవ, జీవనం, సుమతే.

టీక:

ప్రతివేశే, విమతిః, చేత్ = పొరుగు ఇంట్లో పగవాడు ఉన్నా;

అధికారీ, యది, స్వయమ్, గణకః, చేత్= అధికారి గనుక స్వయంగా తానే కరణమై ఉన్నా;

(అంటే, తన పై వాడో రాజో గనుక స్వయంగా అన్ని లెక్కలు తెలిసినవాడై ఉంటే)

కృషికాః, అపి, పిశునాః, చేత్ = పంటకాపులు గనుక చాడీలు చెప్పే వాళ్ళైనా;

గణకానామ్, జీవనమ్, న, ఏవ = కరణాలకు బ్రదుకు లేనే లేదు.

దీనిలో నామవాచకాలు:

ప్రతివేశః (అ. పుం.) =పొరుగిల్లు

ప్రతివేశః, ప్రతివేశౌ, ప్రతివేశాః (అ. పుం.- ప్రథమా)

ప్రతివేశే, ప్రతివేశయోః, ప్రతివేశేషు (అ. పుం.- సప్తమీ)

విమతిః (ఇ. పుం.- శత్రువు)

విమతిః, విమతీ, విమతయః (ఇ. పుం.- ప్రథమా)

అధికారీ (న. పుం.) ఇది అన్యత్ర విశేషణం కూడ.

గణకః (అ. పుం.) = కరణము, లెక్కపని వాడు.

గణకః, గణకౌ, గణకాః (అ. పుం.- ప్రథమా)

గణకస్య, గణకయోః, గణకానామ్ (అ. పుం. –షష్ఠీ)

కృషికః (అ. పుం.)= కర్షకుడు.

కృషికః, కృషికౌ, కృషికాః (అ. పుం.- ప్రథమా)

పిశునః (అ. పుం.) = చాడీలమారి

పిశునః, పిశునౌ, పిశునాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

అధికారి శబ్దాన్ని అన్యత్ర విశేషణంగా వాడవచ్చు.

అధికారీ (న. పుం.), అధికారిణీ(ఈ. స్త్రీ.), అధికారి (న. న.)

దీనిలో సర్వనామాలు:

లేవు.

<u>దీనిలో</u> <u>క్రియాపదాలు</u>:

లేవు. భవతి అని అధ్యాహారంచేసుకోవాలి.

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

చేత్ = ఐతే కనుక,

యది = ఒకవేళ, ఐతే కనుక,

చ = కూడ

స్వయమ్ = తాను , తానే

అపి = కూడ, ఐనా

న = లేదు, వద్దు, కాదు.

ఏవ =మాత్రమే

నైవ = కానే కాదు, ఉండనే ఉండదు, వద్దే వద్దు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

రెండుగాని అంతకన్న ఎక్కువగాని పదాలు కలసిన సమాసాలు దీనిలో లేవు.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

విమతిః+చేత్ = విమతిశ్చేత్ (విసర్గసంధి, శాదేశం)

చేత్+యది = చేద్యది (జశ్త్వం)

యది+అధికారీ = యద్యధికారీ (యణాదేశం)

గణకః+చేత్ = గణకశ్చేత్ (విసర్గసంధి-శాదేసం)

కృషికాః+అపి = కృషికా అపి (విసర్గసంధి-విసర్గలోపం)

పిశునాః+చేత్ = పిశునాశ్చేత్ (విసర్గసంధి -శాదేశం)

చేత్=గణకానామ్ = చేద్గణకానామ్ (జశ్త్వం)

న+ఏవ = నైవ (వృద్ధి)

**ప్రతివేశః లో ప్రతి, విమతిః లో వి, అధికారీ లో అధి, ఉపసర్గలు.**

87. స్వర్ణం న ప్రతిభావయ, న కదాపిచ సంగరాత్ పలాయస్వ,
ఋణ మాపణేషు మా కురు, మూఢై ర్మైత్రీం చ నైవ కురు సుమతే

**మూలం:**

**బంగారుఁ గుదువ బెట్టకు, సంగరమునఁ బారిపోకు, సరసుడవగుచో**
**నంగడి వెచ్చము లాడకు, వెంగలితోఁ జెలిమి వలదు వినురా సుమతీ!**

**పదవిభాగం:**

**స్వర్ణం, న, ప్రతిభావయ, న, కదా, అపి, చ, సంగరాత్, పలాయస్వ, ఋణమ్, ఆపణేషు, మా, కురు, మూఢైః, మైత్రీమ్, చ, న, ఏవ, కురు, సుమతే.**

**వెచ్చము అంటే సరకు (ఉదా: వెచ్చాలు తెచ్చి ఇచ్చారు) అనే అర్థం వాడుకలో ఉన్నా, దానికి నిఘంటువుల అర్థం మాత్రం 'ఇంటి వస్తువుల నిమిత్తం చేసిన అప్పు' అని. వెచ్చించు/వెచ్చపెట్టు అంటే వ్యయం చేయటం అని, వెచ్చబెట్టటం/వెచ్చఁబెట్టటం అంటే కాచటం అని, అర్థభేదాలు.)**

**టీక:**

**స్వర్ణమ్, ప్రతిభావయ, న = బంగారాన్ని తాకట్టుపెట్టవద్దు.( ప్రతిభూః=హామీ ఇచ్చినవాడు. ప్రతిభావః=హామీ/తాకట్టు);**

**సంగరాత్, కదాపిచ, న, పలాయస్వ = యుద్ధం నుండి ఎప్పుడు గూడ పారిపోకు;**

**ఆపణేషు, ఋణం, మా, కురు = కొట్లలో అప్పులు చేయవద్దు;**

**మూఢైః, మైత్రీమ్, చ, న, ఏవ, కురు మూఢులతో చెలిమి కూడ చేయనే వద్దు.**

**దీనిలో నామవాచకాలు:**

**స్వర్ణమ్ (అ. న.) = బంగారు**

**స్వర్ణమ్, స్వర్ణే, స్వర్ణాని (అ. న,- ప్రథమా, ద్వితీయా)**

**సంగరః (అ. పుం.) = యుద్ధం. ప్రతిన అని అర్థాంతరం.**

సంగరః, సంగరౌ, సంగరాః (అ. పుం.- ప్రథమా)

సంగరాత్, సంగరాభ్యామ్, సంగరేభ్యః (అ. పుం.- పంచమీ)

ఋణమ్ (అ. న.) = అప్పు

ఋణమ్, ఋణే, ఋణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

ఆపణమ్ (అ. న.)= కొట్టు

ఆపణమ్, ఆపణే, ఆపణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

ఆపణే, ఆపణయోః, ఆపణేషు (అ. న.- సప్తమీ)

మైత్రీ (ఈ. స్త్రీ.) = నెయ్యము. చెలిమి.

మైత్రీ, మైత్ర్యౌ, మైత్ర్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)

మైత్రీమ్, మైత్ర్యౌ, మైత్రీః (ఈ. స్త్రీ-ద్వితీయా),

దీనిలో విశేషణాలు:

మూఢః (అ. పుం.) = తెలివితక్కువవాడు

మూఢః (అ. పుం.). మూఢా (ఆ. స్త్రీ.), మూఢమ్ (అ. న.)

మూఢః, మూఢౌ, మూఢాః (అ. పుం.- ప్రథమా)

మూఢేన, మూఢాభ్యామ్, మూఢైః (అ. పుం.- తృతీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

ప్రతిభావయ (ప్రతి+భూ-ణిచ్-పర-లోట్-మధ్యమపురుష). ణిచ్=ప్రేరణార్థకం.

ప్రతిభావయ, ప్రతిభావయతమ్, ప్రతిభావయత (లోట్-మధ్యమపురుష)

పలాయస్వ (పరా+అయ=పలాయ-ఆత్మ-లోట్-మధ్యమపురుష)

పలాయస్వ, పలాయేథామ్, పలాయధ్వమ్ (లోట్-మధ్యమపురుష)

అయతే అనే ధాతువుకు ముందుఉన్న పరా అనే ఉపసర్గలోని రకారం లకారంగా

మారుతుంది. ఇదొక విశేష నియమం.

కురు (కృ-పర-లోట్ – మధ్యమపురుష)

కురు/కురుతాత్, కురుతమ్, కురుత (లోట్-మధ్యమపురుష)

<u>దీనిలో</u> <u>అవ్యయాలు</u>:

న = వద్దు, కాదు, లేదు.

కదా = ఎప్పుడు,

అపి = ఐన, కూడ

కదాపి = ఎపుడైనా, ఎప్పుడు కూడ

కదాపిచ  = ఎప్పుడైనాకూడ, ఎప్పుడుకూడ,

మా = వద్దు

ఏవ -మాత్రమే

నైవ =వద్దే వద్దు , కూడనే కూడదు.

<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:

రెండు గాని అంతకంట్ ఎక్కువగాని పదాలు కలసిన సమాసాలు దీనిలో లేవు.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

మూఢైః+మైత్రీమ్ = మూఢైర్మైత్రీమ్ (విసర్గసంధి-రేఫాదేశం)

న+ఏవ = నైవ  (వృద్ధి)

ప్రతిభావయ లో ప్రతి, పలాయస్వలో పరా(=పలా), ఆపణమ్ లో ఆ, ఉపసర్గలు.

అయతే అనే ధాతువుకు ముందు వచ్చిన ఉపసర్గ ఐన పరా లోని రేఫం ల గా మారి, పలా ఔతుంది. ఇది ఒక విశేషనియమం.

ప్రతిభావం అంటే తాకట్టు, హామీ.     ప్రతిభూః = ప్రతిభువు. అంటే హామీ ఇచ్చినవాడు.

మిత్రస్య భావం, మైత్రీ = మిత్రుడి భావం, మైత్రీ.

88. కిం మే స్యా ద్బలవత ఇతి, బహుభి ర్లోకై ర్న కార్య మహితత్వమ్ ,
బలవా నపి ఘోరఫణీ మ్రియతే హి పిపీలికావశ స్సుమతే

మూలం:

బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా!
బలవంతమైన సర్పము చలిచీమలచేతఁ జిక్కి చావదె సుమతీ!'

పదవిభాగం:

**కిమ్, మే, స్యాత్, బలవతః, ఇతి, బహుభిః, లోకైః, న, కార్యమ్, అహితత్వమ్. బలవాన్, అపి, ఘోర-ఫణీ, మ్రియతే, హి, పిపీలికా-వశః, సుమతే.**

టీక:

**బలవతః, మే, కిమ్, స్యాత్, ఇతి = 'బలవంతుడనైన నాకు ఏమి ఔతుంది? ' అని;**
**బహుభిః-లోకైః-అహితత్వమ్, కార్యమ్, న = పెక్కురు జనులతో శత్రుత్వం చేసుకోదగదు.;**
**ఘోర-ఫణీ, బలవాన్, అపి= భయంకరమైన పాము బలం గలది ఐనప్పటికీ,**
**పిపీలికా-వశః, మ్రియతే, హి = చీమలకు లోబడి చస్తుంది గదా!**

దీనిలో నామవాచకాలు:

**లోకః (అ. పుం.) = జనుడు**
**లోకః, లోకౌ, లోకాః (అ. పుం. - ప్రథమా)**
**లోకేన, లోకాభ్యామ్, లోకైః (అ. పుం.- తృతీయా)**
**హితత్వమ్ (అ. న.) = మైత్రి, మంచిగాఉండటం.**
**హితత్వమ్, హితత్వే, హితత్వాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**
**ఇదే విధంగా అహితత్వమ్(అ. న.) కూడ.**
**ఫణీ (న. పుం.)**
**ఫణీ, ఫణినౌ, ఫణినః (న.పుం.- ప్రథమా)**
**పిపీలికా (ఆ. స్త్రీ.)**

పిపీలికా, పిపీలికే, పిపీలికాః (ఆ. స్త్రీ.)

పిపీలికయా, పిపీలికాభ్యామ్, పిపీలికాభిః (ఆ. స్త్రీ. –తృతీయా)

పిపీలికాయాః, పిపీలికయోః, పిపీలికానామ్ (ఆ. స్త్రీ.- షష్ఠీ)

దీనిలో విశేషణాలు:

బలవాన్ (త. న.) = బలవంతుడు

బలవాన్, బలవంతౌ, బలవంతః (త. పుం.- బహు)

బలవతః, బలవతోః, బలవతామ్ (త. పుం.- షష్ఠీ)

బహుః (ఉ. పుం.) = చాల, పెక్కు, ఎన్నో

బహుః(అ. పుం.), బహ్వీ(

. స్త్రీ.), బహు(ఉ. న.)

బహునా, బహుభ్యామ్, బహుభిః (ఉ. పుం.- తృతీయా)

కార్యః (అ. పుం.) = చెయదగ్గది

కార్యః(అ. పుం.), కార్యా(ఆ. స్త్రీ.), కార్యమ్(అ. న.)

కార్యః, కార్యౌ, కార్యాః (అ. పుం.- ప్రథమా)

హితః (అ. పుం.) = మిత్రము, మేలుకోరేవాడు.

హితః (అ. పుం.), హితా (ఆ. స్త్రీ.), హితమ్ (అ. న.)

హితః, హితౌ, హితాః (అ. పుం.)

అహితః (అ. పుం.)= శత్రువు

అహితః (అ. పుం.), అహితా (ఆ. స్త్రీ.), అహితమ్ (అ. న.)

అహితః, అహితౌ, అహితాః (అ. పుం.- ప్రథమా)

ఘోరః (అ. పుం.)

ఘోరః(అ.పుం.), ఘోరా(ఆ. స్త్రీ.). ఘోరమ్ (అ. న.)

ఘోరః, ఘోరౌ, ఘోరాః (అ. పుం.- ప్రథమా)

వశః (అ. పుం.) = లోబడినది, అధీనములో ఉన్నది.

వశః(అ. పుం.), వశా(ఆ. స్త్రీ.), వశమ్ (అ. న.)

వశః, వశౌ, వశాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

అహమ్ (ద. పుం.- అస్మత్ శబ్దః )= నేను

అహమ్, ఆవామ్, వయమ్ (ద. పుం.- అస్మత్- ప్రథమా)

మమ/మే, ఆవయోః/నౌ, అస్మాకమ్/నః (ద. పుం.- అస్మత్-షష్ఠీ)

కిమ్ (మ. న. కిమ్ శబ్దః) = ఏమి

కిమ్, కే, కాని (మ. న. కిమ్- ప్రథమా, ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

స్యాత్ (అస-విధి లిజ్ –ప్రథమపురుష)

స్యాత్, స్యాతామ్, స్యుః (విధి లిజ్ -ప్రథమపురుష)

మ్రియతే (మృజ్-ఆత్మ-లట్ –ప్ర.పు.   ఇది కొన్ని  లకారాలలో పరస్మైపది.)

మ్రియతే, మ్రియేతే, మ్రియంతే (ఆత్మ-లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

ఇతి = అని, ఈ విధంగా.

న =వద్దు, కాదు, లేదు.

అపి =ఐనా, కూడ.

హి = కదా, సుమా, ఎందుకంటే.

దీనిలో సమాసాలు:

అహితః

హితః న భవతి ఇతి, అహితః = హితుడు కానివాడు, అహితుడు.

ఘోరఫణీ

ఘోర చ అసౌ ఫణీ ఇతి, ఘోరఫణీ = ఘోరమైన ఫణి, ఘోరఫణి.

పిపిలికావశః

పిపీలికానామ్ వశః, పిపీలికావశః = పిపీలికలకు వశము, పిపీలికావశః.

కొన్ని వివరాలు:

స్యాత్+బలవతః= స్యాద్బలవతః (జశ్త్వం)

బలవతః+ఇతి = బలవత ఇతి (విసర్గ సంధి)

బహుభిః+లోకైః = బహుభిర్లోకైః (విసర్గసంధి)

లోకైః+న = లోకైర్న (విసర్గసంధి)

వశః+సుమతే = వశస్సుమతే / వశః సుమతే (విసర్గసంధి).

శక్తిః అస్య అస్తి ఇతి, శక్తిమత్ (శక్తి+మతుప్ =శక్తిమత్). మతుప్ ప్రత్యయం చేరగా వచ్చిన రూపం.

ఈ మతుప్(=మత్) ప్రత్యయం అకార, ఆకారాల మీద వచ్చినపుడు,మకారం వ గా మారుతుంది.

బలమ్ అస్య అస్తి ఇతి, బలవాన్ = బలము కలవాడు, బలవాన్.

కర్తుమ్ యోగ్యమ్ కార్యమ్ = చేయటానికి తగినది, కార్యమ్.

అహితత్వమ్ లో అ, న అనే అవ్యయానికి మారురూపం.

హితస్య భావః, హితత్వమ్ = హితుని భావము/లక్షణము, హితత్వమ్.

అహితస్య భావః, అహితత్వమ్ = అహితుని భావము/లక్షణము, అహితత్వమ్.

89. వనితా మన్యాసక్తా-మపిలబ్ధుం భ్రమతి మూఢ చిత్తోఽన్యః
ఓతుగ్రస్తశుకః కిం వదతి వచః శ్రుతిరసాయనం సుమతే!

**మూలం:**

మది నొకని వలచి యుండగ మది చెడి యొక క్రూరవిటుడు మానక తిరుగున్,
బదిఁ జిలుక పిల్లిపట్టినఁ జదువునె యా పంజరమున జగతిని సుమతీ!

<u>పదవిభాగం:</u>

**వనితామ్, అన్య-ఆసక్తామ్, అపి, లబ్ధుమ్, భ్రమతి, మూఢ-చిత్తః, అన్యః, ఓతు-గ్రస్త-శుకః, కిం, వదతి, వచః, శ్రుతి-రసాయనమ్, సుమతే.**

**టీక:**

**అన్య-ఆసక్తామ్, వనితామ్, అపి, లబ్ధుమ్= వేరేవాడిమీద మనసుపడ్డ స్త్రీని కూడ పొందాలని**

**మూఢ-చిత్తః, అన్యః, భ్రమతి = మతిమాలిన వాడు ఇంకొకడు తిరుగుతూ ఉంటాడు.; ఓతు-గ్రస్త-శుకః, = పిల్లికి చిక్కిన చిలుక,**

**శ్రుతి-రసాయనమ్, వచః,వదతి కిమ్ ? = చెవికి ఇంపుగా మాట పలుకుతుందా?**

**సుమతిశతకం మొత్తంమీద నాకు ఇదొక్కటే చెత్త పద్యం అనిపించింది. వలచి అని ఉన్న క్రియకు కర్త ఎవరో చెప్పలేదు. సరే, సందర్భాన్ని పట్టి స్త్రీ అనుకోవచ్చు. ఒకరిని కోరినదానిని తాను కోరినంత మాత్రానికి విటుడు క్రూరుడు కావటం ఏమిటో! చిలుక అన్న పదానికి ముందు పదిస్/పొదిస్ అని ఉన్న మాటకు ఏమిటీ అర్థం? 'ఆ పంజరము...' లో 'ఆ' ఎందుకు! 'పిల్లి పట్టిన చిలుక' అనటానికి, 'పదిఁ జిలుక, పిల్లి పట్టినఁ ' అంటే ఏమంత బాగా లేదు. తానే ఇష్టపడి ఒకనిని వలచినదానికి , పిల్లి పట్టుకొన్న చిలుకతో ఎలా పోలిక? భాషగాని, భావంగాని, పోలికగాని, ఏ ఒక్కటీ బాగుగా లేని పద్యం ఇది. బద్దన్న వ్రాసినదేనా అనిపించింది. పదిఁ, పొదిఁ, అనే రెండు కాక పాఠాంతరం దొరకలేదు. పెద్దలు నిర్ణయించాలి.**

**<u>దీనిలో</u> <u>నామవాచకాలు:</u>**

**వనితా (ఆ. స్త్రీ.) = స్త్రీ.**

**వనితా, వనితే, వనితాః (అ. స్త్రీ.- ప్రథమా)**

**వనితామ్, వనితే, వనితాః (అ. స్త్రీ.- ద్వితీయా)**

**చిత్తమ్ (అ. న.) = మనస్సు**

చిత్తమ్, చిత్తే, చిత్తాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

చిత్తే, చిత్తయోః, చిత్తేషు (అ. న.- సప్తమీ)

ఓతుః (ఉ. పుం.) = పిల్లి

ఓతుః, ఓతూ, ఓతవః (ఉ. పుం.- ప్రథమా)

ఓతునా, ఓతుభ్యామ్, ఓతుభిః (ఉ. పుం.- తృతీయా)

శుకః (అ. పుం.) = చిలుక

శుకః, శుకౌ, శుకాః (అ. పుం.- ప్రథమా)

వచః (స. న.) = పలుకు, మాట

వచః, వచసీ, వచాంసి (స. న.- ప్రథమా, ద్వితీయా)

శ్రుతిః (ఇ. స్త్రీ.) = చెవి

శ్రుతిః, శ్రుతీ, శ్రుతయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

శ్రుతేః, శ్రుత్యోః, శ్రుతీనామ్ (ఇ. స్త్రీ.- షష్ఠీ).

రసాయనమ్ (అ. న.) = ఔషధము,మందు,ఇంపైనది.

రసాయనమ్, రసాయనే, రసాయనాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

ఆసక్తా (ఆ. స్త్రీ. ) = సక్తమైనది, తగులుకొన్నది.

ఆసక్తః(అ. పుం.), ఆసక్తా(ఆ. స్త్రీ.), ఆసక్తమ్(అ. న.)

ఆసక్తా, ఆసక్తే, ఆసక్తాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

ఆసక్తామ్, ఆసక్తే, ఆసక్తాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

మూఢః (అ. పుం.) = తెలివితక్కువవాడు

మూఢః (.పుం.), మూఢా(ఆ. స్త్రీ.), మూఢమ్ (అ. న.)

మూఢచిత్తః (అ. పుం.) = మూఢమైనబుద్ధి గలవాడు.

మూఢచిత్తః(అ. పుం.) మూఢచిత్తా(ఆ. స్త్రీ.), మూఢచిత్తమ్(అ. న.)

మూఢచిత్తః, మూఢచిత్తౌ, మూఢచిత్తాః (అ.పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

అన్యః (అ. పుం.) = మరొకడు

అన్యః. అన్యౌ, అన్యే (అ. పుం.- ప్రథమా)

అన్యస్మిన్, అన్యయోః, అన్యేషు (అ. పుం.- సప్తమీ)

దీనిలో క్రియాపదాలు:

భ్రమతి (భ్రము/భ్రమ్ - పర-లట్-ప్రథమపురుష)

భ్రమతి, భ్రమతః, భ్రమంతి (లట్-ప్రథమపురుష)

(భ్రము/భ్రమ్ అని మరొక ధాతువు కూడ ఉన్నది-భ్రామ్యతి, భ్రామ్యతః, భ్రామ్యంతి )

వదతి (వద-పర-లట్-ప్రథమపురుష)

వదతి, వదతః, వదంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి = ఐనా, కూడ

కిం = ఏమి? (ఇది అవ్యయం, ప్రశ్నార్థకం. ఏది అనే అర్థంలో ఇది సర్వనామం.)

లబ్ధుమ్ = పొందుటకు.

దీనిలో సమాసాలు:

అన్యాసక్తా

అన్యస్మిన్ ఆసక్తా, అన్యాసక్తా = అన్యునియందు ఆసక్త, అన్యాసక్తా.

మూఢచిత్తః

మూఢమ్ చిత్తమ్ యస్య సః, మూఢచిత్తః = మూఢమైన చిత్తము ఎవనికో వాడు మూఢచిత్తః.

ఓతుగ్రస్తశుకః

ఓతునా గ్రస్తః, ఓతుగ్రస్తః = ఓతువుచేత గ్రస్తము, ఓతుగ్రస్తః.

ఓతుగ్రస్తః చ అసౌ శుకః, ఓతుగ్రస్తశుకః.

శ్రుతిరసాయనమ్

శ్రుత్యోః రసాయనమ్ యత్ తత్, శ్రుతిరసాయనమ్ = శ్రుతులకు రసాయనము ఏదో అది శ్రుతిరసాయనమ్.

కొన్ని వివరాలు:

అన్య+ఆసక్తా = అన్యాసక్తా (సవర్ణదీర్ఘం)

చిత్తః+అన్యః = చిత్తోన్యః (విసర్గసంధి-ఓకారాదేశం)

వచః+శ్రుతి = వచశ్శ్రుతి /వచఃశ్రుతి (పైన విసంధిగానే ఉంచాను.)

ఆసక్తా లో ఆ, ఉపసర్గ.

90. యది చతురమంత్రిరహితో మహానపి మహీపతి ర్నిజసభాయామ్,
గిరితుల్యో మత్తేభో హస్తరహిత ఇవ న శోభతే సుమతే.

మూలం:

మండలపతి సముఖంబున మెండైన ప్రధాని లేక మెలగుట యెల్లన్,
గొండంత మదపుటేనుగు తొండము లేకుండినట్లు తోచుర సుమతీ!

టీక:

మహీ-పతిః,మహాన్, అపి = రాజు గొప్పవాడైనప్పటికిని,

నిజ-సభాయామ్, చతుర-మంత్రి-రహితః, యది = తన సభలో నిపుణుడైన మంత్రి లేకుండ ఉంటే గనుక,

హస్త-రహితః,గిరి-తుల్యః, మత్త-ఇభః, ఇవ = తొండం లేకుండ ఉన్నదైన, కొండంత మదపుటేనుగు లాగ,

న, శోభతే = శోభించడు (బాగా ఉండడు.).

ఏనుగు పెద్ద కొండంత ఉన్నా, తొండం ఒక్కటి గనుక లేకపోతే బోసిపోయినట్లు, ఎంత పెద్ద రాజుకైనా ప్రక్కన నేర్పరి ఐనమంత్రి లేకపోతే శోభ ఉండదు అని భావం.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

మంత్రీ (న. పుం.) = సచివుడు

మంత్రీ, మంత్రిణౌ, మంత్రిణః (న. పుం.- ప్రథమా)

మంత్రిణా, మంత్రిభ్యామ్, మంత్రిభిః (న. పుం.- తృతీయా)

మహీ (ఈ. స్త్రీ.) = భూమి

మహీ, మహ్యౌ, మహ్యః (ఈ. స్త్రీ.- ప్రథమా)

మహ్యాః. మహ్యోః. మహీనామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

పతిః (ఇ. పు.) = భర్త' (ఇది విశిష్ట శబ్దం. దీని రూపాలను ముందే చూచాము. సమాసంలో ఐతే హరిశబ్దంలాగే రూపాలు ఉంటాయి.)

మహీపతిః (ఇ. పుం.) = రాజు

మహీపతిః, మహీపతీ, మహీపతయః (ఇ. పుం.- ప్రథమా)

సభా (ఆ. స్త్రీ.) = సభ, సదస్సు, కొలువు, కూటమి.

సభా, సభే, సభాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

సభాయామ్, సభయోః, సభాసు (ఆ. స్త్రీ.- సప్తమీ)

గిరిః (ఇ. పుం.) = కొండ

గిరిః, గిరీ, గిరయః (ఇ. పుం.- ప్రథమా)

గిరిణా, గిరిభ్యామ్, గిరిభిః (ఇ. పుం.- తృతీయా)

ఇభః (అ. పుం.) = ఏనుగు

ఇభః, ఇభౌ, ఇభాః (అ. పుం.- ప్రథమా)

హస్తః (అ. పుం.) = తొండము, చేయి

హస్తః, హస్తౌ, హస్తాః (అ. పుం.- ప్రథమా)

హస్తేన, హస్తాభ్యామ్, హస్తైః (అ. పుం.- తృతీయా)

<u>దీనిలో</u> <u>విశేషణాలు</u>:

చతురః (అ. పుం.) = నేర్పరి

చతురః (అ. పుం.), చతురా(ఆ. స్త్రీ.), చతురమ్ (అ. న.)

చతురః, చతురౌ, చతురాః (అ. పుం.- ప్రథమా)

రహితః (అ. పుం.)= (ఒకానొకటి తనలో) లేనిది

రహితః (అ. పుం.), రహితా(ఆ. స్త్రీ.), రహితమ్ (అ. న.)

రహితః, రహితౌ, రహితాః (అ. పుం.- ప్రథమా)

మహాన్ (త. పుం.) = గొప్పది

మహాన్, మహాంతౌ, మహాంతః (త. పుం.- ప్రథమా)

నిజః (అ. పుం.) = తనది

నిజః(అ. పుం.), నిజా (ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజా, నిజే, నిజాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

తుల్యః (అ. పుం.) = సరియైనది, సరికాదగినది.

తుల్యః, తుల్యౌ, తుల్యాః (అ. పుం.- ప్రథమా)

మత్తః (అ. పుం.) = మదము ఎక్కినది, పొగరుబోతు.

మత్తః. మత్తౌ, మత్తాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

శోభతే (శుభ-ఆత్మ-లట్-ప్రథమపురుష)

శోభతే, శోభేతే, శోభంతే (లట్-ప్రథమపురుష)

శుభ ధాతువు ఇంకొకటి ఉన్నది - శుభతి, శుభతః, శుభంతి.

దీనిలో అవ్యయాలు:

యది = ఒకవేళ, ఐతే కనుక.

**అపి = కూడ, ఐనా.**

**ఇవ = వలె**

**న = లేదు, కాదు, వద్దు.**

**<u>దీనిలో</u> <u>సమాసాలు</u>:**

**చతురమంత్రిరహితః**

**చతురః చ అసౌ మంత్రీ, చతురమంత్రీ = చతురుడైన మంత్రి, చతురమంత్రీ.**

**చతురమంత్రిణా రహితః, చతురమంత్రిరహితః = చతిరమంత్రిచేత రహితుడు, చతురమంత్రిరహితః.**

**మహీపతిః**

**మహ్యాః పతిః, మహీపతిః=మహియొక్క పతి, మహీపతి.**

**నిజసభా**

**నిజా చ సా సభా, నిజసభా = నిజ(తనది) ఐన సభ, నిజసభా.**

**గిరితుల్యః**

**గిరిణా తుల్యః, గిరితుల్యః = గిరితో తుల కాదగినది, గిరితుల్యః.**

**మత్తేభః**

**మత్తః చ స ఇభః, మత్తేభః = మత్తమైన ఇభము, మత్తేభము.**

**హస్తరహితః**

**హస్తేన రహితః, హస్తరహితః = హస్తముచేత రహితము (హస్తము లేనిది), హస్తరహితః.**

**<u>కొన్ని</u> <u>వివరాలు</u>:**

**రహితః+మహాన్ = రహితోమహాన్ (విసర్గసంధి)**

**పతిః+నిజ = పతిర్నిజ (విసర్గసంధి)**

**తుల్యః+మత్త = తుల్యో మత్త (విసర్గసంధి)**

**మత్త+ఇభః= మత్తేభః  (గుణం)**

ఇభః+హస్త =ఇభో హస్త (విసర్గసంధి)

రహితః+ఇవ = రహిత ఇవ (విసర్గసంధి)

తులయితుమ్ యోగ్యః, తుల్యః = తూచటానికి/పోల్చటానికి తగినవాడు/తగినది.

91. మంత్రిసహితనృపరాజ్యం తంత్రసమర్థం ప్రవర్తతే సమ్యక్,
మంత్రిరహితనృపరాజ్యం , స్తబ్ధం చ్యుతకీలయంత్ర మివ సుమతే

మూలం:

మంత్రి గలవాని రాజ్యము తంత్రము చెడకుండ నిలుచుఁ దరచుగ ధరలో,
మంత్రివిహీనుని రాజ్యము జంత్రము కీలూడినట్లు జరగదు (చౌకర) సుమతీ!

పదవిభాగం:

మంత్రి-సహిత-నృప-రాజ్యమ్, తంత్ర-సమర్థం, ప్రవర్తతే, సమ్యక్, మంత్రి-రహిత-నృప-రాజ్యమ్, స్తబ్ధమ్, చ్యుత-కీల-యంత్రమ్, ఇవ, సుమతే.

టీక:

మంత్రి-సహిత-నృప-రాజ్యమ్= మంత్రి ఉన్న రాజు యొక్క రాజ్యం;

తంత్ర-సమర్థమ్, సమ్యక్, ప్రవర్తతే = రాజ్యతంత్రాలను నడుపగలిగి, చక్కగా నడుస్తుంది.

మంత్రి-రహిత-నృప- రాజ్యమ్= మంత్రి లేనిరాజు యొక్క రాజ్యం,

చ్యుత-కీల-యంత్రమ్, ఇవ, స్తబ్ధమ్ (భవతి) = కీలు జారిపోయిన మరలాగా, స్తంభించినది ఔతుంది. (ఆగిపోతుంది, నడువదు.).

దీనిలో నామవాచకాలు:

మంత్రీ (న. పుం.)= మంత్రి, అమాత్యుడు.

మంత్రీ, మంత్రిణౌ, మంత్రిణః (న. పుం.- ప్రథమా)

మంత్రిణా, మంత్రిభ్యామ్, మంత్రిభిః (న. పుం.- తృతీయా)

నృపః (అ. పుం.) = రాజు

నృపః, నృపౌ, నృపాః (అ. పుం.- ప్రథమా)

నృపస్య, నృపయోః, నృపాణామ్ (అ. పుం.- షష్ఠీ)

రాజ్యమ్  (అ. న.) = రాజ్యము, ఏలుబడి

రాజ్యమ్, రాజ్యే, రాజ్యాని (అ. న.- ప్రథమా)

తంత్రమ్ (అ. న.) = తంతు, ఉపాయము, నిర్వహణము

తంత్రమ్, తంత్రే, తంత్రాణి (అ. న.- ప్రథమా)

తంత్రాయ, తంత్రాభ్యామ్, తంత్రేభ్యః (అ. న.- చతుర్థీ)

తంత్రే, తంత్రయోః, తంత్రేషు (అ. న.- సప్తమీ)

కీలమ్ (అ. న.) = చీల, కీలకము

కీలమ్, కీలే, కీలాని (అ.న. –ప్రథమా)

యంత్రమ్ (అ. న.) = జంత్రము.

యంత్రమ్, యంత్రే, యంత్రాణి (అ.న.–ప్రథమా)

దీనిలో విశేషణాలు:

సహితః (అ. పుం.) = తో కూడినది

సహితః (అ. పుం.), సహితా (ఆ. స్త్రీ.), సహితమ్

సహితమ్, సహితే, సహితాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

సహితః, సహితౌ, సహితాః (అ. పుం.- ప్రథమా)

సమర్థః (అ. పుం.) = శక్తి చాలినది, చేయగలిగినది.

సమర్థః (అ. పుం.), సమర్థా(ఆ. స్త్రీ.), సమర్థమ్ (అ. న.)

సమర్థమ్, సమర్థే, సమర్థాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

రహితః (ఆ. పుం.) = లేనిది

రహితః (అ. పుం.), రహితా (ఆ. స్త్రీ.), రహితమ్(అ. న.)

రహితమ్, రహితే, రహితాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

స్తబ్ధః (అ. పుం.) = నిలచిపోయినది, బిగిసినది.

స్తబ్ధః (అ. పుం.), స్తబ్ధా(ఆ. స్త్రీ.), స్తబ్ధమ్ (అ. న.)

స్తబ్ధమ్, స్తబ్ధే, స్తబ్ధాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

చ్యుతః (అ. పుం.) = జారిపోయినది

చ్యుతః(అ. పుం.), చ్యుతా(ఆ. స్త్రీ.), చ్యుతమ్ (అ. న.)

చ్యుతమ్, చ్యుతే, చ్యుతాని (అ. న.- ప్రథమా)

చ్యుతకీలః = జారిపోయిన కీలముగలది (కీలుజారినది)

చ్యుతకీలః (అ. పుం.), చ్యుతకీలా(ఆ. స్త్రీ.), చ్యుతకీలమ్ (అ. న.)

చ్యుతకీలమ్, చ్యుతకీలే, చ్యుతకీలాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

ప్రవర్తతే (ప్ర+వృతు/వర్త-ఆత్మ-లట్- ప్రథమపురుష)

ప్రవర్తతే, ప్రవర్తేతే, ప్రవర్తంతే (లట్-ప్రథమపురుష)

వృతు ధాతువులు వేరే రెండు కూడ ఉన్నాయి –వృత్యతే...,వర్తయతి...

దీనిలో అవ్యయాలు:

సమ్యక్ = బాగుగా, చక్కగా.

ఇవ =వలె

దీనిలో సమాసాలు:

మంత్రిసహితనృపరాజ్యమ్

మంత్రిణా సహితః, మంత్రిసహితః = మంత్రితో సహితుడు, మంత్రిసహితుడు.

మంత్రిసహితః చ అసౌ నృపః చ, మంత్రిసహితనృపః = మంత్రిసహితుడైన నృపుడు, మంత్రిసహితనృపః.

మంత్రిసహితనృపస్య రాజ్యమ్, మంత్రిసహితనృపరాజ్యమ్ = మంత్రిసహితనృపునియొక్క

రాజ్యము, మంత్రిసహితనృపరాజ్యమ్.

తంత్రసమర్థమ్

తంత్రేషు సమర్థమ్, తంత్రసమర్థమ్ = తంత్రములయందు సమర్థమైనది, తంత్రసమర్థమ్.

మంత్రిరహితనృపరాజ్యమ్

మంత్రిణా రహితః, మంత్రిరహితః = మంత్రిచేత రహితుడు, మంత్రిరహితః.

మంత్రిరహితః చ అసౌ నృపః చ , మంత్రిరహితనృప = మంత్రిరహితుడైన నృపుడు, మంత్రిరహితనృపః.

మంత్రిరహితనృపస్య రాజ్యమ్, మంత్రిరహితనృపరాజ్యమ్ = మంత్రిరహితనృపునియొక్క రాజ్యము, మంత్రిసహితనృపరాజ్యమ్.

చ్యుతకీలయంత్రమ్

చ్యుతం కీలమ్ యస్య తత్, చ్యుతకీలమ్ = చ్యుతమైన కీలము దేనికో అది, చ్యుతకీలమ్.

చ్యుతకీలం చ తత్ యంత్రమ్ చ, చ్యుతకీలయంత్రమ్ = చ్యుతకీలమైన యంత్రము, చ్యుతకీలయంత్రమ్.

కొన్ని వివరాలు:

రాజ్యనిర్వహణలో అవలంబించే రకరకాల మార్గాలను తంత్రాలు అంటారు. మిత్రులను కూర్చుకోవటం, శత్రువులను బలహీనపరచటం, సంపదను పెంచుకోవటం, యుద్ధం ఎప్పుడు చేయాలో ఎలా చేయాలో అన్న విషయాలు, మొదలైనవి. పంచతంత్రం అనే గ్రంథం సుప్రసిద్ధం.

ఇదికాక, దేవతారాధనలో ఒక మార్గాన్ని కూడ తంత్రం అంటారు. దీనిలో విస్తారమైన సాధన విధానాలు ఉంటాయి. భైరవతంత్రం, దత్తాత్రేయ తంత్రం మొదలైనవి ప్రముఖతంత్ర గ్రంథాలు. శివప్రోక్తాలు అరవై నాలుగు తంత్రాలు ఉన్నాయట.

92. వచసః ప్రాణా స్సత్యం, ప్రాణా దుర్గస్య వీరభటవర్గః,

ప్రాణా స్స్త్రియాస్తు మానః, ప్రాణాః పత్రస్య నిజలిపి స్సుమతే

**మూలం:**

**మాటకుఁ బ్రాణము సత్యము కోటకుఁ బ్రాణంబు సుభటకోటి ధరిత్రిన్,**

**బోటికిఁ బ్రాణము మానము, 'చీటికిఁ బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ!**

**పదవిభాగం:**

**వచసః, ప్రాణాః, సత్యమ్, ప్రాణాః, దుర్గస్య, వీర-భట-వర్గః, ప్రాణాః, స్త్రియాః, తు, మానః, ప్రాణాః, పత్రస్య, నిజ-లిపిః, సుమతే.**

**టీక:**

**వచసః, సత్యమ్, ప్రాణాః = మాటకు, సత్యమే ప్రాణం, ఊపిరి..**

**(తెలుగులో ప్రాణం అని ఏకవచనరూపం వాడుతాముగాని, సంస్కృతంలో ఈ అర్థంలో, ప్రాణాః అని బహువచనమే ఉంటుంది. ప్రాణవాయువులు ఐదిటిలో ఒకటైన ప్రాణం అనే అర్థంలో మాత్రం ప్రాణః అని ఏకవచనం ఉంటుంది. 57 వ పద్యంలో చూడండి.)**

**దుర్గస్య, వీర-భట-వర్గః, ప్రాణాః = కోటకు, వీరులైన భటుల సమూహమే ప్రాణం,**

**స్త్రియః, తు, మానః, ప్రాణాః = స్త్రీకైతే, మానమే ప్రాణం,.**

**పత్రస్య, నిజ-లిపిః, ప్రాణాః = వ్రాసిన చీటికి, (చీటి/లేఖ/ఋణపత్రం మొదలైనవి), దానిలోని వ్రాత/సంతకం ప్రాణం.**

**దీనిలో నామవాచకాలు:**

**వచః (స. న.) = మాట**

**వచః, వచసీ, వచాంసి (స. న.- ప్రథమా)**

**వచసః, వచసోః, వచసామ్ (స. న.- షష్ఠీ)**

**ప్రాణాః (అ. పుం.- నిత్యబహు.) = ఊపిరి.**

**సత్యమ్ (అ. న.) = నిక్కము, నిజము.**

సత్యమ్, సత్యే, సత్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దుర్గమ్ (అ. న.) = కోట

దుర్గమ్, దుర్గే, దుర్గాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దుర్గస్య, దుర్గయోః, దుర్గాణామ్ (అ. పుం.- షష్ఠీ)

వీరః (అ. పుం.)=వీరుడు, పోటరి.

దీనికి విశేషణంగాకంటే నామవాచకంగానే ప్రయోగం ఎక్కువ.

వీరః, వీరౌ, వీరాః (అ. పుం.- ప్రథమా)

భటః (అ. పుం.) = బంటు, సైనికుడు.

భటః, భటౌ, భటాః (అ. పుం.- ప్రథమా)

వర్గః (అ. పుం.) = సమూహము, శ్రేణి, గుంపు.

వర్గః, వర్గౌ, వర్గాః (అ. పుం.- ప్రథమా)

స్త్రీ (ఈ. స్త్రీ.) = మహిళ.

స్త్రీ, స్త్రియౌ, స్త్రియః (ఈ. స్త్రీ.- ప్రథమా)

స్త్రియాః, స్త్రియోః, స్త్రియామ్ (ఈ. స్త్రీ.- షష్ఠీ)

మానః (అ. పుం.) = గౌరవము, శీలము, మర్యాద.

మానః. మానౌ, మానాః (అ. పుం.- ప్రథమా)

పత్రమ్ (అ. న.) = చీటి

పత్రమ్, పత్రే, పత్రాణి (అ. న.- ప్రథమా, ద్వితీయా)

పత్రస్య, పత్రయోః, పత్రాణామ్ (అ. న.- షష్ఠీ)

లిపిః (ఇ. స్త్రీ.) = వ్రాత

లిపిః, లిపీ, లిపయః (ఇ, స్త్రీ.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

నిజః (అ. పుం.) = తనది

నిజః(అ. పుం.), నిజా (ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

వీరః (అ. పుం.) = వీరుడు

వీరః (అ. పుం.), వీరా (ఆ. స్త్రీ.), వీరమ్ (అ. న.)

వీరః, వీరౌ, వీరాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

తు = ఐతే, మరి, మాత్రం.

దీనిలో సమాసాలు:

వీరభటవర్గః

వీరః చ అసౌ భటః, వీరభటః = వీరుడైన భటుడు, వీరభటుడు.

వీరభటానామ్ వర్గః, వీరభటవర్గః = వీరభటులయొక్క వర్గము, వీరభటవర్గః.

నిజలిపిః

నిజా చ సా లిపిః, నిజలిపిః = నిజ (తనది) ఐన లిపి, నిజలిపిః.

కొన్ని వివరాలు:

ప్రాణాః+సత్యమ్ =ప్రాణాస్సత్యమ్/ప్రాణాః సత్యమ్ (విసర్గసంధి)

ప్రాణాః+దుర్గస్య = ప్రాణా దుర్గస్య (విసర్గసంధి)

ప్రాణాః +స్త్రియాః = ప్రాణాస్స్త్రియాః/ప్రాణాః స్త్రియాః (విసర్గసంధి)

స్త్రియాః +తు =స్త్రియాస్తు (విసర్గసంధి)

లిపిః +సుమతే = లిపిస్సుమతే/లిపిః సుమతే (విసర్గసంధి)

ప్రాణాః లో ప్ర, ఉపసర్గ.

ప్రాణశబ్దపు బహువచనత్వంగురించి ఇంతకు ముందే 57 వ పద్యంలోచూచాము.

93. మానధనః కాలవశా-, ద్విగ్వివశో యది నీచ మాశ్రయతి చేత్ తత్,
ప్రస్థజలే గజమజ్జన- మివ విఫలం దైన్యకారణం సుమతే

**మూలం:**

**మానధను డాత్మధృతి సెడి హీనుండగువాని నాశ్రయించుట యెల్లన్,**
**మానెడు జలములలోపల నేనుగు మెయి దాచినట్లు లెరుగుము సుమతీ!**

**పదవిభాగం:**

**మాన-ధనః, కాల-వశాత్, వివశః, యది, నీచమ్, ఆశ్రయతి, చేత్, తత్, ప్రస్థ-జలే, గజ-మజ్జనమ్, ఇవ, విఫలమ్, దైన్య-కారణమ్, సుమతే.**

**టీక:**

**మానధనః, కాలవశాత్, వివశః = ఆత్మాభిమానమే సొత్తుగా ఉన్నవాడు, కాలానికి చిక్కి ఏమీ చేయలేక**

**యది, నీచమ్, ఆశ్రయతే, చేత్, తత్ = ఒక అల్పుడిని ఆశ్రయిస్తే గనుక, అది,**

**ప్రస్థ-జలే, గజ-మజ్జనమ్, ఇవ = ఒక తూమెడు నీటిలో ఏనుగు మునిగినట్లు;**

**విఫలమ్, దైన్య-కారణమ్ =ప్రయోజనం లేనిది, చిన్నతనం కలిగించేది.**

**దీనిలో నామవాచకాలు:**

**మానః (అ. పుం.) = గౌరవము, అభిమానము.**

**మానః, మానౌ, మానాః (అ. పుం.- ప్రథమా)**

**ధనమ్ (అ. న.) = విత్తము, సొమ్ము.**

**ధనమ్, ధనే, ధనాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**మానధనః (అ. పుం.) = మానమే ధనముగా కలవాడు.**

**మానధనః, మానధనౌ, మానధనాః (అ. పుం.-ప్రథమా)**

ధనశబ్దం విడిగా నపుంసకమైనా, పుంలింగాన్ని సూచించే సమాసం చివర ఉన్నప్పుడు, సమాసాంతకార్యంవలన, పుంవద్భావంతో ఉంటుంది.

కాలః (అ. పుం.) = సమయము

కాలః, కాలౌ, కాలాః (అ. పుం.- ప్రథమా)

కాలస్య, కాలయోః, కాలానామ్ (అ.పుం.-షష్ఠీ)

వశమ్(అ.న.) = లోబాటు, అదుపు.

వశః (అ. పుం.)= అదుపులో ఉన్నవాడు. వశః,వశౌ,వశాః–ప్రథమా.

వశమ్, వశే, వశాని (అ.న.- ప్రథమా, ద్వితీయా)

వశాత్, వశాభ్యామ్, వశేభ్యః (అ. న.- పంచమీ)

ప్రస్థమ్ (అ. న.) = తూము.

ప్రస్థమ్, ప్రస్థే, ప్రస్థాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

ప్రస్థేన, ప్రస్థాభ్యామ్, ప్రస్థైః (అ. న.- తృతీయా)

జలమ్ (అ. న.)= నీరు.

జలమ్, జలే, జలాని (అ.న.–ప్రథమా, ద్వితీయా)

గజః (అ. పుం.) = ఏనుగు

గజః, గజౌ, గజాః (అ. పుం.- ప్రథమా)

మజ్జనమ్ (అ. న.) = మునుగుట, స్నానము.

మజ్జనమ్, మజ్జనే, మజ్జనాని (అ. న.- ప్రథమా-ద్వితీయా)

ఫలమ్ (అ. న.) = ప్రయోజనము,ఫలితము.

దైన్యమ్ (అ. న.) = దీనత్వము, భంగపాటు.

దైన్యమ్, దైన్యే, దైన్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కారణమ్ (అ. న.) = హేతువు,కతము.

కారణమ్, కారణే, కారణాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

వివశః (అ. పుం.)= తన వశం తప్పినవాడు.

వివశః(అ. పుం.). వివశా(ఆ. స్త్రీ.), వివశమ్ (అ. న.)

వివశః, వివశౌ, వివశాః (అ. పుం.- ప్రథమా)

నీచః (అ. పుం.) = నీచుడు, తులువ.

నీచః, నీచౌ, నీచాః (అ. పుం.- ప్రథమా)

నీచమ్, నీచౌ, నీచాన్ (అ. పుం.- ద్వితీయా)

విఫలః (అ. పుం.) = ఫలం లేనిది.

విఫలః (అ. పుం.), విఫలా(ఆ. స్త్రీ.), విఫలమ్(అ. న.)

దీనిలో సర్వనామాలు:

తత్ (ద. న.- తత్ శబ్దః )

తత్, తే, తాని (ద. న.- తత్ శబ్దః - ప్రథమా, ద్వితీయా)

దీనిలో క్రియాపదాలు:

ఆశ్రయతి (ఆ+శ్రి - పర-లట్-ప్రథమపురుష)

ఆశ్రయతి, ఆశ్రయతః, ఆశ్రయంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

యది = ఒకవేళ, ఐతేగనుక,

చేత్ = ఐతే గనుక

యది...చేత్ = ఐతేగనుక.

ఇవ = వలె

దీనిలో సమాసాలు:

మానధనః

మానః ఏవ ధనం యస్య సః, మానధనః = మానమే ధనం ఎవనికో వాడు, మానధనః.

**కాలవశమ్**

**కాలస్య వశమ్, కాలవశమ్ = కాలముయొక్క వశం, కాలవశమ్. (కాలముయొక్క అదుపు.)**

**వివశః**

**విగతమ్ వశమ్ యస్య సః, వివశః = తప్పిపోయిన వశము ఎవనికో వాడు, వివశః.**

**ప్రస్థజలమ్**

**ప్రస్థేన జలమ్, ప్రస్థజలమ్ = ప్రస్థముతో జలము, ప్రస్థజలమ్.**

**గజమజ్జనమ్**

**గజస్య మజ్జనమ్, గజమజ్జనమ్ = గజముయొక్క మజ్జనము, గజమజ్జనమ్.**

**విఫలమ్**

**విగతమ్ ఫలమ్ యస్య తత్, విఫలమ్ = విగతమైన ఫలము దేనికో అది, విఫలమ్.**

**దైన్యకారణమ్**

**దైన్యస్య కారణమ్, దైన్యకారణమ్ = దైన్యముయొక్క కారణము, దైన్యకారణమ్.**

**కొన్ని వివరాలు:**

**వశాత్+వివశః = వశాద్వివశః (జశ్త్వం)**

**వివశః+యది = వివశో యది (విసర్గసంధి)**

**ఆశ్రయతి లో ఆ, విఫలం లో వి, వివశః లో వి, ఉపసర్గలు.**

**దీనస్య భావః, దైన్యమ్ = దీనుని భావము, దైన్యమ్**

94. రాజా యస్తు కృతఘ్నం చణ్డాలం నాపితం కలాదం వా
 ఇష్టం కురుతే, రాజ్యం తస్య తు నశ్యతి న వర్తతే సుమతే!

**మూలం:**

**మేలెంచని మాలిన్యుని, మాలను నగసాలివాని మంగలి హితుగా**
**నేలిన నరపతి రాజ్యము నేలఁ గలసిపోవుఁ గాని నెగడదు సుమతీ!**

(దీనిలో, మలినుని అని విశేషణం వాడాలి గాని, నపుంసకవిశేష్యమైన మాలిన్య శబ్దాన్ని పుంలింగవిశేషణంగా మార్చి , మాలిన్యుని అని  వాడటం చింత్యమని నా ఉద్దేశం. )

టీక:

యః, రాజా, తు = ఏ రాజైతే గనుక

కృతఘ్నమ్, చణ్డాలమ్, = మేలు మరచే వాడిని గాని, చణ్డాలుడిని గాని,

నాపితమ్, కలాదమ్, వా  = క్షురకుడిని గాని, అగసాలిని గాని;

ఇష్టం, కురుతే = ఇష్టమైనవాడినిగా చేసుకొంటాడో ;

తస్య, తు, రాజ్యమ్, నశ్యతి న, వర్తతే = అతడి (ఆ రాజు యొక్క) రాజ్యమైతే మాత్రం నశిస్తుంది. నిలువదు.

(కులం, వృత్తి, స్వభావం – వీటినిబట్టి  ఉన్నతపదవులకు  అనర్హత్వంమీద ఆ నాటి సంఘపు భావన ఇది.)

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

రాజా (న. పుం.) = రాజు

రాజా, రాజానౌ, రాజానః (న.పుం.- ప్రథమా)

రాజ్ఞః, రాజ్ఞోః, రాజ్ఞాం (న. పుం.- షష్ఠీ)

చండాలః (అ. పుం.) = కర్మబాహ్యుడు.

చండాలః, చండాలౌ, చండాలాః (అ. పుం.- ప్రథమా)

చండాలమ్, చండాలౌ, చండాలాన్ (అ. పు. ద్వితీయా)

కలాదః (అ. పుం.) = అగసాలి

కలాదః, కలాదౌ, కలాదాః (అ. పుం.)

కలాదమ్, కలాదౌ, కలాదాన్(అ. పుం.)

నాపితః (అ. పుం.) = క్షురకుడు, మంగలి

నాపితః, నాపితౌ, నాపితాః (అ. పుం.- ప్రథమా)

నాపితమ్, నాపితౌ, నాపితాన్ (అ. పుం. ద్వితీయా)

రాజ్యమ్ (అ. న.) = రాజ్యము, ఏలుబడి.

రాజ్యమ్, రాజ్యే, రాజ్యాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

దీనిలో విశేషణాలు:

కృతఘ్నః (అ. పుం.) = తనకు పరులు చేసిన మేలు తలచనివాడు.

కృతఘ్నః(అ. పుం.), కృతఘ్నీ(ఈ. స్త్రీ.), కృతఘ్నమ్ (అ. న.)

కృతఘ్నః, కృతఘ్నౌ, కృతఘ్నాః (అ. పుం.- ప్రథమా)

కృతఘ్నమ్, కృతఘ్నౌ, కృతఘ్నాన్ (అ. పుం.- ద్వితీయా)

ఇష్టః (అ. పుం.)

ఇష్టః(అ. పుం.), ఇష్టా (ఆ. స్త్రీ. ), ఇష్టమ్ (అ. న.)

ఇష్టః, ఇష్టౌ, ఇష్టాః (అ. పుం.- ప్రథమా)

ఇష్టమ్, ఇష్టౌ, ఇష్టాన్ (అ. పుం. ద్వితీయా)

దీనిలో సర్వనామాలు:

సః (ద. పుం.- తత్ శబ్దః) = అది, అతడు, ఆమె

సః, తౌ, తే. (ద. పుం.- తత్ శబ్దః-ప్రథమా_

తస్య, తయోః, తేషామ్. (ద. పుం.- తత్ శబ్దః-షష్ఠీ)

యః (ద. పుం. యత్ శబ్దః) = ఎవడైతే, ఏదైతే

యః, యౌ, యే (ద. పుం.- యత్ శబ్దః-ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

కురుతే ( కృ-ఆత్మ-లట్-ప్రథమపురుష)

కురుతే, కుర్వాతే, కుర్వతే (లట్-ప్రథమపురుష)

నశ్యతి (నశ్-పర-లట్-ప్రథమపురుష)

నశ్యతి, నశ్యతః, నశ్యంతి (లట్-ప్రథమపురుష)

వర్తతే (వృత్-ఆత్మ-లట్-ప్రథమపురుష)

వర్తతే, వర్తేతే, వర్తంతే (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

తు = ఐతే,

వా = కాని,

న = లేదు, కాదు, వద్దు.

దీనిలో సమాసాలు:

ఒకటికంటె ఎక్కువ శబ్దాలు కలిసిన సమాసాలు దీనిలో లేవు.

కొన్ని వివరాలు:

యః+తు = యస్తు (విసర్గసంధి-సాదేశం)

రాజ్ఞః కర్మ, రాజ్యమ్ = రాజుయొక్క కర్మ, రాజ్యమ్.

కృతం హంతి ఇతి, కృతఘ్నః = చేసిన మేలును దెబ్బతీసే/మరచేవాడు,కృతఘ్నుడు..

95. అప్రణయిరాజసేవా శూన్యార్థా భుక్తిముక్తివిఫలా సా
రాత్రావదీపగేహే హస్తపరామర్శయత్న ఇవ సుమతే

మూలం:

రా పొమ్మని పిలువని యా భూపాలునిఁ గొలువ భుక్తిముక్తులు గలవే?
దీపంబు లేని యింటనుఁ జేపుణికిళ్ళాడినట్లు సిద్ధము సుమతీ!

( పుణికిళ్ళు అంటే ఒకానొక బాల్యక్రీడ అని అర్థం. ఇక్కడ, 'తడుములాడుకొనుట' అని భావం. 1930 రాజమహేంద్రం ముద్రణలో, చేపునకీళ్ళు=శృంగారచేష్టలు అని ఉన్నది.)

పదవిభాగం:

అ-ప్రణయి-రాజ-సేవా, శూన్య-అర్థా, భుక్తి-ముక్తి-విఫలా, సా, రాత్రౌ, అ-దీప-గేహే, హస్త-పరామర్శ-యత్నః, ఇవ, సుమతే.

**టీక:**

అ-ప్రణయి-రాజ-సేవా, సా = చనవు/నెనరు చూపని రాజు యొక్క సేవ అనేది,;

శూన్య-అర్థా =ప్రయోజనం లేనిది,;

భుక్తి-ముక్తి-విఫలా = అది భుక్తిలోను, ముక్తిలోను, ఫలితం ఈయనిది.;

రాత్రౌ, అ-దీప-గేహే= రాత్రిపూట, దీపం లేని ఇంటిలో,

హస్త-పరామర్శ-యత్నః, ఇవ = చేతులతో తడిమే ప్రయత్నం లాంటిది.

<u>దీనిలో</u> <u>నామవాచకాలు</u>:

ప్రణయః (అ. పుం.) = ప్రేమ, చనవు, నెనరు.

ప్రణయః, ప్రణయౌ, ప్రణయాః (అ. పుం.- ప్రథమా)

రాజా (న. పుం.) = రాజు

రాజా, రాజానౌ, రాజానః (న. పుం.- ప్రథమా)

రాజ్ఞః, రాజ్ఞోః, రాజ్ఞాం (న. పుం.- షష్ఠీ)

సేవా (ఆ. స్త్రీ.) = కొలువు

సేవా, సేవే, సేవాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

శూన్యమ్ (అ. న.) = వట్టి, సున్న.

అర్థః (అ. పుం.) = ప్రయోజనం

అర్థః, అర్థౌ, అర్థాః (అ. పుం.- ప్రథమా)

భుక్తిః (ఇ. స్త్రీ.) = తిండి, జీవనాధారం.

భుక్తిః, భుక్తీ, భుక్తయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

భుక్తౌ, భుక్త్యోః, భుక్తిషు(ఇ. స్త్రీ.- సప్తమీ)

ముక్తిః (ఇ. స్త్రీ.) = మోక్షము (ఆముష్మికసుఖం)

ముక్తిః, ముక్తీ, ముక్తయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

ముక్తౌ, ముక్త్యోః, ముక్తిషు (ఇ. స్త్రీ. –సప్తమీ)

రాత్రిః (ఇ. స్త్రీ.) = రేయి

రాత్రిః, రాత్రీ, రాత్రయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

రాత్రౌ, రాత్ర్యోః, రాత్రిషు(ఇ. స్త్రీ.- సప్తమీ)

దీపః (అ. పుం.) = దీపము,దివ్వె

దీపః, దీపౌ, దీపాః (అ. పుం.- ప్రథమా)

గేహమ్ (అ. న.) = ఇల్లు.

గేహమ్, గేహే, గేహాని (అ. న.- ప్రథమా)

గేహే, గేహయోః, గేహేషు (అ. న.- సప్తమీ)

హస్తః (అ. పుం.) = చేయి

హస్తః, హస్తౌ, హస్తాః (అ. పుం.- ప్రథమా)

హస్తేన, హస్తాభ్యామ్, హస్తైః (అ. పుం.- తృతీయా)

పరామర్శః (అ. పుం.) తడవుట.

పరామర్శః, పరామర్శౌ, పరామర్శాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

ప్రణయీ (న. పుం.) = ప్రణయముగలవాడు, ప్రేమ చూపువాడు.

ప్రణయీ(న. పుం.), ప్రణయినీ(ఈ. స్త్రీ.), ప్రణయి(న. న.)

ప్రణయీ, ప్రణయినౌ, ప్రణయినః (న. పుం.- ప్రథమా)

అప్రణయీ (న. పుం.) = ప్రణయి కానివాడు.  ప్రణయిశబ్దంలాగే.

శూన్యః (అ. పుం.) = వట్టిది, లేనిది.

శూన్యః (అ. పుం.), శూన్యా (ఆ. స్త్రీ.), శూన్యమ్ (అ. న.)

విఫలః (అ. పుం.) = ఫలం లేనిది

విఫలః (అ. పుం.), విఫలా(ఆ. స్త్రీ.), విఫలమ్ (అ. న.)

విఫలా, విఫలే, విఫలాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

అదీపః (అ. పుం.) = దీపము లేనిది

అదీపః (అ. పుం.), అదీపా(ఆ. స్త్రీ.), అదీపమ్ (అ. న.)

అదీపమ్, అదీపే, అదీపాని (అ. న.- ప్రథమా)

అదీపే, అదీపయోః, అదీపేషు (అ. న.- సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

సా = అది, ఆమె (ద. స్త్రీ.- తత్ శబ్దః)

సా, తే,తాః (ద. స్త్రీ.- తత్ శబ్దః –ప్రథమా)

దీనిలో క్రియాపదాలు:

లేవు. భవతి అని అధ్యాహారం చేసుకోవాలి.

దీనిలో అవ్యయాలు:

ఇవ = వలె

అప్రణయి లో అ, అదీపం లో అ, న అనే అవ్యయానికి మారురూపాలు.

దీనిలో సమాసాలు:

అప్రణయిరాజసేవా

ప్రణయః అస్య స్తి ఇతి, ప్రణయీ = ప్రణయంకలవాడు, ప్రణయీ.

ప్రణయీ న భవతి ఇతి, అప్రణయీ = ప్రణయికానివాడు, అప్రణయీ.

అప్రణయీ చ సః రాజా చ, అప్రణయిరాజః ** =అప్రణయి ఐనరాజు, అప్రణయిరాజః

అప్రణయిరాజస్య సేవా, అప్రణయిరాజసేవా = అప్రణయిరాజుయొక్క సేవ,

అప్రణయరాజసేవా.

శూన్యార్థా

శూన్యమ్ అర్థః యస్యాః సా, శూన్యార్థా =శూన్యం అర్థముగా ఉన్నది ఏదో అది, శూన్యార్థా.

భుక్తిముక్తివిఫలా

భుక్తిశ్చ ముక్తిశ్చ, భుక్తిముక్తీ = భుక్తి మరియు భుక్తి, భుక్తిముక్తీ.

భుక్తిముక్త్యోః (భుక్తౌ చ ముక్తౌచ) విఫలా, భుక్తిముక్తివిఫలా = భుక్తిముక్తులయందు విఫల, భుక్తిముక్తివిఫల.

అదీపగేహమ్

దీపః న విద్యతే యస్మిన్ తత్, అదీపమ్ = దీపం దేనిలో లేదో అది, అదీపమ్.

అదీపం చ తత్ గేహం చ, అదీపగేహమ్ = అదీపమైన గేహము, అదీపగేహము.

హస్తపరామర్శయత్నః

హస్తాభ్యామ్ పరామర్శః, హస్తపరామర్శః = హస్తములతో పరామర్శము, హస్తపరామర్శః.

హస్తపరామర్శే యత్నః, హస్తపరామర్శయత్నః = హస్తపరామర్శమునందలి యత్నము, హస్తపరామర్శయత్నః.

<u>కొన్ని</u> <u>వివరాలు</u>:

శూన్య + అర్థా= శూన్యార్థా (సవర్ణదీర్ఘం)

రాత్రౌ + అదీప =రాత్రావదీప (అయవాయావ సంధి)

యత్నః + ఇవ = యత్న ఇవ (విసర్గసంధి)

ప్రణయః అస్య అస్తి ఇతి, ప్రణయీ = ప్రణయం ఉన్నవాడు, ప్రణయీ.

ప్రణయః లో ప్ర, విఫలా లో వి, పరామర్శః లో పరా, ఉపసర్గలు.

అప్రణయి లో అ, న అనే అవ్యయానికి మారురూపం.

96. నిజవచనం న ముధా కురు, మా వహ బంధౌ సహాయకే రోషమ్,
కోపనవిభుసేవాం త్యజ, న నివస పాపిష్ఠమణ్డలే సుమతే.

మూలం:

రూపించి పలికి బొంకకు, ప్రాపగు చుట్టంబు నెగ్గు పలుకకు, మదిలోఁ
గోపించు రాజుఁ గొల్వకు, పాపపు దేశంబు సొరకు పదిలము సుమతీ!’

<u>పదవిభాగం</u>:

నిజ-వచనమ్, న, ముధా, కురు, మా, వహ, బంధౌ, సహాయకే, రోషమ్, కోపన-విభు-సేవామ్, త్యజ, న, నివస, పాపిష్ఠ-మండలే, సుమతే.

టీక:

నిజ-వచనమ్,ముధా, న,కురు= సొంత మాటను వ్యర్థం(గా) చేయవద్దు (అన్నమాట తప్పకు.).

సహాయకే, బంధౌ, రోషమ్, మా, వహ = తోడుగా ఉన్న చుట్టం మీద కోప పడవద్దు.;

కోపన-విభు-సేవామ్, త్యజ = ఎప్పుడూ కోపపడుతూ ఉండే ఏలిక దగ్గర కొలువు చేయకు.

పాపిష్ఠ-మణ్డలే, న, నివస = పాపం/పాపులు నిండిన దేశంలో నివాసం ఉండకు.

దీనిలో నామవాచకాలు:

వచనమ్ (అ. న.)= మాట

వచనమ్, వచనే, వచనాని (అ. న. – ప్రథమా, ద్వితీయా)

బంధుః (ఉ. పుం.) = చుట్టము

బంధుః, బంధూ, బంధవః (ఉ. పుం.- ప్రథమా)

బంధౌ, బంధ్వోః, బంధుషు (ఉ. పుం.- సప్తమీ)

సహాయకః (అ. పుం.) = తోడుపడువాడు

సహాయకః, సహాయకౌ, సహాయకాః (అ. పుం.- ప్రథమా)

సహాయకే, సహాయకయోః, సహాయకేషు (అ. పుం.- సప్తమీ)

రోషః (అ. పుం.)= కోపము, అలుక, కినుక.

రోషః, రోషౌ, రోషాః (అ. పుం.- ప్రథమా)

రోషమ్, రోషౌ, రోషాన్ (అ. పుం.- ద్వితీయా)

విభుః (ఉ. పుం.) = రాజు, అధిపతి

విభుః, విభూ, విభవః (ఉ. పుం.- ప్రథమా)

విభోః, విభ్వోః, విభూనామ్ (ఉ. పుం.- షష్ఠీ)

సేవా (ఆ. స్త్రీ.) = కొలువు

సేవా, సేవే, సేవాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

సేవామ్, సేవే, సేవాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

మండలమ్ (అ. న.) = రాజ్యము(భూభాగము)

మండలమ్, మండలే, మండలాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

మండలే, మండలయోః, మండలేషు (అ. న.- సప్తమీ)

దీనిలో విశేషణాలు:

నిజః (అ. పుం.) = తనది, సొంతది

నిజః (అ. పుం.), నిజా(ఆ. స్త్రీ.), నిజమ్ (అ. న.)

నిజమ్, నిజే, నిజాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)

కోపనః (అ. పుం.) = కోపించే స్వభావం ఉన్నవాడు

కోపనః, కోపనౌ, కోపనాః (అ. పుం.- ప్రథమా)

పాపిష్ఠః (అ. పుం.) = పాపముతో నిండినది

పాపిష్ఠః (అ. పుం.), పాపిష్ఠా (ఆ. స్త్రీ.), పాపిష్ఠమ్ (అ. న.)

పాపిష్ఠే, పాపిష్ఠయోః, పాపిష్ఠేషు (అ. న.- సప్తమీ)

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

కురు (కృ-పర-లోట్-మధ్యమపురుష)

కురు/కురుతాత్, కురుతమ్, కురుత (లోట్-మధ్యమపురుష)

వహ (వహ్-పర-లోట్-మధ్యమపురుష)

వహ/వహతాత్, వహతమ్, వహత (లోట్-మధ్యమపురుష)

త్యజ (త్యజ్-పర-లోట్-మధ్యమపురుష)

త్యజ/త్యజతాత్. త్యజతమ్, త్యజత (లోత్-మధ్యమపురుష)

నివస (ని+వస-పర-లోట్-మధ్యమపురుష)

నివస/నివసతాత్, నివసతమ్, నివసత (లోట్-మధ్యమపురుష)

దీనిలో అవ్యయాలు:

న = వద్దు, కాదు, లేదు.

ముధా = వ్యర్థం

మా =వద్దు

దీనిలో సమాసాలు:

నిజవచనమ్

నిజమ్ తత్ వచనమ్, నిజవచనమ్ = తనదైన వచనము, నిజవచనమ్.

కోపనవిభుసేవా

కోపనః చ అసౌ విభుః, కోపనవిభుః = కోపనుడైన విభుడు, కోపనవిభుడు.

కోపనవిభోః సేవా, కోపనవిభునియొక్క సేవ, కోపనవిభునియొక్క సేవ.

పాపిష్ఠమండలమ్

పాపిష్ఠం చ తత్ మండలమ్, పాపిష్ఠమండలమ్ = పాపిష్ఠమైన మండలము, పాపిష్ఠమండలమ్.

కొన్ని వివరాలు:

నివస లో ని, ఉపసర్గ.

సహాయః అన్నా, సహాయకః అన్న ఒకటే. ఇది స్వార్థంలో/అదే అర్థంలో వచ్చిన కః(కప్).

పాపః, పాపీయాన్, పాపిష్ఠః అని మూడు రకాలుగ - పాపః, పాపతరః, పాపతమః అని మరొక మూడు రకాలుగా, విశేషణాలను చెప్పవచ్చు. ఇంగ్లీషులో 'డిగ్రీస్ ఆఫ్ కంప్యారిజన్' లాగా. ఈయసున్(ఈయస్), ఇష్ఠన్ (ఇష్ఠ), తరప్ (తర), తమప్ (తమ) అనే ప్రత్యయాలు

చేరితే పై పదాలు వస్తాయి. తరువాతి పద్యంలో రాబోయే బలీయాన్ అనే శబ్దం ఈ తరగతిలోనిదే.

97. దేహబలశాలినోఽపి ప్రజ్ఞావాన్ నీతివిద్బలీయాన్ స్యాత్
ఆరోహతి శైలసమం గజమప్యాధోరణః కృతీ సుమతే

**మూలం:**

**లావుగలవానికంటెను భావింపగ నీతిపరుడె బలవంతుండౌ,**
**గ్రావం బంత గజంబును మావటివా డెక్కినట్లు మహిలో సుమతీ!**

**పదవిభాగం:**

**దేహ-బల-శాలినః, అపి, ప్రజ్ఞావాన్, నీతివిత్, బలీయాన్, స్యాత్, ఆరోహతి, శైల-సమమ్, గజమ్, అపి, ఆధోరణః, కృతీ, సుమతే.**

**టీక:**

**దేహ-బల-శాలినః, అపి = ఒంటి బలం ఉన్న వాడి కంటె గూడ,;**

**ప్రజ్ఞావాన్, నీతి-విత్, బలీయాన్, స్యాత్ = తెలివి గలవాడు, ఉపాయాలు తెలిసినవాడే బలవంతుడౌతాడు.;**

**శైల-సమమ్, గజమ్, అపి, కృతీ, ఆధోరణః, ఆరోహతి = కొండ అంత ఏనుగును కూడ, నేర్పరి ఐన మావటి ఎక్కుతాడు గదా!**

**దీనిలో నామవాచకాలు:**

**దేహః (అ. పుం.) = శరీరము**

**దేహః, దేహౌ, దేహాః (అ. పుం.- ప్రథమా)**

**దేహస్య, దేహయోః, దేహానామ్ (అ. పుం.- షష్ఠీ)**

**బలమ్ (అ. న.) = బలము, లావు,సత్తువ**

**బలమ్, బలే, బలాని (అ. న.- ప్రథమా, ద్వితీయా)**

**ప్రజ్ఞా (ఆ. స్త్రీ.) = తెలివి**

ప్రజ్ఞా, ప్రజ్ఞే, ప్రజ్ఞాః (ఆ. స్త్రీ.- ప్రథమా)

ప్రజ్ఞాం, ప్రజ్ఞే, ప్రజ్ఞాః (ఆ. స్త్రీ.- ద్వితీయా)

నీతిః (ఇ. స్త్రీ.) = విధానము, మంచి పద్ధతి

నీతిః, నీతీ, నీతయః (ఇ. స్త్రీ.- ప్రథమా)

నీతిమ్, నీతీ, నీతీః (ఇ. స్త్రీ.- ద్వితీయా)

నీతివిత్ (ద. పుం.)

నీతివిత్, వీతివిదౌ. నీతివిదః (ద. పుం.- ప్రథమా)

నీతివిదమ్, నీతివిదౌ, నీతివిదః (ద. పుం.- ద్వితీయా)

శైలః (అ. పుం.) = కొండ

శైలః, శైలౌ, శైలాః (అ. పుం.- ప్రథమా)

శైలేన, శైలాభ్యామ్, శైలైః (అ. పుం.- తృతీయా)

గజః (అ. పుం.) = ఏనుగు

గజః, గజౌ, గజాః (అ. పుం.- ప్రథమా)

గజమ్, గజౌ, గజాన్ (అ. పుం.- ద్వితీయా)

ఆధోరణః (అ. పుం.) = మావటి

ఆధోరణః, ఆధోరణౌ, ఆధోరణాః (అ. పుం.- ప్రథమా)

దీనిలో విశేషణాలు:

ప్రజ్ఞావాన్ (తా. పుం.) =తెలివిగలవాడు.

ప్రజ్ఞావాన్ (త. పుం.), ప్రజ్ఞావతీ (ఈ. స్త్రీ.), ప్రజ్ఞావత్ (త. న.)

ప్రజ్ఞావాన్, ప్రజ్ఞావంతౌ, ప్రజ్ఞావంతః (త. పుం.- ప్రథమా)

బలీయాన్ (స. పుం.), బలీయసీ (ఈ. స్త్రీ.), బలీయః (స. న.)

బలీయాన్, బలీయాంసౌ, బలీయాంసః (స. పుం.- ప్రథమా)

సమః (అ. పుం.) = సమము, సమానము,సాటి.

సమః, సమౌ, సమాః (అ. పుం.- ప్రథమా)

సమమ్, సమౌ, సమాన్ (అ. పుం.- ద్వితీయా)

కృతీ (న. పుం.) ఇది, పండితుడు అనే అర్థంలో ఐతే నామవాచకం.

దీనిలో సర్వనామాలు:

లేవు.

దీనిలో క్రియాపదాలు:

స్యాత్ (అస-పర-విధి లిజ్-ప్రథమపురుష)

స్యాత్, స్యాతామ్, స్యుః (విధి లిజ్- ప్రథమపురుష)

ఆరోహతి (ఆ+రోహ-పర-లట్- ప్రథమపురుష)

ఆరోహతి, ఆరోహతః, ఆరోహంతి (లట్-ప్రథమపురుష)

దీనిలో అవ్యయాలు:

అపి =కూడ, ఐనా,

దీనిలో సమాసాలు:

దేహబలశాలీ

దేహస్య బలమ్, దేహబలమ్ = దేహముయొక్క బలం, దేహబలమ్.

దేహబలేన శాలతే ఇతి, దేహబలశాలీ (శాలృ-కత్థనే)

శైలసమః

శైలేన సమః, శైలసమః = శైలముతో సమము, శైలసమః.

కొన్ని వివరాలు:

శాలినః+అపి = శాలినోపి (విసర్గసంధి-పూర్వరూపం)

నీతివిత్+బలీయాన్ = నీతివిద్బలీయాన్ (జశ్త్వం)

అపి+ఆధోరణః = అప్యాధోరణః (యణాదేశం)

ఆరోహతి లో ఆ, ఉపసర్గ.

ప్రజ్ఞా అస్య అస్తి ఇతి, ప్రజ్ఞావాన్ = ప్రజ్ఞ కలవాడు, ప్రజ్ఞావాన్.
నీతిమ్ వేత్తి ఇతి, నీతివిత్ = నీతిని ఎరిగినవాడు, నీతివిత్.

98. మా వ్రజ విపత్సు బంధూన్, క్షేత్రే మా కురు కృషిం జలప్లావ్యే
మా వద మర్మ పరేభ్యో, భీరుం సేనాపతిమ్ న కురు సుమతే

(అనువాదం ఇలా కూడ ఉండవచ్చు.
మా కృషి రనూపభూమిషు, మా దుర్భిక్షే ఽపి బాంధవాశ్రయణం,
మా మర్మకథా ఽన్యేభ్యో, మా భీరోః సైన్యనేతృతా సుమతే.)
అనూప-భూమిషు, కృషిః, మా = నీరు నిలబడే భూములలో వ్యవసాయము వద్దు.
దుర్భిక్షే, అపి, బాంధవ-ఆశ్రయణం, మా = కరవుకాలంలో ఐనా సరే, బంధువులను ఆశ్రయించటం వద్దు.
అన్యేభ్యః, మర్మ-కథా, మా= ఇతరులకు రహస్యాలను చెప్పటం వద్దు.
భీరోః, సైన్య-నేతృతా, మా= పిరికివాడికి సేనానాయకత్వం వద్దు.)

మూలం:

వరదైన చేనుఁ దున్నకు, కరవైనను బంధుజనుల కడకేగకుమీ!
పరులకు మర్మము సెప్పకు, పిరికికి దళవాయితనముఁ బెట్టకు సుమతీ!

పదవిభాగం:

మా, వ్రజ, విపత్సు, బంధూన్, క్షేత్రే, మా, కురు, కృషిమ్, జల-ప్లావ్యే, మా, వద, మర్మ, పరేభ్యః, భీరుమ్, సేనా-పతిమ్, న, కురు, సుమతే.

టీక:

విపత్సు, బంధూన్, మా, వ్రజ = కష్టాలలో బంధువులను చేర వద్దు.
జల-ప్లావ్యే, క్షేత్రే, కృషిమ్, మా, కురు = నీటి ముంపు వచ్చే పొలంలో సేద్యం/వ్యవసాయం చేయవద్దు.
